తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-1-2019 శుక్రవారం సంపుటి : 24 సంచిక : 356 పేజీలు :16 వెల : 6.50


ప్రతి మహిళకు ఒక స్మార్ట్ ఫోన్



❖ పసుపుకుంకుమ మహాసభలకు పెద్దఎత్తున డ్వాక్రా మహిళలు
❖ ఎన్నికల ప్రచారానికి శ్రీకారంచుట్టనున్న సిఎం బాబు

అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సిఎం చంద్రబాబు మహిళలను ఆకట్టుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం మూడు ప్రాంతాల్లో భారీసభల్లో పాల్గొని పసుపుకుంకుమకింద ఒక్కొక్క డ్వాక్రా మహిళకు రూ. 10 వేలు పెట్టుబడి నిధికింద అందజేయనున్నారు. ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం 10.30 గంటలకు అమరావతిలో నిర్వహించే బహిరంగసభలో దీన్ని పంపిణీ చేయనున్నారు. అలాగే ప్రతి మహిళకు ప్రతి కుటుంబానికి ఒకటి చొప్పున స్మార్ట్ ఫోన్‌కూడా ఇవ్వనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రతిపక్షనేత జగన్ సొంత జిల్లా కడపలో డ్వాక్రా మహిళలు నిర్వహించే పసుపుకుంకుమ మహాసభకు హాజరై అక్కడ మహిళలకు పెట్టుబడి నిధిని అందజేయనున్నారు. అనంతరం సాయంత్రం 3.30 గంటలకు విశాఖ సభకు వెళ్లి అక్కడ డ్వాక్రా మహిళలకు పసుపుకుంకుమకింద రూ.10 వేలు పెట్టుబడి నిధికింద అందజేయనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంబంధిత జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు పసుపు-కుంకుమ కార్యక్రమాలను నిర్వహించే ఏర్పాట్లుచేయనున్నారు. ముఖ్యమంత్రి మహిళలను ఆకట్టుకునేవిధంగా ఈ పసుపుకుంకుమ కార్యక్రమాల్లో ప్రసంగించనున్నారు. అలాగే ఇటీవల సామాజిక పెన్షన్లను రెట్టింపుచేస్తూ డ్వాక్రా మహిళలకు పసుపుకుంకుమ కింద రూ.10 వేలు పెట్టుబడికింద అందజేయనున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ కమిటీల ఇన్‌చార్జిలకు ఏరియా కో-ఆర్డినేటర్లకు స్మార్ట్‌ఫోన్లను, జియోసిమ్‌లను అందజేసి అండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్‌తో ఇంటర్నెట్ వినియోగించుకునేవిధంగా గ్రూప్ కాలింగ్ ఉచితంగా మాట్లాడే సౌకర్యాన్ని ఏర్పాటుచేయనున్నారు. ఈ ఫోన్లను పార్టీ వ్యవహారాలకు వినియోగించి నేతలు వాయిస్ రికార్డులను స్మార్ట్‌ఫోన్లద్వారానే అందజేయనున్నారు. అసెంబ్లీలవారీగానే పట్టణ, మండల అనే తారతమ్యం లేకుండా స్మార్ట్‌ఫోన్లను అందజేస్తున్నారు. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో బాబు అన్నివర్గాల వారినీ కలుపుకోవడానికి రైతులకు 4, 5వ విడత రుణమాఫీని మరోవారం రోజుల్లో అమలుచేయడానికి ఏర్పాటుచేస్తున్నట్లు తెలిసింది. ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు పెట్టుబడి నిధికింద ఇవ్వనున్నట్లు తెలిసింది. యువతను తెలుగుదేశం వైపు ఆకర్షించడానికి నిరుద్యోగ భృతి, ఉపాధ్యాయ నియామకాలు, సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలకు చర్యలు చేపట్టారు. మొత్తం బాబు ఎన్నికలను వేడెక్కించే ముందస్తు చర్యల్లో భాగంగా బహిరంగ సభలకు శ్రీకారం చుట్టారని చెప్పవచ్చును.

అంతరిక్షంలోకి దూసుకెళ్లిన
పిఎస్ఎల్‌వి సి-44
షార్ నుంచి విజయవంతంగా విలువైన ఉపగ్రహాల ప్రయోగం



శ్రీహరికోట నుంచి పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు రెండు విలువైన ఉపగ్రహాల ప్రయోగాన్ని విజయవంతం చేశారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి గురువారం అర్ధరాత్రి పిఎస్ఎల్‌వి సి-44 రాకెట్ చీకట్లను చీల్చుకుంటూ రోదశిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం ఏర్పడిన తర్వాత ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్ల ప్రయోగాల పరంపరలో ఇది 70వది. 2019 సంవత్సరంలో జరిగిన తొలి రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు హుషారుగా ఆనందాన్నిపంచుకున్నారు. అర్ధరాత్రి అంతరిక్షంలోకి పిఎస్ఎల్‌వి రాకెట్ రెండు ఉపగ్రహాలను మోసుకెళ్లింది. అందులో మిలటరీ ఇమేజింగ్ శాటిలైట్‌గా చెప్తున్న మైక్రోశాట్-ఆర్‌ను 14 నిమిషాల వ్యవధిలోనే రాకెట్ నిర్దేశిత కక్ష్యలో చేర్చింది. అతితేలికైన ఉపగ్రహాలను ప్రయోగించేటప్పుడు తక్కువ బరువు గల రాకెట్లను

2లో



దాళ్వా వరి చేను

పశ్చిమలో దాళ్వాకు వంతులవారీ విధానం
◆ తగ్గిన గోదావరి ఇన్‌ఫ్లో
◆ సాగునీటికి సమస్యలే

ఏలూరు, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లాలో కాలువలకు వంతులవారీ విధానం శుక్రవారం నుంచి మొదలుపెట్టారు. ముందుగా తీరప్రాంత మండలాల ఆయకట్టుకు 5 రోజులు తరువాత డెల్టా మండలాలకు 5 రోజులు కేటాయించారు. గోదావరి, సీలేరు ప్రాంతాల నుంచి వస్తున్న ఇన్‌ఫ్లోస్ తగ్గుముఖం పట్టడంతో

2లో

కాంగ్రెస్‌తో పొత్తు లేకపోవడంతో
టిడిపివైపు కోట్ల చూపు
సూర్యప్రకాష్‌రెడ్డితో టిడిపి మంతనాలు

అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి తనయుడు కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. గురువారం రాజధానిలో ఇటు తెలుగుదేశం, అటు కాంగ్రెస్ పార్టీలకు చెందిన సీనియర్‌నేతలే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డితో టిడిపి నేతలతో సంప్రదింపులు జరుగుతున్నారని, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డికూడా టిడిపిలో చేరడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టిడిపి పార్టీలమధ్య పొత్తు ఉండదని ఇరు పార్టీలూ మిత్రపక్షాలుగా కొనసాగినా సంబంధిత పార్టీలకు చెందిన నేతలు పొత్తులు ఆశిస్తున్నా.. పార్టీల అధిష్టానాలు ఒప్పుకోవడం లేదని తెలిసింది. బుధవారం పిసిసి కార్యవర్గ సమావేశం అనంతరం రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీనేతలు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి ఉమెన్ చాందీకూడా ఎపిలో కాంగ్రెస్ ఒంటరిగానే పోటీచేస్తుందని ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని సూర్యప్రకాష్‌రెడ్డి వ్యతిరేకించినట్లు తెలిసింది. రాష్ట్రవిభజన అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి బాగోలేదని ఈ పరిస్థితుల్లో పొత్తుపెట్టుకుంటేనే మంచిదని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్లు తెలిసింది. సూర్యప్రకాష్‌రెడ్డి తన అనుచరులతోకూడా ఈ ఆలోచనను ఖరాఖండిగాచెప్పి రేపోమాపో అనుచరులతో సమావేశమై అనంతరం భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాననికూడా చెప్పినట్లు తెలిసింది. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి రేపోమాపో టిడిపిలో చేరతారని గురువారం ఉండవల్లి ప్రజావేదికలో చర్చ జరిగింది. ఆయన ఇప్పటికే సిఎంను కలిసి చర్చించారు. ఉగ్రనరసింహారెడ్డికి వైఎస్సార్సీ, కాంగ్రెస్‌లో మంచిపట్టుండడంతో ఆయన టిడిపిలో చేరి కనిగిరినుంచి ఎన్నికల బరిలో దిగనున్నారు. ఆయన పార్టీలో చేరడానికి టిడిపి అధిష్టానం ఆహ్వానంకూడా పంపినట్లు తెలిసింది. ఆయనసైతం ఇప్పటికే ఆ నియోజకవర్గంలో తన అనుచరగణంతో చర్చించి టిడిపిలో చేరడానికి నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మొత్తం మీద టిడిపిలోకి భారీఎత్తున వలసలు మొదలయ్యాయి.

వైఎస్సార్సీలో అడుగడుగునా అవమానాలే..

● సొంత తమ్ముడంటూనే అవమానించారు
● నా తండ్రి విగ్రహావిష్కరణకు వెళ్లడానికి ఎవరి పర్మిషన్ అవసరం లేదు: వంగవీటి



గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న రాధాకృష్ణ

విజయవాడ సిటీ, జనవరి 24, ప్రభాతవార్త: నన్ను సొంత తమ్ముడవంటూనే అడుగడుగునా అవమానాల పాల్జేశారు. దిగమింగి నాలుగేళ్లపాటు భరించా. నా తండ్రి వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణకోసం పర్మిషన్ ఎందుకు తీసుకోలేదని నన్ను నిలదీశారు. తట్టుకోలేక బయటికొచ్చానని వైఎస్సార్సీకి రాజీనామా చేసిన వంగవీటి రంగా తనయుడు రాధాకృష్ణ అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్సీకి రాజీనామా చేసిందానికి కొంతమందికి కారణం చెప్పా, మరికొంతమందికి చెప్పలేదు. కానీ జగన్ నేను పార్టీ వీడుతున్న సమయంలో ఫోన్‌కూడా చేయలేదన్నారు. వైఎస్సార్సీలో నాకు జరిగినన్ని అవమానాలు ఇంకెవరికీ జరగకూడదనే నేను పార్టీ మారుతున్నా.. అభిమానులు భోజనం తీసుకొస్తేకూడా తప్పయిపోయిందా? అని మండిపడ్డారు. తన తండ్రి విగ్రహావిష్కరణకు అభిమానులు పిలిస్తే.. తాను వెళ్లానని, దానికి జగన్ తనను ఎవరికి చెప్పివెళ్లావ్, ఇది నా పార్టీఅనడంపై తీవ్రంగా ఖండించారు. తన తండ్రి చనిపోయి 30 ఏళ్లయినా ఆయనను దేవుడుగా నేను భావిస్తా. నేను మాట్లాడే ప్రతిమాట నాకు తెలుసు. నేను నిజమే మాట్లాడుతున్నా. రంగాను గౌరవించాలని జగన్‌కు తెలియదా?అని నిలదీశారు. నాతండ్రి ఆశయ సాధనకోసం, అభిమానులకోసం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాను వెళ్లానన్నారు. జగన్‌పై హత్యాయత్నం జరిగితే.. ఆంధ్రపోలీసులపై నమ్మకంలేక తెలంగాణ పోలీసులను ఎలానమ్మారని ప్రశ్నించారు. నామీద సోషల్ మీడియాలో వదంతులు వచ్చాయన్నారు. నామీద జాలిచూపించానని జగన్ అంటున్నారు. నా తండ్రికి గౌరవం ఇవ్వరామరి? వరుసకు తమ్ముడననే నీవు ఇంత జరుగుతున్నా.. కనీసం ఫోన్ చేశావా?, సీటివ్వనందుకు బాధపడడం లేదు. సూటిపోటి మాటలని రంగాగారిని అవమానిస్తుంటే.. తట్టుకోలేక పార్టీనుండి బయటకొచ్చేశానని రాధాకృష్ణ స్పష్టం చేశారు.

2లో

సిబిఐ కేసు విచారణనుంచి తప్పుకున్న జస్టిస్ సిక్రీ

సెలక్షన్ కమిటీలో ఉన్నందున విచారణ చేయలేనన్న జస్టిస్



న్యూఢిల్లీ, జనవరి 24: సిబిఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం. నాగేశ్వరరావు నియామకాన్ని సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్ విచారణ బెంచ్‌నుంచి తప్పుకుంటున్నట్లు జస్టిస్ ఎకె సిక్రీ చీఫ్‌జస్టిస్‌కు లేఖ రాశారు. అంతేకాకుండా గతంలో సిబిఐ డైరెక్టర్‌గా వర్మను కొనసాగించాలా వద్దా అన్న సెలక్షన్‌ప్యానెల్‌లో సుప్రీంకోర్టు ప్రతినిధిగా కూడా వెళ్లినందున ఇపుడు సిబిఐ తాత్కాలిక డైరెక్టర్‌పై వచ్చిన కేసును విచారించడం సహేతుకం కాదని ఆయన భావించారు. అంతకు రెండురోజుల ముందే చీఫ్‌జస్టిస్‌రంజన్‌గొగోయ్ కూడా ఈ బెంచ్‌పై ఈ పిటిషన్ విచారణనుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. రెండురోజుల తర్వాత ఇపుడు జస్టిస్ ఎకె సిక్రీ కూడా బెంచ్ విచారణనుంచి తనను మినహాయించాలని కోరారు. సిబిఐ డైరెక్టర్‌కేసు విచారణలో తాను పాల్గొనలేనని, సెలక్షన్ కమిటీలో తాను సభ్యునిగా ఉన్నందున తనను తప్పించాలని ఆయన కోరారు. సీనియర్ న్యాయవాది దుష్యంత్‌దవే ఎన్‌జిఒ కామన్‌కాజ్‌తరఫున వాదిస్తున్నారు. అలాగే అంజలి భరద్వాజ్ మాట్లాడుతూ 25వ తేదీ విచారణకూడా ఈకేసులో విపరీత జాప్యం జరిగినట్లుగానే భావించాల్సి ఉంటుందని, కమిటీ సమావేశంలో కొత్త డైరెక్టర్‌ను సిఫారసుచేసి నందున ఈ కేసు విచారణ జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. మొదట చీఫ్‌జస్టిస్ విచారణనుంచి తప్పుకున్న ఈ కేసును గురువారానికి వాయిదా వేసారు. కమిటీ సమావేశం జరగనున్న నేపథ్యంలో మీరుకూడా ఇపుడు తప్పుకుంటున్నందున ఈకేసులో మరింత జాప్యం జరుగుతున్నదని దవే బెంచ్‌దృష్టికి తెచ్చారు. జస్టిస్ సిక్రీ ఇదే విషయమై వివరిస్తూ చీఫ్‌జస్టిస్ రంజన్‌గొగోయ్ పరిపాలనా విభాగంవైపు లేరని, న్యాయపరమైన ఉత్తర్వులు కోర్టులో వెలువరించారని, జస్టిస్ సిక్రీ మాట్లాడుతూ విచారణకు నిర్ణయించినందున ఈకేసునుంచి తప్పుకునే అవకాశం లేదని అయితే కమిటీలో తాను సభ్యునిగా ఉన్నందువల్లనే తనను మినహాయించాలని కోరినట్లు చెపుతున్నారు. అదే పరిపాలనాపరమైన ఉత్తర్వులు వస్తే తాను మందంటే తిరస్కరించేవాడినని, ఆకేసును మరొక బెంచ్‌కు జాబితా అయ్యేదని వెల్లడించారు. ఇపు న్యాయపరంగా వెలువడిన ఉత్తర్వులని, ఈరోజు విచారణ ఉన్నందువల్లనే తాను మిన్నకుండాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అటార్నీజనరల్ వేణుగోపాల్‌సైతం దవే వాదనతో ఏకీభవించి జస్టిస్ సిక్రీ ఈ కేసును వినాలని కోరారు. సెలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్నందువల్లనే ఈ కేసు విచారణనుంచి వెనక్కు తప్పుకుంటున్నట్లు కారణంగా చెపుతున్నారు. న్యాయవాది దవే కేసు విచారణపై మరింతగా పట్టుబడుతున్న నేపథ్యంలో సిక్రీ జోక్యంచేసుకుని దవే మీకంటే పెద్దవాడినని గుర్తుంచుకోవాలని సూచించారు. తిరిగి ఈకేసు విచారణను శుక్రవారానికి వాయిదావేసారు. తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం.ఎన్ రావు నియామకంలో కూడా సెలక్షన్ కమిటీని ప్రభుత్వం ఉల్లంఘించిందని అందువల్లనే ఆయన నియామకాన్ని సవాల్‌చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని న్యాయవాదులు పేర్కొంటున్నారు. జనవరి పదవ తేదీ ఎంఎన్‌రావును నియమించినందున సెలక్షన్ కమిటీని సంప్రదించలేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. తాత్కాలిక డైరెక్టర్ నియామకంలో కూడా పారదర్శకత కొరవడిందని ప్రభుత్వం ఈ నియామకాన్ని సెలక్షన్ కమిటీ సార్యంలో చేయాల్సి ఉండగా బైపాస్‌చేసి నియమించిందని సీనియర్ న్యాయవాది వాదించారు.

గజరాజులపై జాయింట్ ఆపరేషన్

- ఏజెన్సీలో ఏనుగుల స్వైరవిహారం.. ఆందోళనలో రైతాంగం
- నష్టపరిహారాన్ని అందజేస్తాం: అటవీ అధికారులు

విజయనగరం, జనవరి 24, ప్రభాతవార్త జిల్లా ప్రతినిధి: ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నకు అడుగడుగునా కష్టాలే. ఒకపక్క పండిన పంటను ఆశించిన ధరకు అమ్ముకుందామంటే సరైన గిట్టుబాటు ధర రావడం లేదు. మరోపక్క ప్రకృతి ప్రకోపం. అరకొరగా పండిన పంటలు అడపాదడపా వచ్చే తుఫానులతో పూర్తిగా ధ్వంసమై రైతన్నను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. దీనికితోడు ఏనుగుల దాడి ఇలా అన్ని రకాలుగా నష్టాలే. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గజరాజులు సృష్టిస్తున్న బీభత్సం అంతాఇంతా కాదు. గత ఆరు నెలలుగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లోని పార్వతీపురం, సీతంపేట ఏజెన్సీ ప్రాంతాలతోపాటు శివారు మైదాన ప్రాంతాలలోసైతం ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ.. పంటలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇవి ఎక్కువగా పంటపొలాల్లో సంచరిస్తూ రైతన్నకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఈ సమస్యను అరికట్టేందుకు అటవీశాఖాధికారులు అనేకవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవేవీ ఫలించలేదు.

వాస్తవానికి పొరుగున ఉన్న ఒడిస్సా నుండి జిల్లా సరిహద్దుల్లోకి ఇవి ఎక్కువగా ప్రవేశిస్తుండడం, వాటిని తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టడం పరి పాటిగా మారిపోయింది. మరోవైపు ఏనుగుల పునరుత్పత్తి సమయం కావడంతో అవి ఒక్కొక్కసారి క్రూరత్వాన్ని ప్రదర్శించి మనుషులపై దాడి చేస్తున్నాయి.



పంట పొలాల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపు

ఇటీవల ఒక రైతును ఈ విధంగానే పొట్టన పెట్టుకున్నాయి, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ రైతులు కాలం వెళ్లదీస్తున్నారు. ఈ సమస్య తీవ్రరూపం దాల్చి ఇరు రాష్ట్రాలకు సవాల్‌గా మారింది. దీంతో ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులు కలిసి కార్యాచరణ చేపడితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావించారు. ఈమేరకు గురువారం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఆంధ్రా ఒడిస్సా జాయింట్ కో-ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఒడిస్సా, ఆంధ్రా రాష్ట్రాల అటవీ రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ రాహుల్ పాండే మాట్లాడుతూ ఏజెన్సీలో ఏనుగుల దాడులతో జరుగుతున్న నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని పంటనష్టం, ప్రాణనష్టం జరిగిన మూడు రోజుల్లోనే ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఏనుగుల దాడితో నష్టపోయిన రైతులకు వరి పంటలకు హెక్టార్‌కు ఆరు వేలు, పండ్ల తోటలకు హెక్టార్‌కు 25 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందజేస్తామన్నారు. అలాగే వివిధ సమయాల్లో ఏనుగుల దాడితో పంట నష్టాన్ని చవిచూసిన వారికి 31 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు.

అంతరిక్షంలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి సి-44

≫ నిర్మించడం పిఎస్ఎల్‌వి సి-44తోనే మొదలైంది. భూమికి 274 కిలోమీటర్ల దూరంలోని సూర్యానువర్తన ధ్రువకక్ష్యలో 740 కిలోల బరువు ఉన్న మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహాన్ని పిఎస్ఎల్‌వి సి-44 ప్రవేశపెట్టింది. భారతీయ శాస్త్రవేత్తలకు గఘన విజయాలలో ఎంతో సహకరించిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 46వ ప్రయోగం కాగా, శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి 35వ రాకెట్ ప్రయోగం. భారతీయ ఇమేజింగ్ శాటిలైట్ మైక్రోశాట్-ఆర్ అంతరిక్ష కక్ష్యలో చేరిన తర్వాత ఇస్రో చైర్మన్ డాక్టర్ కె శివన్‌తో పాటు ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు ఒకరినొకరు అభినందించుకున్నారు. అనంతరం ఈ రాకెట్ ప్రయాణం ఆగకుండా నాల్గవ దశలో భద్రంగా అమర్చిన కలాం శాట్‌తో పాటు వడివడిగా అడుగులేస్తోంది. సుమారు 15 గంటల పాటు ఈ నాల్గవ దశ ప్రయాణించి భూమికి 450 కిలోమీటర్ల దూరం వద్ద ఇస్రో శాస్త్రవేత్తలు కొత్తగా నిర్దేశించిన పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ప్లాట్‌ఫారం కక్ష్యకు చేరుకునేలా ప్రయోగాన్ని నిర్దేశం చేశారు.

రాకెట్ ప్రయోగం జరిగిందిలా..

గురువారం అర్ధరాత్రి 11.37 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్‌వి సి-44 రాకెట్ ప్రయోగించారు. ఈ సారి కొన్ని మార్పులతో శాస్త్రవేత్తలు రూపొందించిన పిఎస్ఎల్‌వి రాకెట్‌లోని కేవలం రెండు స్ట్రాపాన్లు 69 సెకన్లలోనే అంటుకున్నాయి. అనంతరం రాకెట్ మొదటి, రెండవ దశలు ముగించుకుని మూడవ దశను పూర్తి చేసుకునే సరికి భూమికి 273 కిలోమీటర్ల దూరానికి రాకెట్ దూసుకెళ్లింది. ఆ సమయంలో ఒక సెకనుకు ఏకంగా 6529 మీటర్ల వేగంతో రాకెట్ పయనించింది. కీలకమైన నాల్గవ దశ అంటుకున్న తర్వాత ఆ ఇంజన్‌ను కటాఫ్ చేశారు. ఆ తర్వాత ఇమేజింగ్ శాటిలైట్ మైక్రోశాట్-ఆర్‌ను కక్ష్యలోకి విడిచిపెట్టారు. దేశ రక్షణ అవసరాల కోసం, ముఖ్యంగా జలాంతర్గాములపై నిఘా కోసం ఇస్రో రూపొందించిన ఈ మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహం కక్ష్యకు చేరడంతో శాస్త్రవేత్తలు తొలివిజయం సాధించినట్లయింది. మలి విజయం కోసం ప్రస్తుతం శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారు. పిఎస్-4 ఇంజన్‌ను పలుమార్లు షటాఫ్, రీస్టార్ట్‌లతో దాన్ని ఒక ఉపగ్రహంలాగా మరో కక్ష్యకు చేర్చే ప్రయత్నంలో ఉన్నారు. ఈ కీలకమైన పిఎస్-4 దశలోనే 1.2 కిలోల బరువు ఉన్న కలాంశాట్ అమర్చి ఉంది. తమిళనాడులోని స్టుడెంట్స్ అక్కడి స్పేస్ కిడ్స్ ఇండియా సహకారంతో నిర్మించిన ఈ 10 సెంటీమీటర్ల చతురస్రాకారంలోని కలాంశాట్ పిఎస్-4లో అంటిపెట్టుకుని శాస్త్రవేత్తలకు సమాచారం అందించనుంది. రిఫాక్ షార్క్ అనే 18 ఏళ్ల తమిళనాడు విద్యార్థి ఈ కలాంశాట్‌ను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు.

ఒక కక్ష్య నుంచి మరో కక్ష్యకు...

పిఎస్ఎల్‌వి సి-44 రాకెట్ విజయవంతంగా మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని కక్ష్యకు విడిచిపెట్టిన అనంతరం ఈ రాకెట్‌లోని కీలకమైన నాల్గవ దశ మరో కక్ష్య వైపు పయనిస్తోంది. ఇది 15 గంటల పాటు అంతరిక్షంలో నడక సాగించనుంది. ఇటువంటి ప్రయోగాలు ఇస్రోకు కొత్త కాకపోయినప్పటికీ ఈసారి కక్ష్య నుంచి కక్ష్యకు రాకెట్‌లోని ఒక దశను ఉపగ్రహంలాగా మార్చడం, అందులోనే మరో నానో శాటిలైట్‌ను ఉంచడం వంటి పలు ప్రయోగాలకు శ్రీకారంచుట్టినట్లయింది. ప్రస్తుతం నాల్గవ దశ ఒక ఉపగ్రహంలాగా అంతరిక్ష పయనం చేయడాన్ని శాస్త్రవేత్తలు జాగ్రత్తగా గమనిస్తున్నారు. అందులోని లిథీనియం బ్యాటరీ, సోలార్ ప్యానళ్ల ద్వారా బుల్లి ఉపగ్రహం కలాంశాట్ పనిచేసేందుకు కూడా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఖర్చులు తగ్గిస్తున్న ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎన్నో రాకెట్లు, మరెన్నో ఉపగ్రహాలు రూపొందించి ప్రయోగిస్తున్నప్పటికీ గురువారం అర్ధరాత్రి చేపట్టిన పిఎస్ఎల్‌వి సి-44 రాకెట్ నిర్మాణంలో...ప్రయోగంలో వినూత్న మార్పులకు శ్రీకారంచుట్టింది. ఈ మార్పులతో చాలావరకు ఖర్చులు కూడా తగ్గడం విశేషం. రాకెట్ నిర్మాణంలో రెండు స్ట్రాపాన్లు మాత్రమే ఉపయోగించడం, నాల్గవ దశను వ్యర్థంగా ఉంచకుండా అందులో నానో ఉపగ్రహాన్ని ఉంచి మరో ఉపగ్రహంలాగా వేరే కక్ష్యలోకి చేర్చడం వంటి కార్యక్రమాల వలన ఇస్రోకు రాకెట్ ప్రయోగాల పరంగా ఖర్చులు తగ్గించే అవకాశం ఏర్పడిందని అంటున్నారు. చైర్మన్‌గా డాక్టర్ కె శివన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు సరికొత్త ప్రయోగాలు చేపడుతున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY : Draw No:189 DrawDate on:24/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 189671
2nd Prize Rs.7,000/- 42277
3rd Prize Rs.3,500/-
13031 13555 27120 30422 35525
37670 56031 62006 62406 76401
4th Prize Rs.200/-
0580 1164 2652 2865 4912 6079 7516
8209 8510 8617
5th Prize Rs.100/-
0034 0644 0789 2481 2582 5796 6003
6485 8720 9674
6th Prize Rs.50/-
0106 1387 2376 4268 5944 7578 8733
0119 1407 2404 4547 5974 7705 8855
0126 1481 2565 4604 5986 7742 8988
0211 1516 2631 4666 6177 7798 9103
0349 1652 2648 4831 6508 7907 9251
0461 1669 2922 5019 6529 7910 9538
0582 1680 2973 5080 6533 8232 9557
0662 1791 3001 5127 6583 8247 9654
0768 1801 3285 5298 6607 8403 9725
1012 1808 3659 5316 6878 8465 9884
1045 1899 3791 5405 7099 8540
1122 2120 3979 5578 7227 8570
1172 2168 4025 5649 7301 8636
1294 2182 4124 5717 7478 8650
1366 2375 4213 5754 7538 8705

KUIL SERIES
1st Prize Rs.50,000/- 533343
2nd Prize Rs.7,000/- 24679
3rd Prize Rs.3,500/-
19433 30579 34067 48617 51236
55528 81679 82707 85861 92117
4th Prize Rs.200/-
1460 1479 2832 3787 3822 5884 6171
6953 7566 9994
5th Prize Rs.100/-
0838 1355 2181 2244 2307 3127 4897
6257 8503 9327
6th Prize Rs.50/-
0021 1528 3253 4875 6029 7432 9402
0029 1617 3303 4927 6230 7536 9481
0041 1722 3345 5206 6232 7714 9523
0067 1772 3461 5212 6248 7848 9592
0137 2059 3518 5214 6390 7874 9595
0396 2076 3536 5719 6438 8003 9713
0439 2380 3635 5769 6477 8148 9810
0452 2399 3850 5830 6516 8558 9905
0483 2451 4033 5854 6764 8640 9913
0842 2510 4216 5871 6924 8709 9930
0936 2929 4302 5883 6984 8790
1044 2988 4303 5902 6998 8945
1177 2998 4588 5931 7112 8973
1318 3047 4625 5995 7281 9355
1323 3232 4870 6024 7325 9385

ROSA DEER PLATINUM THURSDAY : Draw No:189 DrawDate on:24/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 865633
2nd Prize Rs.7,000/- 68776
3rd Prize Rs.3,500/-
16170 23508 31480 52595 55847
61049 63221 67799 83166 98618
4th Prize Rs.200/-
0361 2107 2356 3953 4480 5368 7149
8497 9033 9696
5th Prize Rs.100/-
0281 1683 3445 4215 4585 5306 5495
5789 7563 9823
6th Prize Rs.50/-
0023 1531 2542 3596 5489 6568 8651
0210 1711 2571 3691 5579 6596 8678
0335 1758 2799 3950 5610 6950 8869
0473 1797 2821 4109 5640 7085 9009
0636 1858 2895 4196 5677 7094 9451
0787 1938 2912 4265 5695 7115 9541
0955 2018 2940 4562 5875 7404 9620
1078 2188 2942 5002 6047 7503 9703
1169 2267 2989 5022 6061 7508 9774
1218 2281 3123 5074 6089 7741 9969
1338 2351 3154 5106 6100 8033
1352 2414 3208 5160 6103 8054
1402 2415 3260 5238 6129 8076
1405 2484 3295 5361 6188 8268
1424 2503 3580 5409 6479 8500

DEER SERIES
1st Prize Rs.50,000/- 127302
2nd Prize Rs.7,000/- 18545
3rd Prize Rs.3,500/-
16032 16772 26825 47471 48502
72632 73428 92006 94835 95770
4th Prize Rs.200/-
1055 1147 3422 4262 5804 7481 7625
8260 8297 8513
5th Prize Rs.100/-
0001 0203 2432 3379 3671 3924 4682
6752 7342 9070
6th Prize Rs.50/-
0046 1503 2876 4197 5840 7498 8701
0170 1648 2884 4250 5846 7514 8819
0305 1761 2954 4521 5909 7570 9084
0413 1833 3002 4611 6093 7605 9117
0458 1867 3212 4641 6194 7766 9359
0495 2132 3301 4649 6303 7898 9466
0683 2146 3393 4707 6498 7965 9492
0706 2170 3405 4922 6883 8030 9756
0899 2227 3417 4937 6928 8074 9759
0907 2274 3619 5101 6987 8175 9988
0939 2276 3948 5354 7029 8299
1131 2335 4034 5379 7167 8311
1240 2405 4043 5478 7209 8363
1326 2517 4046 5503 7350 8401
1445 2700 4145 5517 7467 8407

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:189 DrawDate on:24/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 245434
2nd Prize Rs.7,000/- 77943
3rd Prize Rs.3,500/-
15434 17774 28626 35267 53237
53813 57276 78643 91987 95455
4th Prize Rs.200/-
2626 4539 5188 6626 7296 7935 8509
9107 9718 9773
5th Prize Rs.100/-
0403 1350 2221 3978 4257 4510 4869
7366 8367 9302
6th Prize Rs.50/-
0006 1412 2856 4351 5780 7499 8906
0153 1436 2878 4368 5900 7507 9052
0169 1558 2939 4449 5940 7721 9072
0172 1678 2950 4499 6041 7825 9090
0438 1790 3252 4554 6181 7890 9136
0518 1813 3279 4599 6202 8053 9458
0701 1930 3333 4676 6567 8164 9476
0709 1965 3385 4792 6875 8231 9684
0726 2050 3419 4809 6895 8392 9758
0771 2476 3802 4816 6939 8494 9936
0774 2514 3817 4863 7069 8508
0953 2701 4084 4947 7071 8645
0996 2769 4117 4999 7272 8787
1249 2772 4220 5428 7282 8827
1296 2815 4271 5734 7297 8829

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 241516
2nd Prize Rs.7,000/- 89684
3rd Prize Rs.3,500/-
01279 08597 24107 43917 46498
60718 65703 82238 94058 98159
4th Prize Rs.200/-
0677 1314 2194 2480 3172 3701 5194
5257 6562 8244
5th Prize Rs.100/-
0569 0682 1560 1776 2525 3921 5534
6630 8488 9422
6th Prize Rs.50/-
0182 1798 3055 4462 5948 7259 8931
0219 1812 3107 4465 6076 7273 8983
0254 1910 3146 4477 6161 7472 9226
0304 2066 3187 4526 6256 7522 9239
0560 2119 3199 4555 6396 7541 9346
0601 2222 3255 4640 6457 7542 9470
0871 2402 3305 4644 6490 7554 9554
1004 2410 3395 4903 6493 7835 9644
1047 2531 3401 5045 6580 7912 9704
1209 2596 3760 5223 6737 7933 9724
1312 2642 3769 5431 6753 7985
1487 2793 4180 5638 6951 8115
1496 2852 4288 5683 6962 8441
1651 2886 4319 5762 6978 8580
1688 2918 4330 5812 7199 8729

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:189 DrawDate on:24/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 555925
2nd Prize Rs.7,000/- 82462
3rd Prize Rs.3,500/-
13148 26547 30687 35928 40458
42003 46718 76295 79897 85380
4th Prize Rs.200/-
0044 2039 2541 4361 4916 5151 6795
6976 7438 9559
5th Prize Rs.100/-
0538 0618 1121 2983 3407 4242 4653
5606 6956 7454
6th Prize Rs.50/-
0035 1527 2920 5011 6770 8320 9616
0321 1549 2933 5042 6778 8534 9697
0732 1644 3095 5385 6909 8542 9721
0743 1743 3100 5403 6911 8552 9769
0916 1844 3454 5716 6932 8560 9837
1008 1890 3588 5736 6961 8811 9858
1050 1916 3805 5896 7260 8892 9900
1146 1992 3883 6036 7313 9014 9925
1158 2042 3930 6252 7351 9149 9963
1285 2165 3989 6299 7355 9193 9980
1426 2273 4121 6386 7409 9231
1451 2295 4201 6404 7668 9404
1462 2305 4857 6510 7834 9417
1476 2340 4956 6703 8155 9468
1488 2839 4965 6724 8233 9547

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 812119
2nd Prize Rs.7,000/- 75884
3rd Prize Rs.3,500/-
03262 13598 14179 18537 24973
32683 40573 61207 72932 79538
4th Prize Rs.200/-
0019 0710 1144 2364 2678 2778 6250
7046 8394 9812
5th Prize Rs.100/-
0898 1929 2283 3549 3824 3957 4668
4739 7647 9689
6th Prize Rs.50/-
0111 1828 3597 4840 5905 7738 8957
0397 1908 3723 4841 5910 7784 9076
0427 2096 3736 4986 5927 7941 9186
0555 2330 3928 5128 6082 7982 9347
0711 2338 4019 5265 6160 8008 9442
0991 2390 4101 5363 6260 8095 9591
1152 2568 4151 5389 6345 8228 9665
1235 2684 4178 5433 6417 8236 9797
1371 2709 4230 5523 6751 8248 9808
1419 2717 4252 5531 6803 8278 9830
1453 2723 4272 5583 6901 8499
1620 2907 4473 5600 6931 8721
1706 3157 4474 5768 7173 8744
1745 3233 4580 5809 7217 8820
1784 3514 4833 5903 7252 8822

SWARNALAXMI SILVER THURSDAY
Draw No:189 DrawDate on:24/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 683504
2nd Prize Rs.7,000/- 22278
3rd Prize Rs.3,500/-
19226 19386 30628 45264 48169
51903 54935 66417 74028 87113
4th Prize Rs.200/-
0234 4415 4884 5179 7070
7103 7785 8153 8793 9658
5th Prize Rs.100/-
0897 2650 2722 4294 6040
6281 7851 8304 8903 9815
6th Prize Rs.50/-
0007 0959 1697 2300 2771 3485 4096 4855 5484 5965 6385 7288 8662 9260 9918
0076 0962 1818 2396 2779 3617 4120 4859 5663 6186 6428 7557 8742 9271 9990
0094 1248 1829 2397 2860 3735 4247 5015 5690 6234 6495 7558 8844 9341
0162 1287 1883 2537 2872 3865 4609 5218 5707 6237 6639 7716 8859 9586
0404 1440 1913 2623 2925 3942 4714 5220 5710 6272 7032 7724 8874 9834
0769 1505 2058 2656 2961 3946 4826 5231 5782 6314 7148 7750 9108 9843
0775 1614 2248 2699 3227 3994 4847 5378 5836 6365 7203 7962 9194 9899

ప్రతిపక్షనేత జిల్లాపైనే బాబు చూపు

- రెండు రోజులుగా కడప జిల్లా నేతలతో భేటీ అవుతున్న సిఎం
- రాజంపేట ఎంపి అభ్యర్థిగా డికె, కడప ఎంపి అభ్యర్థిగా ఆది?

అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: సిఎం చంద్రబాబు ప్రతిపక్షనేత జగన్ సొంత జిల్లాలో గెలుపు గుర్రాలకే టిక్కెట్ ఇవ్వడానికి గత మూడు రోజులుగా ఆ జిల్లా నేతలతో ముఖ్యమంత్రి ప్రజా వేదికలో భేటీలమీద భేటీలు నిర్వహిస్తూ వర్గపోరు ఎదుర్కొంటున్న ఇరు వర్గాలను ఏకంచేస్తూ ఏకాంతంగా చర్చలు జరుపుతున్నారు. గురువారం రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థిగా మాజీ ఎంపీ దివంగతనేత డి.ఆదికేశవ నాయుడు తనయుడు శ్రీనివాస్‌ను తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. గతంలో శ్రీనివాస్ టిడిపి, ప్రజారాజ్యం పార్టీల తరపున రాజంపేట పార్లమెంట్ నుంచి పోటీచేసి ఓటమి చవిచూశారు. ఆయనకు చిత్తూరు, కడప జిల్లాల్లో బాగా పరిచయం ఉన్న నేపథ్యంలో ఆయనను తెరపైకి తెచ్చారు. ఇక కడప పార్లమెంటరీ నుంచి రాష్ట్ర మంత్రి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని బరిలో దింపే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒకవేళ మాజీమంత్రి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ రామసుబ్బారెడ్డి ఒప్పుకున్న ఆయనకైనా పార్టీ టిక్కెట్ ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. అలాగే జిల్లాలో పార్టీ టిక్కెట్లకోసం రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో పోటీ తీవ్రంగా ఉండడంతో ఆరెండు నియోజకవర్గాలతోపాటు మిగిలిన నియోజకవర్గాల్లో ఇప్పటికే బాబు అభ్యర్థుల ఎంపికపై ఇంచుమించు నిర్ణయం తీసుకొన్న మరోవారం పదిరోజుల్లో తుది సర్వేల అనంతరం ప్రకటించే అవకాశాలున్నాయి. ఇక రాయచోటి నియోజకవర్గ విషయానికొస్తే పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ఎస్ పాలకొండ్రాయుడు తనయుడు ప్రసాదుబాబులు పోటాపోటీగా టిక్కెట్‌కోసం బాబుపై ఒత్తిడి తెస్తున్నారు. ఒక రాజంపేట అసెంబ్లీ విషయానికొస్తే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి వైసీపీలో చేరడంతో ఆయన స్థానంలో పోటీచేయడానికి క్ష త్రీయ కులము, బలిజ(కాపు) సామాజికవర్గ నేతలు పోటీపడుతున్నారు. క్షత్రియ సామాజిక వర్గంనుంచి ప్రముఖ న్యాయవాది కె.శరత్‌కుమార్ రాజు రాష్ట్రంలోను కర్నాటకలో విద్యాసంస్థలు నెలకొల్పిన రాజు విద్యాసంస్థల అధినేత సి.జగన్మోహనరాజు, రెడ్‌బస్ రూపకర్త చరణ్‌కుమార్ రాజులు పోటీపడుతుండగా బలిజ (కాపు) సామాజిక వర్గానికి చెందిన ఐదారుగురు నేతలు టిక్కెట్‌కోసం పోటీపడుతుండగా అనూహ్యంగా మాజీ ఎమ్మెల్సీ బి.చంగల్‌రాయుడి పేరు తెరపైకి తెచ్చారు. ఇక జమ్మలమడుగు విషయానికొస్తే మాజీ మంత్రి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పి.రామసుబ్బారెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే రాష్ట్రమంత్రి పి.ఆదినారాయణరెడ్డిలు పోటాపోటీ గా టిక్కెట్ ఆశిస్తున్నారు. రామసుబ్బారెడ్డి పిన తల్లి పి.లక్ష్మీదేవమ్మ పోటీచేయడానికి గురువారం సంసిద్ధత వ్యక్తంచేశారు. ఆ ముగ్గురు నేతలు జమ్మలమడుగు స్థానాన్నే ఆశిస్తున్నారు. ముఖ్యమంత్రి గత కొంతకాలంగా వారిమధ్య పంచాయితీ చేస్తూ వస్తున్నారు. అయితే సంబంధిత నాయకుల వర్గీయులుమాత్రం ఇరువురు నేతలపై అసెంబ్లీనుంచే పోటీచేయాలని ఒత్తిడి చేస్తు న్నారు. చివరికి గురువారం రామసుబ్బారెడ్డి, ఆదినారాయణరెడ్డిమధ్య సిఎం చర్చలు జరిపి ఒకరికి కడప పార్లమెంట్ మరొకరికి జమ్మల మడుగు అసెంబ్లీని కోరుకోవాలని ఇద్దరు నేతలూ ఏకాభిప్రాయానికి రావాలని బాబు సూచించారు. అయితే ఇరువురు నేతలు పార్టీ అధిష్టానమే నిర్ణ యం తీసుకోవాలని బాబుతో అన్నారు. బాబు మాత్రం నేతల అభిప్రాయాల మేరకే అభ్యర్థి ప్రకటన ఉంటుందని ప్రకటించారు.

ఎస్సీ, ఎస్టీ చట్టసవరణపై స్టేకు సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 24: ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ నిరోధక చట్టసవరణలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఎస్‌సి, ఎస్‌టి వేధింపుల కేసులో నిందితుడికి బెయిల్ లభించకుండా కేంద్రం తీసుకొచ్చిన చట్ట సవరణను సవాల్‌చేస్తూ దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు స్టేఇచ్చేందుకు అంగీకరించలేదు. ఎస్‌సి, ఎస్‌టి వేధింపులకు పాల్పడిన వారిపై ఎలాంటి విచారణలేకుండానే అరెస్టు చేసేందుకు ఈ సవరణ చట్టం అనుమతిస్తోంది. ఎస్‌సి,ఎస్‌టి చట్టానికి కేంద్రం చేసిన కొత్త సవరణలు న్యాయవిరుద్ధమని ప్రకటించాలని పిటిషనర్లు కోరారు.ఐతే దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది. ఈ చట్టానికి సంబంధించిన గతేడాది మార్చి 20న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై వచ్చిన రివ్యూ పిటిషన్లను, రాజ్యాంగ సవరణలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను ఒకేసారి విచారణ చేస్తామని వెల్లడించింది. జస్టిస్ ఎకె సిక్రీ నేతృత్వంలోని న్యాయస్థానం వెల్లడించింది. వీటిపై మధ్యంతర ఆదేశాలు ఇవ్వడం కుదరదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. అలాగే ధర్మాసనం ఈ అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి పరిశీలనకు పంపింది. ఈ పిటిషన్లపై విచారణకు జస్టిస్ లలిత్‌ను చేర్చి తిరిగి ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. గత ఏడాది ఎస్‌సి, ఎస్‌టి చట్టంపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో జస్టిస్ లలిత్ భాగమైనందున ఆయన్ను ధర్మాసనంలో చేర్చాలని కోరింది. ఎస్‌సి, ఎస్‌టి చట్టాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగులను వేధిస్తున్నారని...అందువల్ల ఈ చట్టం కింద ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు ఒక ఫిర్యాదుచేస్తే ఎలాంటి విచారణ లేకుండా కేసు నమోదు చేయగానే వెంటనే అరెస్టులు చేయకూడదని, ఒక ప్రభుత్వఉద్యోగిపై ఎవరైనా ఎస్‌సి, ఎస్‌టి సామాజికవర్గానికి చెందినవారు ఫిర్యాదుచేస్తే సంబంధిత అధికారులుముందుగా విచారణచేపట్టాలని, తప్పునితేలితేనే అరెస్టుచేయాలంటూ సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. ముందస్తు బెయిలుకూడా ఇవ్వాలని గత ఏడాది మార్చి 20న సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అంతేకాదు ముందస్తు బెయిలుకూడా పొందే అవకాశం ఉందంటూ పేర్కొంది. ఐతే దీన్ని దళిత సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశవ్యాప్తంగా దళిత సంఘాలు భగ్గుమన్నాయి. హింస చెలరేగడంతో ప్రభుత్వం జోక్యం చేసుకుంది. దీనిపై పార్లమెంటు చట్టసవరణ చేస్తూ ముందస్తు బెయిలు అంశాన్ని తొలగించింది.ఎస్‌సి ఎస్‌టి చట్టంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందనే ఆందోళనతో గత ఏడాది ఆగస్టు 9న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని యథావిధిగా ఉంచుతూ కేంద్రం ఎస్‌సి, ఎస్‌టి వేధింపు నిరోధక చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా పార్లమెంటు ఆమోదించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి ఫిర్యాదులపై తక్షణ అరెస్టులను నిలువరించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను తోసిపుచ్చుతూ ప్రభుత్వం నూతన సవరణలు చేపట్టింది. ఈచట్టానికి కోరలు తెచ్చేలా పార్లమెంట్‌లో ప్రభుత్వం సంబందిత చట్టానికి నూతన సవరణలు ప్రతిపాదించింది. అంతేకాదు ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసేందుకు ఎలాంటి విచారణ అక్కర్లేదని పార్లమెంటు అభిప్రాయపడింది. ఎస్‌సి, ఎస్‌టి చట్టసవరణ 2018 ప్రకారం నిందితుడికి ముందస్తు బెయిల్ ఇవ్వరు.

వైఎస్సార్సీలో అడుగడుగునా అవమానాలే..

≫వంద కోట్లు తీసుకుని వేరే పార్టీలో చేరుతున్నట్లు వచ్చిన వదంతులపై ఆయన మాట్లాడుతూ నా ఊపిరున్నంతవరకూ మా నాన్న పేరు చెడగొట్టబోనని ఖరాఖండిగా చెప్పారు. మీ తండ్రిని చంపిన పార్టీలోకి ఎలా వెళతారంటూ వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. వ్యక్తులు చేసిన పనికి పార్టీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. నాకు చాలా బాధనిపించింది. కొంతమంది వ్యక్తులు చేసింది పార్టీకి పూయడం సమంజసం కాదన్నారు. రంగాను అభిమానించేవాళ్లు అన్ని పార్టీల్లో ఉన్నారు. ఏ పార్టీ అనేది ముఖ్యం కాదన్నారు. రంగాది ఒక వ్యవస్థ, పది మందికి ఉపయోగపడాలని చంద్రబాబు పిలిచారు. నా వాళ్లను నేను కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉందని, నా తండ్రి ఆశయాలే నాకు ముఖ్యమన్నారు. పదవికోసం పార్టీలోకి రాలేదు. నేను పోయేవరకూ ఒకటే చెబుతున్నా.. నా తండ్రి ఆశయాల సాధనే నాకు ముఖ్యమంటూ మరోమారు కుండబద్దలు కొట్టారు.

పశ్చిమలో దాళ్వాకు వంతులవారీ విధానం

≫ నీటి పారుదల శాఖాధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. డెల్టాలో దాదాపుగా దాళ్వా వరి నాట్లు పూర్తయ్యాయి. ఇంతవరకూ ఎక్కడా మంచినీటి సమస్యలు తలెత్తలేదు. రొయ్యల చెరువుల నష్టాలతో చాలామంది రైతులు గట్లు పడగొట్టి తిరిగి వరి చేలుగా మార్చారు. దీంతో వరిసాగుకూడా పెరిగింది. జిల్లాలో 4.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. పట్టిసీమకు డిసెంబరు 5 నుంచి నీటి సరఫరా నిలిపివేసారు. అప్పటినుంచి డెల్టాకు 5 వేల క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తూవచ్చారు. ఇన్‌ఫ్లో తగ్గుముఖంపట్టాక 4 వేల క్యూసెక్కులు తగ్గించారు. నీటి సరఫరా మరీదారుణంగా సడిపోకమునుపే చర్యలు చేపట్టే దశగా వంతులవారీ విధానాన్ని మొదలుపెట్టారు. ఈ ఏడాది ఏప్రిల్ 15కల్లా కాలువలు కట్టివేసి ఆధునీకరణ పనులు చేపట్టాలని భావిస్తున్నారు. రూ. 200 కోట్లమేర పనులు చేపట్టాల్సి ఉన్నా.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవచ్చునని అధికారులు భావిస్తున్నారు. ఎంతలేదన్నా అత్యవసర పనులు రూ. 50 కోట్లు వరకూ పనులుచేయటం జరుగుతుందని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితులను బేరీజువేస్తూ ఫిబ్రవరి రెండో పక్షం నుంచి డెల్టాలో నీటిఎద్దడి ఉండగలదని భావిస్తున్నారు.

వారం - వర్జ్యం

25-1-2019 శుక్రవారం
శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ
పంచమి సా. 6.18
ఉత్తర సా. 4.26
వ. రా. 12.21-1.52వ
రా. ఉ. 10.30-12.00
యమ మ. 3.00-4.30

వార్తాఫలం

మేషం: నైపుణ్యతకు మంచిరోజుగా ఉంటుంది. ధనలాభాలు, ఆరోగ్యం మిశ్రమం.

వృషభం: స్థిరాస్తియందు పరిశీలనలు చేస్తారు. ఉన్నతమైన గౌరవం లభిస్తుంది. సుఖం.

మిథునం: వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో మంచి అభివృద్ధిని సాధిస్తారు. ఆదాయం కంటే వ్యయం ఎక్కువ.

కర్కాటకం: మీ నైపుణ్యతకు మంచిరోజుగా పరిగణనలో ఉంటుంది. ధనలాభాలు, ఆరోగ్యం మిశ్రమం.

సింహం: ఈ రోజు అన్ని రంగాల వారికి పరిస్థితులు అనుకూలిస్తాయి. శుభాలు పొందుతారు.

కన్య: నైపుణ్యతకు మంచిరోజుగా పరిగణనలో ఉంటుంది. ధన బాధలు, ఆరోగ్యం మిశ్రమం.

తుల: దైవ బలంతో సమస్యలు పరిష్కారం. అప్పులు తీరుతాయి. జాగ్రత్త అవసరం.

వృశ్చికం: మీ నైపుణ్యతకు మంచిరోజుగా పరిగణనలో ఉంటుంది. ధన లాభాలు, ఆరోగ్యం మిశ్రమం.

ధనస్సు: దైవ బలంతో సమస్యలు పరిష్కారం. అప్పులు తీరుతాయి. జాగ్రత్త అవసరం.

మకరం: నైపుణ్యతకు మంచిరోజుగా ఉంటుంది. ధనలాభాలు. ఆరోగ్యం మిశ్రమం.

కుంభం: దైవ బలంతో సమస్యలు పరిష్కారం. అప్పులు తీరుతాయి. జాగ్రత్త అవసరం.

మీనం: నూతన ఆలోచనలు, స్థిరాస్తి విషయాలపై దృష్టి సారిస్తారు. రాజకీయ ప్రతిభలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

గణతంత్ర వేడుకలకు ఢిల్లీ ముస్తాబు



న్యూఢిల్లీ, జనవరి 24, ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశ రాజధాని ముస్తాబ య్యింది. 70వ గణతంత్ర దినోత్సవం...మరోవైపు బాపూజీ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. అందుకనుగుణంగా ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. గాంధీని స్మరించుకొనేలా కార్యక్ర మాలకు సన్నాహాలు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఢిల్లీ రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ముమ్మరంగా వాహనాలను తనిఖీలు చేపడుతున్నారు. అనుమానం వచ్చిన వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా రాజ్ పథ్‌లో పరేడ్ రిహార్సల్స్ కూడా జరిగాయి. ఈ రిహార్సల్స్ చూసేందుకు పాఠశాలల విద్యార్థులకు అనుమతినిచ్చారు. ఈ పరేడ్ చూసిన వారూ సంతోషం వ్యక్తం చేశారు. పరేడ్ అద్భుతంగా ఉందంటూ విద్యార్థులు పేర్కొన్నారు.

జాతిపిత మహాత్మగాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. బాపూజీ జీవితాన్ని ప్రతిబింబించేలా శకటాలు సిద్ధం చేస్తున్నారు. ఈ ఏడాది దక్షిణాఫ్రికా అధ్యక్షుడు, బ్రిక్ దేశాల భాగస్వామి సిరిల్ రాంపోసా ముఖ్య అతిథిగా రానున్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రముఖ విదేశీ అతిథుల కోసం ప్రత్యేకంగా బుల్లెట్ ప్రూఫ్ గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుకలు జరిగే ప్రాంతంలో 250సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'నేషనల్ వార్ మెమోరియల్'ను ఆవిష్కరించనున్నారు.

దేశం కోసం వీరమరణం పొందిన జవాన్ల సేవలను స్మరించుకోవాలని దీనిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐఏఎల్ హెలికాప్టర్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బయో ఇంధనంతో ఉన్న విమానాలు ఆకాశంలో చక్కర్లు కొట్టనున్నాయి. రాజ్‌పథ్‌లో 'వి' ఆకారంలో విమానాలు తిరగనున్నాయి. ఇక రిపబ్లిక్‌డే వేడుకల్లో మిలటరీకి చెందిన వాహనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. కె9వజ్రతో పాటు టి-90ట్యాంకులు, ఎస్‌యు-30, మిగ్ 29 హైలెట్‌గా నిలవనున్నాయి. ఐఏఎఫ్ కూడా ఈ సంవత్సరం ప్రత్యేక శకటాన్ని తయారు చేసింది. మొట్టమొదటగా మహిళా ఆఫీసర్ ఆర్మీ సర్వీసెస్ ప్రాతినిధ్యం వహించనున్నారు. డేర్ డెవిల్స్ మోటార్ సైకిల్ టీం కూడా పాల్గొననుంది. రాజ్‌పథ్ వద్ద జరిగే పరేడ్‌లో జాతీయ ధైర్యసాహసాలు అవార్డులు పొందిన వారు కూడా పాల్గొననున్నారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ పొందిన గ్రహీత కూడా పాల్గోనున్నారు.

రిపబ్లిక్ 2019 ఫరేడ్ టిక్కెట్స్ జనవరి 7వ తేదీ నుంచి విక్రయించనున్నారు. ఈ టిక్కెట్లు జనవరి 25వరకు విక్రయించనున్నారు. బీటింగ్ రీట్రీట్‌కు సంబంధించి టిక్కెట్లను జనవరి 27-28వ తేదీల్లో విక్రయించునున్నారు.

మధ్యప్రదేశ్‌లో రైతుకు రుణ మాఫీ రూ.13!

భోపాల్, జనవరి 24, ప్రభాతవార్త: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఒక రైతుకు 13 రూపాయలు మాత్రమే రుణ మాఫీ అయ్యింది. వ్యవసాయానికి సంబం ధించి తీసుకున్న రుణంలో 2 లక్షల రూపాయల వరకూ మాఫీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రుణాల మాఫీ ప్రక్రియను చేపట్టింది. దీంతో రైతులు తాము తీసుకున్న రుణాల వివరాలను అధికారులకు అందించారు. దీంతో రుణాలను మాఫీ చేసిన రైతుల జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇందులో ఒక రైతుకు 24 వేల రూపాయల మేర రుణం మాఫీ కావాల్సి ఉండగా, అధికారులు కేవలం 13 రూపాయలనే మాఫీ చేశారు. రుణ మాఫీకి సంబంధిచి అధికారులు జాబితాను విడుదల చేయగా, అందులో శివలాల్ కటారియా అనే రైతు తనకు మాఫీ అయిన రుణాన్ని చూసి ఖంగుతిన్నారు. ఎందుకంటే ఆయనకు 13 రూపాయల చొప్పున రుణాన్ని మాఫీ చేసినట్లు ఆ జాబితాలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అగర్‌మల్వా జిల్లాలోని నిపానియా బైజ్‌నాథ్ గ్రామానికి చెందిన శివలాల్ కటారియా అనే రైతు కూడా తాను తీసుకున్న 23,815 రూపాయల రుణం వివరాలను ప్రభుత్వానికి సమర్పించారు. అనంతరం ఈ మొత్తం రుణం మాఫీ అవుతుందని ఆయన ఆశించారు కానీ కేవలం 13 రూపాయలు మాత్రమే మాఫీ అయినట్లు అధికారులు ప్రకటించడంతో ఆయన ఒక్కసారిగా అవాక్కయ్యారు. దీనిపై అధికారులను ప్రశ్నించగా, రుణ మాఫీ ప్రకటించిన రోజుకి తన పేరు మీద ఎటువంటి అప్పు లేదని చెప్పారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రుణాల మాఫీ వ్యవహారంలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని కటారియా ఆరోపించారు. ఈ అంశంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఎన్నికల్లో ఓటమిపై హైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ నేతలు

పిటిషన్ దాఖలు చేసిన రేవంత్‌రెడ్డి, డికె అరుణ, శ్రవణ్

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : ఎన్నికలలో జరిగిన అక్రమాల కారణంగానే తాము ఓటమి పాలయ్యామనీ, నిబంధనలు ఉల్లంఘించి విజయం సాధించిన తమ ప్రత్యర్థులను వెంటనే అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కాంగ్రెస్ నేతలు రేవంత రెడ్డి, డీకే అరుణ, దాసోజు శ్రవణ్ గురువారం హైకోర్టును ఆశ్రయించారు. అక్రమాలకు పాల్పడి పట్నం నరేందర్‌రెడ్డి తనపై కొడంగల్ అభ్యర్థిగా విజయం సాధించారనీ, రేవంత్ పేర్కొనగా, పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్ల తేడా ఈసీ నిబంధనలను ఉల్లంఘించిన టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటించాలని డీకే అరుణ కోరారు. కాగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘనతో పాటు ఓట్ల కౌంటింగ్‌లో అవకతవకలకు పాల్పడి గెలిచిన టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటించాలని దాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేశారు. కొడంగల్ టీఆర్‌ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఫాం హౌజ్‌పై ఐటీ శాఖ అధికారులు దాడి చేసి రూ. 51 లక్షల నగదు, రూ. 6 కోట్ల 50 లక్షల ఖర్చుకు సంబంధించిన డైరీ లభ్యమైందనీ, దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఐటీ శాఖ నివేదిక ఇచ్చిందని రేవంత్ తన నివేదికలో పేర్కొన్నారు. రూ. 51 లక్షల నగదు లభించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిందనీ, అయితే, కేవలం రూ. 19 లక్షలు మాత్రమే ఖర్చు చేసినట్లు నరేందర్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని రేవంత్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. షాబాద్‌లో నరేందర్‌రెడ్డికి పెట్రోల్ పంపు ఉందనీ, దీనిని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనలేదనీ, పెట్రోల్ పంపు ఉంటే ఎన్నికలలో పోటీకి అనర్హుడు అనే విషయాన్ని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికల ఖర్చులకు విదేశాల నిధులు తీసుకోవడం నిషేధమనీ, అలా ఎవరైనా నిదులు తీసుకుంటే ఎన్నికల్లో పోటీకి అనర్హులని విజ్ఞప్తి చేశారు. ఈ మూడు అంశాలలో రేవంత్ తన పిటిషన్‌లో పేర్కొంటూ నరేందర్‌రెడ్డిని అనర్హుడిగా ప్రకటిం చాలనీ, ఈమేరకు 6 నెలల్లోపు కేసును క్లోస్ చేయాలని సుప్రీం కోర్టు మార్గదర్శకాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రేపు ఢిల్లీ మెట్రోసేవల నిలిపివేత



న్యూఢిల్లీ, జనవరి 24 : ఈనెల 26న గణతంత్ర వేడుకల సందర్భంగా ఢిల్లీ మెట్రో రైలు సర్వీసులను కొన్నిచోట్ల నిలిపివేయనున్నట్లు మెట్రో రైల్ కార్పోరేషన్ తెలిపింది. కొన్ని చోట్ల పాక్షికంగా విఘాతం కలగగలదని ఢిల్లీ మెట్రోరైల్ కార్పోరేషన్ వెల్లడించింది. ఢిల్లీ పోలీసుల సూచనలకు అనుగుణంగా మెట్రో సేవలను భద్రతా కారణాల దృష్ట్యా పాక్షికంగా నిలిపివేస్తామని మెట్రో రైల్ కార్పోరేషన్ ఓ ప్రకటనలో పేర్కొంది. లైన్ 2లో (హుడా సిటీ సెంటర్-సమయ్‌పూర్ బద్లి) లైన్ 6లో (కశ్మీరీ గేట -రాజనహర్ సింగ్) రూట్లలో స్వల్ప మార్పులు చేశామని వెల్లడించింది. ఆయా రూట్లలో పలు మెట్రో స్టేషన్లను ఉదయం 6గం.ల నుంచి మధ్యాహ్నం 12గం.ల వరకు మూసివేయనున్నట్లు తెలిపింది. కాగా, మెట్రో పార్కింగ్ సదుపాయాలన్నీ ఈనెల 25 ఉదయం 6గం.ల నుంచి 26 మధ్యా హ్నం 2గం.ల వరకు మూసివేస్తారని తెలిపింది.

దుష్ట చర్యలను అంతం చేద్దాం: ఎంపి కవిత

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : పోషకాహారలేమి, విద్య అందకపోవడంతో పాటు లైంగిక దాడులు దేశ కూతుళ్లపై ఇంకా కొనసాగుతూ.. వారిని బాధిస్తున్నాయని నిజామాబాద్ ఎంపీ కల్వ కుంట్ల కవిత పేర్కొన్నారు. బాలికా దినోత్సవం సందర్భంగా ఆమె తన ట్విట్టర్ ద్వారా స్పందించారు. ఈ దుష్టశక్తుల అంతానికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడు మాత్రమే దేశం నిజమైన ప్రగతి వైపు పయనిస్తుందని కవిత వెల్లడించారు.

కిడ్నాపా.. అజ్ఞాతమా

జనగాం టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని భర్త కిడ్నాప్?

- మోటార్‌సైకిల్‌పై వచ్చి బెదిరింపులు
- వేధింపులు భరించలేకనా.. బెదిరింపులు తాళలేకనా
- పలు కోణాల్లో పోలీసుల దర్యాప్తు
- సోలాపూర్‌కు సంస్థాన్‌నారాయణపురం పోలీసులు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 24, ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా టిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి సుక్క స్వరాజ్యం భర్త భాస్కర్ అనుమానాస్పదంగా కిడ్నాప్‌కు గురైనట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో ఈ నెల 30న నిర్వహించే జనగాం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన చుక్క స్వరాజ్యం భర్త భాస్కర్‌ను ఈ నెల 23 సాయంత్రం ఇంట్లో చౌటుప్పల్‌కు వెళ్లివస్తానని చెప్పి సాయంత్రం భార్య స్వరాజ్యంకు చౌటుప్పల్‌లో ఉన్నాను 20 నిమిషాల్లో జనగాం వస్తానని, తాను వచ్చేలోపు ప్రచారం చేసేందుకు సిద్ధం కావాలని ఫోన్ ద్వారా తెలిపాడని, రాత్రి పొద్దుపోయే వరకు భర్త ఇంటికి రాకపోవడం, ఫోన్ స్విచ్‌ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, మద్దతు దారులు చౌటుప్పల్ సమీప ప్రాంతాలను పరిశీలించారు.

గురువారం ఉదయం 11 గంటల వరకు కూడా భాస్కర్ ఫోన్ పనిచేయకపోవడం, తన భర్త అందుబాటులోకి రాక పోవడంతో తన భర్తను కిడ్నాప్ చేసినట్లుగా భార్య స్వరాజ్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉదయం 11 గంటల తర్వాత కిడ్నాప్‌కు గురైన భాస్కర్ ఫోన్ చేసి గ్రామస్తులకు ఆన్‌లైన్‌లోకి వచ్చి తనను రెండు రోజుల క్రితం రాత్రి 11 గంటల సమయంలో నల్ల పల్సర్ మోటార్ సైకిల్‌పై తన ఇంటి సమీపంలోకి వచ్చి తనను సర్పంచు ఎన్నికల్లో పోటీలో ఉండవద్దని, 24 గంటల్లో ఊరి వదిలి వెళ్లిపోవాలని బలమైన బెదిరింపులకు గురి చేసినట్లు ఫోన్ ద్వారా తోటి మిత్రులకు, గ్రామస్తులకు తెలిపారు. దీంతో ఏమి చేయాలో తోచక మహారాష్ట్రలోని హైమద్ నగర్ సమీపంలోకి వెళ్లిపోయినట్లు, అక్కడి నుంచి బుధవారం సాయంత్రం బయలుదేరినట్లు భాస్కర్ తెలిపాడన్నారు. ఈ విషయంపై తాజా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభా కర్‌రెడ్డి రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్‌కు సమాచారం ఇవ్వడంతో యాదాద్రి భువనగి డిసిపి రమచంద్రారెడ్డి పర్యవేక్షణలో కిడ్నాప్‌కు గురైన వ్యక్తిని పట్టుకునేందుకు నారాయణపురం ఎస్ఐ మల్లీశ్వరిని సోలాపూర్‌కు పంపినట్లు సమాచారం.

ఈ కేసు విషయంలో పలు కోణాల్లో పోలీసులు ధర్యాప్తు జరుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ కనబడకుండా పోయిన సర్పంచు అభ్యర్థి స్వరాజ్యం భర్త భాస్కర్ తిరిగి వస్తేనే సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయి.

గ్రామంలో ఉద్రిక్తత

జనగాం గ్రామ సర్పంచు అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ మద్దతులో బరిలో ఉన్న సుక్క స్వరాజ్యం భర్త భాస్కర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినట్లు వచ్చిన వదంతుల పట్ల గ్రామంలో ఒక్క సారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది.

ఈ విషయంపై పలువురు పలు రకాలుగా చర్చించుకుంటూ ఇలాంటి రాజకీయాలేమిటని వాపోతున్నారు.

త్వరలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు

- ఎన్నికల కమిషన్ గ్రీన్‌సిగ్నల్
- తప్పొప్పుల సవరణలు

క్షహైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాలను త్వరలో రైతులకు పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేసేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా ఎన్నికల కమిషన్‌కు అధికారులు లేక రాశారు. భూముల వివరాలకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ గతంలోనే ప్రారంభించామని, వివిధ కారణాలతో కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని రైతులకు ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని ఆ లేఖలో కోరడంతో అందుకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. పంచాయితీ ఎన్నికల కోడ్ అడ్డంకి కాదని మిగిలిన పాస్ పుస్తకాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెబుతున్నాయి. మరోపక్క రైతుబంధు పథకం కింద పంట పెట్టుబడి సాయం పొందాలంటే రైతులు పాస్ పుస్తకాలను కచ్చితంగా చూపించాల్సి ఉంటుందనే నిబంధన ఉంది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలు ఇవ్వాలంటే పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉండాలని బ్యాంకు అధికారులు స్పష్టం చేస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటన్నిటి దృష్ట్యా దీంతో పెండింగ్ పుస్తకాలను పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తహసీల్దార్లతో డిజిటల్ సిగ్నేచర్ వంటి ప్రక్రియ జరుగుతోంది. సెప్టెంబర్ 15వ తేదీన ప్రారంభమైన భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల కమతాల్లో 57.33 లక్షల కమతాలు వివాద రహితమని అధికారులు తేల్చారు. అందుకు అనుగుణంగా 57.33 లక్షల పాస్ పుస్తకాలను అధికారులు ముద్రించారు.

ఇందులో 42 లక్షల పట్టాదార్ పాస్ పుస్తకాలను గతంలోనే పంపిణీ చేయగా, మరో 9 లక్షల పాస్ పుస్తకాలు భూ కమతాలు, ఖాతాలు, లింగబేధాలు, విస్తీర్ణం, ఫొటోల తారుమారు వంటి తప్పులు దొర్లాయి. వీటితోపాటు మరో 1.76 లక్షల పాస్ పుస్తకాలకు పట్టాదార్లు రాకపోవడంతో అవి కూడా పెండింగ్‌లో ఉండిపోయాయి అక్టోబర్ నెల నుండి రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నిల ప్రక్రియ ప్రారంభం కావడంతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ దాదాపు నిలిచిపోయింది. మరోపక్క తహసీల్దార్లను ఎన్నికల కమిషన్ బదిలీ చేయడం కూడా పాస్ పుస్తకాల పంపిణీకి అవాంతరాలు ఏర్పడ్డాయి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పట్టాదార్ పాస్ పుస్తకాల పెండింగ్‌తోపాటు, పార్ట్ బి భూముల విషయమ ఆయనకు ఫిర్యాదులు రావడంతో ఆయన వాటిపై దృష్టిసారించారు. ఇందులోభాగంగా పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ విషయమై సమీక్ష జరిపి వీలైనంత త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

ఈ నేపథ్యంలో అధికారులు పెండింగ్‌లో ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల పట్టాదార్ పాస్ పుస్తకాల్లో నెలకొన్న తప్పులను సవరించడం, అలాగే ముందుగా పెండింగ్‌లో ఉన్న మర 9 లక్షల పాస్ పుస్తకాల్లో మార్పులు, చేర్పులను చేసి వాటిని కూడా పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. పాస్ పుస్తకాలతోపాటు, పార్ట్ బి భూముల సమస్య పెండింగ్‌లో ఉండడంతో వాటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా తప్పులు సరిచేసి రూపొందించిన పట్టాదార్ పుస్తకాలపై తహసీల్దార్లు డిజిటల్ సంతకాలు చేసే పనిలో నిమగ్నమైనట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

వచ్చే ఎన్నికల నాటికి యుపిలో కాంగ్రెస్‌దే కొత్తప్రభుత్వం

ప్రియాంక, సింధియాకు లక్ష్యం నిర్దేశించిన రాహుల్

అమేథి, జనవరి 24: వచ్చే ఎన్నికలనాటికి ఉత్తరప్రదేశ్‌లో కొత్తప్రభుత్వం ఏర్పాటుకావాలని అది కాంగ్రెస్‌ప్రభుత్వమే రావాలని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ కొత్త ఇన్‌ఛార్జిలు ప్రియాంకగాంధీ, జ్యోతిరాదిత్య సింధియాలకు లక్ష్యం నిర్దేశించారు. ప్రియాంకగాంధీ వాద్రా యుపికి సంబంధించి స్పష్టమైన లక్ష్యంతో ఉన్నారని, రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలనాటికి కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేస్తారని విశ్వాసం వ్యక్తంచేసారు.

ఉత్తరప్రదేశ‌ఖకోసం వీరిద్దరిని ఎఐసిసి ప్రధాన కార్యదర్శులుగా నియమించానని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోనికి రావాలన్న లక్ష్యంతోనే చేసినట్లు వివరించారు. రాహుల్ శివాలయాన్ని సందర్శించి అనంతరం ఒక పాఠశాలనుసైతం చూసారు.

తన రెండురోజుల పర్యటనను తన అమేథి లోక్‌సభ నియోజకవర్గంలోముగిస్తూ అక్కడిప్రజలకు హామీలిచ్చారు. ప్రియాక ఇకపై నియోజకవర్గంలో పర్యటిస్తారని, ప్రధాన కార్యదర్శి హోదాలోనే అన్ని వ్యవహారాలుచూస్తారని హామీ ఇచ్చారు.

ఎస్‌పి బిఎస్‌పి కూటమితో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సంక్లిష్టసమస్యే ఎదురవుతున్న భావన వ్యక్తం అవుతున్నతరుణంలో రాహుల్‌చేసిన నియామకాలతో పార్టీ పూర్తిస్థాయి మెజార్టీతో వస్తుందని భావిస్తున్నారు. ములాయంసింగ్‌జీ, మాయావతిజీ, అఖిలేష్ యాదవ్ జీలను తాను ఎంతో గౌరవిస్తానని, కాంగ్రెస్ పార్టీ కూడా తనవంతు వాటాగా కృషిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మేం కొత్తప్రభుత్వం ఏర్పాటుచేస్తామని, లోక్‌సభలో కూడా మొత్తం సత్తాను ఉపయోగిస్తామని, వెనకడుగు వేసే ప్రసక్తేలేదని అన్నారు.

ముగ్గురు అటవీ శాఖ అధికారులపై వేటు

- తొలిసారిగా ఫారెస్టు డివిజన్ స్థాయి అధికారి సస్పెన్షన్

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: నిజామాబాద్ పోలీసులు కలప స్మగ్లింగ్ రాకెట్‌ను చేదించారు. ఆదిలాబాద్ జిల్లా అటవీ ప్రాంతంలో టేకు చెట్లను నరికివేత, నిజామాబాద్‌లో ఉన్న నాలుగు సా మిల్లులకు ఈ కలప రవాణా జరుగుతున్న విషయాన్ని గుర్తుచేశారు. దీనిపై నిఘా వేసిన పోలీసు కలప అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు, ఆరుగురు నిందితులను పట్టుకున్నారు. ఇందులో పోలీసులు, అటవీ సిబ్బంది, నిజామాబాద్ డిప్యూటీ మేయర్ పాత్ర కూడా ఉందని పోలీసుల విచారణలో తేలింది.

ఈ స్మగ్లింగ్ గురించిన సమాచారం నిజామాబాద్ జిల్లా అటవీ అధికారులకు గత యేడాది మేలోనే సమాచారం అందింది. అయితే విచారణ చేయకుండా నిర్లక్ష్యం వహించినట్లు తేలింది.

తాజాగా విచారణలో ఆదిలాబ్‌లో అక్రమంగా నరికివేస్తున్న కలప అంతా నిజామాబాద్‌లో నాలుగు సా మిల్లులకు చేరుతున్న విషయాన్ని గుర్తించారు.

అది గతంలోనే స్థానిక అటవీ అధికారుల దృష్టికి వెళ్లిన విషయం కూడా బయటపడింది. సకాలంలో అధికారులు స్పందించి ఉంటే అటవీ సంపద దోపిడి అరికట్టి ఉండోవచ్చని పోలీసులు వెల్లడించారు. మొత్తం ఘటనపై విచారణ చేసిన అటవీ శాఖ ఉన్నతాధికారులు నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు అటవీ ఉన్నతాధికారులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నిజామాబాద్ ఫారెస్టు డివిజనల్ అధికారి టి.వేణుబాబు, ఫారెస్టు రేంజ్ అధికారి బి.రాంమోహన్, డిప్యూటీ రేజర్ ఆఫీసర్, ఏ.శ్రీనివాస్‌లపై వేటు పడింది. డివిజన్ ఫారెస్టు స్థాయి అధికారిని సస్పెండ్ చేయడం శాఖలో ఇదే తొలిసారి అన్ని ఉన్నతాధికారులు వెల్లడించారు.

అటవీ సంపదను దోచుకుంటూ, నేరాలకు పాల్పడుతున్న వారు ఎంతటివారైనా శిక్షించాలని ఇటీవల సిఎం ఆదేశాలు జారీ చేయడంతో అటవీ శాఖ దాడులను, తనిఖీలను ముమ్మరం చేసింది. దీంతో శాఖపరంగా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, సిబ్బందిపై కూడా ఉన్నతాధికారులు విచారణ చేసి వేటు వేస్తున్నారు. గత రెండు వారాల్లో మొత్తం ఎనిమిది మంది సిబ్బందిని ఇలా సస్పెండ్‌చేశారు. అందులో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారని ఉన్నతాధికారులు తెలిపారు.

చిట్‌ఫండ్ కంపెనీని మోసగించిన ఫిలిం ప్రొడ్యూసర్ అరెస్టు



సిబిఐ అధికారుల అదుపులో ఫిలిమ్ ప్రొడ్యూసర్ శ్రీకాంత్ మొహతా

కోల్‌కతా, జనవరి 24: రోజ్‌వాలీ గ్రూపునకు చెందిన పొంజి చిట్‌ఫండ్ కంపెనీని మోసం చేసినందుకుగాను ఈశాన్య భారత్‌లోని అతిపెద్ద ఫిలిం ప్రొడక్షన్ కంపెనీల్లో ఒకటైన శ్రీ వెంకటేష్ ఫిలిమ్స్ అధిపతి శ్రీకాంత్ మొహ తాను గురువారం కోల్ కతాలో అరెస్టు చేశారు. పశ్చిమ బెంగాల్ లోని అధికార తృణ మూల్ కాంగ్రెస్ సభ్యులకు ఆయన సన్నిహితుడే కాక వారి కంపెనీలో తరుచుగా కనిపిస్తుండే వాడు. దక్షిణ కోల్‌కతా లోని కస్బాలో గురువారం మధ్యాహ్నం శ్రీకాంత్‌మొహతాను ఆయన కార్యాలయంలోనే నాటకీయ పరిణామాల మధ్య సిబిఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే సిబిఐ అధికారులు తన కార్యాలయానికి వచ్చినప్పుడు, కొంతమంది గూండాలు తన ఆఫీసు ముందు అల్లరి చేస్తున్నారని శ్రీకాంత్ మొహతా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. హడావుడిగా అక్కడి వచ్చిన పోలీసులకు సదరు కార్యాలయం వద్ద పకడ్బందీగా సిబిఐ ఆపరేషన్ జరుగుతున్నదని తెలిసి వెనుదిరిగారు. కాగా, సిబిఐ పంపిన కొన్ని సమన్లను శ్రీకాంత్ మొహతా పట్టించుకోలేదని సిబిఐ వర్గాలు తెలిపాయి.

సదరు ఫిలిం ప్రొడ్యూసర్‌ను ప్రశ్నించేందుకు గురువారం ఆయన నివాసానికి సిబిఐ అధికారులు వెళ్లగా అక్కడ లేకపోవడంతో రెండు బృందాలుగా అధికారులు కస్బాలోని కార్యాలయానికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శ్రీకాంత్‌మొహతాను సాల్ట్ లేక్ వద్ద ఉన్న సిబిఐ కార్యాలయానికి తరలించి అక్కడ ఆయనను అరెస్టు చేశారు. పొంజి చిట్‌ఫండ్ కంపెనీకి చెందిన అధిపతి గౌతం కుందు నుంచి ఫిలిం నిర్మాత శ్రీకాంత్ మొహతా రూ. 25 కోట్లు తీసుకున్నాడని సిబిఐ వర్గాలు తెలిపాయి. ఆ డబ్బుతో రోజ్‌వాలీ గ్రూపునకు శ్రీకాంత్ మొహతా కొన్ని సినిమాలు నిర్మించి ఇవ్వాలనేది ఒప్పందం. అయితే శ్రీకాంత్ మొహతా సినిమాలు నిర్మించి ఇవ్వలేదు, పైగా తీసుకున్న డబ్బును తిరిగిమ్మని గౌతంకుందు అడిగితే బెదిరింపులకు పాల్పడ్డారని సిబిఐ వర్గాలు తెలిపాయి.

కామన్ ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో స్వల్ప మార్పులు

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త : తెలంగాణలో ఈ సంవత్సరం జరగనున్న కామన్ ఎంట్రెన్స్ టెస్టుల తేదీల్లో స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ టి. పాపిరెడ్డి ప్రకటించారు. 7 కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ల నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, కన్వీనర్లతో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయా సెట్‌ల తేదీల్లో మార్పులు చేసినట్లు ఆయన వెల్లడించారు. మే 26కు బదులు మే 20న లాసెట్ పరీక్ష జరగనుంది. అలాగే మే 28 నుంచి మే 31 వరకు పీజీ ఈసెట్ మార్చబడింది. ఎడ్‌సెట్ రెండు రోజులు కాకుండా ఒకే రోజేఉ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పాపిరెడ్డి స్పష్టం చేశారు.

తమిళనాడుకు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు

చెన్నై,జనవరి 24: తమిళనాడు గ్లోబల్‌ఇన్వెస్టర్ల సదస్సుకు సంబంధించి రెండులక్షలకోట్ల ప్రతిపాదనలు వచ్చాయని ముఖ్యమంత్రి ఎడప్పాడికె పళని స్వామి వెల్లడించారు. రెండోవిడత నిర్వమించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు భారీస్థాయిలో విజయం సాధించిందని, రెండులక్షలకోట్ల లక్ష్యానికి మించి పెట్టుబడుల ఒప్పందాలుజరిగాయన్నారు. జిఐఎం2019 రిజిస్ట్రేషన్లుసైతం తమ అంచనాలకు మించాయని అన్నారు. కొత్త పెట్టుబడుల ప్రణాళికలు ఇప్పటికీ వెల్లువలా వస్తున్నాయని, సదసుస నిర్వహణకు సమాయత్తం అవుతు న్నప్పటినుంచే ఎక్కువ వచ్చాయన్నారు. పారిశ్రామికీకరణపరంగా తమిళ నాడుకు ఎక్కువ ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. రక్షణ మంత్రి నిర్మలాసీతారామన్ రాష్ట్ర ఏరోస్పేస్, రక్షణరంగ పారిశ్రామిక విధాన పత్రాన్ని విడుదలచేసారు. ముఖ్యమంత్రి పళనిస్వామి సత్వరమే విద్యుత్ వాహన ప్రణాళికలనుసైతం విడుదలచేస్తుందని, నగరాల్లో విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నదని అన్నారు. కేంద్రమంత్రి సీతారామన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరంగా ఇన్వెస్టర్లకు రక్షణ, ఇతర రంగాల్లో పూర్తి మద్దతు నిస్తుందని అన్నారు. తమిళనాడు పరిశ్రమల మంత్రి ఎంసి సంపత్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు సందర్భంగ ఆ రాష్ట్రం 2.42 లక్షలకోట్ల పెట్టుబడులు రాబట్టిందని, మొత్తం 98 ప్రాజెక్టులపరంగా వచ్చినట్లు వెల్లడించింది.

సిబిఐ చీఫ్ ఎంపిక కోసం సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 24: సిబిఐ డైరెక్టర్‌ను నియమించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని ప్యానెల్ సిబిఐ ఛీఫ్ ఎంపిక చేసేందుకు సమావేశం అయింది. ఖర్గేకూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రతిపక్ష పార్టీలు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఎక్కువ రాజ్యాంగబద్ధమైన సంస్థల్లో జోక్యంచేసుకుంటున్నదన్న విమర్శలు ఎక్కుపెట్టిన నేపథ్యంలో ఇపుడు కొత్త సిబిఐ బాస్ నియామకం కీలకంగా మారింది. అంతకుముందు అలోక్‌వర్మ వైదొలిగిన సంగతి తెలిసిందే. ఛీఫ్‌జస్టిస్ రంజన్ గగోయ్, కాంగ్రెస్‌ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గేసైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు.


వార్త

ఓర్పుతో నిరీక్షించగల వారికే
కోరినవి సమకూరుతాయి.
-రాబెస్

పెరుగుతున్న వైట్‌కాలర్ నేరాలు

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. దేశంలో పెరిగిపోతున్న వైట్‌కాలర్ నేరాలను పరిశీలిస్తే ఈ లోకోక్తి అక్షరాల నిజమేననిపిస్తున్నది. జరిగిన మోసాలే జరుగుతున్నాయి. వేలు, లక్షల సంఖ్యలో అమాయకులు దగాకు గురవుతున్నారు. జీవితకాలం కూడబెట్టుకున్న డబ్బు ఈ మాయగాళ్ల మాయలోపడి పోగొట్టుకుంటున్నారు. పోలీసుల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగలేక కొందరు నిరాశానిస్పృహలకులోనై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పుడు తాజాగా వేరుశనగకాయల నూనె తీసే యంత్రాలు సరఫరా చేస్తాం, వాటి ద్వారా లక్షలు గడించవచ్చని సరికొత్త పథకాన్ని చూపి తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని ప్రజలను పెద్దఎత్తున మోసం చేశారు. పెట్టుబడిగా లక్ష ఇస్తే ఓ యంత్రం ఇస్తామని, ఆ యంత్రం ద్వారా వారు ఇచ్చిన వేరుశనగ ఆడించి నూనెతీయడం, ఆ నూనెను, తద్వారా వచ్చిన వేరుశనగ చెక్కను కంపెనీకి అప్పగిస్తే నెలకు ఇరవైవేల రూపాయల చొప్పున ఇరవైనాలుగు నెలలు ఇస్తామని నమ్మించారు. అలాగే మరొకరిని చేర్పిస్తే ఇరవైవేలు కమిషన్ అదనంగా ఇస్తామని, రెండేళ్లల్లో నాలుగు లక్షల రూపాయలకుపైగా ఆదాయం లభిస్తుందని మభ్యపెట్టి వేలాది మంది వద్ద డబ్బులు దండుకున్న ఉదంతం బుధవారం వెలుగుచూసింది. ఈ దగా ఎక్కడో మారు మూల పల్లెల్లో జరగలేదు. హైదరాబాద్‌లోని ఉప్పల్ కేంద్రంగా గ్రీన్‌గోల్డ్ బయోటెక్ పేరుతో ఈ మోసం జరిగింది. ఈమాయలోపడి ఒకరిని చూసి ఒకరు పోటీపడి లక్ష నుండి పదిలక్షల వరకు పెట్టుబడి పెట్టారు. యంత్రాలు ఇచ్చారు. కానీ నెలవారీ ఇచ్చే డబ్బు ఇవ్వకుండా అదిగో ఇదిగో అంటూ కాలం గడుపుతుండ టంతో అనుమానం వచ్చి బాధితులు పోలీసు స్టేషన్ చేరుకొని ఫిర్యాదు చేయడంతో మొత్తం బాగోతం బయటకు వచ్చింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇది మొదటిదికాదు. చివరిది కూడా కాదు. గత పది పదిహేనేళ్లుగా ఇలాంటి మోసాలు ఎన్నో జరుగుతున్నాయి. మొన్న ఇదే తరహాలో కర్కయాల రసం పేరుతో కోట్లాది రూపాయలు ముంచారు. పోలీసులు ఆ కేసులో కూడా దర్యాప్తు చేస్తున్నారు. ఇక నిన్న,మొన్న బయటపడిన నౌహీరా కేసులో కూడా దర్యాప్తు కొనసాగుతున్నది. గురువారం నిందితురాలిని సిఐడి పోలీసులు ఐదు రోజులు కస్టడీలోకి తీసుకున్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలో భారీ ఎత్తున వేలాది మంది మోసపోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో బయటపడుతున్నది. గత పదేళ్లుగా ఈ బాగోతం కొనసాగింది. దాదాపు ఎనిమిది వేల నుండి పదివేల కోట్ల వరకు ప్రజల నుండి డబ్బును సేకరించినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ప్రజల నుండి సేకరించిన దాదాపు రెండువందలకుపైగా బ్యాంకుల శాఖల నుండి తమ ఖాతాల్లోకి మార్చుకొని విత్‌డ్రా చేసినట్లు సిఐడి పోలీసులు దర్యాప్తులో వెలుగుచూసినట్లు చెప్తున్నారు. ఇక కొన్ని చిట్‌ఫండ్ కంపెనీల మోసాల గురించి చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే గత పదేళ్లల్లో దాదాపు ఐదారువేల కోట్ల రూపాయల వరకు ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్స్ ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అంచనా. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పది శాతం మందిపై కూడా చర్యలు తీసుకున్నట్లు దాఖలాలు లేవు. కొందరు ఇలాంటి మోసగాళ్లు ఎలాంటి భయం, జంకు లేకుండాబాహాటంగానే తిరుగుతున్నారు. ఇరవైఐదు లక్షలు మొదలుకొని 250 కోట్ల వరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీల యాజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో పోలీసుల శాఖ విఫలమవుతున్నదనే చెప్పొచ్చు. అసలు ముందుగా ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారో అర్థంకాదు. నౌహీరా కేసుకానీ, ఇప్పుడు బయటపడిన శనగకాయల కేసు కానీఈ భారీ మోసాలు అన్నీ ఒక్క రోజులో జరిగేవి కావు. ఏళ్లతరబడి కొనసాగుతున్నాయి. ఆ ప్రాంతంలో ఉన్న పోలీసు స్టేషన్లకు తెలియకుండా ఉండే అవకాశం లేదు. మరొకపక్క ఎక్కడ ఏమి జరిగినా, ప్రభుత్వానికి వెంటనే అందచేసే వివిధ రకాల నిఘా విభాగాలున్నాయి. మరొకపక్క స్పెషల్ బ్రాంచ్‌ఏజెన్సీ లున్నాయి. ఇది కళ్లుకప్పి మూడో కంటికి తెలియకుండా జరుగుతున్న రహస్యవ్యాపారం కాదు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా ఎన్నో ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు నడుస్తున్నాయి. గతంలో పట్టణాలకు, నగరాలకే పరిమితమైన ఈ వ్యాపారాలు ఇప్పుడు మండలస్థాయి దాటిగ్రామాలకు కూడా వ్యాపించింది. రోజురోజుకువిస్తరించిపోతున్నది. వీటిని అదుపు చేయాల్సిన ప్రభుత్వం మౌనంవహిస్తున్నది. ఏళ్లతరబడి కొనసాగి కోట్లల్లో ప్రజలను మోసం చేసి ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే పోలీసులు రంగప్రవేశం చేసి దర్యాప్తు ఆరంభిస్తున్నారు. అప్పటికే జరగాల్సిన మోసం, దగా జరిగిపోతున్నాయి. చాలా కేసుల్లో కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమనుఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజు రోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయాల్లోబాధితులు కొన్ని సందర్భాల్లో పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలా ఉన్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి అధికారులు ఇష్టపడటం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి బాధితుడు మళ్లీ పోలీసు స్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులు అన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరేపనిచేయలేరనే వాదన కూడా తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. అయినా ఈ వైట్‌కాలర్ నేరాల విషయంలో చట్టానికి మరింత పదునుపెట్టి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది.

మును పెన్నడూ లేనంత అసాధారణ స్థాయిలో ప్రస్తుతం భారత్ పరివర్తనం చెందుతోంది.గతంలో మనదేశం నుంచి మేధో వలస ఉండేది. ప్రస్తుతం దాన్ని మేధో లబ్ధిగా మార్చాలి.



రామ్‌నాథ్ కోవింద్
రాష్ట్రపతి

ఆత్మపరిశీలనతో మీ ఆలోచనల ధోరణి మారుతుంది. వాస్తవిక ప్రపంచంలో జీవించడం ప్రారంభిస్తారు. ఇతరులు ఏమనుకుంటారో అన్న దానిని పట్టించుకో కుండా ఆత్మవిశ్వాసంతో జీవిస్తారు.



నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి

ప్రజావాక్కు



ఓట్ల గల్లంతు

ప్రతి ఎన్నికలలో అధిక సంఖ్యలో ఓట్లు గల్లంతు అవుతున్నా ఎన్నికల సంఘం పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. ఎన్నికలకు షెడ్యూల్ తగిన సమయం ముందే విడుదల అవుతున్నా ఓటరు జాబితాలను సరిదిద్దడంలో ఎన్నికల సంఘం తగిన శ్రద్ధ తీసుకోవడం లేదు. విధిగా ప్రతి ఏడాది కొత్తఓట్లను నమోదు చేయడం, చనిపోయిన లేక బదిలీ అయిన వారి పేర్లు తొలగిస్తూ జాబితాను సవరించాలని 2009లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలు బేఖాతరు అవుతున్నాయి. జాబితాలో ఓటరు క్రమసంఖ్య, పోలింగ్ బూత్ నెంబరు, అడ్రస్ వంటి వివరాలను ఓటర్లకు విధిగా సంక్షిప్త సమాచారం ద్వారా పంపించాలి. పోలింగ్‌కు నెలరోజుల ముందే జాబితాను ఆన్‌లైన్‌లో ప్రకటించి పేర్లు లేని వారి వివరాలను జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకుంటే ఫలితం ఉంటుంది.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఓటర్లకు డబ్బు పంచడం నేరం

ఎన్నికల సమయంలో కోట్ల కొద్ది నగదు, లక్షల లీటర్ల మద్యం పట్టుబడుతున్నా 2013-2017 మధ్యకాలంలో పట్టుమని రెండు వేల కేసులు కూడా నమోదు కాలేదని, ఇందులో 92 శాతం కేసులు దర్యాప్తు స్థాయిలోనే ఉన్నాయని, ఇప్పటి వరకు పది మందికి కూడా ఇందులో శిక్షలు పడలేదని సుప్రీంకోర్టుకు ఎన్నికల సంఘం సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొనడం యావత్ భారతదేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఓటర్లకు డబ్బు పంచిన నేరం కింద ఏడాది వరకు జైలు శిక్ష విధించే వీలున్నా ఈ నిబంధన కింద ఒక్కరికీ కూడా శిక్షపడలేదంటే ఎన్నికలలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వం ఎంతటి ఉదాసీన, నిర్లిప్త వైఖరి అవలంబిస్తుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

- కె.శివసాయి, హైదరాబాద్

మెజారిటీదే అధికారం

కొన్ని జాతీయ ప్రాంతీయ పార్టీలు ఒక కుటుంబం లేదా కొందరు వ్యక్తుల సొంత ఆస్తులుగా మారాయి. అలాంటి పార్టీలతో ఓటర్ల ప్రయోజనాల పరిరక్షణ ఎంతవరకు సాధ్యం? ప్రజాస్వామ్యం పేరుతో కుటుంబ పాలన కొనసాగిస్తున్న పార్టీలను ఓడించవలసిన బాధ్యత ప్రజలదే. ప్రజల మూకుమ్మడి ఓటింగ్ వల్లే కొన్ని వర్గాల వారు మాత్రమే అధికారంలోకి వస్తున్నారు. ఐదు శాతం జనాభా ఉన్నవారు అరవై శాతం జనాభా ఉన్నవారిని శాసిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో మెజారిటీదే అధికారం.

- జి.రామస్వామి, కర్నూలు

కాంగ్రెస్ వజ్రాయుధం ప్రియాంక

కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీని క్రియాశీలక రాజకీయాల్లోకి తీసుకురావడం ఒక అనివార్య పరిణామం.ఆమె 2004 నుండి తన తల్లి, తమ్ముడి ఎన్నికల వరకూ ఆయా నియోజకవర్గాల్లో చేదోడుగా ఉన్నా విస్తృత పరిధిలోని ఏభూమికా తీసుకోలేదు. ఈసారి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తూర్పు ఉత్తర ప్రదేశ్ బాధ్యతలు తీసుకోవడం పార్టీకి మేలైన వ్యూహం. సార్వత్రిక ఎన్నికల ముంగిట్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగలదు.పార్టీ పునరుజ్జీవనం మాటెలా ఉన్నా ప్రస్తుతం నిలదొక్కుకోవడం కాంగ్రెస్‌పార్టీకి ఎంతోకీలకంగా మారింది. దేశవ్యాప్తంగా బిజెపిప్రభుత్వంపై ప్రజలకు నమ్మకంతగ్గుతున్నా అందుకు దీటుగా కాంగ్రెస్ ఎదిగినదాఖలాలు లేవు. తన ఖాతాలోకి కొన్నివిజయాలు వచ్చిచేరుతున్నా మొత్తంగా చూస్తే మెజారిటీ సాధించడానికి అనుకూలతలకన్నా ప్రతికూలతలే ఎక్కువ.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

సభల్లో సమస్యపై చర్చించండి

తెలంగాణ శాసనసభలో వందకుపైగానే సభ్యులున్నారు. కానీ ఇందులో మూడోవంతు కన్నా తక్కువ మంది మాత్రమే సభలో మాట్లాడగలుగుతారు. అన్ని రాజకీయ పార్టీల సభ్యులకు ఇది వర్తిస్తుంది. మిగతావారు కేవలంశ్రోతలే.స్థానికంగా చాలా సమస్యలుంటాయి. వాటి గురించి ప్రభుత్వ పెద్దలకు తెలియచేయాలంటే శాసనసభ మంచి వేదిక. అక్కడ సమస్యలను ఏకరవు పెట్టవచ్చు. నిజానికి ఎమ్మెల్యేల ప్రధాన విధి కూడా అదే! రాజకీయ పార్టీలసభ్యులు గత నాలుగున్నరేళ్లలో ఎవరు,ఏం మాట్లాడారు? ప్రజలకు ఏం చేశారు? కేవలం ఎన్నికలప్పుడు ఓట్ల కోసంమాత్రమే ఏదో మాట్లాడుతుంటారు. మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు శాసనసభకు హాజరవుతారు. వేతనాలు, పారితోషికాలు లెక్కప్రకారం పొందుతారు. కానీ శాసనసభలో మాట్లాడరు.

-ఎన్.రఘురామ్, హైదరాబాద్

కాలుష్యాన్ని నియంత్రించాలి

మహానగరాల్లో కాలుష్యం ప్రమాదస్థాయిలో ఉంది. నానాటికీ పెరుగుతున్న జనాభా, తదనుగుణంగా రోడ్డెక్కుతున్న వాహనాలు వెదజల్లే కాలుష్యం, కాలం చెల్లిన వాహనాలను నడపడం, పేరుకుపోతున్న చెత్త, అక్కడక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడిన చెత్తను తగలబెట్టడం, పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు తదితర కారణాలవల్ల కాలుష్యంపెరుగుతుంది. ఇది మానవారోగ్యాన్నిదారుణంగా దెబ్బతీస్తున్నది.అధికారులు కాలుష్య కారణాలను అన్వేషించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలి.

-ఎస్.శ్రీనివాసరాజు, నల్గొండ

ఓటు సద్వినియోగమే ప్రజా శ్రేయస్సు

ప్రజలు ఎన్నికల్లో పాల్గొనకపోతే ప్రజాస్వామ్యవ్యవస్థ సంక్షోభానికి దారితీస్తుంది. ఓటుకు ఉన్న బలం, ఓటరుపై ప్రేమ నాయకులకు ఎన్నికల సమయంలోనే గుర్తుకొస్తుంది. కానీ ఆ నాయకుల తలరాతను మార్చే ఓటు అస్త్రం ఓటరు చేతుల్లోనే ఉంటుంది. ఓటరు వేసే ఓటును కుల, మత, వర్గాలకుభిన్నంగా వేయాలి. నిస్వార్థమైన నేతలను ఎన్నుకోవాలి. ప్రతి ఒక్కరు ఓటుహక్కును సద్విని యోగం చేసుకొని ప్రజల అభివృద్ధి కోసం, దేశ అభివృద్ధి కోసంపాటుపడే వారిని ఎన్నుకోవాలి. అలా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకున్న నాడే దేశం వృద్ధి చెందుతుంది. కాబట్టి నేటి యువత సమాజాభివృద్ధికి నడుం బిగించాల్సిన అవసరముంది. సమాజసేవే లక్ష్యంగా పేదలకు న్యాయం చేస్తారనే భావన కలిగిన మంచి నాయకులను ఎన్నుకోవడం కేవలం ఓటు ద్వారా సాధ్యమవుతుంది.



వాసిలి సురేష్

ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు. ప్రజాస్వామ్యం ప్రజల చేతుల్లోనే ఉంటుంది. విజయవంతమైన లేదా విజయవంతం కాని ప్రజాస్వామ్య వ్యవస్థలను మనం గమనిస్తే ఎన్నికలు శిఖరంపైన అయినా కూర్చొని పెట్టగలవు లేదా మరణశాసనం అయినా రాయగలవు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొంటే ప్రజాస్వామ్యవ్యవస్థ విజయవంతమవుతుంది. ప్రజలు ఎన్నికల్లో పాల్గొనకపోతే ప్రజాస్వామ్యవ్యవస్థ సంక్షోభానికి దారితీస్తుంది. ఓటుకు ఉన్న బలం, ఓటరుపై ప్రేమ నాయకులకు ఎన్నికల సమయంలోనే గుర్తుకొస్తుంది. కానీ ఆ నాయకుల తలరాతను మార్చే ఓటు అస్త్రం ఓటరు చేతుల్లోనే ఉంటుంది. ఓటరు వేసే ఓటును కుల, మత, వర్గాలకుభిన్నంగా వేయాలి. నిస్వార్థమైన నేతలను ఎన్నుకోవాలి. ప్రతి ఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకొని ప్రజల అభివృద్ధి కోసం, దేశ అభివృద్ధి కోసంపాటుపడే వారిని ఎన్నుకోవాలి. అలా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకున్న నాడే దేశం వృద్ధి చెందుతుంది. కాబట్టి నేటి యువత సమాజ అభివృద్ధికి నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజసేవే లక్ష్యంగా పేదలకు న్యాయం చేస్తారనే భావన కలిగిన మంచి నాయకులను ఎన్నుకోవడం కేవలం ఓటు ద్వారా సాధ్యమవుతుంది. విద్యార్థులు, యువత ఓటు హక్కును న్యాయబద్ధంగా వేసేలా ప్రతిన పూని నేటి రాజకీయాలను మార్చాల్సిన సమయం ఆసన్నమైంది. నేటితరం రాజకీయాలు స్వార్థపూరితంగా తయారయ్యాయి. నాయకులు, ప్రజాప్రతినిధులు దేశాభివృద్ధికి కాకుండా సొంత ప్రయోజనాల కోసమే రాజకీయాలను వాడుకుంటున్నారు. అందువల్ల దేశాభివృద్ధి వెనకబడిపోతుంది. మంచి నాయకులను ఎన్నుకుంటే మంచి సమాజం ఏర్పడుతుంది. ఓటు హక్కుగల ప్రతి ఒక్కరూ వినియోగించుకొని నీతి నిజాయితీగల నేతలని ఎంపిక చేసుకోవాలి. ప్రజలకు సేవచేసే నాయకుడిని ఎన్నుకోవడం ద్వారా మాత్రమే సమాజ అభివృద్ధి జరుగుతుంది. నేటి నాయకులకు తమ స్వార్థ ప్రయోజనాలు తప్ప దేశ ప్రయోజనాలను పట్టడం లేదు. దేశంలో వారసత్వ రాజకీయాలు నడుస్తున్నాయి. రాజకీయాలలో వారసులు కాకుండా సమాజ సేవకు పాటుపడే వారిని ఎన్నుకోవాలి. అప్పుడే అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుంది. పూర్తిస్థాయిలో పేదవారికి న్యాయం జరుగుతుంది. నేటి యువత ఓటుహక్కు నమోదు చేసుకోవడంలో అలసత్వం వహిస్తోంది. పూర్తిస్థాయిలో ఓటు నమోదు కావడం లేదు. అందువల్ల అత్యధిక శాతం మంది ఓటు హక్కును కోల్పోతున్నారు. తద్వారా సేవా తత్పరత కలిగిన నాయకులు ఎన్నిక కావడం లేదు. ఓటుహక్కు నమోదు చేసుకోవడంలో విద్యార్థులు, యువత వెనుకంజలో ఉన్నారు. ఇప్పటికైనా అర్హులు అందరూ ఓటరుగా నమోదు కావాలి. 100 శాతం నమోదు చేయాలి. విద్యార్థులను చైతన్యపరచి ఓటర్లను నమోదు చేయించడం మన అందరి



నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

బాధ్యత. ఓటరుగా నమోదు కాని వ్యక్తి జీవం లేని వ్యక్తితో సమానం. రాజకీయ నాయకుల ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు తమ విలువైన ఓటును వినియోగించుకోవాలి. ఓటుకు నోటు ద్వారా అటు ప్రజల భవిష్యత్తు, ఇటు దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. కావున దేశం కోసం కృషి చేయాలనే తపన, పేదలకు సేవ చేయాలన్న ఆలోచన కలిగిన నాయకులను నిజాయితీగా గెలిపించుకోవాలి. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును పొందడటమే కాదు, ఓటు ప్రాధాన్యతను తెలుసుకోవాలి. ఎన్నికల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రజాసేవకు అంకితమయ్యే నాయకులనే ఎన్నుకోవాలి. ప్రజాస్వామ్యపరిరక్షణ కోసం, రాజకీయ ప్రక్రియలో యువకులు భాగస్వామ్యం పెంచేందుకు వీలుగా ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం 2011 సంవత్సరంలో నిర్ణయించి అప్పటి నుంచి ప్రతి ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుతుంది. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు దాటిన యువతీయువకులను గుర్తించడం, వారినందరినీ ఓటర్లుగా నమోదు చేయించి, ప్రతి ఏటా పేర్లు నమోదు చేసుకున్న ఓటర్లకు జనవరి 25 నాటికి ఫొటో గుర్తింపు కార్డులిచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1950 జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని గుర్తుకు తెచ్చేలా ఓటుహక్కు విలువను చాటి చెప్పేలా ఈ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25న ప్రతి సంవత్సరం అనేక కార్యక్రమాలు స్థానిక అధికారులచే నిర్వహిస్తారు. ఓటరుగా బాధ్యత నిర్వహించడానికి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పటిష్టపర్చాలని పిలుపునివ్వడం, అదే రోజు ఓటర్ల దినోత్సవం రోజున భారతదేశ పౌరుడు అయిన నేను ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడుతానని, మతం, జాతి, ప్రాంతం, కులం, వర్గం, భాష, లేదా ఒత్తిడికి లోనుకాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తానని ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయిస్తారు. విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు వారిలో స్ఫూర్తిని కలిగించే విధంగా ప్రతి కళాశాలలోనూ విద్యార్థులకు ఓటరుగా నమోదు, ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలతో కూడిన పలు పోటీలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం వంటి వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులకు 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందచేస్తారు. అంతేకాకుండా ఓటరుగా ఉన్నందుకు గర్వపడుతున్నా, ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నా అనే నినాదంతో బాడ్జీలను కూడా అందచేస్తారు. ఓటు వేసే హక్కు, ఎన్నుకునే హక్కు, ఎన్నికయ్యే హక్కు, అందరూ కలిగి ఉంటారు. దీన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. కాబట్టి ఓటు హక్కును సద్వినియోగపరచుకొని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి. ●

తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న విద్యావ్యాపారం



రావుల రాజేశం

మీ అబ్బాయి లేదా అమ్మాయిని డాక్టర్ చేయాలా! ఇంజినీర్ చేయాలా! మమ్మల్ని కలవండి. మేమే తయారు చేస్తాం అంటూ రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యా వ్యాపారులు, కార్పొరేట్ విద్యా సంస్థల యజమానులు చెవరులు అదిరిపోయ్యే విధంగా పబ్లిసిటి చేస్తున్నారు. పాలకులు, ప్రభుత్వాలు కార్పొరేట్ మెడికల్ కోచింగ్ సెంటర్ల మీద ఎక్కడలేని ప్రేమ కురిపించడంతో తెలుగురాష్ట్రాల్లో పదివేల కోట్ల విద్యావ్యాపారం నిరాటంకంగా సాగుతుంది. డాక్టర్, ఇంజినీర్, చార్టెడ్ అకౌంట్ కావాలని సర్కారు కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఎంతోశ్రద్ధ, పట్టుదల ఉన్న సర్కారు లెక్చరర్లు ప్రైవేట్ కాలేజీలకు ధీటుగా చదువు చెప్పే స్థాయిని మరిచిపోయారు. తెలుగు రాష్ట్రాల్లో నెలకు 60వేల మంది లక్షన్నర దాక నెలసరి జీతం పొందుతున్న జూనియర్ లెక్చరర్లు తమ కాలేజీ పిల్లల్ని ఎంసెట్,నీట్,మెడికల్,అగ్రికల్చర్,ఫార్మసీ కోచింగ్ ఇచ్చి, సీట్లు సాధించటంలో ఎందుకు విఫలం చెందుతున్నారు. ఇంటర్‌లో సర్కార్ జూనియర్ కాలేజీలో పాసు కావటంగగనం, ప్రథమ శ్రేణి పాసుకావటం 'గొప్పవిషయం'. కొందరు సర్కారు జూనియర్ లెక్చరర్లు "లాంగ్‌లీవ్" పెట్టి ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీల్లో విద్యను అమ్ముకుంటున్నారు. కార్పొరేట్ కాలేజీల్లో ఫ్యాకల్టీగా పనిచేస్తున్న వారిమీద చర్య తీసుకునే విద్యాశాఖ అధికార్లు,ప్రభుత్వాలు లేకపోవటం వల్ల తల్లిదండ్రులకుసర్కారు కాలేజీలు అన్నా, సర్కారు లెక్చరర్లు అన్నా విశ్వాసం లేదు. నమ్మకం లేదు.గాడితప్పిన సర్కారు జూనియర్ కాలేజీలను ప్రభుత్వాలు పటిష్టం చేయటం లేదు. సర్కారు కాలేజీలో చదివితే ఫ్రీబుక్స్ ఇస్తాం. 'మధ్యాహ్నం భోజనం పెడ్తాం' అంటూ సర్కారు జూనియర్ లెక్చరర్లు ఊరూరా ప్రచారం చేస్తున్నారు. ఇది తెలుగు ప్రభుత్వాలు, సర్కారు లెక్చరర్ల లోపాలు వల్లనే ఈ దుస్థితి పూటకు లేని తల్లిదండ్రులు కూడా సర్కారు జూనియర్ కాలేజీల్లో చదివించటానికి ముందుకు రావటం లేదంటే లోపాలు ఎక్కడ ఉన్నాయో ఇంటర్ అధికారులు, విద్యావేత్తలు శోధించాలి. కోట్లకు పడగలెత్తిన కార్పొరేట్ విద్యాసంస్థలు, ధనార్జన ధ్యేయంగా విద్యావ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మెడికల్,ఇంజనీరింగ్ విద్యావ్యాపారం 3కోచింగ్ సెంటర్లు 6కోట్ల వ్యాపారం వలె తయారైంది. గ్రామాల్లో మాయమాటలు చెప్పి పి.ఆర్.వోలు పేరెంట్స్‌ను తమ వలలో వేసుకుంటున్నారు. సీటు రిజర్వేషన్ కోసం 5వేల నుండి 20 వేల వరకు తీసుకుంటున్నారు. తెల్లకాగితాన్ని అడ్మిషన్ ఫారంగా భావించి 5వందలు వసూలు చేస్తున్నారు. 2వందలకు దొరికే ఇంటర్ మెటీరియల్ కోసం 3 వేల నుంచి 5వేల దాక ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుండి రకరకాల పేర్లు పెట్టి ప్యాకేజీలు పెట్టి ఏటా లక్షన్నర నుంచి రెండున్నర లక్షలు ఉత్తపుణ్యానికే జబర్‌దస్తీగా వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ సమయంలో చెప్పిన మాటలు అడ్మిషన్ పొందిన 2 నెలల తర్వాత యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయి. ఒక్కొక్క కార్పొరేట్ కాలేజ్ ఇంటర్ బోర్డు నుంచి ఇంటర్ సెక్షన్ల కోసం ఎలాంటి అనుమతులు పొందటం లేదు. ఒక్కొక్క కార్పొరేట్ కాలేజ్ హైదరాబాద్‌లో 5 నుండి 25 దాకా బ్రాంచీలను నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా పుట్టగొడుగుల వలె స్థాపిస్తున్నాయి. లక్షలు ఆర్జించే వారు విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు కొత్త కొత్త పేర్లతో 'కత్తెర' పెడుతున్నారు. 'దోభీ' పేరిట 3 వేలు దాక నొక్కేస్తున్నారు. యూనిఫారమే కొనాలని ఒక్కొక్కదానికి 2 వేల దాక ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. 20 ఏళ్ళ అనుభవజ్ఞులతో పాఠాలు చెప్పిస్తామని వందలోపు మెడికల్, ఇంజనీరింగ్ సీట్లు పొందేటట్లు కోచింగ్ ఇప్పిస్తామని ఆశల పల్లకిలో ఊరేగిస్తారు. కానీ ఫీజు తీసుకున్నప్పుడు ఉన్న 'మాటల గారడి' బోధనలో ఉండదు. ఇంటర్ సిలబస్‌కు సమాంతరంగా జె.ఇ.ఇ., ఎన్.ఇ.ఇ.టి., ఎ.ఐ.ఎం.ఎస్., జె.ఐ.పి.ఎం.ఇ.ఆర్., సి.పి.టి. వంటి కోర్సులకు అద్వాన్నుడు టెక్నాలజీతో కోజింగ్ ఇప్పిస్తామని ముందు ప్రగల్భాలు పలుకుతారు. పి.ఆర్.వో. వచ్చి చల్లని ఉపన్యాసం ఇచ్చిఅడ్మిషన్ పొందిన ఆరు నెలలకు పి.ఆర్.వో. గతి ఉండదు.యాజమాన్యం పట్టించుకోదు. అనుభవజ్ఞులైన లెక్చరర్లు అనే పేరు చెప్పి కొత్తవారితో తక్కువ వేతనంలో పనిచేసేవారితో పాఠాలు చెప్పిస్తారు. ఎ.సి.క్యాంపస్ పేరు చెప్పి 50వేలు ఎక్కువ వసూలు చేస్తారు. కాని ఎ.సి. క్లాసులు జరగవు. పేరెంట్స్ అడుగుదామంటే ఏవో కుంటిసాకులు చెబుతారు. పెద్ద భవనాల్లో క్లాసులు,ల్యాబులు, డైనింగ్ హాలు ఉంటాయి. పిల్లలను 24 గంటలు చదువు ర్యాంకులు రావాలి 'బట్టీ పట్టండి అని' 'ఒత్తిడికి' గురిచేస్తారు. వారికి ఆటపాటలు ఉండవు. యోగా, ధ్యానం, ఫిజికల్ ఎక్సర్‌సైజ్, పేపర్ రీడింగ్ కనబడదు.క్లాసులు లేకపోతే స్టడీ అవర్సు తప్ప వేరే ఎక్స్‌ట్రా కర్రికులర్ ఆక్టివిటీస్ ఉండవు. హాస్టల్ గదుల్లో పశువుల మందవలె ఇరుకుగా డెడ్స్, బల్లలు వేస్తారు. బాగా డబ్బులు కట్టినా ఇరుకైన బల్లలే గతి. మొదట్లో గదికి ఐదుగురినే వేస్తాం అంటారు. కొద్దికాలం గడిచాక, డబ్బులు ముట్టాక గదికి కిక్కిరిసిపోయేటంత మంది విద్యార్థులను అలాట్ చేస్తారు. హాస్టల్ విజిట్‌కి మొదట్లో పోయినపుడు చక్కని రుచికరమైన భోజనం పెడ్తారు. నెల రోజులు గడిచాక, రుచిలేని, తినడానికి ఇష్టపడని భోజనం పెడ్తారు. భోజనం పేరిట ఒక్కో సంస్థ లక్షలు దోపిడీ చేస్తున్నా నగరపాలక సంస్థలు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు స్పందించిన పాపాన పోవటం లేదు. ●

ఈవిఎంల ట్యాంపరింగ్‌పై దుమారం



శిరందాసు నాగార్జున
సీనియర్ జర్నలిస్ట్

దేశానికి ఎన్నికల వేళైంది. ఈ సమయంలో కొత్త రాజకీయ పార్టీలు, రాజకీయ ఫిరాయింపులు, రాజకీయాలు మాట్లాడటం సహజం. కానీ ఈసారి దేశమంతటా ఈవిఎంల (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)ల ట్యాంపరింగ్ (దురుద్దేశంతో పాడుచేయడం)పై మాట్లాడుతున్నారు. మాటలు కాదు పెద్ద దుమారమే చెలరేగుతోంది. బిజెపి, కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సహా చాలా మంది రాజకీయ నాయకులు ఈవిఎంలను విశ్వసించడం లేదు. వాటి నిర్వహణ, వినియోగంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు తారుమారు చేస్తారని భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా సైబర్ నిపుణులు సయ్యద్ షుజా ఈవిఎంల ట్యాంపరింగ్‌లపై చేసిన వ్యాఖ్యలు ఈ అనుమానాలకు ఊతం ఇచ్చాయి. ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ యూరప్ విభాగం ఇటీవల లండన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో షుజా కాలిఫోర్నియా నుంచి లైవ్ వీడియో ద్వారా మాట్లాడారు. భారత్‌లో 2014 లోక్‌సభ ఎన్నికలలో ఉపయోగించిన ఈవిఎంలను ట్యాంపరింగ్ చేసి రిగ్గింగ్ చేశారని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలలో రిగ్గింగ్ జరిగినట్లు వివరించారు. అలా చేయడం వల్లే కాంగ్రెస్ ఓడిపోయి బిజెపి గెలిచిందని చెప్పారు. రిలయన్స్ కమ్యూనికేషన్స్ సంస్థ సాయంతో ఫ్రీక్వెన్సీ తగ్గించి ఈవిఎంలను హ్యాక్ చేశారని ఆరోపించారు. 2009 నుంచి 2014 వరకు తాను ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసిఐఎల్)లో పనిచేశానని, 2014 లోక్‌సభ ఎన్నికల్లో వాడిన ఈవిఎంలను రూపొందించిన బృందంలో తాను కూడా ఒక సభ్యుడిగా పనిచేసినట్లు షుజా చెప్పారు. ఈ ట్యాంపరింగ్‌కు కేంద్రం హైదరాబాద్ అని కూడా అతను పేర్కొన్నారు. 2015 ఢిల్లీ శాసనసభ ఎన్నికలు, ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ శాసనసభ ఎన్నికల్లో కూడా ఈ ఈవిఎంలను హ్యాక్ చేసి గెలిచేందుకు బిజెపి ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. అయితే తమ బృందం ఆ ప్రయత్నాలను అడ్డుకోవడం వల్ల బిజెపి ఓటమిపాలైందన్నారు. కేంద్ర మంత్రి గోపీనాథ్ ముండే మృతి, జర్నలిస్ట్ గౌరీ లంకేష్ హత్యలకూ ఈవిఎంల హ్యాకింగ్‌కు సంబంధం ఉన్నట్లు కూడా షుజా సంచలన ఆరోపణలు చేశారు. అయితే ముందు చెప్పిన విధంగా షుజా ఆ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఈవిఎంల ట్యాంపరింగ్‌ని నిరూపించలేదు. లైవ్‌లో చూపిస్తానని చెప్పి చూపించలేదు. సయ్యద్ షుజా ఆరోపణలను ఈసిఐఎల్ ఖండించింది. అతను తమ సంస్థలో రెగ్యులర్ ఉద్యోగిగా పనిచేయలేదని, తాము సేవలు పొందుతున్న ఇతర సంస్థల్లో కూడా పనిచేయలేదని స్పష్టం చేసింది. షుజా ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) తీవ్రస్థాయిలో స్పందించింది. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్, ఈసిఐఎల్ ఆధ్వర్యంలో ఉన్నత ప్రమాణాలతో, కట్టుదిట్టమైన భద్రత, నిఘా మధ్య తయారైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై అనుమానాలకు తావులేదని ఈసీ పేర్కొంది. 2010లో నియమించిన సాంకేతిక నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో వీటిని తయారు చేసినట్లు తెలిపింది. ఈవిఎంలను ట్యాంపర్ చేయడం సాధ్యం కానేకాదని స్పష్టం చేసింది. ఈవిఎం అనేది ఓట్లను నమోదు చేసే యంత్రం మాత్రమేనని, దానిని ఎవరూ నియంత్రించలేరని (ప్రోగ్రామ్ చేయలేరని) ఎన్నికల ప్రధాన అధికారి (సిఈసి) సునీల్‌అరోరా స్పష్టం చేశారు. ఢిల్లీలో 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఆ తరువాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఫలితాలు భిన్నంగా వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలలో మళ్లీ బ్యాలెట్ విధానం ప్రవేశపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. మానవుడు విజ్ఞానవంతుడైన దగ్గర నుంచి ఓ పక్క సౌకర్యాలు పెరుగుతుంటే, మరొకపక్క ప్రమాదాలు కూడా ముంచుకొస్తున్నాయి. అణువిజ్ఞానం మానవాళికి అపారమైన అనుభవం మిగిల్చింది. అమెరికా, హిరోషిమా, నాగసాకి నగరాలపై అణుబాంబుని ఉపయోగించడం వల్ల ఆ రెండు నగరాలు, శవాల దిబ్బలయ్యాయి. వందేళ్లపాటు ఆ నేలపై మొక్క మొలవకుండా చేశారు. అదే అణు విజ్ఞానాన్ని మానవాళి సుఖంగా జీవించడానికి కూడా వినియోగించవచ్చు. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అణుఆయుధాలతో ప్రపంచం మొత్తం విద్యుత్ వెలుగులు నింపవచ్చు. నిరంతరం పరిశ్రమలను నడపవచ్చు. మనిషి ఆలోచనా విధానాలకు, వికృత చేష్టలకు నిదర్శనాలు ఇవి. నేటి ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో బ్యాంకులకు వెళ్లకుండా దేశంలో ఎక్కడైనా ఎటిఎంల ద్వారా డబ్బు డ్రా చేసుకోగలుగుతున్నాం. మరోపక్క కొందరు ఆ విజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ప్రపంచంలో నూతన ఆవిష్కరణలు ఎన్ని జరుగుతున్నాయో అంతకుమించి వాటిని దుర్వినియోగం చేసేవారు కూడా తయారవుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా వినియోగిస్తున్నారో పరిశీలిస్తే ఈవిఎంల ట్యాంపరింగ్ అసాధ్యమేమీ కాదని అర్థమవుతోంది. పలువురు సీనియర్ రాజకీయ నేతలతోపాటు టెక్నాలజీని ప్రమోట్ చేసే చంద్రబాబు నాయుడు కూడా ఈవిఎంలను వ్యతిరేకిస్తున్నారంటే ఆలోచించాల్సిన విషయమే. ప్రజాస్వామ్యాన్ని యంత్రాలపై ఆధారపడేలా చేయడం సమంజసం కాదని చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. బ్యాలెట్ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈవిఎంలకు వ్యతిరేకంగా పోరాడతామని అన్నారు. దమ్ముంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్‌తో పోలింగ్ నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి ఛాలెంజ్ విసిరారు. ఈవిఎంలపై ఇన్ని అనుమానాలు, ఇంత దుమారం రేగుతున్న సమయంలో ఎన్నికల సంఘం బాధ్యత మరింత పెరుగుతోంది. రాజకీయపరంగా ఈవిఎంలను దుర్వినియోగం చేయడానికి అవకాశం ఉన్నందున ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తగినజాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకోవలసిన అసరం ఇసిలపై ఉంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com







గాగ్రా సోయగాలు

ఫ్యాషన్

ఫ్యాషన్

గాగ్రా స్టయిల్ ఓణీ కనుమరుగవుతున్నాయేమో అనుకున్న లంగా ఓణీలు పెళ్లిళ్లు, పండుగలు వంటి శుభకార్యాల్లో కనిపిస్తున్నాయి. పెళ్లి కూతురు కూడా వీటిని ధరించడం నవీన ఫ్యాషన్. వీటిలోనూ మరింత స్టయిల్‌గా హెవీగా ఉండేందుకు గాగ్రాలతో ఓణీలు కలిపి కొత్తగా తీర్చిదిద్దారు ఫ్యాషన్ డిజైనర్స్. యువతులు ఇలాంటి డ్రెస్సులతో పెళ్లిపందిట్లో సందడి చేస్తే కుర్రకారు ఫ్లాట్ అవ్వాల్సిందే మరి!





తులసి తీర్థమెంతో విశిష్టం!



భారతీయ సంస్కృతిలో తులసికి ప్రత్యేకస్థానం ఉంది. తులసి అంటే సాటిలేనిది అని అర్థం. అందుకనే హిందువులు దీనిని పరమపవిత్రమైనదిగా భావిస్తారు. హిందూ సాంప్రదాయాలను పాటించేవారు. పెరటివైపున తప్పకుండా తులసిమొక్కను పెంచుతారు. సిమెంట్ లేక రాతితో కట్టిన తులసికోటలో మొక్కల్ని పాతి శ్రద్ధతో, భక్తితో పెంచుతారు. తులసి మొక్క చుట్టూ ప్రదక్షిణం చెయ్యడం, నీరు పోయడం, తులసి తీర్థం సేవించడం ఇప్పటికీ అనేక గ్రామాలలో కన్పిస్తుంది. చనిపోయే ముందు తులసి తీర్థం నోటిలో పోస్తే ఉత్తమగతులు లభిస్తాయని అంటారు. తులసి విశిష్టత, ప్రయోజనాలేమిటో తెలుసుకుందాం.

తులసి మొక్క దైవపరంగానే కాకుండా, సాంప్రదాయ వైద్యపద్ధతుల్లో విరివిగా ఉపయోగిస్తుంది. ఎన్నో వేల సంవత్సరాల నుండి తులసి ఆయుర్వేద వైద్యంలో ప్రత్యేక స్థానం సంపాదించింది. అనేక ఆయుర్వేద మందుల తయారీలో తులసిని వాడతారు. తులసి ఆకులు, గింజలు, కాండం వేళ్ళు అనేకరకాలుగా పనికొస్తాయి. తులసిని లక్ష్మీదేవిగా భావించి పూజిస్తారు. తులసి రాధ మరోరూపంగా భావిస్తారు. కార్తీక శుద్ధ ద్వాదశినాడు తులసి పూజ చేయడం పరిపాటి. వైష్ణవులైతే కార్తీకమాసమంతా తులసిని శ్రద్ధతో ఆరాధిస్తారు. వైష్ణవదేవాలయాల్లో తులసి తీర్థం ఇస్తారు. తులసి మాలతో, జపం అత్యంత ఫలదాయకం. విష్ణుమూర్తికి ప్రీతిపాత్రమైనది తులసి. విష్ణువును తులసిదళాలతో పూజిస్తారు.

శాస్త్రీయంగా...: తులసి శాస్త్రీయనామం 'ఆసిమమ్ సాంక్టమ్' 'లామినేసి' కుటుంబానికి చెందిన తులసి మంచి సుగంధభరిత మొక్క. దీనిలో అనేక రకాలు ఉన్నాయి. వీటిలో కృష్ణతులసి, లక్ష్మితులసి ముఖ్యమైనవి. ఆయుర్వేదంలో కృష్ణతులసిని విరివిగా వాడతారు. తులాంశ్యతి ఇతి తులసి అని అంటారు. 'తు' అనగా మృత్యువు. 'లవతి' అనగా ధిక్కరించునది. మృత్యువాత అనగా అపమృత్యు భయం నుండి కాపాడుతుంది అని వివరణ వైద్యపరంగా తులసి అసమానమైనది. అందుకనే ప్రాచీన ఆయుర్వేద వైద్యశ్రేష్టులైన చరకుడు. శుశ్రూతుడు తులసి అనేక వైద్యపరమయిన ఉపయోగాలను వివరించారు. పద్మ, స్కాంద, మాఘ, వాయు, బ్రహ్మవైవర్త, గరుడ వంటి అనేక పురాణాల్లో తులసి మహాత్మ్యం వివరించబడింది. ప్రాచీనకాలం నుండి విశ్వసిస్తున్న తులసి ఔషధ గుణాలను నవీనవైద్యం, రీసెర్చి కూడా అంగీకరించింది. ఇది శాస్త్రీయంగా రుజువుపరచబడింది.

రసాయనికంగా: పప్పుదినుసులలో తులసి ఆకులు కలిపితే అవి పుచ్చుకుండా ఉంటాయి. కీటకాలు దరిచేరలేవు. తులసి నుండి వెలువడే కొన్ని 'వోలటైల్ ఆయిల్స్' వాతావరణంలోకి విస్తరిస్తాయి. అందువలన కొన్ని రకాల సూక్ష్మజీవులు నశిస్తాయి. తద్వారా వాతావరణం శుభ్రపడుతుంది.

పెరటివైపున, ముఖ్యంగా పల్లంగా ఉండే ఈశాన్య దిక్కున తులసిని పెంచాలనడంలో ఆంతర్యం ఇదే అయి ఉండవచ్చు. తులసిలో అనేక ఆవశ్య ఆమ్లాలు అయి ఉండవచ్చు. తులసిలో అనేక ఆవశ్య ఆమ్లాలు ఉన్నాయి. సీటోస్టోల్, ఆలిక్, లినోలిక్, పామిటిక్, సీరిక్, ఒలియానోలిక్, ఆర్మోలిక్, రోజ్‌మారినిక్ ఆమ్లాలు ముఖ్యమైనవి. ఇంతేకాకుండా యూజెనాల్ వంటి ఔషధ యుక్తమైన రసాయనాలు కూడా ఉన్నాయి.

ఔషధ గుణాలున్న తులసి, సాధారణ రుగ్మతలకు ఇవి దివ్యౌషధంగా పనిచేస్తుంది. అనేక ఆయుర్వేద మందుల్లోనూ ఉపయోగిస్తున్నారు. ఏ వ్యాధులకు ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.

పిల్లల్లో వచ్చే రుగ్మతలకు: చిన్నపిల్లల్లో వచ్చే సాధారణ సమస్యలైనటువంటి జలుబు, దగ్గు, డయేరియాకు తులసి మంచి ఔషధం, పిల్లలకు చికెన్‌పాక్స్ వస్తే తులసిని కుంకుమపువ్వుతో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

ఒత్తిడి నుంచి విముక్తి: యాంటీ స్ట్రెస్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. తులసి ఆకులు ఒత్తిడి నుంచి రక్షణ కన్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఇటీవల పరిశోధనల్లో వెల్లడయింది. 12తులసి ఆకులను రోజుకు రెండుసార్లు తీసుకుంటే ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. ఆరోగ్యంగా ఉన్నవారు రోజూ తీసుకోవచ్చు. ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.

నోటి సంరక్షణ: ప్రతిరోజు తులసి ఆకులను నమలడం వల్ల నోటిలో వచ్చే అల్సర్ ఇతర వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.

కీటకాలు కుట్టినపుడు: ఏదైనా కీటకం కుట్టినపుడు తులసి ఆకులతో చేసిన జ్యూస్ తీసుకుంటే నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. కుట్టిన చోట తులసి రసాన్ని పెట్టినా ఉపశమనం లభిస్తుంది. తులసి వేర్లను పేస్టుగా చేసి కుట్టిన చోట పెడితే నొప్పిని హరిస్తుంది. రింగ్‌వార్మ్, దురద తదితర చర్మ వ్యాధులకు తులసి రసం మంచి ఔషధం తెల్లమచ్చలకు (ల్యూకోధర్మా) కూడా ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది.

దంతక్షయానికి: తులసి ఆకులను ఎండలో పెట్టి పౌడర్‌గా చేసుకుని టూత్‌పౌడర్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసనను అరికడుతుంది. ఇతర దంత సమస్యలు కూడా దూరం అవుతాయి.


తలనొప్పి నివారణకు: తలనొప్పికి తులసి దివ్యౌషధం. దీని ఆకులతో చేసిన డికాషన్ తీసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. గంధంతో తులసి ఆకుల పేర్లను కలిపి పెట్టుకుంటే తలనొప్పి తగ్గడంతో పాటు శరీరంలో నుంచి వేడిని తొలగిస్తుంది.

జీర్ణశక్తికోసం: ప్రతిరోజు తులసి ఆకులు తీసుకుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. జీర్ణసంబంధమైన వ్యాధులు తొలగిపోతాయి.

మూత్రపిండాల్లో రాళ్లకు: మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నట్లయితే తులసి రసాన్ని తేనెతో కలిపి నెలరోజుల పాటు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మూత్రనాళం ద్వారా రాళ్లు పడిపోయేలా ఈ మిశ్రమం పనిచేస్తుంది. ❐



తనువుకు నిద్ర ఒక వరం



అలసిన మనసుకు, తనువుకు నిద్ర ఒక వరం. నిద్రలో శరీరానికి తగినంత విశ్రాంతి కలుగుతుంది. కలతపడ్డ మనసు కుదుటపడుతుంది. కొందరికి అలా పడుకోగానే ఇట్టే నిద్ర పట్టేస్తుంది. కొంతమంది నిద్రకోసం కొంత కసరత్తు చేయాల్సిందే. నిద్రపట్టకపోతే అలా పడుకుని నిద్రపట్టలేదని ఆందోళనపడే కన్నా దాని గురించి ఆలోచించకుండా మరేదైనా పనిచేయండి. నిద్ర రాకపోవడానికి కారణం నిద్రలేమి కాదు. ఏదో ఆందోళన అని గమనించాలి. చాలినంత నిద్రలేకపోతే అది రుగ్మతలకు దారితీస్తుంది. మనసు మీద ప్రభావం చూపుతుంది. శారీరక జీవక్రియలు దెబ్బతింటాయి. నిద్ర తగ్గడం వలన శారీరకంగా, మానసికంగా ఒత్తిడి పెరుగుతోంది. మారిన జీవనశైలి, ఆలోచనలలో పెరిగిన వేగం, పోటీ ప్రపంచంలో అహోరాత్రులు కెరీర్‌పైనే దృష్టి, గడియారం ముల్లుతో పాటు పరుగులు తీస్తున్న జీవనసరళి, ప్రపంచీకరణ పుణ్యమాని నిశాచరకొలువుల పనివేళలు...టీవీ క్షణాలు, అంతర్‌సంచారాలు, మొబైల్ ముచ్చట్లు వంటివి మన నిద్రను దూరం చేస్తున్నాయి. నిద్రకు సంబంధించిన అనేక రుగ్మతలకు గురిచేస్తున్నాయి.

నిద్రలేమి వలన అధిక రక్తపోటు, గుండెజబ్బులు, స్థూలకాయం, క్రుంగుబాటు వంటి సమస్యలు దాపురించే ప్రమాదం ఉంది. శరీరానికి కావలసినంత నిద్ర లేకపోతే జీవక్రియ పనితీరులో చోటుచేసుకునే మార్పుల కారణంగా కార్బోహైడ్రేట్స్ నిల్వలు పెరుగుతాయి. ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ అధికంగా విడుదల కావడంతో అది పొట్టచుట్టూ అదనపు కొవ్వు పేరుకోవడానికి దోహదం చేస్తుంది. గుండెకు ముప్పు తెస్తుంది.

చాలినంత నిద్ర కావాలంటే జీవితంలో క్రమశిక్షణ పాటించడం తప్పనిసరి. శారీరక వ్యాయామం చేస్తూ వేళకు భోజనం చేస్తూ నిద్రపోవడానికి, నిద్రలేవడానికి నిర్ణీత సమయాన్ని పాటించేవారికి నిద్ర సమస్య కాదు.

నిద్ర తగ్గితే: సగటున బిఎమ్ఐలు ఉన్న ఆరోగ్యవంతులైన స్త్రీ పురుషులలో రోజూ రాత్రి ఆరుగంటలు కన్నా తక్కువ సమయం నిద్రపోయే వారిలో హార్మోనల్ మార్పులు కనిపించాయి. అవి వారి భవిష్యత్ శారీరక బరువుపైన, మొత్తం ఆరోగ్యంపైన ప్రభావం చూపుతాయి. తక్కువ సమయం నిద్రపోయేవారు బ్లడ్‌షుగర్ స్థాయిలు నిలకడగా ఉండేందుకు మామూలుగా నిద్రించే వారికన్నా 30శాతం అధికంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తారు. ఈపరిస్థితి అధిక బరువుకు దారితీస్తుంది. నిద్రలేమి, స్ట్రెస్ హార్మోన్‌గా పేర్కొనే కార్టిసాల్‌ను అదనంగా విడుదల కావడానికి దారితీస్తుంది. ఈ పరిస్థితిలో ఆకలి మరింత ఎక్కువవుతుంది. నిద్ర కనికరించకపోతే మనం తియ్యని, హెచ్చు కేలరీలున్న ఆహారం కోసం వెంపర్లాడతాం. కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న కేలరీలు సమృద్ధంగా ఉన్న ఆహారపదార్థాల పట్ల కోరిక 45శాతం పెరుగుతుంది. అయితే మన ఆధీనంలో లేని ఎన్నో వివిధ అంశాలు (ఒత్తిడి, ఆహారం, వ్యాయామం, జన్యు వులు) మన శరీర ఆకృతులు, పరిమాణాలు, మన ఆకలి పెరగడానికి దోహదం చేస్తాయి. మనకు కావలసింది ఏవో చిరుతిండ్లు కాదు. కంటినిండా చాలినంత నిద్ర. ఇది అర్థమయితే బరువును నియంత్రించడానికో, తగ్గించుకోవడానికో నిద్రను బాగా ఉపయోగించుకోగలుగుతాం. ఆరోగ్యకర మైన రీతిలో బరువు తగ్గించే ప్రక్రియలతో బరువు పెరగకుండా చేసే ప్రయత్నంలో కీలకమవుతుంది. మంచి నిద్ర అలవాటు చేసుకోవడం, వాటిని ఆచరించడంతో పాటు (రాత్రివేళ అవసర మయ్యే ఏడున్నరగంటలు లేదా ఎనిమిదిన్నర గంటల నిద్ర...ఒక క్రమపద్ధతి ప్రకారం నిద్రపోవడం, మేల్కొనడం...ఆ వేళలను సరిగా పాటించడం) చక్కటి సంతులిత ఆహారం తీసుకోవడం వంటి అంశాలు నిద్రను గణనీయంగా మెరుగుపరుస్తాయి. చాలినంత నిద్రలేకపోతే చిరాకు, అసహనం, కోపం, నిస్పృహ, మానసికస్థితిలో మార్పులు వంటి సమస్యలు చోటు చేసుకుంటాయి. కంటినిండా నిద్ర ఉన్నప్పుడే మెదడు చురుకుగా పనిచేస్తుంది. ❐

మనిషిలో అహాన్ని తొలగించాలి

ఈ ప్రపంచంలోని సర్వజీవరాసులను పెంచేవాడూ, పోషించే వాడూ,నిర్మూలించేవాడూ దైవమే. ఆయన సృష్టికర్త. ఆయన సర్వ సంపన్నుడు. ఆయన చర్యలు మనకు అర్థం కాక జీవితంలో మనకున్న అవసరాలను తీర్చేవాడూ ఆయనే. వరాలు ప్రసాదించేవాడూ ఆయనే. వర్షపు నీటిబొట్ల వంటి లెక్కలేని అదృష్టాలను ప్రసాదించేవాడూ ఆయనే. "ప్రజలారా! మీ మీ వాస్తవ జీవితాలను పరిశీలించుకోండి. కనీసం కృతజ్ఞ తగానైనా తలచుకోం అని అల్లాహ్ ప్రజలను హెచ్చరిస్తున్నాడు. అందుకు దైవదాసుడు "ఓ దేవా! నేను నీ దాసుడను. నీ దాసునిగానే ఉండటానికి ఇష్టపడతాను. ఇలా ఉండటమే నా ధర్మం. మన్ను కాళ్ళ క్రింద ఉండటానికే ఇష్టపడుతుంది. క్రింద ఉన్న ఈ మన్నే తలపైన పడితే దాన్ని దులిపేస్తాం. శుభ్రపరుస్తాం. ఎంతకాలం వరకు మట్టి కింద ఉంటుందో అంతవరకు ఆ మట్టికి విలువ ఉంటుంది. పైకిపోతే తొలగిస్తాం" అని దాసుడు అంటున్నాడు. నీలోని 'నేను' అనే దాన్ని తీసెయ్యి. ఉదాహరణకు ఇది నేను చేశాను. అది నేను చేశాను. అని ప్రతీదీ నేనే చేశాను అని చెప్పుకోవటం గర్వం క్రిందికి వస్తుంది. దేవుడంటున్నాడు–నీలోని 'నేను'ను తుడిపెయ్యకపోతే నేనే ఆ 'నేను'ను తుడిపేస్తాను అని అన్నాడు. నేను అనేది గర్వానికి మూలం అందువలన 'నేను'ను తుడిచెయ్యాలి. ఈవిధంగా నేనును తుడిచెయ్యడమే "ఇంద్రియ నిగ్రహం" అంటారు. ఇంద్రియ నిగ్రహానికి పునాది–తనలోని కోర్కెలను తుడిచెయ్యడం. తనలోని గర్వాన్ని తుడిచెయ్యటం. ఈ నేను అనే గర్వాన్ని అణచుకోవటం అనేది మన పూర్వులైన మహాప్రవక్త(స) ఆయన అనుచరులైన సిద్ధీఖె అక్బర్ కాలం నాటి నుండియే మనకు సంక్రమించింది.

దైవప్రవక్త(స) తన అనారోగ్య పరిస్థితిలో సిరియా, రోమన్ల నుండి పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించడానికి 17ఏళ్ల నవ యువకుడైన ఉసామా బిన్ జైద్ (రజి) నాయకత్వంలో ఓ భారీసైన్యాన్ని పంపాలని నిర్ణయించారు. సైన్యం బయలుదేరింది. యువసేనాని అశ్వారూఢుడై నడవసాగాడు. (ఖలీఫా ప్రజలచేత ఎన్నుకోబడిన నాయకుడు) అబూబక్ర్ అతని గుర్రం ప్రక్కనే పాదచారియై నడవసాగాడు. యువసేనాని సిగ్గుపడిపోతూ, "మీరైనా మరో గుర్రం ఎక్కండి లేదా నన్నయినా గుర్రం దిగి నడువనీయండి"అని విన్నవించుకున్నాడు. ఖలీఫాతో కాని ఖలీఫా ఈ విజ్ఞప్తిని సున్నితంగా తిరస్కరిస్తూ "నేను గుర్రం ఎక్కను. నీవు గుర్రం దిగవనసరమూ లేదు. దైవమార్గంలో కాస్తంత దూరం కాలినడకన నడిస్తే నాకొచ్చే నష్టం ఏమిటి?"అని అన్నారు హజ్రత్ అబూ బక్ర్ (రజి).

ఈ అపూర్వ దృశ్యం చూసి సమతా సౌభాగ్యం తొణకిసలాడే ఈ మాటలు విన్న సైనికులందరూ ఆశ్చర్యచకితులయ్యారు. వారిలో కొందరి హృదయాల్లో ఇంకా మిగిలి ఉన్న జాత్యహంకారం, వయోవివక్షతలు పూర్తిగా అంతమై విధేయత, సమతాభావాలు చోటు చేసుకున్నాయి. దేవుడు చెప్పినట్లు నీలోని 'నేను'ను తీసెయ్యి అన్నట్లుగా –సేనాపతి గుర్రం మీద రాజు గుర్రం ప్రక్కనే పాదచారి అయిపోవడం చూసిన సైన్యానికి కనువిందు కలిగింది.

- షేఖ్ అబ్దుల్ వాఖ్



ఎమోషనల్ లవ్‌స్టోరీ

నా పేరు సూర్య తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ తన కొత్త చిత్రాన్ని ప్రకటించారు.. త్రివిక్రమ్ దర్శకత్వంలో బన్నీ నటించనున్న ఈచిత్రంమార్చిలో ప్రారంభం కానుందని తెలిసింది.. ఈచిత్రం ఎమోషనల్ లవ్‌స్టోరీగా తెరకెక్కనుందని తెలిసింది.. ప్రస్తుతం ఈ చిత్రం కోసం హీరోయిన్ ను వెతికేపనిలో ఉన్నారు.. బడా చిత్రాల నిర్మాణ సంస్థలు గీతా ఆర్ట్స్, హారిక హాసిని క్రియేషన్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మించనున్నాయి.. కాగా బన్నీ, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఇది మూడవ చిత్రం కానుంది.






దక్షిణాది వాడినని చెప్పుకోవటానికి గర్వపడతా


ప్రియా ప్రకాష్ వారియర్ నటించిన మలయాళ చిత్రం ఒరు ఆధార్ లవ్ ..ఈ చిత్రాన్ని తెలుగులో లవర్స్‌డే పేరుతో సుఖీభవ సినిమాస్ సంస్థ విడుదల చేస్తోంది. ఎ.గురురాజ్ సిహెచ్ వినోద్‌రెడ్డి నిర్మాతలు. ఒమర్ లులు దర్శకుడు.. షాన్ రెహమన్ సంగీతం అందించిన ఈసినిమా ఆడియో విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడియో సిడిలను స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ విడుదల చేశారు.. ఈసందర్భ:గా అల్లు అర్జున్ మాట్లాడారు.. సౌతిండియన్ సినిమాల్లో నేషనల్ వైడ్‌గా, ఇంటర్నేషనల్ వైరల్ అయిన వీడియోస్‌లో కొలవెరి డీ. బాహుబలి హు కిల్డ్ కట్టప్ప... ఈ మధ్యకాలంలో ఆ రేంజ్‌లో వైరల్ అయిన వీడియోస్‌లో ఒరు ఆదార్ లవ్ సౌతిండియా అంటే పిచ్చి. నా ప్రొఫెషన్‌లో సౌతిండియన్ యాక్టర్ అని రాసుకుంటాను నేను అన్నారు. దక్షిణాదికి చెందిన వాడినని చెప్పుకోవటానికి గర్వపడతాను అన్నారు.. నేను పుట్టింది చెన్నైలో పెరిగింది .హైదరాబాద్‌లో అలాగే మలయాళం ఇవాళ్ళ, కర్ణాటకవాళ్లు కర్ణాటక వాళ్లు కూడ నన్ను ఆదరిస్తున్నారు.. కాబట్టి నేను సౌతిండియన్ నే..ఈసినిమా వేడుకకు నేను రావటానికి రెండు కారణాలున్నాయన్నారు.. ఒకటి నా సినిమాలనుకేరళవాళ్లు వాళ్ల సొంత సినిమ్మాల్లాగా ఆదరిస్తున్నారన్నారు.. ఈ సినిమా ద్వారా మలయాళ ఇండస్ట్రీని వెల్‌కమ్ చేస్తున్నానన్నారు.. ఈసినిమాకు సోషల్ మీడియా ద్వాఆర బజ్ క్రియేట్ చేసిన రోషన్, ప్రియావారియర్‌లకు అబినం దనలు అన్నారు.. ఈసినిమా కోసం పనిచేసిన ప్రతి ఒకరికి అభినందనలు అన్నారు. ప్రియా ప్రకాష్ మాట్లాడుతూ, అల్లు అర్జున్‌గారంటే తనకు చాలా ఇష్టం అన్నారు.. ఆయనతో కలిసి స్టేజ్‌పై నిలబడే అవకాశం వస్తుందని అనుకోలేదు.. ఆయన్ని కలుసు కున్నందుకు థ్యాంక్స్ అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రతిక్కొరికీ థ్యాంక్స్ అన్నారు. సినిమా రిలీజ్ కంటే ముందే మమ్మల్ని సోపర్ట్‌చేసిన ప్రేక్షకులకు థ్యాంక్స్ అన్నారు.. కార్యక్రమంలో చంటి అడ్డాల, ఆలీ, అశోక్‌రెడ్డి గుమ్మకొండ, భాస్కర్, చైతన్య ప్రసాద్, దర్శకుడు ఒమర్ లులు, రోషన్, చిత్ర సమర్పకుడు వినోద్‌రెడ్డి, నిర్మాత ఎ.గురురాజ్ తదితరులు పాల్గొన్నారు.

నయన్‌కు చెర్రీ రిక్వెస్ట్!





లేడీ సూపర్ స్టార్ నయనతార సినిమా ప్రమోషన్స్‌కు దూరంగా ఉంటుందని ఫిల్మ్‌ఇండస్ట్రీ లోఎప్పటి నుంచో టాక్.. ముఖ్యంగా తెలుగుసినిమాల ప్రమోషన్స్‌ను అస్సలు పట్టించుకోదట ఆమె.. తాజాగా నయన్ చిరంజీవి సరసన సైరా చిత్రంలో నటిస్తోంది.. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈచిత్రం ఈ దసరా కానుకగా విడుదల కానుంది.. ఈచిత్రం నిర్మాత మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ఇటీవల నయన్‌కు రిక్వెస్ట్ చేశారట.. సైరా ప్రమోషన్లలో పాల్గొనాలని నయన్‌ను అడిగారని తెలిసింది.. అందుకు మొదట ఆమె ఒప్పుకోలేదట.. కానీ చరణ్ రిక్వెస్ట్ చేసే సరికి సానుకూలంగా స్పందించిందని సమాచారం..




ఇస్మార్ట్ శంకర్ ప్రారంభం

ఎనర్జిటిక్ హీరో రామ్, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కలయికలో వస్తున్న ఇస్మార్ట్ శంకర్ చిత్రం షూటింగ్ గురువారం ప్రారంభమైంది.. డబుల్ ధమాకా దీమాక్ అనే క్యాప్షన్..తో సినిమా వస్తుండగా, సరికొత్త హెయిర్ స్టైల్, గడ్డంతో రామ్ ఈసినిమాలో కన్పించనున్నారు. కాస్ట్యూమ్స్ కూడ రామ్ పాత్రకు తగినవిధంగా వైవిధ్యంగా ఉండటం విశేషం.. ఈ లాంగ్ షెడ్యూల్‌లో హీరో రామ్‌పై పలు ముఖ్యమైన సన్నివేశాలను తెరకెకి ంచనున్నారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈసినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తుండగా రాజ్ తోట సినిమాటోగ్రఫీ అందిస్తు న్నారు.. ఈసినిమాలో పునీల్ ఇస్సా ర్, సత్యదేవ్, మిలింద్ గునాజీ, ఆశిష్ విద్యార్థి , గెటప్ శ్రీను ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.. పూరీ జగన్నాద్ టూరింగ్ టాకీస్, పూరీ కనెక్ట్స్ పతాకాలపై పూరీ జగన్నాథ్ , చార్మి సంయక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మేలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



యంగ్ హీరో సీరియస్!



యంగ్ హీరో నిఖిల్, లావణ్య త్రిపాఠి జంటగా నటిస్తున్న చిత్రం ముద్ర..షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈచిత్రం త్వరలోనే విడుదల కానుంది.. ఇక ఇదే టైటిల్ మరియు లోగోతో బుకింగ్ సైట్స్‌లో మరో చిత్రం దర్శనమిచ్చింది.. నేడు విడుదల కానున్న ఈచిత్రానికి నిఖిల్ నటించిన ముద్ర సినిమా లోగోతోపాటు క్యాస్టింగ్‌లో ఆయన పేరును కూడ చేర్చారు.. బజ్ క్రియేట్ చేయటానికి కొందరు కావాలని ఈ విధంగా చేశారని తెలిసింది.దీంతో చాలా మంది ఇది నిఖిల్ నటించిన ముద్ర అనుకుని టిక్కెట్స్ బుక్ చేసుకున్నారు. ఇది కాస్త నిఖిల్ కంట పడేసరికి దీనిపై ఆయన స్పందించారు. గాయ్స్... నా సినిమా ఈ వారంలో రిలీజ్ కావట్లేదని, కొందరుకావాలని నా సినిమా లోగో , నా పేరును వాడుకుని బుకింగ్ యాప్స్‌లో పెట్టారన్నారు.. అలాగే తననిర్మాతలు దీనిపై చర్యలు తీసుకుం టారని త్వరలోనే ఆ వివరాలుతెలిజేస్తానని ఇది అవమానకరమని నిఖిల్ ట్వీట్ చేశారు.

ఫొటోలు లీక్ వ్యవహారంపై స్పందన

ప్రైవేటు ఫొటోలు లీక్ అయిన వ్యవహారంపై హన్సిక తన ట్విట్టర్ ఖాతా ద్వారా స్పందించింది.. ఫోన్.. ట్విట్టర్ హ్యాక్ అయ్యాయి... దయచేసి మీరు ఎటువంటి మెసేజ్‌లకు స్పందించవచ్చు.. నా బ్యాక్ హ్యాండ్ టీం ప్రస్తుతం వాటిని కంట్రోల్‌లోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.. అంటూ ఒక ట్వీట్ చేసింది.. దీంతో నెటిజన్లు వెంటనే ట్రోలింగ్ మొదలుపెట్టారు.. కొందరు అంది బ్యాక్ హ్యాండ్ టీమ్ కాదు.. బ్యాక్ ఎండ్ టీం అటూ ఇంగ్లీషును సరిచేస్తూ అక్షింతలు వేస్తే.. మరికొందరు నీ ట్విట్టర్ ఖాతా హ్యాక్ అయితే ఈ మెసేజ ఎలా పెట్టావు.. మాకుచెవిలో పూలు పెడుతున్నావా? అంటూ ప్రశ్నించారు.. కొందరు నెటిజన్లు మాత్రం అసలు హన్సిక సినిమాల్లో చేసిన హాట్ సీన్స్‌తో పోలిస్తేఇవేం పెద్ద హాట్ ఫొటోలు కాదని, దానికి ఈ రచ్చ ఏంటని చిరాకుపడుతున్నారు. ఈ ట్రోలింగ్‌తో సంబంధం లేకుండా హన్సిక స్నేహితులుమాత్రం ఈ హ్యాకింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేస్తుందని అంటున్నారు..



బర్త్‌డేకు మాస్ రాజా కొత్త సినిమా...

అమర్ అక్బర్ అంటోనీ తర్వాత మాస్ మహరాజ్ రవితేజ తన కొత్త చిత్రానికి జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారని తెలిసింది.. ఈచిత్రం తర్వాత రవితేజ వివి ఆనంద్ దర్శకత్వంలో నటించనున్నారనే విషయం తెలిసందే.. ఈచిత్రం డిసెంబర్‌లో లాంచ్ కావాల్సి ంద ఇకానీ రవితేజ స్క్రిప్టు విషయంలో కాంప్రమైజ్ కాకపోవటంతో ఆలస్యం అయ్యింది.. తాజాగా రవితేజ పుట్టినరోజు సందర్భంగా ఈనెల26న టైటిల్ లోగోను, ఫస్ట్‌లుక్‌ను లాంఛ్ చేయనున్నారు.. సైఫై థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈచిత్రంలో నాబానటేష్, పాయల్ రాజ్‌పుత్ కథానాయికలుగా నటించనున్నారు.. తమన్ సంగీతం అందించనున్న ఈచిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. అదే రోజు సంతోష్ శ్రీనివాస్‌తో రవితేజ చేయనున్న సినిమా ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలిసింది..



ఈవెంట్ బ్యూటీ
లవర్స్‌డే ఆడియో వేడుకలో ప్రియా ప్రకాష్ వారియర్

50 దేశాల్లో మణికర్ణిక

బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ ప్రధానపాత్రలోనటిస్తున్న మణికర్ణిక . దిక్వీన్ ఆఫ్ ఝాన్సీ చిత్రం విడుదలకు సిద్ధమైంది.. వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈచిత్రానికి క్రిష్ జాగర్లమూడి, కంగనా దర్శకత్వం వహించారు.. ఇటీవల విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కు సినిమాపై అంచనాలను పెంచేశాయి.. ఈచిత్రం హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా 50దేశాల్లో ఈనెల 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. అంకితా లోఖండే ముఖ్యపాత్రలో నటించిన ఈచిత్రానికి శంకర్ ఎహసాన్ లాయ్‌లు సంగీతం అందించారు. భారీ బడ్జెట్‌తో జీ స్టూడియోస్, కమల్‌జైన్ సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రానికి బాహుబలికి స్టోరీ అందించిన వి. విజయేంద్ర ప్రసాద్ కథను అందించారు.

అనిల్ రావిపూడి తదుపరి చిత్రం



డైలాగ్‌రైటర్‌గా కెరీర్ మొదలు పెట్టి..సక్సెస్‌ఫుల్ సినిమాల డైరెక్టర్‌గా ఎదిగారు అనిల్ రావిపూడి.. తాజాగా విక్టరీ వెంకటేష్, వరుణ్‌తేజ్‌తో ఎఫ్2 క్రేజీ మల్టీస్టారర్ తెరకెక్కించిన విషయ తెలిసిందే.. ఈచిత్రం మంచి పాజిటివ్ రిపోర్ట్సును సొంతం చేసుకుంది.. ఈ ఏడాది సంక్రాంతి విన్నర్‌గా నిలి చింది.. తాజా సమాచారం ప్రకారం అనిల్ తదుపరి చిత్రం గురించి ఇపుడు సోషల్ మీడియాలో హల్‌చల్ జరుగుతోంది.. అనిల్ తన తర్వా త చేయబోయే సినిమా అపుడే స్క్రిప్టు మొదలు పెట్టినట్టు అది ఒక లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్టు ప్రిపేర్ చేస్తున్నట్టు తెలుస్తోంది.. దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు..



కారణజన్ముడు త్యాగరాజు

ఏలుకుంటే పాట
మేలుకుంటే పాట
పాడుకుంటే పాట..'

ఆ దైవానికి అంటారు వేటూరి సుందరరామమూర్తి. జీవితంలోని సంఘటనలు కూడా కీర్తనరూపంలో వెలువడతాయి మహాభక్తులకు. వారిలో ఒకరు త్యాగయ్య.

'తెలుగు గీతిని విశ్వశిరఃస్థలిపై అధిష్ఠింపచేసిన కారణజన్ముడు త్యాగరాజు' అంటారు డాక్టర్ సి.నారాయణరెడ్డి. త్యాగరాజు నాద సుధానిధి, మహాభక్తుడు. అంతేగాదు ఆయన ఆంధ్రభాషామ తల్లిని అర్చించిన కవి కూడ. అరవదేశంలో నివసించినా, మాతృభాషలోనే రచనలు చేసిన మహనీయుడు. ఆయన జీవితంలోని పెక్కు సంఘటనలు కీర్తనములైనవి. ఆయన నోటి నుండి రాలిన నవరత్నములే అవి.

'బాల కనకమయ చేల సుజన పరిపాల శ్రీరమాల ..' అనునది త్యాగరాజస్వామి రచించిన కీర్తనలన్నింటిలోను మొదటగా భావిస్తారు. రామ మంత్రానుష్టానమైన వెంటనే శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట యాగరక్షణకై వెడలుచున్న దృశ్యము కనులకు సాక్షాత్కరించింది. పారవశ్యంతో బాలకనకమయచేల అని శ్రీరాముని బాలకా కృతిని వర్ణించినారు.

త్యాగరాజస్వామి తీర్ధయాత్రలు చేసికొనుచు, తిరుపతిలో శ్రీవేంకటేశ్వరుని దర్శించుటకు రాగా, ఆయన వచ్చిన సమయమున వెంకటేశ్వరునికి నైవేద్యము నిచ్చుటకు తెరను అడ్డముగా వైచినారు అర్చకులు. ఆ సందర్భమున త్యాగరాజు **'తెరతీయగరాదా నాలోని తిరుపతి వేంకటరమణ మచ్చరమును..'** అను కీర్తనను పాడిరి. ఆ వేడికోలువినగానే, శ్రీవేంకటేశుని కృపచే ఆ తెర తొలగిపోయింది. శ్రీవేంకటేశ్వరుని దర్శనమయింది. దైవమునకును, భక్తునకును అడ్డునుండునది తెరయే. ఆ తెర అంటే మదమత్సరములే. అవి తొలగిన దైవదర్శనము సులభము.

త్యాగరాజు తన ఇంట తరచుగా బంగారుతొట్లపై సీతారాముల నుంచి చక్కని స్వరలయములతో, ఊపుచూ ఆ దివ్యమూర్తులను సేవించువాడు. శ్రీవైకుంఠాదుల యందు శ్రీరాముని కొలువువైభవములను నారదాదులు చేతురు. ఆసేవాసమయమున

'దొరకునా ఇటువంటి సేవ
దొరకునా అల్పతపమొనరించిన భూ
సురవరులకైన..'

అను కీర్తనను పాడెడివారు.

త్యాగరాజుని కుమార్తె వివాహము జరుగుచున్నది. ఆ సందర్భమున ఆయనకు కోదండరాముని చిత్రపటము కానుకగా వచ్చినది. ఇంద్రనీలమణి వంటి నీలకాంతితో, ముత్యాలహారముల శోభతో, చేతిలో విల్లంబులతో, సీతతో వేంచేసిన ఆ చిత్రమును చూచి పరవశులై **'ననుపాలింప నడచివచ్చితివో నా ప్రాణనాథ..'** అని త్యాగరాజు కీర్తించారు.



తెలుగుతల్లి కంఠసీమలో త్యాగయ్య మల్లెపూదండ. ఇక పది దినాలలో భౌతికకాయాన్ని నీవు వీడుదువని శ్రీరాముడు త్యాగరాజుకు తెలిపాడు. పుష్యబహుళ చతుర్థి (చవితి) నాడు పరమహంస బ్రహ్మానందేంద్రస్వామి ఆధ్వర్యమున సన్యాసాశ్రమం స్వీకరించారు త్యాగయ్య. వారి సన్యాసాశ్రమనామం నాదబ్రహ్మానందస్వామి. పంచమినాడు పదకొండు గంటలకు పరమాత్మలో లీనమైనారు త్యాగరాజు. ఆయనతోపాటుగ ఆయన రచించిన కీర్తనతో దివ్యమంగళ విగ్రహుడగు శ్రీరామచంద్రునికి మంగళము తెల్పెదము గాక!

'జయమంగళం - నిత్యశుభమంగళం..'
పుష్యబహుళ పంచమి (25 జనవరి 2019)
త్యాగరాజ ఆరాధన సందర్భంగా

- యం.కృష్ణకుమారి

అష్టాదశ శక్తి పీఠం



అష్టాదశ శక్తి పీఠాల్లో చివరిది శ్రీ సరస్వతీ దేవి శక్తిపీఠం. జమ్మూకాశ్మీర్‌లో వెలసిన ఈ శక్తి పీఠం పూర్వం మత పరమైన దాడులకు గురయింది. అంతేకాకుండా ప్రకృతి పరమైన వైపరీత్యాల కారణంగా కూడా ఇక్కడి ఆలయం క్రమేణా శిథిలం కావడం మొదలైంది. దాంతో శ్రీ ఆది శంకరాచార్యుల వారు అమ్మవారి శక్తిని స్వర్ణ సరస్వతీదేవి రూపంలోకి ఆవాహన చేసి శృంగేరి మఠానికి తీసుకు వచ్చారు. ఆ విజ్ఞాన శక్తిని శృంగేరి శారదాంబలో నిక్షిప్తం చేశారు. అప్పటి నుంచి కాశ్మీర్ లోని సరస్వతి శక్తి పీఠాన్ని దర్శి ంచాలనుకునేవారు శృంగేరి శారదాంబను దర్శించుకుంటున్నారు. ఇక్కడి అమ్మవారు భక్తుల పాలిట కామధేనువు. కల్ప వృక్షమై కోరిన వరాలను ప్రసాదిస్తోంది.

రచనలకు ఆహ్వానం

దైవానికి సంబంధించి, సంప్రదాయ పండుగల గురించి, ఆధ్యాత్మిక గురువుల గురించి.. ఇలా ఏవైనా ఆధ్యాత్మిక సంబంధిత వ్యాసాలను 'ఆరాధన' శీర్షికకు పంపండి.

చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

వాల్గొండ త్రికూటాలయం

సూర్యకిరణాలు శివలింగాన్ని తాకడం. ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి రోజున సూర్యకిరణాలు ఇక్కడి శివలింగం మీద పడే అద్భుత ఘట్టం చోటు చేసుకుంటుంది. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడికి బారులు తీరుతారు. త్రికూటాలయంలో కార్తిక మాసం మొత్తం శివలింగానికి విశేష పూజలు, ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, తులసి కళ్యాణంతో పాటు లక్షదీపోత్సవ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. గ్రహదోషాలు తొలగిపోవడానికి నవగ్రహహోమాలు చేస్తారు.

శివకేశవులతోపాటు బ్రహ్మకూడా ఒకేచోట కొలువై పూజలందుకుంటున్న వాల్గొండ త్రికూటాలయ రామలింగేశ్వర స్వామి దర్శనం పుణ్యప్రదం. ముక్కోటి ఏకాదశినాడు భానుడి లేలేత కిరణాలు ముక్కంటిని తాకే సుందర దృశ్యం, లక్షదీపోత్సవం జీవింతో ఒక్కసారైన చూసి తరించాలి. సీతారాములు వనవాసం చేస్తున్న సమయంలో వాల్గొండ పరిసర ప్రాంతాలలో కొంత కాలం జీవించారని చెబుతారు. ఆ సమయంలో వారు ఇసుకతో చేసిన ఒక శివలింగాన్ని ఏర్పాటు చేసి పూజాదికాలు నిర్వహించారని, ఆ తరువాత శ్రీకృష్ణదేవరాయలు ఈ సైకత లింగాన్ని గుర్తించి దాని స్థానంలో రాతి శివలింగాన్ని ఏర్పాటు చేశాడని స్థలపురాణం తెలుపుతున్నది. రాముడు నడిచిన నేల కాబట్టి శ్రీరాముడి విగ్రహంతోపాటు బ్రహ్మనూ లింగరూపంలో ప్రతిష్ఠించి పూజలు, విశేష అభిషేకాలు చేయించాడని ప్రతీతి. ఆ కారణంగానే ఈ క్షేత్రం త్రికూటాలయంగా పేరు గాంచింది. వాల్గొండ త్రికూటాలయంగా పేరుగాంచింది. వాల్గొండ త్రికూటాలయంలోని శివలింగం పన్నెండు పాణ్వస్త్రాలు కలిగి ఉండటంతో ఈ లింగానికి ఒకసారి అభిషేకం చేస్తే పన్నెండు సార్లు అభిషేకం చేసిన పుణ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో అన్నింటికంటే ప్రత్యేకమైంది




సంతానం లేని దంపతులు ఇక్కడికి వచ్చి స్వామిని దర్శించుకుంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. ప్రతి సోమవారం అన్నపూజను నిర్వహిస్తారు. శివరాత్రి పర్వదినాన శివపార్వతులకు కళ్యాణం, వివిధ సేవలూ జరిపిస్తారు.

ఆదర్శదంపతులకు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపిస్తారు. శ్రీరామనవమినాడు భద్రాద్రి తరహాలో గోదావరి నదిలో సీతారాముల విగ్రహాలను నదీ స్నానం చేయించి వేద మంత్రాల నడుమ ఆలయంలోకి తీసుకువస్తారు. ఆ రోజు హనుమాన్ దీక్షలు చేపట్టిన భక్తులు రామనామకీర్తనలు ఆలపిస్తూ దీక్షావిరమణ చేస్తారు. ఆ సాయంత్రం సీతారాముల కల్యాణం కనుల పండువగా జరుగుతుంది. వాల్గొండలో కొలువైన త్రికూటాలయాన్ని దర్శించుకోవడానికి రైలు, రోడ్డు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచైనా జగిత్యాల, మెట్‌పల్లి చేరుకునేందుకు బస్సు సౌకర్యం ఉంది. జగిత్యాల నుంచి నిర్మల్, ఖానాపూర్ మీదుగా ప్రయాణించి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు. రైలుమార్గం.. నిజామాబాద్, కాచిగూడ నుంచి మెట్‌పల్లికి రైలు ఉంది. అక్కడి నుంచి వాల్గొండకు రోడ్డు మార్గంద్వారా వెళ్లవచ్చు.

శరీరంతో చేసిన కర్మలు నశిస్తాయా?

మార్కండేయ మహర్షిని ఒక సందర్భంలో ధర్మరాజు ఇలా అడిగాడు. ఓ మహర్షి! మేమంతా ధర్మాన్నే ఆచరిస్తున్నాం అయినా దుఃఖాన్నే అనుభవిస్తున్నాం. కానీ ధృతరాష్ట్రుని పుత్రులంతా ఎల్లప్పుడూ పాపకార్యాల్నే చేస్తున్నా కూడ గొప్ప సుఖాల్ని అనుభవిస్తున్నారు. ఈ విపరీత పరిస్థితి ఎందువల్ల ఏర్పడుతుంది. ఎంత ఆలోచించినా నాకు ధర్మ సూక్ష్మం బోధపడటంలేదు. మానవులు ఈ లోకంలో ఇప్పుడు చేసే కర్మలకు ఫలం ఇప్పుడే అనుభవిస్తారా? లేక పరలోకంలో అనుభవిస్తారా? లేక ఇహంలోను పరంలోను కూడ అనుభవిస్తారా? భగవద్దర్శనం పొందలేని మానవుడు కర్మఫలం పొందకుండా ఉంటాడా? మరణానంతరం శరీరంతోపాటు చేసిన కర్మలు కూడా నశిస్తాయా? అని అడుగగా. అందుకు మార్కండేయమహర్షి ఇలా అన్నాడు. ఓ ధర్మరాజా! పూర్వం బ్రహ్మదేవుడు సృష్టి ప్రారంభించినప్పుడు మనుషుల మనస్సు నిర్మలంగా ఉంటూ పుణ్యాత్ములై ఉండేవారు. వారి శరీరాలు బలిష్ఠంగా ఉండి దీర్ఘాయువులుగా ఉండేవారు. వారు జ్ఞానులు కావడం వలన కోరిన కోరికలు తీరేవి. సర్వస్వతంత్రులుగా జీవిస్తూ దేవతల మార్గంలో పయనించేవాళ్లు. తక్కువ శ్రమతో ఎక్కువ ఫలాన్ని పొందేవాళ్లు. కర్మఫలాలు నశించవు. ఆ ఫలాల్ని అనుభవించేందుకు మరల మరల శరీరాన్ని ధరిస్తూ ఉంటారు. కొందరు భూలోకంలో సుఖాలు అనుభవిస్తారు. కొందరు పరలోకంలో సుఖాలు అనుభవిస్తారు. కొందరికి ఇహపరాల్లో రెండింటిలోను మేలు కలుగుతుంది. కొందరికి ఇహపరాలు రెండూ దక్కవు. అదెట్లాగంటే సంపదలు కలిగిన వారైనా కూడా ఇంద్రియ సుఖాలకు బానిసలైన వారు ఆయుష్మిక సుఖాలకు అర్హులుకారు. సుఖాలకే వారి మనస్సు తపన పడుతూ ఉంటుంది. నియమనిష్ఠలతో కూడిన వ్రతాలు, తీర్థయాత్రలు, వేదాధ్యయనం వీడకుండా పుణ్యకార్యాలు చేస్తూ ఉండటం వలన ఈ జన్మలో అనుభవాలు సుఖాలకు దూరంగానే ఉండాల్సి వస్తుంది. కాని చివరకు శాశ్వతమైన సుఖాలే లభిస్తాయి. అనగా పరలోకంలో సుఖాలు పొందడానికి అర్హులవుతారు. ధర్మమార్గాన్ని అనుసరిస్తూ ధనాన్ని కీర్తినీ ఆర్జించి ధర్మయుక్తంగా వివాహం చేసుకొని సత్‌సంతానాన్ని పొంది, మెచ్చుకోదగిన యజ్ఞాలు చేసేవారు ఇహపరాలు రెండింటిలోను సుఖాలనుభవిస్తారు. పవిత్రత లేనివారు ధర్మాలన్ని తెలిసినవారు కావడం వలన అసూయ మొదలైన దుర్గుణాలు ఉండేవి కావు. ఎక్కువ సంతానాన్ని కనేవారు. కాలం గడిచిన కొద్దీ మనుషుల్లో కామక్రోధాలవంటి దుర్గుణాలు చేరాయి. దాంతో వీరి ప్రవర్తనలో కూడా మార్పు వచ్చింది. అందువల్ల దేవతలు వారికి దూరమయ్యారు. శరీర బలం తగ్గింది. ఆయుర్దాయం క్షీణించింది. దరిద్రం అనుభవిస్తూ ఎక్కువ ప్రయత్నానికి తక్కువఫలాన్ని పొందేవారు. వాళ్లనురోగాలు పీడించసాగాయి. వేదాలను, భగవంతుణ్ణి నిందించే వాళ్లు. చేసిన పాపాలకు నరకంలో బాధలు అనుభవించేవాళ్లు. ఈ విధంగా జనన మరణ వలయం ఏర్పడింది. దాంట్లో తగులుకున్న మానవుడు పాపపుణ్యాలను విడువకుండా చేస్తూ వచ్చాడు. చనిపోయిన తరువాత కూడా వారి కర్మఫలాలు నీడలా వెంటాడాయి. శరీరధారులు ఈ విధంగా కర్మఫలాలను అనుభవిస్తూ మరల మరల జన్మిస్తూ




మరణిస్తూ జన్మలకు కారణమవుతోంది. జీవులన్నీ తమ తమ కర్మ ఫలాలను అనుభవించకుండా తప్పించుకోలేరు. శరీరం లేకుండా కర్మఫలాలను అనుభవించలేరు. కనుక శరీరాల్ని ధరించాల్సిందే. అయితే శరీరాలు నశించినంత మాత్రాన అసత్యాన్నే పలికేవారు. ఇంద్రియనిగ్రహం లేనివారు విధినిషేధాల్ని పాటించనివారు. నాస్తికులై తిరిగేవారు. ఇహపరాలు రెంటికి చెడి దుఃఖాల్నే అనుభవిస్తూ పతనం చెందుతారు. ఓ ధర్మరాజా! మీరంతా దైవాంశలతో జన్మించారు. దేవతలకు మేలు చేయడమే మీ జన్మకు లక్ష్యం. కనుక ఇకపై మీ పరాక్రమాన్ని ప్రదర్శించి, శత్రునిర్మూలనం చేసి భూభారాన్ని తగ్గిస్తారు. అనేక యజ్ఞాలు చేసి దివ్యత్వాన్ని పొందుతారు అని మార్కండేయ మహర్షి బదులిచ్చాడు.

- మచ్చాసులోచన

ప్రభువుతో పయనం..

'వారి దుఃఖమునకు ప్రతిగా సంతోషమిచ్చి వారిని ఆదరించెదను, విచారము కొట్టివేసి నేను వారికి ఆనందము కలుగజేతును గనుక కన్యకలును యౌవనులును వద్ధులును కూడి నాట్యమందు సంతోషించెదరు. కొవ్వుతో యాజకులను సంతోషపరచెదను, నా జనులు నా ఉపకారములను తెలిసికొని తృప్తినొందుదురు, ఇదే యెహోవా వాక్కు' (యిర్మీయా 31:13,14). కన్నీరు, దుఃఖము గుండా పయనించేవారికి దేవుడు అనుగ్రహిస్తున్న గొప్ప వాగ్దానం. ఎందుకంటే ఆ బాధే మనం దేవుడిని వేడుకునేలా చేస్తుంది. ఆయన సన్నిధిలో సాగిలపడి ప్రార్థించేలా చేస్తుంది. నిజమే దేవుడు తనకు ప్రార్థన చేసేవారిని ఎంతమాత్రం విస్మరించడు. తప్పక మన ప్రార్థన ఫలిస్తుంది.

అసలు కష్టాలు, బాధలు మనకెందుకు? దేవుడు మనచెంతనే ఉండగా ఇన్ని బాధలెందుకు? అనేకుల ప్రశ్న ఇది. అవును ఎందుకని నాకు కూడా అనిపిస్తుంది. కానీ దేవుడి సన్నిధికి మనల్ని నడిపించే సాధనాలు ఏవైనా ఉన్నాయంటే అవి కష్టాలు, బాధలే అని చెప్పకతప్పదు. 'భయపడవద్దు, నేను నీకు సాయం చేస్తాను' అని ప్రభువు చెప్పాడు అంటే మనం భయంతో ఉన్నామని అర్థం. లేదా భయపెట్టే సంఘటనలు రాబోతున్నాయని గ్రహించాలి. వెంటనే దేవుడివైపు చూసి, ఆయన సాయం కోసం వేడుకోవాలి. ఈ పరిస్థితుల్లో మనకు తెలియకుండానే దేవుడికి సమీపంలోకి వెళ్తున్నాం. ఇదెంత ధన్యకరమైనదో కదా! కన్నీరు లేని ప్రార్థన వాసనలేని పుష్పంతో సమానం. 'నా జనుల కుమారికి కలిగిన నాశనము చూడగా నా కన్నులు కన్నీటిచేత క్షీణించుచున్నవి నా



యంతరంగము క్షోభిల్లుచున్నది' (విలా 2:11). యిర్మీయాకు ఒక మంచి పేరు ఉంది. 'ఏడ్చే ప్రవక్త' అంటారు. అంటే ప్రజలు తమ పాపం ద్వారా దేవుడికి వ్యతిరేకమైన పనులు చేస్తూ, దేవుడి ఉగ్రతకు పాత్రులుగా జీవిస్తున్న సమయంలో దేవుడు వారిని శిక్షించడం ఆరంభించినప్పుడు, వారు పడే వేదను, ఇబ్బందులను చూసి, యిర్మీయా ఏడుస్తూ ప్రార్థించేవాడు. నిజమే సమస్యలు అనేవి అన్నిపరిస్థితుల్లో దేవుడు మనల్ని పరీక్షించాలని ఇవ్వడు కాని, కొన్నిసార్లు మన అవిధేయతవల్ల, దేవుడికి వ్యతిరేకంగా జీవించడం వల్ల కూడా వస్తాయి. కాబట్టి దేవుడిని వెంబడించేవారు ఎవరైనా తమ అనుదిన జీవితాన్ని దేవుడికి ఇష్టమైనవిధంగా ప్రవర్తించడం చాలా ముఖ్యం. మనం దేవుడికి వ్యతిరేకంగా పాపం చేసినప్పుడు దేవుడి వద్దకు వెళ్లి, చాలా సులభంగా క్షమించమని వేడుకుంటాం. అదే ఎవరినైనా మాటల ద్వారాకానీ, మరొక విధానంలో బాధిస్తే, వెంటనే వారివద్దకు వెళ్లి క్షమాపణ కోరుతామా? 'నా ప్రవర్తన ద్వారా, మాటల ద్వారా నిన్ను బాధించినందుకు క్షమించు' అని ఎంతమంది అడుగుతారు? కేవలం కొద్దిమందే.

దేవుడి సన్నిధిలో అయితే వెంటనే 'ప్రభువా! క్షమించు' అంటాం. మరి మనం ఇతరులను క్షమించమని అడుగుతున్నామా? మన మనఃసాక్షి దేవుడి ఎదుట, మనుష్యుల ఎదుట నిర్మలంగా ఉండడం అవసరం. అప్పుడే మన ప్రార్థనకు దేవుడు జవాబు ఇస్తాడు. మనఃసాక్షిని ఎప్పటికప్పుడు శుద్ధీకరించుకుంటూ ఉండాలి. దేవుడితో కలిసి పయనించడం అంటే ఇదే. ఈ అనుభూతిలోకి మనం వచ్చేందుకు ప్రయత్నిద్దాం.

- పి.వాణీపుష్ప

రానున్న కాలంలో ఈ షేర్లను ఎంచుకుంటేనే బెటర్..!



ముంబై, జనవరి 24: దేశీయ ఈక్విటీ సూచీల్లో గత సంవత్సరం 2018 అంతంత మాత్రం లాభాలనే సాధించింది. ఈ పరిస్థితి ముందు ముందు మరింత ఎక్కువ కావొచ్చని ప్రముఖ బ్రోకింగ్ సంస్థ జెఫ్రీస్ అంచనా వేస్తోంది. రాజకీయ అనిశ్చితి, ఆర్థికపరమైన ఆందోళనలు ఈ పరిస్థితికి కారణంగా భావిస్తుంది. మరి ఇలాంటి సమయంలో ఇన్వెస్టర్లు ఎలాంటి షేర్లను ఎంపిక చేసుకోవాలి, ఏఏ రంగాల్లో లాభాలు వచ్చే అవకాశముంది అనే సందేహాలకు జెఫ్రీన్ జవాబిస్తూ, ఈ ఏడాది 2019 సంవత్సరంలో లాభాలు కావాలంటే, లార్జ్ ఫర్మ్లు, బ్యాంకులు, సాఫ్ట్‌వేర్ ఎగుమతులు కలిగిన కంపెనీల షేర్లు ఎంచుకోవడం మంచిదని వారు సూచిస్తున్నారు. గత సంవత్సరం దేశీయ మార్కెట్ సూచీలు సింగిల్ డిజిట్ లాభాలనే చవిచూశాయి. అందులో కొన్ని ఇప్పటికీ మంచి ఫలితాలను సాధిస్తున్నా, రాబోయే ఎన్నికలు, డాలరుతో మారకంలో రూపాయి విలువ, క్రూడాయిల్ ధరలు వంటి కారణాలతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోను కావొచ్చని జెఫ్రీన్ అంచనా. కాగా రానున్న రోజుల్లో రక్షణాత్మక ఈకివ్టీస్ అయిన లార్జ్‌క్యాప్ షేర్లు మంచి లాభాలను సాధిస్తాయని, ఇదే సమయంలో బ్యాంకింగ్ సెక్టార్ కూడా మంచిపనితీరునే చూపనుందని పేర్కొంది. రాని బాకాయిలు, నిరర్ధక ఆస్తులు తక్కువగా ఉన్న బ్యాంకింగ్ షేర్లను ఎంచుకుంటే, ఈ సంవత్సరం ఆఖరినాటికి త్రైమాసికానికల్లా ప్రాఫిట్ బుకింగ్స్ చేసుకోవచ్చని జెఫ్రీన్ అంచనా వేస్తోంది.

ఇండిగో అప్, ఇన్‌ఫ్రాటెల్ డౌన్

ముంబై, జనవరి 24: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ నికర లాభం 75శాతం పతనమై రూ.191కోట్లకు చేరింది. అయితే మొత్తం ఆదాయం మాత్రం 28శాతంపైనా పెరిగి రూ.8229 కోట్లను దాటింది. ఫలితాల కారణంగా ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఇండిగో షేరు 4శాతం పెరిగి రూ.1154 వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.1165వద్ద గరిష్టాన్ని, రూ.1072 వద్ద కనిష్టాన్ని తాకింది. కంపెనీలో ప్రమోటర్లకు 74.93శాతం వాటా ఉంది. భారతీ ఇన్ ఫ్రాటెల్ కూడా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నికరలాభం 8శాతం పెరిగి రూ.648 కోట్లకు చేరగా, మొత్తం ఆదాయం కూడా కొంత క్షీణితతో రూ.3640కోట్లకు చేరింది. నిర్వహణ లాభం స్వల్పంగా పెరిగి రూ.1513కోట్లకు చేరింది. దీనివల్ల ప్రస్తుతం ఈ షేరు ఎన్ఎస్ఇలో 2శాతం క్షీణించి రూ.282వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.283వద్ద గరిష్టానికి చేరింది.




పతనమైన కెపిఐటి

న్యూఢిల్లీ, జనవరి 24: కెపిఐటి టెక్నాలజీస్ కంపెనీ బిఎస్ఇలో బ్లాక్‌డీల్ ద్వారా 6.1శాతం ఈక్విటీ వాటాకు సమానమైన 1.2కోట్ల షేర్లు చేతులు మారినట్లు ఎక్ఛేంజ్ డేటా వివరించింది. ఈ షేరు రూ.140.35ధరలో డీల్ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో కెపిఐటి టెక్నాలజీస్ షేరు అమ్మకాలతో డీలాపడింది. ఎన్ఎస్ఇలో ప్రస్తుతం 32 శాతం పతనమై రూ.148 వద్ద ట్రేడవుతోంది. క్రితం ముగింపు ధర రూ.217తో పోలిస్తే రూ.140 వద్ద బ్లాక్‌డీల్ జరగడంతో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురైనట్లు నిపుణులు భావిస్తున్నారు. పిడిలైట్ కూడా ఈ ఏడాది మూడవ త్రైమాసి కంలో నికర లాభం 8శాతంపైగా తగ్గి రూ.219కోట్లకు చేరింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన మొత్తం ఆదాయం మాత్రం 20శాతం పెరిగి రూ.1880కోట్లను దాటింది. ఇబిటా 9శాతం తగ్గి రూ.337 కోట్లకు చేరింది. ఫలితాల నేపథ్యంలో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 1.5శాతం నష్టంతో రూ.1115 వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.1139 నుంచి 1091 మధ్య ఊగిసలాడింది.



నష్టాల్లో తిరుమలై కెమికల్స్

న్యూఢిల్లీ, జనవరి 24: ఈ సంవత్సరం మూడవ త్రైమాసికంలో తిరుమలై కెమికల్స్ నికర లాభం 76శాతం క్షీణించి రూ.10.2కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం కూడా 81శాతం తగ్గి రూ.18కోట్లకు చేరింది. ఫలితాల కారణంగా ఇన్వెస్టర్లు తిరుమలై కెమ్ షేరుపై అమ్మకాలకు దిగారు. దీంతో ప్రస్తుతం ఈ షేరు ఎన్ఎస్ఇలో 20శాతం కుప్పకూలి రూ.81.20వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.81వద్ద 52వారాల కనిష్టానికి చేరింది. కంపెనీ పథాలిక్, మాలిక్ అన్‌హైడ్రేడ్, మాలిక్ ఏసిడ్ తదితర స్పెషాలిటీ కమికల్స్‌ను ఉత్పత్తి చేసే సంగతి విదితమే. తేజాస్ నెట్‌వర్క్ కూడా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నికర లాభం రెండు శాతం క్షీణించి దాదాపు రూ.32కోట్లకు చేరింది. మొత్_ం ఆదాయం మరింత అధికంగా 24శాతం తగ్గి రూ.190కోట్లకు చేరింది. ఫలితాల కారణంతో ఈ షేరు ఎన్ఎస్ఇలో రూ.185వరకూ పతనమయ్యింది. ప్రస్తుతం 10శాతం క్షీణించి రూ.192వద్ద ట్రేడవుతోంది.



గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	402	Hyderabad
నెక్ రేట్లు	(25 - 1 - 2019)	NECC RATES
(రిటైల్ ధర రూ.4.95		(Retail Price Rs.4.95)
విజయవాడ	417	Vijayawada
గోదావరి	417	Godavari
విశాఖపట్నం	417	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	423	Chittoor
చెన్నై	430	Chennai
ముంబయి	457	Mumbai
న్యూఢిల్లీ	430	New Delhi
కోల్‌కతా	448	Kolkata
బెంగళూరు	415	Bangalore
నమక్కల్	420	Namakkal

లాభాలు / నష్టాలు
రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జిందాల్‌స్టీల్	142.40	2.08
టిసిఎస్	1902.90	1.46
ఫెడరల్ బ్యాంకు	89.05	0.62
హావెల్స్ ఇండియా	700.95	0.68
అదానీపవర్	52.15	0.77
టెక్‌మహీంద్రా	728.10	1.03
ఐటిసి	280.30	1.08
ఏసియన్‌పెయింట్స్	1400.00	0.25
వేదాంతా	193.55	0.39
డిఎల్ఎఫ్	178.05	0.45
డాక్టర్‌రెడ్డీస్	2659.80	0.49

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

అశోక్‌లేలాండ్	85.05	-4.60
వక్రంగీ	45.00	-4.36
భారతీఇన్‌ఫ్రా	264.95	-4.35
టాటామోటార్స్	175.05	-2.88
పిజిజ్యుయెల్లరీ	76.50	-2.24
మదర్‌సన్‌సుమి	154.00	-2.25
ఎస్‌బ్యాంకు	194.00	-1.65
నాట్కోఫార్మా	681.80	-1.02
బజాజ్‌ఆటో	2642.00	-1.20
ఒఎన్‌జిసి	141.50	-1.26
డాబర్‌ఇండియా	428.15	-0.58

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

నా కూతురు వల్లే జియో వచ్చింది: ముఖేష్ అంబానీ

న్యూఢిల్లీ, జనవరి 24: భారత దేశంలో జియో సృష్టించిన సంచలనం అంతాఇంతా కాదు. మార్కెట్లోకి వచ్చినప్పటికి నుంచే భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద డేటా వినియోగ దేశంగా నిలిపింది. అయితే ఈ జియో రావడానికి కారణం తన కుమార్తె ఇషా అంబానీ అని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ అంటున్నారు. ఈ మధ్య డ్రైవర్స్ ఆఫ్ చేంజ్ అనే అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనే ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన మాటలతో చెప్పాలి అంటే వాస్తవానికి జియో ఆలోయన 2011లో నా కుమార్తె ద్వారా వచ్చింది. అప్పుడు తాను చదువుకుంటూ సెలవులకి అని ఇంటికి వచ్చింది. తనకు సంబంధించిన ప్రాజెక్టు వర్క్ ఏదో పూర్తిచేయాలనీ చూస్తోంది. అయితే ఇంటర్నెట్ సహకరించడం లేదు. దీంతో నాన్న మన ఇంట్లో ఇంటర్నెట్ వేగం అసలు లేదు నాతో చెప్పింది. పక్కనే ఉన్న ఆకాష్ మాట్లాడుతూ మనం ఇంకా పాత ప్రపంచంలోనే ఉన్నాం. వాయిస్ కాల్స్‌కు డబ్బులు కడుతు న్నాం. కొత్త ప్రపంచంలో ప్రతిదీ డిజిటల్ నాన్న అని ఆకాష్ నాతో అన్నాడు. అప్పుడే జియో ఆవిర్భావానికి అడుగు పడింది. ఇషా ఆకాష్‌లు భారత యువతరానికి చెందిన వారు చాలా సృజన ఉన్న వాళ్లు. ప్రపంచంలో బాగా ఎదగడానికి ఆతృతగా ఉన్న వాళ్లు. వీరు ఇద్దరు కూడా బ్రాడ్‌బ్యాండ్ గురించి నాకు తెలియచేసి ఒప్పించారు. అప్పుడే మన భారత్ సాంకేతిక విషయంలో వెనకబి ఉండకూడదని నిర్ణయించుకున్నాను. ఆ సమయంలో భారత్‌లో నెట్ అనుసంధానం చాలా తక్కువగా ఉండేది. డేటా కొరత ఉండడమే కాదు ధర కూడా ఎక్కువ చాలా మందికి అది అందనంత ఎత్తులో ఉండేది. కానీ జియో వచ్చాక డేటాని కానీ, కాల్స్‌ని ప్రతి ఒక్కరికి అందుబాటులో తీసుకొని వచా_్చమని ముఖేష్ అన్నారు. 2016 సెప్టెంబరులో జియోని ప్రారంభించామని, ఇప్పటికే భారత్‌లో ఒక గొప్ప మార్పుగా అవతరించిందని ఆయన వెల్లడించారు. 1జి మొబైల్ నెట్‌వర్క్, ఐరోపా 2జి, చైనా 3జితో ముందు అడుగు వేయగా జియో 4జి ప్రపంచంలోనే అతిపెద్దగా మారింది. 2019నాటికల్లా 5జిని భారత్‌లో అగ్రగామిగా నిలబెడతాం. దేశవ్యాప్తంగా 2జి నెట్‌వర్క్ తీసుకురావడానికి 25ఏల్లు పటింది. కానీ జియో కేవలం మూడేళ్లు పటింది. 5జి కూడా ఇప్పుడు రెడీగా ఉంది అని జియో ఆలోయన ఎప్పుడు ఎలా వచ్చిందో వివరించాడు రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ.



నామమాత్రపు లాభాలతో సరి

ముంబై, జనవరి 24: దేశీయ స్టాక్ మార్కెట్లు రోజంతా స్వల్ప హెచ్చుతగ్గుల మధ్య కన్సాలిడేట్ అయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 87పాయింట్లు పెరిగి 36,195వద్ద నిలవగా, నిఫ్టీ 18పాయింట్ల లాభంతో 10,850వద్ద ముగిసింది. విదేశీ సంకేతాలు బలహీనంగా ఉన్న నేపథ్యంలో ట్రేడర్లు జాగ్రత్తగా వ్యవహరించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఐబిఎం, యునైటెడ్ టెక్నాలజీస్, పిఅడ్‌జి ఆకర్షణీయ గైడెన్స్ ప్రకటించినప్పటికీ ప్రభుత్వ షట్‌డౌన్, చైనాతో వాణిజ్యవివాదాల వల్ల బుధవారం అమెరికా స్టాక్ మార్కెట్లు ఒడుదుడుకుల మధ్య స్వల్ప లాభాలతో ముగిసాయి. అయితే చివర్లో ఎస్‌బ్యాంకు కొత్త ఎండి, సిఇఒగా రవ్నీత్ గిల్‌ను ఎంపిక చేసుకున్నట్లు ప్రకటించడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. ఎన్ఎస్ఇలో రియల్టీ 2.2శాతం పెరగ్గా, పిఎస్‌యు బ్యాంకులు, ఐటి 0.6శాతం చొప్పున పెరిగాయి. అయితే ఆటో 0.9శాతం, ఫార్మా 0.6శాతంచొప్పున పతనమయ్యాయి. నిఫ్టీ దిగ్గజాలలో ఎస్ బ్యాంకు 14శాతం పెరగ్గా, ఆర్ఐఎల్, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌పిసిఎల్ రెండు నుంచి 0.7శాతం మధ్య పెరిగాయి. అయితే ఇన్‌ఫ్రాటెల్ 5.4శాతం క్షీణించగా, టాటామోటార్స్, యూపిఎల్, అల్ట్రాటెక్, సన్‌ఫార్మా, సిప్లా, ఒఎన్‌జిసి, బజాజ్ ఫిన్,అదానీ పోర్ట్స్, కోల్ ఇండియా 3నుంచి ఒక శాతం మధ్య డీలాపడ్డాయి. మార్కెట్లు కన్సాలిడేషన్ బాటలో సాగిన నేపథ్యంలో మధ్య, చిన్న తరహా షేర్ల లోనూ అమ్మకాలు నమోదయ్యాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్సులు 0.15శాతం నుంచి 0.6శాతం చొప్పున పతనమయ్యాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 1549నష్టపోగా, 949మాత్రమే పుంజుకున్నాయి. నగదు విభాగంలో బుధవారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ.776కోట్ల విలువైన షేర్లను విక్రయించాయి.




బులియన్ ధరలు

	24 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

సింటెక్స్ ప్లాస్టిక్స్, ఎంఅండ్ఎం డల్

ముంబై, జనవరి 24: అక్టోబర్–డిసెంబరు ఫలితాల్లో సింటెక్స్ ప్లాస్టిక్స్ నికర లాభం 50శాతం క్షీణించి రూ.26కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం కూడా 17శాతం తగ్గి రూ.1110 కోట్లకు చేరింది. ఇబిటా 18శాతం పతనమై రూ.152కోట్లకు చేరింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఆరు శాతం క్షీణించి రూ.22వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా మహీంద్రా అండ్ మహీంద్రా కూడా డిసెంబరు నెలలో వాహన అమ్మకాలు మందగించిన కారణంతో ఆటో రంగం దిగ్గజం ఎంఅండ్ఎం షేరు మరోసారి డీలాపడింది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 0.6 శాతం పతనమై రూ.692వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.686వద్ద 52వారాల కనిష్టానికి చేరింది. వెరసి జనవరిలో ఇప్పటివరకు 15శాతం నీరసించింది. గత నెలలో ట్రాక్టర్ల విక్రయాలు ఆరు శాతం క్షీణించి 17,404 యూనిట్లకు చేరింది. ఆటోమోటివ్ బిజినెస్‌లోనూ మొత్తం విక్రయాలు అంతంత మాత్రం వృద్ధితో 39,755 యూనిట్లకు చేరాయి. లిక్విడిటీ, బలహీన సెంటిమెంట్ కారణంగా గత నెలలో అమ్మకాలు నీరసించినప్పటికీ తిరిగి మళ్లీ పెరిగే అవకాశమున్నట్లు యాజమాన్యం తెలిపింది.



సరికొత్త ఫీచర్లతో వస్తున్న అంబాసిడర్

ముంబై, జనవరి 24: ఇదివరకు కారు అంటే అంబాసిడర్ అని మాత్రం ఎవ్వరూ మరచిపోరు. అయితే ఇండియాలో అంబాసిడర్ కార్లు తప్ప ఏ కార్లు ఉండేవి కావు. ఒకవేళ ఏదన్నా కొత్త కంపెనీ వచ్చినా కూడా దాన్ని ఎవ్వరూ పట్టించుకునేవారు కాదు. భారత ప్రధాని, రాష్ట్రపతి, ముఖ్యమంత్రులు వంటి వారు కూడా ఈ అంబాసిడర్ కార్లతో రాయల్‌గా తిరిగేవారు. 1970 నుంచి 2000సంవత్సరం వరకు కూడా ఇండియాలో కారు అంటే అంబాసిడర్ మాత్రమే సాగింది. అయితే దేనికయినా ఎక్సపెరీ డేట్ ఉంటుంది. 2000 సంవత్సరం తర్వాత కొద్దికొద్దిగా అంబాసిడర్ కనుమరుగైంది. అంబాసిడర్ కార్లను ఇప్పుడు పూర్తిగా ఎక్సిబిషన్, ఇంటర్‌నెట్‌లో మాత్రమే చూస్తున్నాం. మళ్లీ మార్కెట్లోకి తీసుకొస్తే ఎలా ఉంటది అనేది ఆలోచన. అయితే ఇప్పుడు జనరేషన్ మారింది కనుక ఈ అంబాసిడర్ కార్లు వచ్చినా పెద్దగా ఎవరూ పట్టించుకోకపోవచ్చు. కానీ ఈ తరం తరహా కార్లు లాగా అంబాసిడర్ వస్తే మాత్రం దీన్ని ఎంచు కుంటారు. త్వరలో అంబాసిడర్ కార్లు అన్ని ఆధునిక సదుపాయాలతో మార్కెట్లో విడుదల కానుంది. కానీ ప్రపంచంలో అత్యధిక కార్ల మార్కెట్ ఉన్న ఫిజో తాజాగా అంబాసిడర్ బ్రాండ్‌ను రూ.80కోట్లకి కొనుగోలు చేయడం జరిగింది. అయితే దీని ఫీచర్స్ మీద ఫిజోకి అధికారం వచ్చింది. ఇక ఫిజో కంపెనీ దేశీయ కంపెనీతో కలిసి కొత్త అంబాసిడర్ కార్లను ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. అంబాసిడర్ చూడటానికి ఆకర్షణీయంగా ఉండేలా, ఆధునిక ఫీచర్స్‌తో మన ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక దీని ధర కూడా కాస్తా తక్కువగా ఉండేలా కంపెనీ ప్రణాళిక చేస్తోంది. రూ.10లక్షల నుంచి ధర ప్రారంభమయ్యే అవకాశమున్నట్లు తెలియచేశారు.



ఉజ్జీవన్ పైపైకి, ఎడిల్వీజ్ ఫ్..

న్యూఢిల్లీ, జనవరి 24: ఈ ఏడాది అక్టోబర్-డిసెంబరులో ఉజ్జీవన్ ఫైనాన్షియల్ నికర లాభం 54శాతం వృద్ధితో రూ.45కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం కూడా 30శాతం పెరిగి రూ.255కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 11.8శాతంగా నమోదయ్యాయి. స్థూల మొండిబకాయిలు 1.4శాతం కాగా, నికర ఎన్‌పిఎలు 0.3శాతం వద్దే నిలిచాయి. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 6.4శాతం పెరిగి రూ.30.2వద్ద



ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.306వద్ద గరిష్టానికి, రూ.289 వద్ద కనిష్టానికి చేరింది. అదేవిధంగా ఎడిల్వీజ్ ఫైనాన్షియల్ కూడా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాల్లో 4శాతం నికర నష్టాన్ని ప్రకటించింది. మొత్తం ఆదాయం 26శాతం పెరిగి రూ.2776 కోట్లకు చేరింది. దీంతో ఈ షేరు బిఎస్ఇలో 4శాతం తగ్గి రూ.154వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.162 నుంచి 153మధ్య ఊగిసలాడింది.

నాల్కో ఫ్యాక్టరీకి ఒరిస్సాలో 188 ఎకరాల భూమి



కోల్‌కతా, జనవరి 24: నేషనల్ అల్యూమినియం కంపెనీ 5,500 కోట్ల పెట్టుబడితో ఒరిస్సా రాష్ట్రంలోని ద్యాన్‌కెనాల్ జిల్లాలో నిర్మించదలచిన ఫ్యాక్టరీకి 188 ఎకరాలు ఇచ్చేందుకు ఒరిస్సా ప్రభుత్వం సిద్ధపడింది. ఫిబ్రవరిలోగా ఈ భూమిని ఆ కంపెనీకి అప్పగించేందుకు తగిన చర్యలు గైకొంటున్నది. భూమే కాకుండా ఫ్యాక్టరీకీ అవసరమైన ఇతర ఏర్పాట్లు చేయడానికి సంసిద్ధత ఏర్పరిచింది. లోహ పరిశ్రమ రంగంలో ఇవి భారీ పెట్టుబడి అవుతుంది. ఒరిస్సాలోని తూర్పు ప్రాంతంలో అతి పెద్ద పెట్టుబడితో ప్రారంభించే ప్రాజెక్టు అవుతుంది. నాల్కో పరిశ్రమ కామ్‌కీ నగర్ ప్రాంతాలకు చెందిన మర్కట, బీఎస్‌శాసన్ మద్యగల భూమిని తమకు ఇవ్వవలసిందిగా ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరింది. దాని పై స్పందించిన ఒరిస్సా ప్రభుత్వం నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేసి, ఇండియా ఇంజీనీర్స్ సంస్థ చేత సర్వే చేయించి ఒరిస్సా ప్రభుత్వ పారిశ్రామిక పెట్టుబడుల సంస్థకు ఈ బాధ్యతను అప్పగించింది. ప్రాజెక్టుకు సంబందించిన మిగతా సాంకేతిక అంశాలను, సిఫారసులను వివరంగా తెలియజేస్తు ఒక నివేధికను త్వరలో ప్రభుత్వానికి నివేధిస్తుంది. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైనా అన్ని అనుమతులను గతఏడాది సెప్టెంబరు మధ్య కాలంలో నాల్కో పొం దింది. ఒరిస్సా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నదని ముఖ్యంగా ఉక్కు, స్టేయిన్‌లెస్ స్టీల్, అల్యూమినియం రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నదని, పారిశ్రామిక శాఖ ప్రధాన కార్యదర్శి సంజీవ్ చోప్రా చెప్పారు. ఉన్నత స్థాయి క్లీయరెన్స్ ఆధారిటీ ఈ ప్రాజెక్టుకు సంబందించి అనుమతులను మంజూరు చేసింది. ఇపుడు భూమి కేటాయింపు కార్యక్రయం జరుగుతున్నది. ఇపుడు ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వలన 1700 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అది కాకుండా అనుబంద పరిశ్రమలు కూడా ఏర్పాటు అవుతాయి. భూమి స్వాధీనం చేసుకున్న తరువాత 48 నెలల్లోగా ఫ్యాక్టరీని కట్టి ఉత్పత్తిని ప్రారంభిస్తారు. ఈ ఫ్యాక్టరీలో అల్యూమినియ్ ఫాయిల్స్, రోల్డ్ ప్రోడక్ట్స్, ఎక్స్ ట్రూషన్స్ ఉత్పత్తి అవుతాయి. ఏడాది ఉత్పత్తి సామర్థ్యం 1.70,000 టన్నులు. ఈ ఉత్పత్తులన్ని ఆటోమొబైల్ పరిశ్రమకు పనికొస్తాయి. నేషనల్ అల్యూమినియం కంపెనీ ప్రభుత్వం రంగంలో ఏర్పాటు అయ్యే నవరత్నాలలో ఒకటి.

వేదాంత విస్తరణ పథకాలు

న్యూఢిల్లీ, జనవరి 24: వేదాంతా రిసోర్సెస్ కంపెనీ రానున్న మూడు సంవత్సరాలలో ఇండియాలో 60,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టనున్నది. ఈ విషయాన్ని వేదాంత చైర్మన్ స్వయంగా ప్రకటించారు. వేదాంతకు ప్రపంచంలో పలు చోట్ల జింక్ కర్మాగారాలు వున్నాయి. ముఖ్యంగా భారతదేశంలోను, ఆఫ్రికాలో జింక్ స్మెల్టర్‌లు వున్నాయి. ప్రస్తుతం ఆయా ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేస్తున్న అల్యూమినియం ఉత్పత్తి సామర్థాన్ని మొత్తం 2మిలియన్ టన్నుల మేరకు విస్తరింప చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. ఆ మేరకు పథకాలు ఆమలు చేయబోతున్నది. మెటల్స్‌పజింక్‌కర్మాగారాలతో పాటు ఆయిల్, గ్యాస్ రంగాలల్లో కూడా చురుకుగా పని చేస్తున్నాయి. వేదాంత లిమిటెడ్ ఇండియాలో మూడుబిలియన్ల అమెరికన్ డాలర్లు పెట్టుబడిపెట్టి ఆయిల్ అండ్ గ్యాస్ పథకాలను అమలు చేయనున్నది. దీనికి తోడు 1400 టన్నుల వెండి ఉత్పత్తి చేయనున్నది. మహారాష్ట్రలో గ్లాస్ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని కూడా యోచిస్తున్నది. సౌత్‌ఆఫ్రికాలో కూడా మరి కొన్ని పెట్టుబడులకు పథకాలు రచిస్తున్నది. యస్సార్ స్టీల్ సంస్థను స్వాధీనం చేసుకోని నడిపించాలని మొదట భావించింది. కాని ఆ తరువాత ఆ పోటీని నుంచి తపుకుంది. హిందుస్థాన్ జింక్, భారత్ అల్యూమినియం కంపెనీల షేర్లు డిస్‌ఇన్వెస్ట్ అయినపుడు వాటిలో పెట్టుబడులు పెట్టాలని వేదాంత ఎదురుచూస్తున్నది.

మారుతి సుజుకీ ఆధ్వర్యంలో శిక్షణ సంస్థ

న్యూఢిల్లీ,జనవరి 24: హరియాణ ప్రభుత్వం ఏటా 500 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేందుకు మారుతీ సుజుకీ సహకారంతో జపాన్ ఇండియా ఇనిస్టూట్యూ ఆఫ్ మ్యాను ఫ్యాక్చరింగ్ సంస్థను నెలకొల్పనుంది. ఆ మేరకు మారుతీ సుజుకీతో జరిగిన సమావేశంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసింది. గురుగ్రావ్ జిల్లాలో ఈ శిక్షణ సంస్థను 7కోట్ల వ్యయంతో నెలకోల్పుతారు. ఊంచా మజ్రా గ్రామంలో ఈ శిక్షణా సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. సంస్థకు అవసరమైన భూమిని, బిల్డింగ్‌ను హార్యాణా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. సంస్థకు అవసరమైన అత్యాధునిక సాదనా సామాగ్రిని మారుతీ సుజుకీ సరఫరా చేస్తుంది. నిపుణుల చేత శిక్షణ ఇప్పించి వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంటారు. విద్యార్థులకు క్వాలిటీ, సేఫ్టి వంటి అంశాలలో శిక్షణ ఇస్తారు. శిక్షణ పోందిన విద్యార్థులు మంచి ఉద్యోగాలు పోందేందుకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం ఈ సంస్థ కలగచేస్తుంది. 2019ఆగస్ట్ నెలలో ఉంచా మజ్రా వద్ద ఈ శిక్షణా సంస్థ తరగతులను ప్రారంభిస్తుంది, ఐటిఐలో మాదిరిగా వివిధ అంశాలలో 500 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. ఈ శిక్షణా సంస్థ ఆటోమొబైల్ పరిశ్రమకు అనుబంధంగా వున్న మానేసార్, గురుగ్రామ్, ఫరీదాబాద్, బీవాండి, ప్రాంతాల అవసరాలను తీర్చుతుంది. శిక్షణ పొందిన యువతను ఆయా ప్రాంతాలలోని ఆటోమొబైల్ పరిశ్రలు ఉద్యోగాలలోకి తీసుకుంటాయి. 2017లో మారుతీ సుజుకీ ఇటువంటి సంస్థను గుజరాత్‌లో కూడా ఏర్పాటుచేసింది.



ఎస్‌బ్యాంకు కొత్త సిఇఒ రవ్నీత్ సింగ్

న్యూఢిల్లీ, జనరి 24: ఎస్‌బ్యాంకుకు కొత్త ఎండి, సిఇఒ రవ్నీత్‌సింగ్‌కు నియామకం ఇస్తున్నట్లు బోర్డు నిర్ణయించింది. ఈ ఏడాది మార్చి 1నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని బ్యాంకు వెల్లడించింది. దీంతో ఈ షేరులో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 12.32శాతం పెరిగి రూ.221.55 వద్ద ట్రేడవుతోంది. డచ్‌బ్యాంకు సిఇఒగా పనిచేసిన అనుభవం ఉండడం కలిసొస్తుందని అందరూ భావిస్తున్నారు. ఎస్‌బ్యాంకు మాజీ సిఇఒ రాణాకపూర్ కదవీ కాలాన్ని పొడిగించేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌ఇండియా మొగ్గుచూపక పోవడంతో కొత్త సిఇఒ కోసం వెతకం ప్రారంభించారు. ఎగ్జిక్యూటివ్ సెర్చ్‌ఫర్ కార్న్ ఫెర్రీ నేతృత్వంలో ఓ కమిటీ కొత్త సిఇఒ వేటలో పడింది. ఈ బృందంలో ఐఆర్‌డిఎ మాజీ చైర్మన్ విజయన్ సహా బ్రహ్మదత్,ముఖేష శబర్వాల్,శుభాష్ కాలియా ఉన్నారు. ఇక గిల్ అనుభవం విషయానికి వస్తే, ఆయనకు బ్యాంకింగ్ రంగంలో 32 ఏళ్ల అనుభవం ఉంది. జర్మనీకి చెందని డచ్ బ్యాంకులో ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా 2012 నుంచి పనిచేస్తున్నారు. ఆయనకు కేపిటల్ మార్కెట్స్, ట్రెజరీ, స్ట్రక్చర్డ్ ఫైనాన్స్, ఫారిన్ ఎక్స్ఛేంజ్ ట్రాన్సాక్షన్ బ్యాంకింగ్, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగాల్లో విశేషమైన అనుభవం ఉంది.



నిరర్ధక ఆస్తులు బ్యాంకులకు పెద్ద శాపం

ముంబై, జనవరి 24: బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 2018 డిసెంబర్ 31వ తేదీకి ముగిసిన మూడవ త్రైమాసికంలో 3,764 కోట్లు నికర నష్టం చూపించింది. దీనికి ప్రధాన కారణం నిరర్ధక ఆస్తులు. మొత్తం 40 పద్దులో పేరుకపోయిన నిరర్ధక ఆస్తుల కోసం మొత్తం 1,988 కోట్లు కేటాయించడంతో ఈ భారీ నష్టం బ్యాలెన్స్ షీట్లో చూపించక తప్పలేదు. అంతక ముందు అదే కాలంలో కలిగిన నష్టం 597 కోట్లు మాత్రమే. నిజానికి నిరర్ధక ఆస్తులు బ్యాంకులను పట్టిపిడిస్తున్నాయి. ఇవీ ప్రతి త్రైమాసికానికి పెరిగిపోతూ వస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రను తీసుకుంటే 81శాతం కేటాయింపులు దీనికే సరిపోయింది. వీటిని సరిదిద్దేందుకు ఎప్పడో అపుడూ నిధులు కేటాయించవలసిందే. ఆర్‌బిఐ ఈ బ్యాంకులను పిసిఎ (దిద్దిబాటు చర్యలు) పిఎసి క్యాటగిరీలో వుంచాయి. పరిమితికి మించి రుణాలు మంజూరు చేయడం, రుణాలు గ్రహించినవారు వాటిని చెల్లించకపోవడం, ఆస్తుల విలువ ఎక్కువ చూపించి బ్యాంకులకు నష్టం కలిగేలాగా రుణాలు మంజూరు చేయడం, ఒక ప్రాజెక్టు కోసం రుణాలు పొంది మరోక దాని కోసం వినియోగించి నష్టపోవడం వంటి ఎన్నో కారణాలు బ్యాంకుల నిరర్ధక ఆస్తులకు కారణం. దాని ఫలితమే బ్యాలెన్స్ షీట్‌లో భారీ నష్టాలు. బ్యాంకు ఆఫ్ మహారా ష్ట్ర షేరు దాదాపు 14.5 రూపాయలకు కోట్ అవుతుంది. ఫలితాలను నిర్ణయించిన తరువాత ఈ షేరు ధర ఎక్కడ అగుతుందో వేచి చూడాలి.

మహిళకు అంతంతమాత్రంగా ఉపాధి అవకాశాలు

న్యూఢిల్లీ,జనవరి 24: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలో నిరుద్యోగం ఒకటి. 2011 -15 మధ్యకాలంలో భారత దేశంలో నిరుద్యోగం 3-5శాతానికి పెరిగింది. 2018నాటికి అది 7శాతంగా నమోదైంది. 2012 నుంచి ఏటా కేవలం 4.3 మిలియన్లు ఉద్యోగాలు మా త్రమే సృష్టింపపడ్డాయి. అయితే నిరుద్యోగులు ప్రతి ఏటా 12 మిలియన్లు మేరకు పెరుగుతున్నారు. నిజానికి దేశంలో ఉద్యోగాల పరిస్తితిపై ఇంత వరకు తీవ్రమైన చర్యలేమీ జరగలేదు. రెండు దశాబ్దల నుంచి ఈ సమస్య ఉన్నా జరిగిన చర్య మాత్రం అంత మాత్రమే. ఇక 2017లో 79శాతం మంది మగవారికి ఉద్యోగాలు లభించగా, కేవలం 27శాతం మహిళలకు మాత్రమే ఉద్యోగాలు లభించాయి. గత రెండు దశాబ్దాల కాలంలో మహిళల ఉద్యోగ రేటు 34.8శాతం నుంచి 27శాతానికి తగ్గింది. 2018 ఆగస్ట్ చివరి నాటికి అది 10శాతం కావడం మరీ నిరుత్సాహం కలిగించే అంశం. మెక్సీ నివేదికప్రకారం 2015లో 36 మిలియన్ల ఉద్యోగాలు లభించగా, అందులో 90శాతం మగవారికి లభించాయి. ఇక ఆడవారికి,మగవారికి మధ్య వేతన వ్యత్యాసం ఎక్కువగానే వుంటున్నది. సాంకేతిక నైపుణ్యం తక్కువగా వుండటం చాలినంత సామర్థ్యం కలిగిన సిబ్బంది దోరకపోవడం వంటి సమస్యలు వుండనే వున్నాయి. మహిళలలో ఉద్యోగరేటు తగ్గిపోవడానికి , ఈ క్రింది అంశాలు ప్రధానమైన కారణాలు: మహిళల్లో తాము ఏమీ చదవాలి? ఏరకమైన ఉద్యోగాలు చేయాలి అన్న అంశంలో స్వేచ్ఛలేదు. వారు స్వతంత్రంగా నిర్ణయాలు గైకోంటున్నారు. దీని వల్ల తమ అర్హతకు తగిన ఉద్యోగాలు పోందటం లేదు. ఇక కుటుంబ పరిస్థితులు సమాజంలో వారికున్న స్థితిగతులుకూడా తగిన ఉద్యోగాలు వారు పోందేలా చేయడంలేదు. కేవలం బ్యూటీ ఇండస్ట్రీ, టీచింగ్ వంటీ రంగాల్లో మాత్రమే వారికి అవకాశాలు లభిస్తున్నాయి. దీని వల్ల మిగతా అవకాశాలు లభించడం లేదు అదే విధంగా వేతనాల చెల్లింపు కూడా వుంటున్నది. సాంఘిక ఆర్థిక స్థిగతులు కూడా వారి ఉద్యోగ అవకాశాలను తక్కువ చేస్తుంది. దిగువ స్తాయి ఆర్థిక స్థితి కలిగిన మహిళలు ఎక్కువ చదువుకునే అవకాశం ఉండటంలేదు. కేవలం చేదుదు ఆదోదులా వుండే ఉద్యోగాలు, కొంత ఆదనపు వేతనం వచ్చే ఉద్యోగాలు మాత్రమే దక్కుతున్నాయి. ఇక సంపన్న ఆదాయవర్గాల నుంచి వచ్చే మహిళలకు అటు చదువుతో పాటు ఉపాది కల్పనలో కూడా అవకాశాలు దోరుకుతున్నాయి. దీని వల్ల కొద్ది మందికి మాత్రమే అవకాశాలు లభిస్తున్నాయి.



కొన్ని షేర్లు అప్, కొన్ని షేర్లు డౌన్

ముంబై, జనవరి 24: స్టాక్ మార్కెట్లో నిధుల సేకరణకు పబ్లిక్ ఇష్యూ చేసిన కొన్ని సంస్థలు స్వల్ప కాలంలోనే ఇన్వెస్టర్లకు లాభాలు గడించి పెట్టాయి. అయితే అదే సమయంలో ఇన్వెస్టర్లను నష్ట పరిచిన ఐపిఒలు కూడా వున్నాయి. కొన్ని ఐపిఒలు ఏ ధరకైతే పబ్లిక్ ఇష్యూ చేశాయో అదే ధరకు మార్కెట్లో దోరుకుతున్నాయి. డక్కన్ హెల్త్ కేర్ సంస్థ డిసెంబర్ 31వ తేదీన లిస్ట్ కాగా ప్రస్తుత రేటు 138 రూపాయలు ఐపిఒ ధర 100 రూపాయలు. దీక్షా గ్రీన్స్ సంస్థ ఇష్యూ ధర 30 రూపాయలు కాగా, ప్రస్తుత రేటు 81రూపాయలు. మేరైన్ ఎలక్ట్రికల్స్ ధర 66 రూపాయలు కాగా ప్రస్తుత ధర 90రూపాయలు. ఆవాస్ ఫైనాన్స్ ఇష్యూ ధర 821 రూపాయలు కాగా ప్రస్తుతం ధర 852 రూపాయలు. ఎనవేటీవ్ డీల్ 40రూపాయలకు షేర్లు ఇష్యూ చేయగా ఇపుడు రేటు 152 రూపాయలు. మ్యాక్ హోటల్స్ ఇష్యూధర 24రూపాయలు కాగా ప్రస్తుత ధర 79 రూపాయలు. ఆర్‌ఆన్ ఇండస్ట్రీస్ ఇష్యూధర 38 రూపాయలు కాగా, ప్రస్తుత ధర 40 రూపాయలు. డ్యాంగీ డంమ్స్ ఇష్యూధర 74రూపాయలు కాగా ప్రసుత్త ధర 187రూపాయలు. ఫైన్ ఆర్గానిక్ ఇష్యూధర 783 రూపాయలు కాగా, ప్రస్తుత ధర 1134 రూపాయలు. అయితే ఇండోస్టార్ క్యాపిటల్ 572 రూపాయలకు షేర్లు ఇష్యూ చేస్తే ప్రస్తుత మార్కెట్ రేటు 326 రూపాయలే. సిక్కా పెయింట్స్ 160 రూపాయలకు షేర్లు ఇష్యూ చేస్తే నేటి ధర 239రూపాయలు.



విమానాశ్రయాల నిర్వహణకు బిడ్స్

న్యూఢిల్లీ,జనవరి 24: దేశంలో వివిధ విమానాశ్రయాల విస్తరణకు, ప్రారంభానికి ప్రైవేట్ రంగంలో ప్రోత్సహించేందుకు కేంద్రప్రభుత్వం ఆసక్తి వున్న పెట్టుబడిదారుల సమావేశాన్ని ఇటీవల ఢిల్లీలో నిర్వహించగా 20మందిపైగా ఇన్వెస్టర్లు హాజరయ్యారు. జిఎంఆర్, జివికె, అదానీ గ్రూప్, వంటి సంస్థలులతో పాటు పలు అంతర్జాతీయ పెట్టుబడిదారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. జిఎంఆర్ సంస్థ, ఢిల్లీ,హైదరాబాద్, ఫిలిప్పైన్ దేశాలలో ప్రైవేట్ రంగంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్వహిస్తుంది. జివికె సంస్థ ముంబై ఎయిర్‌పోర్టును, ఇండోనేషియాలో మరో రెండు విమానాశ్రయాలను నిర్వహిస్తుంది. వాల్గా జెన్ జ్యూరిచ్ ఎయిర్ పోర్టను నిర్వహిస్తూంది. ఇక భారత దేశం కొత్తగా 6 విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని భావిస్తుంది. వాటిలో జైపూర్, ఆహ్మదాబాద్, లక్నో, గౌహతి, తిరువనంతపురం, మంగళూరు ఏయిర్‌పోర్టులు ఉన్నాయి. ఈ ఎయిర్ పోర్ట్స్ ఆధారిటి నిర్వహణలో పనిచేస్తున్నాయి. వీటి నిర్వహణకు సంబంధించిన బిడ్స్ ఫిబ్రవరి 14 తేదీలోగా సమర్పించవలసి వుంది. ఈ వేలంలో విజేతలకు వాటి నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తారు.



మున్సిపల్ బాండ్స్‌లో పెట్టుబడులకు ఎన్ఆర్ఐలకు అనుమతి

వారణాసి, జనవరి 24: దేశంలో నిధుల సమీకరణకు వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జారీ చేస్తున్న బాండ్లను, విదేశీ భారతీ యులు కొనుగోలు చేసేందుకు అనుమతించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది. ముఖ్యంగా స్వచ్ఛ భారత్ ప్రాజెక్టుకోసం జారే అయ్యే బాండ్లను ఎన్‌ఆర్‌ఐలు కొనుగోలు చేసేందుకు అనుమతి నివ్వాలని భావిస్తున్నది. జారీఅయ్యే బాండ్లలో కొంత శాతాన్ని వారికి కెటాయించాలన్న ఆలోచన కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉందని విదేశాంగ శాఖ అడిషనల్ సెక్రటరీ మనోజ్ బాప్టీ ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ చెప్పారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు తమ రోజు వారి వ్యయం కోసం అదేవిధంగా రోడ్లు, బ్రిడ్జీలు, స్కూళ్ల నిర్మిణాల కోసం బాండ్స్ విడుదల చేస్తున్నాయి. అయితే ఇంత వరకు వాటిని కోనుగొలుచేసే అనుమతి ఎన్‌ఆర్‌ఐలకు లేదు. కానీ మున్సిపల్ హౌసింగ్ పాలనా వ్యవహారాల కేంద్ర శాఖ ఎన్‌ఆర్‌ఐ లకు అవకాశం కల్పించాలని సిఫారసు చేసింది. కానీ ఎంత వరకు వారు కోనుగోలు చేసేందుకు అవకాశం ఇవ్వాలి అన్న అంశంపై నిర్థిష్టమైన ప్రతిపాధనలు ఏవీలేవు. గత జూలై నెలల్లో ప్రవాసీ భారతీయ దివాస్ సమావేశంలో ఈ అంశం ప్రస్థావనకు వచ్చింది. వారణాసీలో నిన్న జరిగిన ఒక సమావేశంలో గత సంవత్సరం చేసిన సిఫారసులను ఏమీ చేశారఅన్న అంశంపై చర్చ జరిగినపుడు ఈ ప్రతిపాధన మళ్లీ చర్చకు వచ్చింది. ఇంత వరకు మున్సిపల్ బాండ్స్‌ను గుజరాత్,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో జారీ చేశాయి. వాటిని ప్రజలు ఆదరించారు. ఇటీవల ఆహ్మదాబాద్ మున్సిపాలిటి 200కోట్ల రూపాయలు విలువచేసే బాండ్స్‌ని విడుదల చేసింది. అదీకూడా విజయవంతమైంది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సమస్యకు నిధులు పెద్ద ఎత్తున అవసరమవుతాయి. అదే విధంగా మిగతా కార్యకలాపాలకు నిధులు కావలసి వస్తుంది. అ నిధులను ఈ బాండ్స్ ద్వారా సమకూర్చుకోవాలని భావిస్తున్నారు.




డిప్యూటీ సిఎం పరమేశ్వరునికే 'బాహాబాహీ' విచారణ బాధ్యతలు



బెంగళూరు, జనవరి 24: కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్యజరిగిన వివాదంపై పార్టీపరంగా విచారణకు డిప్యూటీ సిఎం జి.పరమేశ్వరను నియమించారు. ఎమ్మెల్యేలు గణేష్, ఆనంద్‌సింగ్‌లమధ్య జరిగిన ఘర్షణ ఫలితంగా ఆనంద్‌సింగ్‌పై గణేష్ సీసాతో దాడిచేయడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. బిజెపి ప్రలోభాలకు గురిచేస్తున్నదన్న సమాచారంతో మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరినీ ఈగిల్టన్ రిసార్టుకు తరలించడంతో బిజెపి, కాంగ్రెస్‌లు ఒకరిపై ఒకరు ఎమ్మెల్యేల శిబిరాలను నిర్వహించారు. గురుగ్రామ్‌లో ఎమ్మెల్యేలందరినీ ఒకే చోటకు చేర్చి బిజెపి నేతలు శిబిరం నిర్వహిస్తే కర్ణాటకలోనే సరిహద్దుల్లో ఉన్న బిడాడివద్ద ఉన్న ఈగిల్టన్ రిసార్టులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఉంచారు. ఈ రిసార్టుల్లో జరిగిన వాగ్వాదమే చిలికి చిలికి తీవ్రస్థాయి ఘర్షణకు దారితీసి ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్‌పై దాడికి పురిగొల్పింది. అయితే గణేష్ ఇప్పటికీ బిజెపి నేతలతో టచ్‌లో ఉన్నారన్న సమాచారం కాంగ్రెస్‌పార్టీకి అందిందన్నారు. అక్కసుతోనే ఆనంద్‌పై దాడికి దిగారని చెపుతున్నారు. అలాగే గడచిన ఎన్నికల్లో కూడా గణేష్‌కు ఆనంద్‌సింగ్ ఆర్థికంగా సహకరించలేదన్న అక్కసుకూడా నెలకొంది. అందువల్లనే వీరిద్దరి మధ్య మనస్పర్ధలు పెరిగి వివాదం కొనసాగుతున్నట్లు తెలిసింది. అయితే దాడికి దిగిన గణేష్‌ను సస్పెండ్‌చేసి ఆయనపై విచారణకు ఆదేశించారు. అలాగే పోలీసులు సైతం గణేష్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి అరెస్టుచేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక ప్రత్యేక బృందం ఆయనకోసం గాలింపు చర్యలుచేపట్టింది.ఎమ్మెల్యేలు కొట్టుకోవడంపై ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ కూడా సీరియస్‌గా ఉన్న ట్లు పార్టీ నేత లసమాచారం. అందువల్లనే ఇపుడు సంస్థాగతంగా కూడా పరి పుష్టంచేసి ఈ మొత్తం సంఘటనపై విచారణజరిపి సమగ్ర నివేదిక అందచేయాలని పిసిసికి ఆదేశాలుజారీచేసారు. జనవరి 20వ తేదీ జరిగిన సంఘ టనకు సంబంధించి కంపలి ఎమ్మెల్యేగణేష్ చేసిన దాడిపై సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. హాస్పిటల్ ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ ఇప్పటికీ ఆసుపత్రి లోనే చికిత్స చేయించుకుంటున్నారు. పోలీసులు ఇప్పటికే గణేష్‌కోసం విస్తృత స్థాయిలో గాలింపుచర్యలు చేపట్టారు. అయితే సంస్థాగతంగా కూడా పార్టీలో పునరావృతం కాకుండా ఉండేందుకుగాను సమగ్ర నివేదిక అందజేయాలని డిప్యూ టీ సిఎం పరమేశ్వరను ఆదేశించారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్‌ఆర్ నారాయణమూర్తిని బిడివి హెడ్డాఫీసులో కలుసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మూర్తి కూడా పరమేశ్వరను కలుసుకుని ఎనిమిది మైసూరుకు సంబంధించి చర్చలు జరిపారు. నగరం మెరుగుదలకోసం మరి కొన్ని సూచనలు చేశారని అంచనా. గణేష్ ఆనంద్‌సింగ్‌లు జనవరి 20వ తేదీ ఈగిల్టన్ రిసార్టులో మాటలయుద్దం తర్వాతనే ఘర్షణకు దిగారని అంచనా. ఆనంద్‌సింగ్ పక్కటెముకలు విరిగాయని చెపుతున్నారు. కుడి కంటి కింది భాగం ఎముక సైతం విరిగిందని ప్రస్తుతం నగరంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం కర్ణాటక రాజకీయాలు మొత్తం రిసార్టులచుట్టూనే తిరుగుతున్నాయి. కాంగ్రెస్‌జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి శతవిధాల ప్రయ త్నిస్తున్నదని ఆరోపిస్తోంది. ఈ లోపు కాంగ్రెస్ పార్టీ కూడా తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా బిజెపివైపునుంచి లాక్కునేందుకు యత్నిస్తోంది. వీరికి మంత్రిపదవులు ఎరవేసింది. దీనితో అటు ఇటూ కూడా వలసలు భారీగా ఉండవచ్చన్న సందేహాలతో ఎవరికివారు శిబిరా ల్లోనే కొనసాగించేందుకు నిర్ణయించారు. అయితే ఎటూ కాంగ్రెస్ పార్టీనుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు శాసనసభాపక్ష సమావేశానికి గైర్హాజరుకావడంపైనే పార్టీ సీరియస్‌గా ఉంది. వీరికి సంజాయిషీ నోటీసులు సైతం జారీచేసిన నేపథ్యంలో ఇపుడు పరమేశ్వర నిర్వహించే సంస్థాగత విచారణకూడా కర్ణాటక కాంగ్రెస్‌రాజకీయాలు నడుస్తున్నాయి. ఇపుడు భాగస్వామి జెడిఎస్‌కు సైతం ఎక్కడలేని సమస్యలు వస్తున్నట్లు ప్రస్తుత పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి.

రైల్వేలో 2.50 లక్షల ఉద్యోగాలు అగ్రవర్ణ పేదలకు పదిశాతం: పీయూష్ గోయల్!


న్యూఢిల్లీ, జనవరి 24: భారతీయ రైల్వేలో 2.50 లక్షల ఉద్యోగాల భర్తీకి రైల్వే మంత్రి



పీయూష్ గోయల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన అగ్రవర్ణాల్లోని పేదలకు పదిశాతం రిజర్వేషన్‌ను ఇందులో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. లక్ష న్నర ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే నోటిపికేషన్ విడుదలైందని, వచ్చే రెండేళ్లలో మరో లక్ష మంది ఉద్యోగులు రిటైర్ అవుతారని మంత్రి తెలిపారు. దీంతో వచ్చే రెండేళ్లలో మొత్తం 4 లక్షల ఎద్యోగాలను కల్పించేందుకు ప్రయ త్నిస్తున్నట్టు చెప్పారు.వచ్చే నెలలో తొలి విడుత రైల్వే ఉద్యోగాలను భర్తీ చేయ నున్న ట్టు మంత్రి వివరించారు. మే నెలలో రెండో విడత భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయ నున్న ట్టు చెప్పారు. అగస్టు 2021 నాటికి మొ త్తం భర్తీ ప్రక్రియ పూర్తవుతుం దని రైల్వే వర్గాలు తెలిపాయి. కాగా, గతేడాది 1.2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేష న్ జారీ కాగా 2.5 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు.

జనాభా నియంత్రణకు రాందేవ్ బాబా సంచలన సూచన!

జనవరి 24: దేశంలో అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్న జనాభాను నియంత్రించేందుకు ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ ప్రభుత్వానికి సంచలన సూచన చేశారు. ఛండీగఢ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలపై అందోళన వ్యక్తం



చేశారు. జనాభాను నియంత్రించాలంటే కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు బాబా రాందేవ్. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారికి ఓటు హక్కును తొలగించాలని అన్నారు. అంతేకాదు, ప్రభుత్వ ఉద్యోగాలు, వైద్య సదుపాయాలు వంటి వాటిని తొలగిస్తేనే జనాభా నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. హిందూ, ముస్లీం భేదాలు లేకుండా ఎవరైనా ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారికి ఇది తప్పని సరి చేయాలని అభిప్రాయ పడ్డారు. అప్పుడే జనాభా నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

జిన్‌పింగ్ భారత్ పర్యటన లేనట్లే!

న్యూఢిల్లీ, జనవరి 24: చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ భారత్‌ను సందర్శించాలనే ప్రతిపాదన లేదని చైనా మీడియా పేర్కొంది. మరో రెండునెలలో జరగనున్న శిఖరాగ్ర సమావేశంలో మోడి, జిన్‌పిన్‌లు కలిసినా, జిన్‌పింగ్ భారత్‌కు వచ్చే ప్రతిపాదన లేదని చైనా అధికారులు బీజింగ్ మీడియాలో పేర్కొన్నారు. జపాన్‌లో నిక్కీ ఏషియన్ రివ్వూను జిన్‌పిన్ గురించి ప్రచురించింది. ఇందులో జిన్‌పిన్ భారత్‌ను దర్శించాలనుకుంటున్నట్లు పేర్కొంది. జిన్‌పిన్ ఫిబ్రవరి నెలలో నరేంద్రమోడితో భేటీ కానున్నారని తెలిపింది. సరిహద్దు విషయాలపై చర్చించేందుకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల ద్వారా అధిక దిగుబడిని పొందేందుకు అవసరమైన సాంకేతిక, వనరుల సహకారంపై చైనా, భారత్‌లు చర్చించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లుగా పేర్కొంది. భారత్ మాత్రం జిన్‌పిన్ ఫిబ్రవరి మాసంలో ఇండియాను దర్శిస్తే బాగుంటుందని యోచిస్తోంది. అయితే మే నెలలో ఎన్నికలు ఉన్నందున ఈలోగానే పర్యటించాలని జిన్‌పిన్ భావిస్తున్నా, అది ఆచరణలో జరగేటట్లుగా లేదు. దీనిపై బీజింగ్ మీడియా మాత్రం ఇప్పటి వరకు భారత్ తమ దేశానికి ఎలాంటి ప్రతిపాదన పంపలేదని, త్వరలో భారత్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిన్‌పిన్ పర్యటన ఉండకపోవచ్చని చైనా అధికారులు భావిస్తున్నారు. జిన్‌పిన్ మాత్రం కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే భారత్‌లో పర్యటిస్తే మంచిదని అనుకుంటున్నట్లు ఇక్కడి అధికారులు తెలిపారు.

గత సంవత్సరం ఏప్రిల్‌లో హుహన్‌లో జరిగిన శిఖ రాగ్ర సమావేశంలో జిన్‌పిన్, మోడీలు సమా వేశమయ్యారు.

24గంటల్లో 50,000 ఉద్యోగాలను సృష్టిస్తాం అమేథీలో రాహుల్ గాంధీ

అమేథీ,జనవరి 24: కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 24గంటల్లోనే దేశంలో 50,000 ఉద్యోగాలను సృష్టిస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గం అయిన అమేథీలో పర్యటిస్తున్న ఆయన ఈ సందర్భంగా తమ పార్టీ నేతలు, కార్యకర్తలతో మాటాడారు. ఎన్డీఏ సర్కారుపై విమర్శలు గుప్పించారు. 'నేను ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను. యువత,రైతులు చాలా సమయాన్ని వృథా చేసు కున్నారు. భాజపా ప్రభుత్వం కొలువుదీరేలా చేశారు. ఆ ప్రభుత్వం, వ్యవస్థను నాశనం చేస్తోంది. ఇపుడు వారిని గద్దెదించండి.ఆ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపుతాం అని వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ-ఎస్పీ కూటమి గురించి రాహుల్ స్పందిస్తూ... మా మూడు పార్టీల భావజాలం ఒకటే. భాజపాను ఓడించడానికే వారితో కలిసే పనిచేయాలని అనుకుంటున్నాము. మాయవతి, అఖిలేశ్ పై నాకు చాలా గౌరవం ఉంది. మా ముగ్గురి లక్ష్యం ఒక్కటే. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. గత లోక్‌సభ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ నెరవేర్చలేదు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మనం గెలిచి, కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన 24 గంటల్లో 50,000 ఉద్యోగాలను సృష్టిస్తాం. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన 10 రోజుల్లోపే రైతు రుణ మాఫీ చేసింది. ప్రియాంక గాంధీ రాజకీయ ప్రవేశంతో ఉత్తరప్రదేశ్‌లోని కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం వస్తుంది.



ఈ రాష్ట్రంలో మన పార్టీ తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ నిర్ణయం తోడ్పడుతుంది.

ఈ రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతానికి చెందిన ఓ కాంగ్రెస్ నేత ఉంటారు' అని వ్యాఖ్యానించారు.

'రైల్వే నియామకాల పేరుతో మరో టోకరా' కాంగ్రెస్ నేత పి.చిదంబరం

న్యూఢిల్లీ,జనవరి 24: రైల్వేలో నాలుగు లక్షల ఉద్యోగాల భర్తీపై కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన పట్ల సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం పెదవి విరిచారు. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వ మరో మోసపు ఎత్తు గడగా ఆయన అభివర్ణించారు. గత ఐదేళ్లుగా ఖాళీగా ఉన్న పోస్టులపై రైల్వే



మంత్రిత్వ శాఖ హఠాత్తుగా మేలుకోందని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లుగా రైల్వేల్లో 2,82,976 పోస్టులు ఖాళీగా ఉంటే, కేంద్రం ఇపుడు హఠాత్తుగా ఈ పోస్టులు భర్తీ చేస్తామని మరో మోసంతో ముందుకోస్తోందని చిదం బరం ట్వీట్ చేశారు. ప్రభుత్వ శాఖలన్నింటిలో ఇదే పరిస్థితి ఉందని, ఓ వైపు ఖాళీ పోస్టులుంటే,మరోవైపు నిరుద్యోగ యువత నిరాశతో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా 2021 నాటికి రైల్వేలో నాలుగు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తా మని రైల్వే మంత్రి పీయూష్ గోయల్ బుధవారం పేర్కొన్న సంగతి తెలి సిందే. రానున్న రెండేళ్లలో 2.3 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన చెప్పుకొచ్చారు.

బిజెపికి గడ్డుకాలమే! సర్వేలో వెల్లడి



లక్నో , జనవరి 24: లోక్‌సభ ఎన్నికల్లో కీలకం కానున్న ఉత్తరప్రదేశ్‌పై పట్టు సాదిం చాలన్న బీజేపీ కోరిక నెరవేరేలా కనిపించడం లేదు. యూపీలో మెజార్టీ సీట్లను గెల్చుకోవడం ద్వారా మళ్లీ అధికారంలోకి రావాలన్న బీజేపీ ఆశలకు గండి పడే అవకాశాలే ఎక్కువ ఉన్నాయని ఇండియా టుడే-కార్వీ సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఇండియా టుడే-కార్వీ న్విహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్' సర్వే కోసం దాదాపు 2400 మంది నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మిత్రపక్షం అప్నాదళ్‌తో కలిసి బీజేపీ 18 సీట్లకే పరిమితమవుతుందని సర్వే తేల్చింది. ఎస్పీ-బీఎస్పీ- ఆర్ఎల్‌డీల కూటమి 58 సీట్లను గెలుచుకుంటుందని పేర్కొంది. కాంగ్రెస్‌కు నాలుగు సీట్ల వరకు వస్తాయని తెలిపింది. గత ఎన్నకల్లో 71 స్థానాల్లో విజయ దుందుభి మోగించిన బీజేపీ ఈసారి 16 స్థానాలకు పరిమితం అవుతుందని సర్వే నివేదిక వివరించాంది.గత ఎన్నకల్లో ఐదు స్థానాలు మాత్రము గెలుచుకున్న ఎస్పీ, ఒక్క సాంతనంలోనూ విజయం సాధించని బీఎస్పీ ప్రభ ఈసారి వెలిగిపోతోందని, రెండూ కలిపి 58 స్థానాలను కైవసం చేసుకుంటాయని సర్వేలో వెల్లడైంది. గత ఎన్నకల్లో రెండు స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి మరో రెండు సీట్లను ఎక్కువ గెలుచుకుంటుందని తేలింది. సర్వేలో వెల్లడైన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. ఎస్పీ-బీఎస్పీ కూటమిలో కాంగ్రెస్ కూడా ఉండి ఉంటే బీజేపీ పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని, అ పార్టీ ఐదు స్థానాలకే పరిమితమయ్యేదని సర్వే వివరించింది. ఓట్ల వాతం విషయానికి వస్తే ఎస్పీ-బీఎస్పీ-ఆర్ఎల్‌డీ పక్షానికి 46 శాతం, బీజేపీ అప్నాదళ కూటమికి 36 వాతం, కాంగ్రెస్‌కు 12 శాతం ఓట్లు పడతాయని సర్వే పేర్కొంది.

షట్‌డౌన్ ముగిసిన తర్వాతే ప్రసంగిస్తా : ట్రంప్

వాషింగ్టన్, జనవరి 24: అమెరికాలో షట్‌డౌన్ ముగిసిన తర్వాతే కాంగ్రెస్‌లోని ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తామని దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తన వార్షిక కార్యక్రమమైన 'స్టేట్ ఆఫ్ ది యూనియన్ అడ్రస్'ను వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ (డెమోక్రాట్) యూఎస్ కాంగ్రెస్‌లో ట్రంప్ వార్షిక ప్రసంగానికి అవకాశం ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. షట్‌డాన్ కొనసాగుతున్నందున ప్రసంగాన్ని వాయిదా వేసుకోవాలని పెలోసీ తెలిపారు. దీంతో ట్రంప్ షట్ డౌన్ ముగిసే వరకు వేచి ఉంటానని చెప్పారు. షట్‌డౌన్ కొనసాగుతుండగా స్టే ట్ ఆఫ్ ది యూనియన్ అడ్రస్ చేయ మని నాన్సీ పెలోసీ కోరారు.నేనూ అంగీ కరించాను. కానీ షట్‌డౌన్ కారణంగా ఆ మె మనసు మార్చుకున్నారు. ప్రసంగాన్ని మరో తేదీకి మార్చు కోవాలని సూచిం చారు. అని ట్రంప్ ట్వీట్ చేశారు. అమె రికాలో షట్ డౌన్ ముగిసిన తర్వాతే ప్రసంగిస్తానని స్పష్టం చేశారు. అలాగే తా ను మరో వేదిక కోసం ప్రయ త్నించడం లేదని చెప్పారు. చరిత్ర సంప్ర దాయం హౌస్ ఛాంబర్ ప్రాధాన్యతతో ఎవ్వరూ పోటీ పడలేరని అన్నారు. త్వరలో గొప్ప ప్రసంగం చేయడానికి ఎదురు చూస్తు న్నానని తెలిపారు. స్పీకర్ నాన్సీ పెలోసీ ట్రంప్ ప్రసంగానికి అడ్డు చెప్పడంతో తొలుత మరో వేదికను ఎంచుకుని స్టేట్ ఆఫ్ ది యూనియన్ అడ్రస్ చేయాలను కున్నారు. కానీ ఇపుడు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. మెక్సికోతో సరి హద్దులో గోడ నిర్మాణానికి నిధుల విషయంలో ట్రంప్ డెమోక్రాట్ల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. దీంతో ద్రవ్య వినియమ బిల్లు ఆమోదం పోందక, అమెరికాలో పాక్షిక షట్‌డౌన్ కొన సాగుతున్న సంగతి తెలిసిందే. ఇరు పార్టీలు షట్‌డౌన్‌ను ముగించేందుకు చర్చలు జరుపుతున్నాయి.



రూ. 24 వేల రుణమాఫీ అంటూ.. రూ. 13 ఇచ్చిన మధ్యప్రదేశ్ సర్కార్!

మధ్యప్రదేశ్‌జ నవరి 24: శివలాల్ కటారియా.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఓ బడుగు రైతు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తా మంటే నమ్మాడు. కాంగ్రెస్ అధికారంలోకి వ చ్చింది. రైతు రుణాల మాఫీ జాబితాలో తన పేరును చూసుకుని మురిసి పోయాడు. తన అప్పులు తీరిపోతాయని భావించాడు. కానీ, అధి కారులు తన పేరిట వేసి న డబ్బు చూసి అవాక్కయ్యాడు. రూ.24వేలు రుణమాఫీ జరగాల్సి ఉండగా, ఆయన పేరిట రూ.13 వచ్చింది."రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల చేస్తానంది. బ్యాంకులో నా పేరిట రూ. 23,815 రుణం ఉంది. మొత్తం మాఫీ అవుతుందని భావించాను. కానీ, పంచాయితీ కార్యాలయానికి వచ్చిన జాబితాలో రూ. 13 మాత్రమే ఉంది" అని శివలాల్ వాపోయాడు. అసెంబ్లీ ఎన్నకలకు ముందు రుణమాఫీ వార్త విని తాను ఎంతో ఆనందిం చానని, కొంత ఉపశ మనం కలుగుతుందని భావిస్తే, ప్రభుత్వం ఇలా చేస్తుందని అనుకో లేదని అన్నారు. తాను నిజాయితీగల రైతునని, రుణాలను సకాలంలో చెల్లిస్తూ వచ్చానని, అందువల్లే మిగతా రైతుల్లా కాకుండా తన పేరిట తక్కువ మొత్తం రుణం ఉందని అన్నాడు. రుణమాఫీ ఎన్నో అవక తవకలు జరుగుతున్నా యని ఆరోపించారు.



కాగా, రుణమాఫీ విష యంలో అన్నీ జాగ్రత్తలూ తీసుకుంటామని, కొన్ని చోట్ల ఇబ్బం దులను సరిచేస్తున్నామని రాష్ట్ర మంత్రి ఓంకార్ సింగ్ మర్కామ్ తెలిపారు.

కేరళలో సిఎం చెత్తపాలన: కాంగ్రెస్ నేత ఆగ్రహావేశాలు


తిరువనంతపురం, జనవరి 24: ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కేరళ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ కె. సుధాకరన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భీకర వరదల్లో



తీవ్రంగా నష్టపోయిన కేరళను సిఎం నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కేరళ పునర్నిర్మాణంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతూ యునైటెడ్ డమొ క్రటిక్ ఫ్రంట చేపట్టిన ఓ ధర్నా కార్యక్రమంలో మాట్లాడిన సుధాకరన్..'ముఖ్యమంత్రిగా విజయన్ సమర్థవంతంగా పని చేస్తారని భావించాం. కానీ, అందరి అంచనాల్ని తలక్రిందులు చేస్తూ ఆయన అత్యంత చెత్త పాలన సాగిస్తున్నారు. విజయన్ ఏ పనిని సరిగా నిర్వర్తించలేకపోయారు'. కమ్యునిస్టు పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు విజయన్ మగాడిలా రంగంలోకి దూసుకొచ్చారు. కానీ, నేడు అసమర్థ సిఎంగా మిగిలిపోయారు. ఆయన కంటే మహిళలే నయం' అని సుధాకరన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుధాకరన్ ముఖ్యమంత్రి స్థాయిని దెబ్బ తీసేలా మాట్లాడటం పట్ల కేరళ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేగుతోంది. కాగా, 2018లో కేరళను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తడంతో సుమారు 480 మంది మరణించారు.

ఒకప్పుడు ఉగ్రవాది ఇప్పుడు అశోక చక్ర అవార్డు గ్రహీత

కాశ్మీర్, జనవరి 24: కాశ్మీర్‌లో ఒకప్పుడు అతనో ఉగ్రవాది.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉగ్రవాద సంస్థలతో కలిసి పని చేసిన వాడు.. కానీ ఆ తర్వాతి కాలంలో అనూహ్యంగా ప్రభుత్వంతో చేరి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడాడు. ఆ క్రమంలో దాదాపు ఎన్నో మిలటరీ ఆపరేషన్స్‌లో విజయవంతంగా పాల్గొన్న అతను.. గతేడాది జరిపిన ఓ ఆపరేషన్‌లో ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి అసువులు బాశాడు. అతనే.. లాన్స్ నాయక్ జకీర్ వనీ..అతని సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం.. భారత ఆర్మీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే అశోక చక్ర అవార్డుకు ఇప్పుడతన్ని ఎంపిక చేసింది. కశ్మీర్ నుంచి ఈ అవార్డు అందుకోతున్న తొలి ఆర్మీ జవాన్ లాన్స్ నాయకే కావడం విశేషం. మరో రెండు రెజుల్లో జనవరి 26న జరగబోయే 70వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో లాన్స్ నాయక్ నజీర్ అహ్మద్ వనీ కుటుంబం ఈ అవార్డును అందుకోనుంది. వనీ వీర మరణం తర్వాత అతని తండ్రిని ఓదార్చడం ఎవరి వల్లా కాలేదు. లాన్ నాయ క్ తండ్రిని ఓ జవాన్ ఓదారుస్తున్న ఫొటోను ఆర్మీ విడుదల చేసింది. ఆ ఫొటోలో నజీర్ తండ్రి విలపిస్తున్న తీరు చూస్తుంటే ఎవరైనా చలించిపోవాల్సిందే. లాన్స్ నాయక్ 1990లో ఉగ్రవాదులతో చేతులు కలిపి పని చేశాడు.. ఆ తర్వాతి కాలంలో లొంగిపోయి భారత ఆర్మీలో చేరాడని అధికారులు వెల్లడించారు. దాదాపు 17 మిలటరీ ఆపరేషన్స్‌లో పాల్గోన్న లాన్స్ నాయక్.. రెం డు సార్లు సేన మెడల్స్ కూడా పొందాడు. ప్రమాదపు అంచుల్లోనూ సాహసానికి నాయక్ ఎప్పుడూ వెనకాడలేదని, ఆయనో నిబద్ధత కలిగిన సైనికుడని వారు గుర్తుచేసుకుంటున్నారు.



భారత్‌లో విధ్వంసానికి ఐసిస్ ఉగ్రవాదుల కుట్ర

ముంబై,జనవరి 24: ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న తోమ్మిది మందిని బుధవారం మహారాష్ట్ర ఉగ్రవాద వ్యతిరేక బృందం (ఏటీఎస్) బుధవారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారందరూ దేశంలో పెద్ద ఎత్తున హత్యలు చేసేందుకు కుట్రలు పన్నినట్లు ఏటీ ఎస్ వెల్లడించ్లింది. అరెస్టు చేసిన తొమ్మిది మందిలో ఒక రు అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం సన్నిహితుడు రషీద్ కుమారుడు ఉన్నట్లు తేలింది. ఏదైనా పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమంలో కూల్‌డ్రింక్ లేదా ఆహారంలో విష పదార్థాలు కలిపి ప్రాణాలు తీయాలని వీళ్లందరూ ప్రయత్నిస్తు న్నట్లు ఏటీఎస్ తెలిపింది. వారందరూ ఉమ్మత్ ఈ మహమ్మదీయ పేరుతో ఓ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేసి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విచారణలో బయట పడింది. ఐసిస్‌కు చెందిన కొందరితో ఈ తోమ్మిది మంది మాట్లాడుతున్నట్లు తేలింది. అయితే ఎవరితో మాట్లాడు తున్నారనేది తెలియ లేదు. అరెస్టు అయిన వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఒకరు ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తుండగా, మరోకరు ఫార్మా సిస్ట్, ఇంకోకరు 11వ తరగతి చదువు తున్నట్లు ఏటీఎస్ తెలిపింది. వేర్వేరు పేర్లతో ఉన్న రసాయన పదార్థాల బాటిళ్లను వారి దగ్గర నుంచి స్వాధీనం చేసుకునా న్నరు. వాటిని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. ఆరు పెన్ డ్రైవ్‌లు, 24 సెల్‌ఫోన్లు, 6 ల్యాప్‌ట్యాప్స్, 6 వైఫై పాడ్స్, 24 డీవీడీ, సీడీలు, 12 హార్డ్ డ్రైవ్స్, 6 మెమరీ కార్డులను సీజ్ చేశారు. గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఉగ్రదాడులు జరిగే అవకాశ ముండటంతో నిఘా వర్గాలు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యం లో ముంబ్రా, ఠాణే, ఔరగాబాద్ ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ తని ఖీల్లో ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న 9 మందిని అరెస్టు చేసి విచారిస్తున్నారు.

దౌత్యపర సంబంధాలు తెంచుకుంటాం: నికోలస్

నికోలస్ కారకస్, జనవరి 24: ప్రతిపక్ష నేత జువాన్ గైడోను వెనిజులా అధ్యక్షుడిగా.. అమెరికా గుర్తించడం పట్ల ఆ దేశ ప్రస్తుత అధ్యక్షుడు నికోలస్ మదురో ఘాటుగా స్పందించారు. అగ్రరాజ్యం అమెరికాతో దౌత్యపరమైన బంధాలన్నీ తెంచుకుంటున్నామని పేర్కొన్నారు. 72 గంటల్లోగా అమెరికన్ ప్రతినిధులంతా తమ దేశాన్ని విడిచి వెళ్లిపోవాలంటూ ఆయన హెచ్చరించారు. వెనిజులా అధ్యక్షుడిగా మదురో గతేడాది మేలో రెండోసారి బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, మదురో పాలనలో దేశ ఆర్థికవ్యవస్థ పతనమైందని, శాంతి బద్రతలు క్షీణిస్తున్నాయన్న కారణంగా ఆయనను అధ్యక్షుడిగా గుర్తించడానికి అమెరికా నిరాకరించింది. అంతేకాకుండా ప్రతిపక్ష నేత జువాన్ గైడోను అసలైన అధ్యక్షునిగా గుర్తిస్తున్నామంటూ పేర్కొంది. ఈ మేరకు.. 'వెనిజులా ప్రజలు మదురో పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జువాన్ గైడోను వెనిజులా అధ్యక్షుడిగా నేను ఈ రోజు అధికారికంగా గుర్తిస్తున్నాను' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మదురో బుధవారం తన మద్దతుదారులతో కలిసి అధ్యక్ష భవనంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా.. 'రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడిగా.. అమెరికాతో దౌత్యపరమైన, రాజకీయ ఇలా అన్ని రకాల సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించాను. దేశ ప్రజల ముందు, ప్రపంచంలోని అన్ని దేశాలకు ఈ విషయం తెలియజేస్తున్నాను. గెట్ అవుట్.. వెనిజులాను వదిలి వెళ్లండి. మాకు ఆత్మ గౌరవం ఉంది.. డ్యామిట' అని మదురో వ్యాఖ్యానించారు. వెనిజులాను తోలుబొమ్మను చేసి అమెరికా అధికారం చెలాయించాలని చూస్తోందని ఘాటుగా విమర్శించారు. కాగా, దక్షిణ



అమెరికా దేశం వెనిజులాలో ప్రస్తుత రాజకీయ అనిశ్చితి నెలకొంది. ప్రముఖ ప్రతిపక్షనాయకులు ఎన్నికల్లో నిషేదానికి గురవడం, కొన్ని పార్టీలు పోటీకి దూరం కావడంతో అధ్యక్ష ఎన్నకల్లో తాను గెలిచినట్లు మదురో మేలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో మళ్లీ కొత్తగా ఎన్నికలు నిర్వహించాలంటూ నిరసనకారులు ఆందోళన లు చేపట్టారు. ఇక ప్రతిపక్ష నేత జువాన్‌ను అధ్యక్షుడిగా అమెరికా గుర్తించడాన్ని కొలంబియా కూడా సమర్థించింది.

నటి భానుప్రియపై పోలీసు కేసు నమోదు!

,జనవరి 24: ప్రముఖ సినీ నటి భానుప్రియపై తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఏడాది క్రితం 14 ఏళ్ల సంధ్య అనే తన కుమార్తెను చెన్నైలో ఉన్న భానుప్రియ ఇంటికి పనికి పంపించామని.. అప్పటి నుంచి తన కూతుర్ని చిత్రహింసలు పెడుతున్నారని సామర్లకోట మండలానికి చెందిన ప్రభావతి అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఏడాది కాలంగా తన కుమార్తెను ఇంటికి పంపడం లేదని, ఫోన్‌లో మాట్లాడనివ్వడం లేదని ఫిర్యాదులో పేర్కొంది. భానుప్రియ అన్న తన కుమార్తెపై లైంగికదాడికి పాల్పడుతున్నడని ఆరోపించింది. గట్టిగా మాట్లాడితే తన కూతురిపై చోరీ కేసు పెడతామని బెదిరిస్తున్నారని తెలి పింది. ఈ నేపథ్యంలో భానుప్రియ, అతని సోదరుడిపై కేసు నమోదు చేశారు. విచారణ నిమిత్తం పోలీ సులు చెన్నై వెళ్లన్నట్టు సమాచారం. మరోవైపు, ఈ ఆరోపణలపై భానుప్రియ ఇంత వరకు స్పందించలేదు.








Career
విద్య-ఉపాధి-వికాసం

కంప్యూటర్ రంగంలో సైంటిస్టులు



మనకు సైంటిస్టులంటే పరిశోధనలు, చేసేవారనే మనికి తెలుసు వారు కేవలం సైన్సు పరిశోధనలనే చూసాం. కాని నేటి డిజిటల్ యుగంలో మరో కొత్త సైంటిస్టు సేవలు అందుబాటులోకి వచ్చాయి. వారినే డేటా సైంటిస్టులంటారు. ప్రస్తుత ఈ కామర్స్ ప్రపంచరలో రోజూ పుటుకొస్తున్న జెటా బైట్ల డేటాను అమూల్యమైనదిగా మార్చగలిగే నిపుణులే డేటాసైంటిస్ట్‌లు. గత కొన్నేళ్ళుగా సాఫ్ట్‌వేర్ రంగంలో హాట్ కేరీర్‌గా మారిందనే చెప్పాలి. ఆకెరీర్ ఏంటో అసలు వారి పని ఏంటో మీకోసం.

ఎవరి డేటా సైంటిస్ట్? ప్రస్తుత కంప్యూటర్ యుగంలో అన్ని రంగాల్లో విస్తృతంగా ఉత్పత్తి అవుతున్న డేటాను విశ్లేషించి.. దాన్నుంచి విలువైన సమాచారాన్ని రాబట్టి వ్యాపారవృద్ధికి దోహదపడే నిపుణులను డేటాసైంటిస్ట్‌లని అంటున్నారు. ఈ కామర్స్ సంస్థలు, తదితరాల్లో'జెటా బైట్ల' కొద్ది డేటా ఉత్పత్తిఅవుతోంది. ఈ డేటా ఇప్పుడు కంపెనీల వ్యాపార వ్యూహాలకు ఆయుధంగా మారుతోంది. విశ్లేషణ ద్వారా డేటా డేటాలో దాగున్న విలువైన సమాచారాన్ని గర్తించి తీసుకోగలిగిని వారే డేటా సైంటిస్ట్‌లు. అలా తెలుసుకున్న సమాచారంతో వినియోగదారుల అవసరాలు గుర్తించి.. అందుకు తగ్గ ఉత్తమమైన వస్తు, సేవల రూపకల్పనకు డేటా సైంటిస్ట్‌లు దోహదపడతారు. తద్వారా వ్యాప్యారాల వృద్ధికి బాటలు వేస్తారు.డేటాను విశ్లేషించి అత్యున్నత నిర్ణయాలు తీసుకోవ డం వల్ల బిజినెస్ వృద్ధి చెంది లాభాలు పెరుగుతాయి.

అర్హతలు:

డేటాసైన్స్‌లో ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలకు మ్యాథ్స్/స్టాటిస్టిక్ / కంప్యూటర్స్, సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ తప్పనిసరి, పైస్థాయి హోదాల కోసం ఆయా సబ్జెక్టుల్లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ఉండాలి. ఇప్పటికే ఐటిలో పనిచేసిన అనుభవం ఉంటే అవకాశాలు మరింత ఎక్కువగా ఉంటాయి. డేటా మైనింగ్, డేటా స్ట్రక్చర్స్, డేటి మేనేజ్‌మెంట్ , విజువలైజేషన్స్, అల్గారిథమ్స్‌పై పట్టుతో పాటు బిజినెస్ డొమైన్లకు సంబంధించి పరిజ్ఞానం కూడా ఉండాలి.

నైపుణ్యాలు:

గణితంపై ఆసక్తి, డేటా ఇష్టం సమస్యలకు శాస్త్రీయ పద్ధతిలో పరిష్కారాలు గుర్తించే నేర్పు ఉంటే డేటా సైంటిస్ట్‌గా రాణించవచ్చు. కంప్యూటర్ సైన్స్ (లాంగ్వేజస్, డేటాబేసెస్), స్టాటిస్టిక్స్, మాథమెటిక్స్ (లీనియర్ ఆల్జీబ్రా, క్యాలిక్యులస్, ప్రాబబిలిటీ), విజువలైజేషన్ అంశాలపై సపూర్ణ అవగాహన ఉండాలి. ప్రధానంగా ప్రతి అంశాన్నితార్కికంగా విశ్లేషించి చూడగలిగే నైపుణ్యం ఉండాలి. కోడింగ్‌స్కిల్స్ ఉండడం మేలు చేస్తుంది. డేటాసైంటిస్ట్‌గా విధు లు నిర్వర్తించే క్రమంలో వారికి కొన్ని టూల్స్ అవసరం ఉంటుంది. వాటిలో ముఖ్యమైనవి.. ఆర్ పైథాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌స్, ఇప్పటికే ప్రోగ్రామింగ్ వచ్చిన వారు పైథాన్ ఎంచెకోవాలని, ప్రోగ్రామింగ్‌పై అవగాహన లేకుంటే 'ఆర్' లాంగ్వేజ్ వైపు మొగ్గు చూపా లని నిపుణులు సూచిస్తున్నారు. వీటితో పాటు ఇతర లాంగ్వేజ్‌లు, ఎస్ఎఎస్, హైవ్, మట్‌ల్యాబ్, ఎస్క్యూఎల్, స్పార్క్, హడూప్ తదితర టూల్స్‌పైన అవగాహన ఉండాలి.

కెరీర్ స్కోప్. డేటా సైంటిస్ట్ కెరీర్ ఇన్ఫర్మేషని టెక్నాటజీ (ఐటటటటి) రంగంలో రారాజుగా మారింది. డేటా సైంటిస్ట్ జాబ్ ఇప్పుడు ఎంతోమంది ఐటి రంగ జౌత్సాహికులు, ఉద్యోగులను ఆకర్షిస్తుంది. గటు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కంటే రెట్టింపు వేతనం, టాప్ మేనేజ్ మెంట్‌తో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుండటంతో'డేటా సైంటిస్ట్' ఆకర్షణీయ కెరీర్‌గా మారింది. ఉద్యోగ కల్పనలో రాబోయే కాలంలో ఎక్కువ డిమాండ్ ఉండబోయే టెక్నాలజీ కెరీర్.. డేటా సైంటిస్ట్ అని నిపుణులు పేర్కొంటున్నారు.డేటా సైంటిస్ట్, డేటా అనలిస్ట్, బిగ్ డేటా ఆర్కిటెక్ట్, సీనియర్ అనలిస్ట్, బిగ్ డేటా డెవలపర్, బిగ్ డేటా అనలిస్టిక్ బిజినెస్ కన్సల్టెంట్, బిగ్ డేటా ఇంజినీర్ తదితర హోదాల్లో అవకాశాలు లభిస్తున్నాయి. డేటా సైంటిస్ట్‌లకు టాప్ కంపెనీలు డేటా సైంటిస్ట్ నియామకాలు చేపడుతున్నాయి. స్టార్టప్‌లు కూడా డేటా సైంటిస్టులకు ఆహ్వానం పలుకుతున్నాయి.

ప్రస్తుతం డేటా సైంటిస్ట్‌ల కొరత ఎక్కువగా ఉంది. దాంతో నైపుణ్యాలున్న వారికి ఉద్యోగావకాశాలు ఎక్కవగానే ఉన్నాయి. వచ్చే అయిదేళ్లలో అవకాశాలు మరింత పెరిగే అవకాశాలున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. భవిష్యత్తులో డేటా సైంటిస్ట్‌లకు ఉద్యోగావకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. భవిష్యత్తులో డేటా సైంటిస్టులకు ఉద్యోగాల సంఖ్య బాగా పెరగడంతోపాటు స్థిరమైన కెరీర్ లభిస్తుందనేది జాబ్ మార్కెట్ వర్గాల అంచనా, డైటా సైంటిస్ట్‌గా స్థిరపడా లనుకునేవారు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను సానపెట్టు కోవాల్సి ఉంటుంది.

అన్నిరంగాల్లోనూ..

సమాచారాన్ని ఉపయోగించే ప్రతి రంగంలోనూ డేటా సైంటిస్టుల అవసరం ఉంటోంది. ప్రభుత్వ రంగ సంస్థలు ఫైనాన్స్, ఐటి సర్వీసెస్, ఎడ్యుకేషన్, ప్రొడక్షన్, మాన్యుఫాక్చరింగ్, మార్కెటింగ్, హెచ్ఆర , ట్రావెల్ అండ్ టూరిజం, మీడియా, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఈ కామర్స్ తదితర రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి. రోజువారి జీవితంలోనూ డేటాసైన్స్‌పాత్ర ఎంతో విమానాల రాకపోకల షెడ్యూళ్ల రూపకల్పన, క్రైమ్ డిటెక్షన్, ఇమేజ్ ఐడెంటిఫికేషన్, నీటి పరిరక్షణ, ఫ్రాడ్ డిటెక్షన్, సెక్యూరిటీ సంబంధిత విభాగాల్లో డేటా సైన్స్ అనువర్తనాలు ఉపయోగపడున్నాయి. మానవ వనరుల విభాగంలో వనరుల పంపకాల్లోనూ డేటా సైన్స్‌ను ఉపయోగిస్తున్నారు.



వేతనాలు: ఐటీ రంగంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు మొదట్లో ఏడాదికి రూ.3 లక్షల వరకు వేతనం లభిస్తోంది. దీనికి రెట్టింపు వేతనాలు నైపుణ్యాలున్న డేటా సైంటిస్టులకు లభిస్తున్నాయి.ఫ్రెషర్స్‌కు కనీస ప్రారంభ వేతనం రూ.7 లక్షల నుంచి మొదలవుతోంది. నాలుగైదేళ్ల అనుభవమున్న నిపుణులకు రూ.12 లక్షల వరకు వార్షిక ప్యాకేజీలు లభిస్తున్నాయి.

కోర్సులు:

మార్కెట్‌లో డేటా సైంటిస్టులకు డిమాండ ఉండడంతో ఆ కోర్సును ఆఫర్ చేసే విద్యాసంస్థలు, శిక్షణ సంస్థలు చాచా వెలిశాయి. షార్ట్‌టర్మ్ కోర్సుల నుంచి రెండేళ్ల కోర్సుల వరకు.. అమీర్‌పేట (హైదరాబాద్) నుంచి ఐఐఎంల వరకు పలు విద్యాసంస్థలు ఈ కోర్సులను అందిస్తున్నాయి.

సెల్ఫ్ లెర్నింగ్:

డేటా సైంటిస్టులుగా ఎదగడానికి చాలా స్కిల్స్ అవసరం. నైపుణ్యాలు పెంపొందించుకోవడం అనేది నిరంతరం జరగాలి. పలు ఇన్‌స్టిట్యూట్స్ డేటాసైన్స్ పేరుతో కోర్సులు అందిస్తున్నాయి. వీటికంటే ఆన్‌లైన్ విధానంలో లేదా సొంతంగా నేర్చుకోవడం మేలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ఇంటర్నెట్‌లో నేర్చుకోవడానికి ఎన్నో బ్లాగులు ఎంతో విలువైన కంటెంట్ ఉచితంగా లభస్తోంది. వాటిని ఉపయోగించుకోవచ్చు.ప్రముఖ విద్యా సంస్థ నుంచి పట్టభద్రుడై, ఉన్నత నైపుణ్యాలు ఉంటే ఆకర్షణీయ వేతన ప్యాకేజీలతో ఆఫర్లు అందుకోవచ్చు. అర్హతలు, నైపుణ్యాలు, అనుభవం ఆధారంగా మెరుగైన వేతనాలు, ఉజ్వల కేరీర్‌ను సొంతం చేసుకోవచ్చు. తార్కిక ఆలోచన ఉంటే ప్రస్తుతం వ్యాపార నిర్వహణ మొత్తం ఆన్‌లైన్‌లోకి మారిపోతోంది. మరోవైపు డేటా భారీగా ఉత్పత్తి అవుతోంది. ఈ డేటా వ్యాపార విస్తరణకు కీలకంగా మారుతుండటంతో సంబంధిత మానవ వనరు లకు డిమాండ్ పెరుగుతోంది ఈ నేపథ్యంలో మున్ముందు కూడా డేటా సైంటిస్టు కెరీర్ ఆశాజనకంగా ఉండే అవకాశముంది. బ్యాకింగ్ రంగం నుంచి చిల్లర వర్తక వ్యాపారం వరకు.. డేటాసైన్స్‌ను విరివిగా ఉపయోగి స్తున్నారు. తార్కిక ఆలోచనా సామర్థ్యం ఉన్నవారు డేటా సైంటిస్టులుగా రాణించొచ్చు. ఐటి రంగంలో సైన్/మాథ్మ ఎటిక్స్/ స్టాటిస్టిక్స్‌ల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు డేటా సైంటిస్టులుగా రాణించచొచ్చు. ఐటి రంగంలో అనుభ వం ఉన్నవారు డేటా సైన్స్ టెక్నాలజీలను సులువుగా నేర్చు కోవడంతో పాటు ఉద్యోగ అవకాశానుమెరుగుపరచుకోవచ్చు. ప్రముఖ తయారీ రంగ కంపెనీలు, కన్సల్టింగ్ సంస్థలు వంటివన్నీ డేటా సైంటిస్టులు, డేటా ఇంజినీర్లను నియమించు కుంటున్నాయి.

రెన్యువబుల్ ఎనర్జీ కోర్సు


నేటి సమాజంలో ఇంధన వాడకం, అవసరాలు పెరుగుతున్నాయి. దీంతో ఇంధన వనరులు తరుగిపోవడం సహజం. దీనికి ప్రత్యామ్నాయంగా ఇంధన వనరులపై దృష్టిసారించాల్సి వస్తుంది. మరి



దీనికి సంబంధించిన నిపుణులు, కోర్సులు ఏమైనా ఉంటాయా? అంటే అవుననే చెప్పాలి. వారినే రెన్యువబుల్ ఎనర్జీ నిపుణులు అని అంటారు. వీరికి డిమాండ్ బాగానే ఉంది. ఈ తరుణంలో రెన్యువబుల్ ఎనర్జీకి అకడమిక్ సబ్జెక్టలలో స్థానం కల్పించారు. కొన్ని యూనివర్సిటీలు ఎనర్జీ స్టడీస్ -ఎన్విరాన్‌మెంటల్ ఇంజీనీరింగ్‌లో భాగంగా ఈ సబ్జెక్టను బోధిస్తున్నాయి. మరికొన్ని యూనివర్సిటీలు పిజిలో స్పెషలైజేషన్‌గా అందిస్తున్నాయి. ఇందులో సోలార్ ఎనర్జీ, బయోమాస్, విండ్ ఎనర్జి, టైడ్ అండ్ వేవ్ ఎనర్జి, ఫ్యూయల్ సెల్స్, హైడ్రోజన్ ఎనర్జి, ఎనర్జి మేనేజ్‌మెంట్, న్యూక్లియర్ ఎనర్జి, ఎనర్జి జనరేషన్,ఎనర్జి పాలసీస్ తదితర అంశాలు బోధిస్తారు. ఈ కోర్సులు పూర్తిచేసిని అభ్యర్థులకు సోలార్ విండ్ న్యుక్లియర్ పవర్ ప్లాంట్స్, బయోమాస్ కంపెనీలు, ఆర్కిటెక్చర్ ఫర్మ్స్, ఎన్‌జివో, ఇంధనానికి సంబంధించిన ప్రభుత్వశాఖల్లో అవకాశాలు ఉంటాయి. ఈ కోర్సులను అందిస్తున్న సంస్థలు యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం ఎనర్జి అండ్ స్టడీస్-డెహ్రాడూన్,

కోర్సు: పవర్ సిస్టమ్స్‌లో ఎంటెక్, అమిటీ యూనివర్సిటీ -నోయిడా

కోర్సు: సోలార్ అండ్ ఆల్టర్నేటివ్‌ఎనర్జిలో ఎంటెక్, మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- భోపాల్, **కోర్సు:** రెన్యువబుల్ ఎనర్జిలో ఎంటెక్.



రైల్వేలో కొలువుల సైరన్

రైల్వేలో ఉద్యోగం సంపాందించాలనుకునే యువతకి రైల్వేశాఖ ఒక శుభవార్తని అందించింది. రాబోయే రెండేళ్లలో దాదాపు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి. వీటి భర్తీ రెండు దశల్లో జరగుతుందని, మొదటి దశలో 1.31లక్షల పోస్టులను, రెండోదశలో 99వేల పోస్టులను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఈ పోస్టులను బట్టి ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వీటికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో వెలవడనున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.

రైల్వేలో తొలిదశలో భర్తీలసంఖ్య: 1,31,328 ఇందులో ఎస్సిలకు-19,715, ఎస్టిలకు-9,857, ఒబిసిలకు- 35,485, ఒసిలోని పేదలకు-13,100

రెండోదశలోభర్తీలసంఖ్య: 99,000 ఇందులో ఎస్సిలకు-15,000, ఎస్టిలకు-7500, ఒబిసిలకు-27,000 ఒసిలోని పేదలకు-10,000వచ్చే అవకాశం ఉన్నట్లు నిపుణుల అంచనా.



ఎన్‌టిపిసిలో ఎగ్జిక్యూటివ్ ట్రైనీలు

న్యూఢిల్లీలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వివిధవిభాగాల్లో ఖాళీగా ఉన్న ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతుంది.

పోస్టు: ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ, **ఖాళీల సంఖ్య:** 207, విభాగాలవారీగా ఎక్టికల్ -47 ఇందులో జనరల్ -29, ఒబిసి-10, ఎస్సి-6, ఎస్టి-2. **అర్హత:** ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్, పవర్ సిస్టమ్ అండ్ హైవోల్టేజ్, పవర్ ఎల క్ట్రానిక్స్, పవర్ ఇంజినీరింగ్‌లో 65%మార్కులతో బిఇ / బిటెక్ ఉత్తీర్ణత. మెకానికల్-95పోస్టులు ఇందులో జనరల్-50,ఒబిసి-25, ఎస్సి-14, ఎస్టి-6) **అర్హత:** మెకానికల్, ప్రొడక్షన్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, ప్రొడక్షన్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, థర్మల్, మెకానికల్ అండ్ ఆటోమేషన్, పవర్ ఇంజినీరింగ్‌లో 65%మార్కులతో బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత. మైనింగ్ -15ఇందులో జనరల్-9,ఒబిసి-4, ఎసి ్స-1, ఎస్టి-1.**అర్హత:** మైనింగ్



ఇంజినీరింగ్‌లో 65%మార్కలతో బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ -50 ఇందులో జనరల్ -24, ఒబిసి-16, ఎస్సి-6, ఎస్టి-4. **అర్హత:** ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీ కమ్యూనికేషన్, పవర్, పవర్ ఎల క్రాటనిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ ఇంజినీరింగ్‌లో 65% మార్కులతో బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత.

పేస్కేల్: రూ. 60,000/- నుంచి 1,80,000/-,

వయోపరిమితి: జనవరి 31 నాటకి 27 సంవత్సరాలు మించరాదు. ఎస్సి, ఎస్టిలకు ఐదేండ్లు, ఒబిసిలకు మూడేండ్లు, పిహెచ్‌సిలకు పదేండ్ల వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. **ఎంపికవిధానం:**2019 గేట్ స్కోర్ , ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్‌తోపాటు ఇంటర్వ్యూ. గేట్‌స్కోర్‌కు 85%,గ్రూప్ డిస్కషన్‌కు 5%, ఇటరూ ్యకు 10%వెయిటేజి ఇచ్చి తుది ఫలితాలను వెల్లడిస్తారు.

శిక్షణా కాలం: సంవత్సరం, ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా దేశంలో ఎక్కడైనా పోస్టింగ్ ఇవ్వవచ్చు. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** జనవరి 31, **వెబ్‌సైట్ :** www.ntpccareers.net

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.


Email: vaarthacareer@gmail.co

ఎమ్మెస్సి కోర్సులు

డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎమ్మెస్సి కోర్సులో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది. **కోర్సులు:** ఎమ్మెస్సి పారెస్ట్రీ, **అర్హత:** అగ్రికల్చర్‌లేదా ఫారెస్ట్రీ, బాటనీ, మాథ్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, జియాలజీ, జువాలజీ లతో బిఎస్సి ఉతీ_ర్ణత. ఎమ్మెస్సి ఉడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, **అర్హత:** బిఎస్సి ఎంపిసి, లేదా బిఎస్సి ఫారెస్ట్రీ లలో ఉతీ_ర్ణత. ఎమ్మెస్సి ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ **అర్హత:** బేసిక్ లేదా అప్లయిడ్ సైన్సెస్‌లో డిగ్రీ లేదా బిఎస్సి ఫారెస్ట్రీ / అగ్రికల్చర్ లేదా బిఇ/ బిటెక్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంటల్ సైన్స్‌లో ఉత్తీర్ణత. ఎమ్మెస్సి సెల్యులోజ్ అండ్ పేపర్ టెక్నాలజీ **అర్హత:** కెమికల్, మెకానికల్‌లో బిఇ/ బిటెక్ లేదా బిఎస్సి కెమిస్ట్రీ. **ఎంపికవిధానం:** ప్రవేశ పరీక్షద్వారా, **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచిడౌన్‌లోడ్ చేసుకొని దరఖాస్తు చేసుకోవాలి. **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఏప్రిల్ 8, **ప్రవేశపరీక్ష తేదీ:** మే19,**వెబ్‌సైట్:** www.fridu.edu.in

నల్సార్‌లో ఎంబిఎ

హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాకు చెందిన సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఎంబిఎ ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. **కోర్సు:** ఎంబిఎ, **కాలపరిమితి:** రెండేండ్లు, **అర్హత:** 50%మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. చివరి సంవత్సరం చదువుతున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. క్యాట్, గ్జాట్, జీమ్యాట్, సిమ్యాట్, జిఆర్ఇ స్కోర్ ఉండాలి. ఈ స్కోర్ లేనివారు నల్సార్ మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఎన్-మెట్)కు దరఖాస్తు



చేసుకోవాలి. **ఎంపికవిధానం:** క్యాట్ స్కోర్, రాతపరీక్ష,గ్రూపుడిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** జనవరి 31, **ఎన్-మెట్ పరీక్ష తేదీ:** ఫిబ్రవరి17, **వెబ్‌సైట్:** www.cms.nalsar.ac.in

వడ్డికాసులవాడికి పాతనోట్ల భారం!



తిరుమల,జనవరి 24ప్రభాతవార్త: వడ్డీకాసులవాడుగా భక్తులచేత పిలుచుకుంటున్న తిరుమల శ్రీనివాసుడికిపాతనోట్ల భారంగా మారింది. దాదాపు 20కోట్ల రూపాయలవరకు ఈ పాతనోట్లు చలామణికాకుండా టిటిడి ఖజానాలో మురిగి పోతున్నాయి. 2016 అక్టోబర్‌లో కేంద్రప్రభుత్వం రద్దుచేసిన 500 ,1000రూపాయల నోట్లను అప్పట్లో భక్తులు పెద్దమొత్తంలో తిరుమల శ్రీవారి హుండీలో సమర్పించారు. ఇలా దాదాపు ఏడె నిమిదినెలలుపాటు రద్దయిన పెద్దనోట్లు వడ్డీకాసులవాడి హుండీకి చేరాయి. ఇలాచేరిన మొత్తం దాదాపు 18 నుంచి 20కోట్ల రూపాయలపైమాటే వుంటుంది. ఈ నోట్లన్నీ టిటిడి మార్చుకోలేక ఖజానాలో మురుగుతున్నాయి. అప్పటికే తిరుమలలో టిటిడి గదులు,శ్రీవారి ప్రసాదాలు,దర్శనాలకు పాతనోట్లను స్వీకరించలేదు. కలియుగప్రత్యక్షదైవంగా కొలువబడుతున్న శ్రీవేంకటేశ్వరస్వామిని



ప్రతిరోజూ 80వేలమందినుంచి 90వేలవరకు భక్తులు నిరంతరాయంగా దర్శించుకుంటూనే వున్నారు. ఇలా ఒకరేటి మిట పెద,ధనిక తేడాలేకుండా శ్రీనివాసుడిని దర్శించుకుని తమ కష్టాలు చెప్పుకుని కొంత ఊరటచెందుతారు. తిరుమలకు వచ్చిన భక్తులు తమకు తోచినంత..మొక్కుబడులకానుకలను ఆనందనిలయం వెలుపలవున్న హుండీలో సమర్పిస్తారు.టిటిడి వార్షిక బడ్జెట్ అంచనా 3వేలకోట్లరూపాయలవరకు వుంటే ఇందులో శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకలరూపంలో 1,110కోట్ల రూపాయలు చేరుతుంది. ఇంతభారీ మొత్తంలో ఏటా ఆదాయం వచ్చేదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడేనని కోట్లాదిమందిభక్తుల ప్రగాఢవిశ్వాసం.

ఇదే విశ్వాసంతో భక్తిశ్రద్ధలతో తిరుమలకు వచ్చిన భక్తులు శ్రీవారిని దర్శించుకున్న తరువాత కానుకలు సమర్పిస్తుంటారు. భక్తులు రోజువారీగా సమర్పించే కానుకల (పరకామణి)లెక్కింపు సరాసరి రోజుకు 3కోట్ల రూపాయలవరకు చేకూరుతుంది. కొన్నిరోజుల్లో 4కోట్లరూపాయలవరకు హుండీ ఆదాయం వస్తున్న సందర్భాలు వున్నాయి. 2016లో ఇలా భారీగా హుండీ ఆదాయం కోట్లరూపాయల్లో చేరింది. ఇందులో రద్దయిన పెద్దనోట్లు 500 ,వెయ్యిరూపాయలవి రోజుకు 3నుంచి4లక్షల వరకు చేరాయి.ఇదే విషయాన్ని అప్పట్లోనే అప్పటి టిటిడి ఇవో డాక్టర్ దొండపాటి సాంబశివరావు మీడియాకు వెల్లడించారు. అప్పటి నుంచి ఈ రద్దయిన నోట్లను మార్చుకోవడంలో టిటిడి పూర్తిస్థాయిలో అవసరాలకుతగ్గట్లు వ్యవహరించకపోవడంతో ఇలాగే మురిగి పోతున్నాయి.

భక్తుల సెంటిమెంట్ వ్యవహారంతో ముడిపడటంతో కానుకలు వేస్తున్న వారెవరనేది కనిపెట్టలేని పరిస్థితి ఎదురైంది. పాత రద యిన 500,1000 రూపాయలు నోట్లు 2016 డిసెంబర్ 31నాటికి టిటిడి వద్ద 8.29కోట్లు రూపాయలు నిల్వవున్నాయి. 2017 మార్చి 27నాటికి టిటిడి వద్ద రద్దయిన 500రూపాయలు దాదాపు 2లక్షలు నోట్లు వుండగా, 1000రూపాయలవి 60 వేలవరకు నోట్లు వున్నట్లు టిటిడి ప్రకటించింది.వీటిని మార్చుకునే విషయానికి సంబంధించి కేంద్రప్రభుత్వం, రిజర్వు బ్యాంకును టిటిడి ఇవో ఎకెసింఘాల్, తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఎఫ్ఎసిఎవో బాలాజీ పలుదఫాలుగా కేంద్ర ఆర్థిక శాఖ, ఆర్‌బిఐకి లేఖలురాశారు. ఈ లేఖలకు తగిన సూచనలు,మార్గదర్శకాలు సంప్రదించింది. అయినా వారినుంచి తగిన సమాధానం రాలేదు.

పశుమందులపై జిఎస్టీ తగ్గించాలి

హైదరాబాద్,జనవరి24,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన 20వ పశు గణనను రాష్ట్రంలో ఫిబ్రవరి 15వ తేదీ లోగా



పూర్తి చేయాలని పశుసంవర్థక శాఖ కార్య దర్శి సందీప్‌కుమార్ సుల్తానియా అధి కారులను ఆదేశించారు. అలాగే పశుసంవర్థక శాఖ కొనుగోలు చేసే అన్ని రకాల మందు లపై ప్రస్తుతం ఉన్న 12 శాతం జిఎస్టీని తగ్గించాలని కేంద్రప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభ్యర్థించనున్నట్లు ఆయన తెలి పారు. పశు సంవర్థక, గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య, పశుగణాభివృద్ధి సంస్థల కార్యకలాపాలపై ఎంసిహెచ్ఆర్‌సిలో మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకూ రాష్ట్రంలో పశుగణకు సంబంధించి 48 శాతం పూర్తయ్యిందన్నారు. కాగారాష్ట్రంలోని పశువైద్యశాల భవనాలకు అవసరైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 560 భవనాలను 12.50 కోట్ల రూపాయలతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా గ్రామీణ మౌలిక సదుపాయల అభివృద్ధి ఫండ్ కింద రాష్ట్రంలో 198 పనులకుగాను 41.76 కోట్ల రూపాయలతోను, మరో 439 పనులకు 104 కోట్ల రూపాయలతోనూ జరు గుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మరోపక్క రాష్ట్రంలో మూడు విడతలుగా నట్టల నివారణ చేపడుతున్నట్లు ఆయన వివ రించారు. ఇందులో భాగంగా తొలి విడత మంగళవారం ప్రారంభించినట్లు చెప్పారు.

గొర్రెల అభివృద్ధి కార్యక్రమంలో కొనుగోలు చేసినవాటికి తప్పనిసరిగా నట్టల నివారణ మందులను వేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ంలో పశుసంవర్థక శాఖ సిబ్బంది ముఖ్య ంగా పశు వైద్యులు సమయపాలనను విధిగా పాటించాలని ఆదేశించారు. తద్వారా రైతులకు మంచి సేవలుసకాలంలో అందించేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పశుగ్రాసాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలుటతీసుకోవలన్నారు. రైతులకు మేలైన పశుగ్రాస విత్త లను సరఫరా జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు.

నిరాశతో వెనుతిరుగుతున్న నిరుద్యోగులు

- చిన్న పరిశ్రమలకు నిరాశే
- పేరుకే ఎంఎస్ఎంఇ పార్కులు
- అరకొరగా స్థలాలు కేటాయింపులు
- ఒక సెంటులో పరిశ్రమ సాధ్యమేనా!



కడప, జనవరి 24 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో 31 ఎంఎస్ఎంఇ పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ పార్కుల్లో సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమల కోసం చిన్నచిన్న పారిశ్రామిక వేత్తలు స్థలాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు దారులంతా స్థలం విలువలో 10 శాతం మొత్తాన్ని ఆన్‌లైన్‌లో చెల్లించారు. ఎంఎస్ఎంఇ పార్కుల ముఖ్య ఉద్దేశ్యం చిన్నచిన్న పరిశ్రమలను నెలకొల్పదలచిన వారి కోసం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో స్థలాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరడం జరిగింది. ఈ ఎంఎస్ఎంఇ పార్కుల్లో నియోజక వర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలపై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఎపిఐఐసి) అధికారులు మొదటి విడతగా 13 జిల్లాల్లో 31 పార్కుల్లో 7200ల ఫ్లాంట్లను సిద్ధం చేశారు. ప్లాంట్ విస్తీర్ణం 300 చదరపు మీటర్లు మొదలుకొని లేఔట్లను రూపొందించారు. ఇటీవల ఎపిఐఐసి వెబ్‌సైట్ నందు ఈ యొక్క ఫ్లాంట్ల వివరాలు ఔత్సాహికుల కోసం దరఖాస్తులను కోరడం జరిగింది. లబ్ధిదారులు వారివారి పరిశ్రమల స్థాపనకు సరిపడే స్థలాలను దరఖాస్తు చేసుకున్నారు. ఎక్కువ మందికి అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ పార్కులను రూపొందించారు. ఈ విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుల వివరాలను ఆయా జిల్లా స్థాయిలోనే ఫ్లాంట్లను మీటింగ్ ద్వారా ఖరారు చేయవలసి ఉంది. కానీ ఇక్కడ మాత్రం అలా జరగడం లేదు. దరఖాస్తు చేసుకున్న పారిశ్రామిక వేత్తల సమాచారాన్ని ఒక సంస్థకు ప్రభుత్వం అప చెప్పడంతో ఆ సంస్థ దరఖాస్తు దారులు కోరిన స్థలంలో కోతలు విధించి మంజూరు చేయడం జరుగుతోంది. వారు దరఖాస్తులో పేర్కొన్న స్థలాలను పక్కనపెట్టి కేవలం 50 మీటర్లు, 100 మీటర్లు పరిశ్రమను నెలకొల్పడానికి ఆ సంస్థ నిర్ధారించడంతో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలను నెలకొల్పేందుకు ముందుకు రావడం లేదు. 50 మీటర్లు, 100 మీటర్లు అంటే కేవలం ఒక సెంటు, 2 సెంట్లుగా ఉండడంతో అందులో ఎటువంటి నిర్మాణాలు చేపట్టి చట్టపరమైన నిబంధనలతో పరిశ్రమలు నెలకొల్పలేమని భావించి ఔత్సాహితులంతా వెనుతిరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ప్రతి కుటుంబానికి 2 సెంట్లల్లో ఇళ్లే నిర్మించి ఇస్తుంటే పరిశ్రమ నెలకొల్పేందుకు మాత్రం అతితక్కువ స్థలాన్ని కేటాయించడం సబబుగా లేదని దరఖాస్తు దారులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయంతో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు చిన్నచిన్న పరిశ్రమలకు అవకాశం ఇవ్వడం మంచిదే మంది దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎంఎస్ఎంఇ పార్కులలో స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. ఆయా శాఖల అధికారులు తమ చేతుల్లో ఏమి లేదని అంతా ఉన్నతాధికారుల నిర్ణయాల మేరకే జరుగుతున్నాయని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర పరిశ్రమల శాఖ అధికారులు చిన్నచిన్న పారిశ్రామిక వేత్తల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరిశ్రమలకు అవసరమయ్యే స్థలాలను కేటాయించి న్యాయం చేయాలని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు కోరుతున్నారు.

నిరాశ నీడన ఉత్తరాంధ్ర రెడ్డివర్గం

- 'దేశం' సీట్ల కోసం ఎదురు చూపు
- దూరం పెడితే ఝలక్ ఇచ్చేందుకు సిద్ధం
- గతంలో కాంగ్రెస్ పెద్దపీట వేసిన సందర్భాలు
- 10 లక్షల ఓట్లతో బలంగా రెడ్డి సామాజికవర్గం



విశాఖపట్నం,జనవరి 24పభాతవార్త: విశాఖ కేంద్రంగా రెడ్డి సామాజిక వర్గం బలం పుంజుకుంది. ఇప్పుడు ఆ వర్గ జనాభా కూడా భారీగానే పెరిగింది. ఉభయగోదావరి జిల్లాల నుంచే కాకుండా ఉత్తరాంధ్రకు చెందిన రెడ్డి సామాజిక వర్గం విశాఖలో వేళ్ళూనుకుంది. బలమైన సామాజిక వర్గంగా గుర్తింపు పొందిన వీరంతా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్దఎత్తున ఇక్కడికి తరలివచ్చి పలు వ్యాపార, వాణిజ్య వ్యవహారాల్లో దూసుకుపోతున్నారు. వీరి పంచనే ఉంటూ వీరు చేసే లావాదేవీల్లో సంపూర్ణ సహకారాలు అందిస్తూ నాలుగు రాళ్ల వెనకేసుకున్న ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు కూడా వీరి వెంటే వ్యాపార లావాదేవీల్లో ఆరితేరారు. ఈ విషయాన్ని గతంలోనే గుర్తించిన పలు రాజకీయ పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపీటే వేశాయి. టీడీపీలో మొదటి నుంచీ రెడ్డి సామాజిక వర్గంపై అణచివేత ధోరణి కనిపిస్తోంది. ఆ పార్టీ పుట్టినప్పటి నుంచీ అంటిపెట్టుకున్న వారికీ అదే ధోరణిలో వ్యవహరించడంపై ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ విశాఖలో ఇప్పటివరకూ రెడ్డి సామాజిక వర్గానికి ఒక్క సీటును కూడా కేటాయించలేదంటే ఆ సామాజిక వర్గాన్ని ఎంత దూరం పెడుతుందో వేరేగా చెప్పనక్కర్లేదు. విశాఖలోనే కాకపోయినా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కడా ఆ సామాజిక వర్గానికి రిక్త హస్తమే చూపుతోంది. మొదటి నుంచీ ఇదే విధానాన్ని అమలు చేస్తున్న ఆ పార్టీ పట్ల రెడ్డి సామాజిక వర్గం ఇప్పుడు లోతుగానే ఆలోచిస్తోంది. ఇన్నేళ్లు విశాఖలో ఆ పార్టీకి వెన్నుదన్నుగా వున్న తమ సామాజిక వర్గానికి ఈ సారైనా గుర్తింపు దొరక్క పోతుందా అనే కోణంలో ఎదురు చూస్తోంది. అప్పట్లో కొవ్వూరి గంగిరెడ్డిని పూర్తిగా వినియోగించుకుని లబ్ది పొందిన ఆ పార్టీ ఏదో పదవి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆయనకు వుడా ఛైర్మన్‌గా కొద్ది కాలం నియమించింది. అది తప్పితే రెడ్డి సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన దాఖలాలు లేవని ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. అదే కాంగ్రెస్ పార్టీ విశాఖలో ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిన వెంటనే టి.సూర్రెడ్డి, తిప్పల గురుమూర్తిరెడ్డిలను ఎమ్మెల్యేలుగా గెలిపించారు. టి.సుబ్బరామిరెడ్డిని ఎంపీగా ఢిల్లీకి పంపిం చారు. అక్కడినుంచీ ఆయన వెనుదిరిగి చూసుకోకుండా రాజ్యసభలో ఉంటూ విశాఖ అభివృద్ధికి పాటుపడుతున్నారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిని కూడా ఎంపీగా గెలిపించారు. ఇక బీజేపీలో అయితే ఎన్ఎస్ఎన్ రెడ్డిని మేయర్‌గా విజేత అయ్యేందుకు విశాఖవాసులంతా ఓట్లు కుమ్మరించారు. కానీ టీడీపీ మాత్రం ఆ సామాజిక వర్గంపై మొదటి నుంచీ అణచివేత ధోరణితోనే వ్యవహ స్తోన్నట్లుగా ఉత్తరాంధ్ర సామాజిక వర్గం భావిస్తోంది. వచ్చే ఎన్నికల్లో అయినా టీడీపీ రెడ్డి సామాజిక వర్గానికి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించకపోతే భారీమూల్యం చెల్లించుకోక తప్పేలా లేదు.ఆధారపడ్డ వారు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారైనా వీరితోనే కలసిపోయి వ్యాపార, వాణిజ్య కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. అందుకే గతంలో వీరు పోటీ చేసిన స్థానాల్లో సులువుగానే విజయం సాధిస్తున్నారు. రాయలసీమ రెడ్డి వర్గానికి ఏ మాత్రం తీసిపోని రీతిలో విశాఖకు చెందిన ఆ సామాజిక వర్గం భారీగానే ఎత్తుకు పైఎత్తులు వేస్తూ రాజకీయంగా పైచేయి సాధించడానికి సిద్ధంగా ఉంది. కానీ సీట్ల కేటాయింపే ఇప్పుడు వారిని ఆందోళనకు గురిచేస్తోంది.

తెలుగు రాష్ట్రాల్లో గంజాయి మాఫియా హాల్‌చల్

- పలు జిల్లాలలో వేల ఎకరాల్లో సాగుకు ముందే పెట్టుబడులు పెడుతున్న స్మగ్లర్లు
- గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలకు విస్తరిస్తున్న గంజాయి సాగు
- పట్టుబడుతున్న నేరగాళ్లపై నాంకేవాస్తేగా కేసులు..కానరాని కఠిన శిక్షలు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాలలో గంజాయి మాఫియా హాల్‌చల్ ప్రభుత్వ విభాగాలను సవాల్ చేసే స్థాయికి చేరింది. నిన్నమొన్నటి వరకు మాదకద్రవ్యాల స్మగ్లర్ల కార్యకలాపాలు పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేయగా ఇప్పుడు గంజాయి విక్రయించే నేరగాళ్ల రెచ్చిపోతుండడం కొత్త సమస్యలను సృష్టిస్తోంది. తెలంగాణతో పాటు ఎపిలో నిత్యం ఏదో ఒకచోట కిలోల చొప్పున గంజాయి పట్టుబడుతుండగా ఇదే సమయంలో వీటిని స్మగ్లింగ్ చేస్తున్న వారు దొరికిపోతున్నారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఆఖరుకు విమానాశ్రయాలను కూడా స్మగ్లర్లు గంజాయి స్మగ్లింగ్‌కు అడ్డాగా వాడుతుండడం గమనార్హం.

తెలుగు రాష్ట్రాలలోని పలు జిల్లాలలో వేల ఎకరాల్లో గంజాయి సాగవు తున్నా సర్కారీ విభాగాలు దీనిపై ఉక్కుపాదం మోపడంలో పూర్తిగా సఫలీకృతం కాక పోవడం గంజాయి మాఫియాకు కలిసి వచ్చే అంశంగా చెప్పాలి. దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలను జాడ్యంలా పీడిస్తున్న గంజాయి మాఫియా వేలాది మంది జీవితాలను బలిగొంటున్నా ఈ విషయంలో ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోక పోవడం చెప్పుకోదగ్గం అంశం. స్మగ్లర్ల పెట్టుబడితో ఎలాంటి చీడల బెడద లేకుండా దండిగా లాభాలు తెచ్చి పెడుతున్న గంజాయి సాగు ఇప్పుడు రెండు రాష్ట్రాలలోని పలు జిల్లాలలో వేలాది మంది రైతులకు కాసులు కురిపిస్తున్నాయి. గంజాయి సాగును పూర్తిగా నివారించే అంశంలో సర్కారీ విభా గాలకు చిత్తశుద్ధి లేకపోవడం, అడపాదడపా జరుగుతున్న దాడు లతో తూతూ మంత్రం కేసులు మినహా కఠిన చర్యలు లేక పోవడంతో స్మగ్లర్లు ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతోంది. కేంద్ర నార్కోటిక్ బ్యూరో గణాంకాల ప్రకారం దేశంలోని 15 రాష్ట్రాల్లో గంజాయి సాగు ఏయేటికాయేడు పెరుగుతూనే వుంది. ఈశాన్యా రాష్ట్రాల్లో గంజాయి సాగు ఎక్కువగా వుండగా దక్షిణాది రాష్ట్రాల వరకు వచ్చే సరికి తమిళనాడుతో పాటు తెలుగు రాష్ట్రాల వాటా ఎక్కువగా వుందని ఆ గణాంకాలు తేటతెల్లం చేశాయి. తెలుగు రాష్ట్రాల్లో గంజాయిసాగు ఈ నాటికి కాకున్నా ఇటీవల కాలంలో ఇది మరింత పెరగడం, యువత దీనికి ఆకర్షితుల వుతుండడం ఆందోళన కలిగించే అంశంగా చెప్పాలి. ముంబాయి అండర్ వరల్డ్ మాఫియాకు చెందిన డాన్‌లతో పాటు అదే ప్రాంతా నికి చెందిన డ్రగ్స్ మాఫియా నేరగాళ్లు తెలుగు రాష్ట్రాల్లో గంజాయి సాగును ఎక్కువగా ప్రోత్సహిస్తున్న విషయం చాలా కాలం క్రితమే వెలుగు చూసింది. గంజాయి సాగుకు అనువైన అనేక మారుమూల ప్రాంతాలు, అ టవీ ప్రాంతాలు, దట్టమైన అడవులు వున్న ఏజెన్సీ ప్రాంతాలు, పోలీసులు, అబ్కారీ, రెవెన్యూ శాఖల అధికారులు సులభంగా వెళ్లలేని గ్రామాలు తెలుగు రాష్ట్రాల్లో వందల సంఖ్యలో వుండడం స్మగ్లర్లకు బాగా కలిసి వస్తుంది. ఈ ఒక్క కారణంతోనే స్మగ్లర్లు ఆయా ప్రాంతాలలోని రైతులను మచ్చిక చేసుకుని డబ్బులు ఆశ చూపుతూ వేలాది ఎకరాల్లో గంజాయిని సాగు చేయిస్తున్నారని నార్కోటిక్ బ్యూరో తేల్చింది. తెలంగాణ వరకు వస్తే పూర్వపు వంగల్, మెదక్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలు, ఎపి వరకు వస్తే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో గంజాయి సాగు ఎక్కువగా వుంద ని అబ్కారీ శాఖల వార్షిక నివేదికల్లో చాలా కాలం క్రితమే తేలింది. తెలుగు రాష్ట్రాల్లో గంజాయి సాగుకు సంబంధించి అటు కేంద్రం, ఇటు



రాష్ట్రాల వద్ద ఇంత పక్కాగా లెక్కలు వున్నా దీని నివారణకు పగడ్బందీ వ్యూహం లేక పోవడం పెద్ద మైనస్ పాయింట్ కాగా సరిగ్గా ఈ అంశమే స్మగ్లర్ల పాలిట వరంగా మారిందని నిపుణులు అంటున్నారు. గంజాయి సాగు అనేది అప్పటికప్పుడు తీసుకునే నిర్ణయం కాదనే విషయం సర్కారీ విభాగాలకు తెలియంది కాదు. గంజాయి సాగు అంటే వరిపంట సాగులా వుండదనే విషయం కూడా అధికారులకు తెలిసిందే. గంజాయి పంట సాగు చేయాలంటే మొదట స్మగ్లర్లు రావాలి. వారికి స్థానిక గంజాయి స్మగ్లర్లు, ఇతర నేరగాళ్లు కలవాలి. ఆ తరువాత ఎన్ని ఎకరాల్లో సాగు చేయాలనే దానిపై ఒక నిర్ణయానికి వస్తారు. దాని తరువాత ఎక్కడ సాగు చేయాలనే దానిపై తుది నిర్ణయం తీసుకుని ఆయా ప్రాంతాలలోని రైతులను ఒప్పించి వారికి పెట్టుబడులతో పాటు నాణ్యమైన విత్తనాలు, ముందుగానే లాభాలను ఇచ్చేస్తారు. దీని తరువాత ఐదారు నెలలకు గంజాయి పంట ఏపుగా పెరిగి చేతికి వస్తుంది. ఈ లోపు స్మగ్లర్లు ఐదారుసార్లు వచ్చిపంట ఏ విధంగా సాగవుతుందో చూస్తారు. ఒకవేళ పంట ఏపుగా పెరగకుంటే ఎరువులు వాడతారు. ఇందుకు కావాల్సిన పెట్టుబడులు కూడా స్మగ్లర్లే సమకూరుస్తారు. ఇదంతా జరిగిన తరువాత గంజాయి పంటను కోయడం మరో ఎత్తుగా చెప్పాలి. గంజాయి పంట చూడడానికి జనుము పంటలాగా వుంటుంది. జనుము పంటను కూడా కోసిన తరువాత నెల నుంచి రెండు నెలల పాటు ఎండలో ఆరపెడతారు. గంజాయి పంటను కూడా ఇలాగే ఎండలో ఆరపెట్టాల్సి వుంటుంది. ఇలా ఆరపెట్టిన గంజాయి పంటను స్మగ్లర్లు పొలంలోనే గ్రేడింగ్ చేస్తారు. దీని ద్వారా దేనికి ఎంత ధర అనేది వారు నిర్ణయిస్తారు.

నాణ్యత ఆధారంగా ఒకటి నుంచి మూడు రకాలుగా ధరలు వుంటాయి. దీని తరువాత గంజాయిని గోనే సంచుల్లో లేదా మరేదైనా బ్యాగుల్లో వుంచి రవాణా చేస్తుంటారు. గంజాయి స్మగ్లింగ్‌లో రవాణా కీలకంగా వుంటుంది. పొలం నుంచి గంజాయిని మొదట సమీ పంలోని బస్ లేదా రైల్వే స్టేషన్లకు తరలించి అక్కడి నుంచి పలు వస్తువుల మధ్య వుంచి కావాల్సిన ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఈ క్రమంలోనే చాలాసార్లు బస్, రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక తనిఖీల సమయంలో అనేక సార్లు గంజాయి పట్టు బడిన ఉదంతా లున్నాయి. ఇలా స్మగ్లర్లు గంజాయిని పొలం నుంచి అనేక మార్గాల్లో దేశంలోని ఏ ప్రాంతానికైనా సురక్షితంగా రవాణా చేయగ లుగుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే స్మగ్లర్లు రెవెన్యూ, పోలీసు, అబ్కారీ విభాగాలకు దండిగా మామూళ్లు ఇస్తున్నారనే అభియోగాలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ మూడు విభాగాల అధికారులు గంజాయి ఇలా మూడు సర్కారీ విభాగాలు సహకరి స్తుండడం వల్లే స్మగ్లర్లు గంజాయిని ఏకంగా బస్సులు, రైళ్లు, లారీలు ఇతర వాహనాల్లో అతి సులభంగా రవాణా చేయగలుతున్నారనే ఆరోపణలున్నాయి. తెలుగు రాష్ట్రాల వరకు వస్తే వైజాగ్, శ్రీకాకుళం, నెల్లూరు, విజయవాడ, ఖమ్మం, హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్ రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు గంజాయి స్మగర్లకు సురక్షిత స్థావరాలుగా వున్నాయని చెప్పాలి. ఈ స్టేషన్లలో అనేకసార్లు కిలోల కొద్ది గంజాయి పట్టుబడగా ఇదే సమయంలో పదుల సంఖ్యలో నేరగాళ్లు దొరికిపోయారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు గంజాయి సరఫరా అవుతుందని నార్కోటిక్ గణాంకాలు చెబుతున్నాయి. అన్ని రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో నిఘాను పెంచి, గంజాయ స్మగర్లపై సమాచారం సేకరించకలిగితే గంజాయి మాఫియా కార్యకలాపాలను మరింతగా అరికట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాలేజీలను కమ్మేస్తున్న గంజాయి..మత్తులో జోగుతున్న యువ తనిందితులకు కానరాని కఠిన శిక్షలు..గంజాయి సాగుదారులపై కాగితాలకే పరిమితమైన పిడి అమలు ఇదిలావుండగా ఇటీవల కాలంలో అనేక కాలేజీలు గంజాయి మత్తులో జోగుతున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారు, వీటిని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో తెలుగు రాష్ట్రాలు విఫలమయ్యాయనే విమర్శలు ఎక్కువగా వున్నాయి.

కన్యాకుమారిలో 27న శ్రీవారి విగ్రహ ప్రతిష్ట



తిరుమల,జనవరి24పభాతవార్తప్రతినిధి: తమిళనాడులోని కన్యాకుమారిలో భక్తులకు ఇక టిటిడి శ్రీవారి ఆలయంసేవలు అందనున్నాయి. ఈనెల 27వతేదీ ఆదివారం నుంచి కన్యాకుమారి పరిసరాల ప్రాంతాల్లోని భక్తులకు టిటిడి శ్రీవారి ఆలయంలో అన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 27వతేదీ కన్యాకుమారిలోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ట, మహాసంప్రోక్షణ వైదిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతినిస్తారు. తమిళనాడులోని ప్రముఖపుణ్యక్షేత్రం కన్యాకుమారిలో 22.50 కోట్ల రూపాయలతో టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించింది. ఈ ఆలయంలో 27వతేదీ ఆదివారం ఉదయం 7.30గంటలనుంచి 9గంటల మధ్య కుంభలగ్నంలో మహాసంప్రోక్షణ ఘనంగా జరగనుంది. నిత్యకైంకర్యాలు,రాత్రి 7.30నుంచి 8.30గంటలవరకు సర్వదర్శనం, రాత్రి 8.45గంటలకు ఏకాంతసేవ .

కౌలురైతులే సాగుదారులు!

వెలగపూడి,సచివాలయం,జనవరి24,ప్రభాతవార్త : కౌలురైతులే సాగుదారులని వ్యవసాయశాఖకు పూర్తి సమాచారం ఉన్నటప్పటికి ప్రభుత్వ రాయితీలు,తాయిలాలు మాత్రం హక్కుదారులకే చెందడం జరుగుతోంది.దీంతో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సంకల్పం ఎన్నటికి నెరవేరని పరిస్థితి ఉంటుందనేది యదార్ధం. నష్టాలు కౌలుదారులకైతే ప్రతిఫలాలు హక్కు దారులకు అందించక తప్పని పరిస్థితిగా నిబంధనల ప్రకారం విధులు నిర్వమించ డమేన ని వ్యవసాయ శాఖ అధికారులు తలపట్టు కొంటున్నారు.రాష్ట్రంలో మూడువంతులు కౌలురైతులు సాగుచేస్తుంటే కనీసం 30శాతం కూడా హక్కుదారులు సాగుచేయి పరిస్థితి నెలకొంది.చిన్న,సన్నకారు రైతులు అప్పులు తెచ్చి,వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వ్యవసాయశాఖ ద్వారా ఏమిసహాయం చేయలేని పరిస్థితి ఉందంటున్నారు.అయితే రుణమాఫీలు,వ్యవసాయ రుణాలు,వ్యవసాయ రాయితీలు ,పట్టుమని 10శాతం కౌలురైతులకు అందించడంలేదని అధికారులు వాపోతున్నారు .రాష్ట్రవ్యాప్తంగా ఒకనెలలో 95 మంది కౌలురైతులు ఆత్మహత్యచేసుకొన్నట్లు వ్యవ సాయశాఖ నివేదికలు వివరిస్తున్నారు. దేశంలో అత్యంతం ఎక్కువసాగు చేసేరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కవాడం గమనార్హం కాని కౌలురైతులు 70శాతం సాగుపైనే జీవనం సాగిస్తుంటారు.దేశవ్యాప్తంగా 5,500మందికి పైగా ఆత్మహత్యలు జరగగా ఆంధ్రప్రదేశ్‌లో సరాసరి 1200మంది ఏడాదికి ఆత్మహత్యలు చేసు కొంటున్నాట్టు సమాచారం ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో తాత్కాలికంగా ప్రకటించే రుణ మాఫీలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అర్హులకు అందించా ల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. పంటలబీమా పథకం సక్రమంగా అమలు చేయలే కపోవడానికి కూడా కారణాలు ఎక్కువగానే ఉంటు న్నాయంటున్నారు.కౌలు రైతులకు కౌలు కాగితాలు, హక్కుదారులు ఇవ్వమని తేగేసి చెబుతున్నారు.ఐనప్పటికి ఆ పొలంపైనే ఆధార పడే కౌలురైతు అంగీకరించక తప్పదిన దీంతో ఏప్రభుత్వ పథకం కూడా అర్హులకు అందని వైనం ఉందంటున్నారు.ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే రైతురక్ష పథకం కూడా ఇదే విధంగా అమలు జరుగుతుందని సాగు చేసే వారికి ఏమి ప్రయోజనం ఉండదని భూ యజమానుల కే దక్కుతుం దంటున్నారు. దీంతో కేవలం 70శాతం సాగుచేసే రైతులకు ఈ పథకంతో ఏమి న్యాయం చేయలేమని అధికారులువాపో తున్నారు.మొత్తంగా వ్యవసా యశాఖద్వారా కౌలురైతులకు న్యాయం జరగా లంటే ప్రభుత్వం ముందుగా కౌలు రైతుల కు,హక్కుదారులకు వ్యవసాయశాఖ ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదిశగా ప్రభుత్వం ఆలోచించాలని అప్పుడే హరితాం ధ్రప్రదేశ్ లక్ష్యం నెరవేరుతుందని వివరిస్తున్నారు.

సీమకే తలమానికం గుంతకల్లు రైల్వే డివిజన్

- డివిజన్‌లోనే అతిపెద్ద మువ్వన్నెల జెండా ఆవిష్కరణ
- ప్రాజెక్టులను ప్రారంభించిన రైల్వే సహాయమంత్రి రాజన్ గొహైన్
- డివిజన్‌కు లక్ష రూపాయల అవార్డు ప్రకటన



గుంతకల్లు రైల్వేస్టేషన్ భవనం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రైల్వే సహాయమంత్రి రాజన్ గొహైన్, ఏజిఎం జాన్ థామస్ తదితరులు

గుంతకల్లు రైల్వే, జనవరి 24, ప్రభాతవార్త: రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్ రాబోయే రోజుల్లో ఉజ్వల భవిష్యత్ ఉందని రైల్వే శాఖ సహాయ మంత్రి రాజన్ గొహైన్ అన్నారు. గుంతకల్లులో కొత్తగా రూ.20 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన రైల్వే స్టేషన్ భవనాన్ని గురువారం ఆడంబరంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రారంభించారు. ముందుగా డివిజన్‌లోనే అతిపెద్దగా 100 అడుగుల ఎత్తులో నిర్మించిన భారీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన గొప్ప బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రైల్వే సౌకర్యాలు, మౌళిక సదుపాయాల కల్పనలో నవోదయం ఆవిష్కృతమైందన్నారు. నల్లపాడు- పెండేకల్లు- గుత్తి-గుంతకల్లుల మధ్య 426 కిలోమీటర్ల రైలు మార్గాన్ని రూ.432 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన విద్యుద్దీకరణ ప్రాజెక్టును, గుంతకల్లు, అనంతపురం, కర్నూలు, కడప రైల్వేస్టేషన్లలో ఉచిత హైస్పీడ్ వైఫై సౌకర్యాలను, కడపలో లిఫ్ట్ సౌకర్యాన్ని ఆయన రిమోట్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే విద్యాలయాలు, సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల (చర్చిస్కూల్), చందమామ విద్యాలయాల విద్యార్థులు, ఎన్‌సిసి, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలు సమర్పించిన గౌరవ వందనాన్ని మంత్రి గొహైన్ స్వీకరించారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌కు రూ. లక్ష అవార్డును మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం జాన్ థామస్, రైల్వే ముఖ్యపరిపాలనాధికారి విజయ్ అగర్వాల్, సిపిఆర్ఓ రాకేష్, సీనియర్ పిఆర్ఓ షకీల్ అహ్మద్, గుంతకల్లు డిఆర్ఎం విపి సింగ్, ఏడిఆర్ఎం సైమన్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోడెల అపర్ణ, తహసీల్దార్ హరిప్రసాద్, కమిషనర్ రమణారెడ్డి, సిఎంఎస్ డా. ఎండి నాయక్, సీనియర్ డిసిఎం ప్రశాంత్‌కుమార్, సీనియర్ డిఎఫ్ఎం పసుపులేటి చంద్రశేఖర్‌బాబు, డిపిఓ కోఆర్డినేషన్ సీతాశ్రీనివాస్, విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, మధుసూదన్‌రావు, సిస్టర్ లిల్లీగ్రేస్, బిజెపి నాయకులు లక్ష్మీదేవి, సిపిఐ నాయకులు గౌస్, గోవిందు, వివిధ పార్టీల నాయకులు, రైల్వే కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో రైల్వే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేజోన్ అంశం కమిటీ నివేదికపై ఆధారపడి వుంది

విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వేజోన్ ఏర్పాటు అంశం తమ చేతిలో లేదని, ఇందుకు సంబంధించి ప్రభుత్వం వేసిన కమిటీ నివేదికపై ఆధారపడి వుందని రైల్వే శాఖ సహాయ మంత్రి రాజన్ గొహైన్ సంచలన ప్రకటన చేశారు. గుంతకల్లులో గురువారం జరిగిన వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేసిన కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ అనంతపురం, గుంతకల్లుల నుండి రాష్ట్ర రాజధాని విజయవాడ (అమరావతి)కు తగినన్ని రైళ్లు లేవని, ప్రయాణీకుల దృష్ట్యా కొత్త రైళ్లను వేయాలన్న విలేఖరుల ప్రశ్నకు ఈమార్గంలో కొత్త రైళ్లు అవసరం లేదని, ఇప్పటికే అనేక రైళ్లు వున్నాయని ఖరాకండిగా చెప్పేశారు. కదిరిదేవరపల్లి -అనంతపురం-తిరుపతిల మధ్య నడిచే ప్యాసింజర్ రైళ్లకు తీవ్ర డిమాండ్ వున్న దృష్ట్యా అదనంగా స్లీపర్ బోగీల గురించి మాట్లాడుతూ అదనపు స్లీపర్ బోగీలను కల్పించడాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏజిఎం జాన్ థామస్, డిఆర్ఎం విపి సింగ్, జోనల్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

12న ఒకరోజు బ్రహ్మోత్సవం

తిరుమలలో ఏడు వాహనాలు ఊరేగింపు



తిరుమల, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి: సూర్యజయంతిని పురస్కరించుకుని కలియుగ వైకుంఠం ఏడుకొండల్లో దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఒకేరోజు ఏడు వాహనాలపై భక్తులకు అభయ మివ్వనున్నారు. ఫిబ్రవరి 12 మంగళవారం సూర్య జయంతి సందర్భంగా రథసప్తమి వేడుకలు తిరుమలలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం తిరుమల కొండను టిటిడి సర్వాంగసుందరంగా ముస్తాబు చేస్తోంది. తిరుమలేశుడు ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులను కటాక్షించడాన్ని ఒకరోజు బ్రహ్మోత్సవం,ప్రత్యేక బ్రహ్మోత్సవంగా పిలుస్తారు. 12వతేదీ తెల్లవారు జామున 5.30గంటల నుంచి రాత్రి 7గంటలవరకు వివిధ వాహ నాలపై శ్రీవేంకటేశ్వరుడు ఒకేరోజు ఆలయమాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. ఈ సందర్భంగా రథసప్తమిన అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. ఇప్పటికే ఆలయమాఢవీధుల్లో,గ్యాలరీల్లో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భక్తులకు తెల్లవారుజామున 4గంటల నుంచి రాత్రి 9గంటలవరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించేం దుకు శ్రీవారిసేవకులు, ఉద్యోగులు సిబ్బంది సేవలందించనున్నారు. తిరుమలలో 20కిపైగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు జరగనుంది. రథసప్తమిన జరిగే వాహనసేవల వివరాలు టిటిడి తెలిపింది. 12వతేదీ ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలుకానున్న శ్రీవారి వాహనసేవలు ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం, 11గంటలకు గరుడవాహనం, మధ్యాహ్నం 1గంటకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటలకు చక్రస్నానం , సాయంత్రం 4గంటలకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటలకు సర్వభూపాలవాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు నిర్వహిస్తారు. ఇందుకోసం వాహనాలను సిద్ధంచేస్తున్నారు.

కొండపై ఓ మోస్తరుగా భక్తులు

తిరుమలలో భక్తులు గురువారం సాయంత్రానికి తగ్గుముఖం పట్టారు. తిరుమలలో సర్వదర్శనంలో 6గంటల్లో భక్తులు స్వామివారిని దర్శించు కుంటారు. గురువారం సాయంత్రానికి వైకుంఠం-2లో 8కంపార్టుమెంట్లలో వుండి 8గంటలు సమయం పడుతోంది. సాయంత్రంవరకు 45వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

రవి ఆశయాలతో ముందడుగు వేస్తాం

14వ వర్ధంతిలో మంత్రి పరిటాల సునీత



దివంగత పరిటాల రవి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పరిటాల సునీత, శ్రీరాం, విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి

రాప్తాడు, జనవరి 24, ప్రభాతవార్త: జిల్లాతోపాటు ఏపీ, తెలంగాణాల్లో దివంగత పరిటాల రవి బతికనన్నాళ్లు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పరితపించారని అయన తమ నుంచి దూరమై 14 ఏళ్లు కావస్తున్నా ప్రజల్లో తరగని అభిమానం.. వారి మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలో దివంగత పరిటాల రవి 14వ వర్ధంతిని గురువారం మంత్రి పరిటాల సునీత, తనయుడు శ్రీరాం, కోడలు జ్ఞాన, చిన్న కుమారుడు సిద్ధార్థ, కుమార్తె స్నేహలత, అల్లుడు శ్రీహర్షలతో కలిసి పరిటాల రవి ఘాట్ వద్ద పూలమాలలు వేసి సాంప్రదాయ బద్ధంగా నివాళులర్పించారు. మంత్రి సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పరిటాల రవి వర్ధంతి అభిమానుల మధ్య జరుపుకున్నారని.. దీంతోపాటు అన్నదాన, సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఈ ప్రాంతంలో ఎటువంటి కక్షలు, కార్పణ్యాలు లేకుండా కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండడంతోపాటు రైతులు పంటలు పండించుకోవాలని కోరుకునే వారన్నారు పేరూరు ప్రాజెక్టు రవి కల అని.. అది త్వరలో సాకారం అవుతోందంటే సీఎం చంద్రబాబు రూ..803 కోట్లు నిధులు కేటాయించి బీడు భూములు సస్యశ్యామలంగా మారేందుకు శ్రీకారం చుట్టారన్నారు. మరో అర్నెల్లలో ప్రాజెక్టు పనులు పూర్తిచేసి నీరందిస్తామన్నారు. ఎన్‌టీఆర్‌ను ఎలా గుర్తు పెట్టుకున్నారో అ స్థాయిలో పరిటాల రవిని అభిమానులు గుర్తు పెట్టుకున్నారంటే వారికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పరిటాల శ్రీరాం రాజకీయ అగమనం సీఎం చంద్రబాబు చేతుల్లో ఉందన్నారు. పరిటాల రవి మా మధ్య లేకపోయినా అయన జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అయన అశయాలను నెరవేరుస్తున్నామన్నారు. ఈ నాలుగేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో పార్టీల కతీతంగా అనేక సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యామినీబాల, హనుమంతరాయచౌదరి, కందికంట ప్రసాద్, గ్రంథాలయ ఛైర్మన్ గౌస్‌మొహిద్దీన్, అనంతపురం మేయర్ మదమంచి స్వరూప, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాది హాజరుకాగా వారికి భోజన సదుపాయం కల్పించారు.

తిరుమలలో నటుడు అఖిల్



తిరుమల శ్రీవారి ఆలయం ముందు సినీనటుడు అఖిల్ అక్కినేని

సమాజంలో నేడు మంచికథతో నిర్మితమైన చిత్రం ప్రేక్షకులు ఆదరిస్తారని, అలాంటి చిత్రమే "మిస్టర్ మజ్ను"అని సినీనటుడు అక్కినేని అఖిల్ అన్నారు. తను నటించిన "మిస్టర్ మజ్ను"చిత్రం శుక్రవారం విడుదల కానున్న సందర్భంగా గురువారం ఉదయం చిత్రం యూనిట్ సభ్యులు సినీనటి నిధి అగర్వాల్ ఇతర సభ్యులు విఐపి బ్రేక్‌సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.
వెంకన్న కరుణాకటాక్షాలతో చిత్రం విడు దలకు ముందు దర్శించుకున్నామని, విజయవంతం కావాలని ఆకాం క్షించా రు. స్వామివారిని దర్శించుకోవడంతో ఎంతో ఆనందంగా వుందన్నారు. టిటి డి అధికారులు దర్శనం బాగా చేయించారని అఖిల్ ఆనందం వ్యక్తం చేశారు.

మైక్రోశాట్ విజయానికి పూజలు



శివయ్య సన్నిధిలో ఇస్రో చైర్మన్ పూజలు



షార్‌లో విద్యార్థులకు అభివాదం చేస్తున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ కె శివన్

శ్రీకాళహస్తి /శ్రీహరికోట (తడ), జనవరి 24, ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకంగా రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేసిన మైక్రోశాట్-ఆర్‌ను గురువారం రాత్రి అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్న సందర్భంగా విజయవంతం కావాలని ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని ప్రార్థించినట్లు చైర్మన్ శివన్ అన్నారు. గురువారం ఉదయం ఆయన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. శ్రీకాళహస్తికి కేవలం 35 కిలో మీటర్ల దూరంలోని శ్రీహరికోట రాకెట్ కేంద్రం సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ ప్రయోగాల నిలయంగా మారింది. ప్రపంచ చరిత్రలో ఈ సెంటర్‌కు ఎంతో పేరు వచ్చిందని వివరించారు. తాము చేపట్టే ప్రయోగాలకు తమ శాస్త్రవేత్తల కృషితో పాటు భగవంతుని ఆశీర్వచనం కూడా కావాలని ప్రయోగానికి ముందు తరువాత వచ్చి శివయ్యను పూజించటం ఆనవాయితి అన్నారు.

మైక్రోశాట్ గురువారం రాత్రి11.38 గంటలకు ప్రారంభమౌతుందన్నారు. కౌంట్ డైన్ సందర్భంగా తాము పూజలు నిర్వహించటం ఆనవాయితి అన్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రయోగాల చరిత్రలో మరో మెట్టు తమను ఎదిగించాలని శివయ్యను కోరుకున్నట్లు డాక్టర్ శివన్ తెలిపారు. తమ కృషికి ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని ఆశీర్వచనం కోసం పూజలు నిర్వహించి విజయం సాధిస్తున్నట్లు శివన్ వివరించారు. స్వామి అమ్మవార్ల పూజల అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లను ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం, పిఆర్ఓ బాబులు పర్యవేక్షించారు.

మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్న ప్రతి విద్యార్థి భవిష్యత్తులో వ్యోమగామే

మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్న ప్రతి విద్యార్థి భవిష్యత్తులో వ్యోమగామి అవుతారని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కె శివన్ పేర్కొన్నారు. గురువారం శ్రీహరికోటలోని బ్రహ్మ ప్రకాష్ హాల్లో సుమారు 300 మంది విద్యార్థినీ విద్యార్థులతో శివన్ సమావేశమయ్యారు. శ్రీహరికోటతో పాటు సమీపంలోని సూళ్లూరుపేట పరిసరాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి ఈ విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అత్యంత సరళరీతిలో ఆయన సమాధానమిచ్చారు. భారత వ్యోమగాములు శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి వెళ్లి పరిశోధన చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో జరిగే గగన్‌యాన్‌పైనే ఎక్కువగా దృష్టి పెట్టి శివన్ ద్వారా పలు సందేహాలు తీర్చుకున్నారు. ప్రతి విద్యార్థి చేతిలోను ఉపగ్రహాలు ఉంటే ఎప్పటికప్పుడు ప్రయోగించే అవకాశం ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా శివన్ చెప్పారు. అంతరిక్షంలోకి శ్రీహరికోట నుంచి వ్యోమగాములు ప్రయాణించే రోజు దగ్గరలోనే ఉందని, పునర్వినియోగ రాకెట్లకు కూడా శ్రీహరికోట ఎంతో అనుకూలంగా ఉందన్నారు. షార్ డైరెక్టర్ ఎస్ పాండ్యన్, కంట్రోలర్ జెవి రాజారెడ్డి ఈ సమావేశంలో ముఖ్యులుగా పాల్గొన్నారు. శ్రీహరికోట అంతరిక్ష పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు మరో 30 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

పంటల బీమా పరిహారం చెల్లింపు: మంత్రి సోమిరెడ్డి

వెలగపూడి, సచివాలయం, జనవరి 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో గత సంవత్సరం రబీపంట కాలంలో సంభవించిన వర్షాభావ పరిస్థితుల వలన పంటు కోల్పోయిన రైతులకు పంటల బీమా పథకం కింద రాష్ట్ర వాటా ప్రీమియం సబ్సిడీ మరియు 2018-19ఖరీఫ్ పంట కాలానికి వ్యవ సాయ బీమా కంపెనీకి (అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్) రాష్ట్రప్రభుత్వం రూ.283.63 కోట్లు చెల్లించింది. ఫలితంగా గత రబీపంట కాలంలో పంటలు దెబ్బతిన్న రైతులకు పంటబీమా పథకం క్రింద ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి 70వేల మంది రైతుల ఖాతాలకు రూ.129 కోట్లు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దీనిలో సింహభాగం సుమారు రూ.100 కోట్లు కడప జిల్లాలో శనగపంట దెబ్బతిన్న రైతులకు చెల్లించడం జరుగు తుందని అంతేకాకుండా ఖరీఫ్ 2018లో సంభవించిన కరువు వలన కడప జిల్లాలో పత్తిపంటకు ప్రీమియం చెల్లించి పంట వేయలేకపోయిన రైతులకు 25శాతం పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. దీనివలన సుమారు కడప జిల్లాలో 48వేల మంది రైతులకు రూ. 136 కోట్లు ఆ జిల్లాలో పొందడానికి అవకాశం కలిగిం దన్నారు. ఈ విధంగా మొత్తం 1.18 లక్షల మందికి రూ.265కోట్లు చెల్లించడం జరుగుతుం దన్నారు. 2018 సంవత్సర ఖరీఫ్ తాలుకు ఇంకనూ రూ.205కోట్లు బీమా కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం తరపు నుంచి రాష్ట్ర వాటా ప్రీమియం సబ్సిడీ చెల్లించవలసి ఉంది.దీని వల్ల ఖరీఫ్ 2018లో సంభవించిన కరువు వల్ల పంట దెబ్బతిన్న రైతులకు సుమారు రూ.1500కోట్లు రావడానికి అవకాశం ఉందన్నారు.రాష్ట్రప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం సబ్సిడీ మొత్తాన్ని మార్చిలోపల చెల్లించాల్సి ఉంది త్వర లోనే దీన్ని చెల్లంచడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

టిడిపితో పొత్తు తెగిపోయింది: చింతా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్

- జగన్, పవన్‌లు మా పార్టీ బిడ్డలే
- వారి వెన్నంటే ఉంటాం, నడుస్తాం..

పొత్తు పెట్టుకుంటాం

తిరుపతి (ఎస్వీవర్శిటీ), జనవరి 24, ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీతో పొత్తు తెగిపోయింది. దీనిలో భాగంగా గత వారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. జగన్, పవన్‌లు మా పార్టీ బిడ్డలే. వారి వెన్నంటే ఉంటాం. ప్రియాంకకు పార్టీ పగ్గాలు...కాంగ్రెస్ విజయానికి రహస్యాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి మాజీ ఎంపీ డాక్టర్ ఎంపీ చింతామోహన్ స్పష్టం చేశారు. ఈ మేరకు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో భద్ధ శత్రువైన తెలుగుదేశం పార్టీతో అధిష్టానం పొత్తు పెట్టుకోవడంతో ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నారు. పొత్తు లేకుంటే కనీసం 50 అసెంబ్లీ స్థానాలైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో గెలుచుకుని ఉండేదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏపీలో పూర్తి స్థాయిలో తెలుగుదేశం పార్టీతో కాంగ్రెస్ పొత్తు తెంచివేసుకుందన్నారు. అయితే ఏపీలో 2019 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలకు, 25 పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ ఎవరుతోనూ పొత్తు పెట్టుకోకుండా అభ్యర్థులను నిలబెట్టుతుందన్నారు. అయితే ఏపీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మా కాంగ్రెస్ పార్టీ వ్యక్తియేనని, మా పార్టీ నేత కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా మా బిడ్డతో సమానమని, అతని వెంటనే నడిచేందుకు మేమందరం ఉన్నామని, ఆయన మా వెంట నడిచేందుకు ఏమి అభ్యంతర లేదన్నారు. జగన్ సీఎం అయితే మరీ మంచిదే అన్నారు. అలాగే చిరంజీవి మాపార్టీ వ్యక్తేనని, అతని తమ్ముడు పవన్ కల్యాణ్ తో కలిసి నడిచేందుకు, అతను మాపార్టీతో కలిసి వచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే అధిష్టానంతో నేను మాట్లాడి ఒప్పించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, బీజేపీ నేతలు పునాదుల ప్రారంభోత్సవాలకే పరిమితం కావడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సావిత్రి యాదవ్, శోభా, శాంతి యాదవ్, ప్రభాకర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంకకు పగ్గాలు.. కాంగ్రెస్‌కు విజయ సంకేతాలు

జవహర్‌లాల్ నెహ్రూ కుటుంబానికి చెందిన ప్రియాంక గాంధీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా పగ్గాలు చేపట్టడం...కాంగ్రెస్ పార్టీ విజయానికి సంకేతమని తిరుపతి మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ తెలిపారు. ఇందిరాగాంధీ బ్రతికున్న 72 గంటలకు ముందు ఇందిరాగాంధీ ఓ పెద్ద జ్యోతిష్యుడిని కలిసి ఇందిరాగాంధీ జాతక చక్రాన్ని చూపిస్తే దూరం వేయడం జరిగిందనీ, అటు పిమ్మట 12 ఏళ్ళ తన మనమరాలు ప్రియాంక గాంధీ జాతక చక్రాన్ని చూపించడం జరిగిందన్నారు. అప్పుడు ఆ జ్యోతిష్యుడు ప్రియాంకగాంధీ జాతక చక్రాన్ని చూచి భవిష్యత్‌లో ప్రియాంక గాంధీ ఓ పెద్ద జాతీయ నేతగా ఎదుగుతుందని జ్యోష్యం చెప్పడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడంతో ఈ మలుపు తిరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోందని ఆయన చెప్పారు.

టిటిడి ఇఒ ఆదాయం, వ్యయాలపై సమాధానం చెప్పాలి

టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తిరుమల శ్రీవారికి వస్తున్న ఆదాయం...వ్యయాల ఖర్చు వివరాలను ప్రజలకు తెలియజేయాలని చింతామోహన్ డిమాండ్ చేశారు. టీటీడీలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని జీడిపప్పు, నెయ్యి, చక్కెర, ద్రాక్ష, యాలకులు ఎవరి నుంచి కొంటున్నారూ...వారికి ఎంత మొత్తంలో చెక్కులు ఇస్తున్నారు..రోజువారి శ్రీవారికి వచ్చే ఆదాయం ఎంత... ఖర్చు ఎంత దానికి సంబంధించిన లెక్కలు చెప్పాలన్నారు. అలాగే రోజువారి వీవీఐపీ, వీఐపీల ఎల్1 దర్శనాలకు సంబంధించి వెబ్‌సైట్‌లో ఉంచాలని, లేకుంటే పత్రికల ద్వారా సమాధానం చెప్పాలన్నారు. చివరగా రోజువారి 24 గంటల్లో స్థానికులు ఒక గంట ఎల్1 దర్శన భాగ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బంగారు గాజులు, డైమండ్ ఉంగరాలు వేసుకున్న వ్యక్తులకే ఎల్1 దర్శనాలు టీటీడీ ఇవ్వడంలో అంతర్యమేమిటో ప్రతి ఒక్కరికి దీనిపై వారం రోజుల్లో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సమాధానం ఇవ్వకుంటే వేరే విధంగా ఉంటుందని స్పష్టం చేశారు. అవసరమైతే సీబీఐ, సీఐడీ విచారణకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

గృహాలపై జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలి

అసలు మున్సిపల్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం నుంచి ఎంత నిధులు వస్తున్నాయి... ఎంత ఖర్చు పెట్టుతున్నారన్న విషయాలపై మున్సిపల్ కమిషనర్ విజయరామరాజు సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గత కాంగ్రెస్ హయాంలో 18708 ఇండ్లు పేదలకు ఇవ్వడం జరిగిందని, వీటిని పేర్లు మార్చి ఎన్టీఆర్ పేరుతో తిరిగి ఎవరికి ఇచ్చారో మున్సిపల్ కమిషనర్ విజయరామరాజు తెలియజేయాలన్నారు. ఆధార్ కార్డు లేకుండానే చాలా మందికి రూ. 2లక్షలు తీసుకుని ఇండ్లు ఇవ్వడం జరిగిందని, ఈ రూ. 2లక్షలు ఎవరు తీసుకుంటున్నారు, ఎవరి జోబుల్లోకి వెళుతుందో దీనిపై జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరో విధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పేదరికాన్ని నిర్మూలించాల్సిన మున్సిపల్ కమిషనర్, అధికారులు ప్లాస్టిక్‌పై యుద్ధం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈవీఎంల వలన పెద్ద మోసం జరుగుతోందని, బ్యాలెట్లు ఎంతైనా అవసరమని చింతామోహన్ తెలిపారు. దీనిలో భాగంగా ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్లు ముద్దు వాటికి కాంగ్రెస్ పార్టీ ముందు ఉం టుందన్నారు. ఒక కాంగ్రెస్ పార్టీ తప్ప మిగతా పార్టీలన్నీ ఈవీఎంలకు మద్దతు పలకడం దారుణమన్నారు.

యుద్ధ ప్రాతిపదికన మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పనులు

మార్చి నాటికి గజ్వేల్‌కు రైలు నడపాలి: మాజీ మంత్రి హరీష్‌రావు



అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: మనోహరబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు రైల్వేశాఖ ఇంజనీర్లను ఆదేశించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ దేవరకొండ కృష్ణభాస్కర్, జెసి పద్మాకర్, దక్షిణ మధ్య రైల్వే సీఈ సుబ్రహ్మణ్యం, సిద్దిపేట ఆర్డీఓ జయ చంద్రారెడ్డిలతో కలిసి జిల్లాలోని రైల్వేలైన్ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల లోపు హైదారాబాద్‌నుంచి మనోహరబాద్- గజ్వేల్‌వరకు రైలు నడుపాలని సూచించారు. మనోహరబాద్-కొత్తపల్లి వరకు 150 కిలో మీటర్ల రైలు మార్గానికి గజ్వేల్ నుంచి నుంచి దుద్దెడ వరకు భూ సేకరణ పూర్తి చేయడం జరిగిందన్నారు. రూ.11.60 కోట్ల వ్యయంతో నాలుగు ఫేజ్‌లు గా ఈ రైల్వే పనులు చేపట్టడం జరుగు తుంద న్నారు. సమన్వయంతో త్వరితగతిన పను లు పూర్తి చేయాలని రైల్వే శాఖ అధికారుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మరో వారం, పది రోజుల్లో రైల్వే ఫేజ్-2 భూ సేకరణ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశి ంచారు. రైల్వే లైన్, రైల్వే స్టేషన్ నిర్మాణ ఇతర పనుల పురోగతి అంశాలపై రైల్వే సీఈతో సుదీర్ఘంగా చర్చించారు.

భూ రికార్డుల ప్రక్షాళనను త్వరగా పూర్తి చేయాలి: మాజీ మంత్రి హరీష్‌రావు

భూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా సర్కారు ప్రభుత్వం అందించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలో జరిగిన తప్పులపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన సవరణలు చేయాలని రెవెన్యూ అధికారులను మాజీ మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో చేపడుతున్న భూ రికార్డుల ప్రక్షాళన నివేదికలపై ఆయన సమీక్షించారు. రెవెన్యూ రికార్డుల శుద్దీకరణ-నవీకరణలో భాగంగా పెండింగ్‌లో ఉన్న సవరణలు, డిజిటల్ సంతకాలపై తహాశీల్ధార్లను ప్రశ్నించారు. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో 4 వేల డిజిటల్ సంతకాలు పెండింగ్‌లో ఉన్నాయని జాప్యమెందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధార్ కార్డు సమర్పించని కారణంగా నాన్ ఆధార్ కార్డుతో 8,585 పాస్ పుస్తకాలు ఉన్నాయని అలాగే సిద్ధిపేట నియోజకవర్గంలో 5 వేల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇంకా ప్రింటింగ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 67 వేల పాస్ పుస్తకాల ఖాతాలు ఉండగా 15 వేల పాస్ పుస్తకాల ఖాతాలు డిజిటల్ సంతకాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలన్నారు.

భూ రెవెన్యూ రికార్డుల శుద్దీకరణ-నవీకరణ 20 రోజుల్లో పూర్తి చేయాలి

సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, చిన్నకోడూరు, నంగునూర్ మండలాల్లోని తహాశీల్దార్లు 20 రోజుల్లో రెవెన్యూ రికార్డుల శుద్దీకరణ పూర్తి చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. ఈ మేరకు చిన్నకోడూరు ఫిబ్రవరి 10, నంగునూర్ 11, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండలాలు 13వ తేదీలోపుపూర్తి చేయాలని ఆదేశించారు.

ఎన్నికల నిర్వహణలో ఇసి విఫలం

ఆధారాలు చూపినా స్పందించని కోర్టులు

పార్లమెంటు ఎన్నికలు బ్యాలెట్‌తోనే జరపాలి: పిసిసి చీఫ్ ఉత్తమ్

ఎన్నికల కమిషన్ వైఫల్యాలపై కాంగ్రెస్ నిరసన



గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న టి పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. చిత్రంలో ఎల్.రమణ, శశిధర్‌రెడ్డి, చాడ, విహెచ్ తదితరులు

కవాడిగూడ, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ విఫలమయ్యిందని టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. వివి ఫ్యాట్ స్లిప్స్ ఒక్కచోట కూడా పూర్తిగా లెక్కించలేద న్నారు. అభ్యర్థులకు అనుమానాలు ఉన్నాయని మధ్యప్రదేశ్‌లో మొత్తం వివి ఫ్యాట్ స్లిప్స్ లెక్కించారని గుర్తుచేశారు. ఇక్కడ వాటిని ఎందుకు లెక్కించలేదని ప్రశ్నించారు. ఇదంతా చూస్తే ఎన్నికల కమిషన్ తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల కమిషన్ వైఫల్యాలపై ఇందిరాపార్కు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా జరిపారు. తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ఆచార్య కోదండరాం, సిపిఐ నేతలు చాడవెంకట్‌రెడ్డి, అజీజ్‌పాషా, తెలంగాణ టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, మాజీ మంత్రి డి.కె.అరుణ, మర్రి శశిధర్‌రెడ్డి, ఎంపి నందిఎల్లయ్య, అంజన్‌కుమార్‌యాదవ్, పొన్నాల లక్ష్మయ్య, ఫిరోజ్‌ఖాన్, నిరంజన్ తదితర నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఇసి పూర్తిగా విఫలమయ్యిందని, దీంతో ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్‌తోనే ఎన్నికలు జరపాలన్నారు. ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై సుప్రీంకోర్టుకు వెళ్తే హైకోర్టుకు పొమ్మంటుందని, హైకోర్టుకు వెళ్తే ఎన్నికల కమిషన్ అంటుందన్నారు. ఆధారాలు చూపినా కోర్టులు స్పందించడంలేదన్నారు. స్వతంత్ర వ్యవస్థలపై అనుమానాలు రావడం బాధాకరమన్నారు. ఓటర్ల జాబితాపై ఎఫిడవిట్ ఇచ్చిన రజత్‌కుమార్ ఎన్నికల తర్వాత క్షమాపణ చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌గా ఉండే హక్కు ఆయనకు లేదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీలన్నీ కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలసి వచ్చే ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాలని కోరాలన్నారు.

ఓటు హక్కుకోసం ధర్నాలు చేయాల్సిన పరిస్థితి: కోదండరాం

ఓటు హక్కుకోసం ధర్నాలు చేయాల్సిన పరిస్థితి తెలంగాణలో ఉందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ఆచార్య కోదండరాం అన్నారు. ఓట్లు గల్లంతుపై మర్రి శశిధర్‌రెడ్డి కోర్టుకు వెళ్లారన్నారు. ఓట్లు గల్లంతయ్యాయని కేసువేస్తే అన్నింటిని సరిచేస్తామని ఇసి రజత్‌కుమార్ చెప్పినా అసెంబ్లీ ఎన్నికల్లో 22లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్నారు. దీంతో ఈసి క్షమాపణ చెప్పారన్నారు. ఇప్పటికైనా ఓటరు జాబితాను సవరించాలని కోరారు. ఎన్నికల్లో సైతం పోలింగ్‌కు, ఓట్ల కౌంటింగ్‌కు వ్యత్యాసం వచ్చిందన్నారు. మొత్తం 31 నియోజకవర్గాల్లో ఈ తేడా కనిపించిందన్నారు. అసలు వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ఎన్నికల సంఘం చెప్పలేకపోతుందన్నారు. ప్రభత్వ యంత్రాంగాన్ని టిఆర్‌ఎస్ ఎన్నికల్లో వాడుకుందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే వివి ప్యాట్‌లు తీసుకువచ్చారని, అటువంటప్పుడు అభ్యర్థులకు అనుమానాలు ఉన్నప్పుడు వివి ఫ్యాట్ స్లిప్స్ లెక్కించాల్సిందేనన్నారు. ఈసి రజత్‌కుమార్ వ్యవహార శైలి అందరికీ అనుమానాలు రేకెత్తిస్తుందని, ఆయనపై విచారణ జరగాలన్నారు. అవకతవకలను అరికట్టాల్సిన ఎన్నికల సంఘం కంచె చేనుమేస్తే చూసినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఎన్నికల కమిషన్‌పై తీవ్రస్థాయిలో ఆరోపణలు రావడం ఇదే మొదటిసారని అన్నారు.

బ్యాలెట్‌తోనే ఎన్నికలు జరగాలి: చాడ వెంకట్‌రెడ్డి

రాబోయే ఎన్నికల్లో ఈవిఎంలు వాడొద్దని, బ్యాలెట్‌తోనే ఎన్నికలు జరిపించాలని సిపిఐ నేత చాడవెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం ఈవిఎంలు వాడకుండా ఎన్నికల్లో బ్యాలెట్‌ను వినియోగిస్తున్నారన్నారు. మనదగ్గర ఎందుకు తీసుకురారని నిలదీశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లక్షల మంది ఓటర్ల పేర్లు గల్లంతు కావడం దారుణమన్నారు. ఇందుకు కారణమైన అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల అధికారి రజత్‌కుమార్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఓట్ల గల్లంతు క్షమించరాని తప్పిదమని, దీనిపై కేంద్ర ఎన్నికల సంఘమైనా స్పందించాలన్నారు.

ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసింది ఇసి: ఎల్.రమణ

ఎన్నికల ప్రక్రియను పూర్తిగా అపహాస్యం చేసింది ఈసి రజత్‌కుమారేనని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎల్.రమణ అరోపించారు. ఊహించని రీతిలో పలితాలు రావడంతో సందేహాలు వస్తున్నాయన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలు బ్యాలెట్‌తోనే జరగాలన్నారు. 2009 ఎన్నికల పలితాల సమయంలో ఈవిఎంలను అనుమానించింది కెసిఆరేనన్నారు. ఉపగ్రహాలను మానిటరింగ్ చేస్తున్నప్పుడు ఈవిఎంలు ఓలెక్కా అని కెసిఆర్ అన్నారని గుర్తుచేశారు. ట్యాంపరింగ్, ట్యాపింగ్, ట్రాకింగ్‌లనే కెసిఆర్ నమ్ముకున్నారన్నారు.

అనుమానాలు నివృత్తి చేయాలి: భట్టివిక్రమార్క

ఏవ్యవస్థపైన అనుమానాలు రాకూడదో ఆ వ్యవస్థపైనే అనుమానాలు వచ్చాయని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాల్సిన ఎన్నికల కమిషన్‌పై అనుమానాలు ఉన్నప్పుడు వాటిని వెంటనే నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓటేసిన ప్రజలకు, రాజకీయ పార్టీలకు అనుమానాలున్నాయన్నారు. తిరుగుబాటు ప్రారంభం కాకముందే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలన్నారు. నేను వేసిన ఓటు కూడా ఎవరికి వేశానో అనే అనుమానంతోనే పోలింగ్ కేంద్రం నుంచి బయటికి వచ్చానన్నారు.

దేశవ్యాప్తంగా ఈవిఎంలపై అనుమానాలున్నాయి: డి.కె.అరుణ

దేశవ్యాప్తంగా ఈవిఎంలపై అనుమానాలు ఉన్నాయని మాజీ మంత్రి డి.కె.అరుణ ఆరోపించారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో ఎన్నికల సంఘం వైఫల్యం చెందిందని విమర్శించారు. ఎన్నికల షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి ప్రకటించడం చూస్తే ఎన్నికల కమిషన్, టిఆర్‌ఎస్‌లు కుమ్మక్కైనట్లు కనిపిస్తుందన్నారు. ఎన్నికల సంఘం సహకరించినందుకే ముఖ్యమంత్రి కేంద్ర ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపారని ఆరోపించారు. ప్రతిపక్షాలు ఓట్ల గల్లంతుపై మెత్తుకున్నా ఎన్నికల సంఘం పట్టించుకోలేదన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పేపర్‌బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఇవిఎంల టాంపరింగ్ సైబర్‌క్రైంగా చూడాలి: విహెచ్


ఈవిఎంల టాంపరింగ్‌ను సైబర్‌క్రైంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు అన్నారు. 9 నెలల ముందుగానే ఎన్నికలకు పోయినప్పుడే అనుమానం వచ్చిందన్నారు. ఓట్ల గల్లంతుపై రజత్‌కుమార్ సరీ చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. జగన్‌పై దాడి జరిగితే ఎన్‌ఐఎతో విచారణ జరిపిస్తున్నారు. అదే విధంగా ఓట్లు లేకుండా చేసిన రజత్‌కుమార్ పైనా విచారణ ఎందుకు చేయరని ప్రశ్నించారు. రాజస్థాన్, మహారాష్ట్ర లలో కెసిఆర్ లాంటి వ్యక్తి లేడు కాబట్టే ఈవిఎంలు సరిగా పనిచేవాయన్నారు. రాజకీయ పార్టీలన్నీ ఈవిఎంలపై మాట్లాడాలన్నారు. కూటమి పని అయిపోయిందనుకుంటున్నారు కానీ మేమంతా కలిసే పనిచేస్తామన్నారు.

టిఆర్‌ఎస్ ఎంతటికైనా దిగజారుతుంది: మర్రి శశిధర్‌రెడ్డి

ఎన్నికల్లో గెలవడానికి టిఆర్‌ఎస్ ఎంతటికైనా దిగజారుతుందని కాంగ్రెస్ నేత మర్రిశశిధర్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం వస్త్రాపహరణ జరిగిందన్నారు. ఇది చేసింది ఎన్నికల కమిషన్ అయితే చేయించింది కెసిఆర్ అని ఆరోపించారు. రాబోయే ఎన్నికలు ఖచ్చితంగా బ్యాలెట్‌తోనే జరగాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ పదవి కోసం

నువ్వా నేనా స్థాయిలో పోటీ



వార్డుల్లో గెలుపునకు రూ. లక్షలు ఖర్చు

చెక్ పవరే అసలు కారణం

ప్రభాతవార్త ప్రతినిది-మహబూబాబాద్: ఏజెన్సీలో సర్వహక్కులు అనుభవించే అదికారం రాజ్యాంగం గిరిజనులకే కల్పించగా ఈ ప్రాంతంలో ఉండటానికి కూడా ఏలాంటిహక్కులు లేని గిరినేతరులకు గ్రామపంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌లకు పోటి చేసేఅవకాశం కల్పించని ప్రభుత్వాలు ఎందుకోఏమోగాని వార్డుల్లో పోటిచేయడానికి గిరిజనేతరులకు అవకాశంకల్పించారు. ప్రతిగ్రామపంచాయితీలలో ఉన్న వార్డుల్లో సగంగిరిజనులకు సగంగిరినేతరులు పోటిచేసేవిదంగా నిర్ణయించిన ప్రభుత్వం గిరినేతరులకు కేటాయించిన వార్డుల్లో మాత్రం ఎస్సీ,బిసి,మైనార్టీలకు ఏలాంటి రిజర్వ్రేషన్ విదానం అమలు చేయలేదు. గిరినేతరులకు కేటాయించిన వార్డులో ఎవ్వరైనా పోటిచేయవచ్చు ఈ సీట్లకు గిరిజనేతరులతోపాటు గిరిజనులుకూడా పోటిచేసుకోవచ్చు. గిరిజనులకు రిజర్వుచేసినసీట్లలో గిరిజనులే పోటిచేయ్యాలి,అందులో ఇతరులకు అవకాశంఉండదు అదేవిదంగా గిరిజనేతరులకు కెటాయించిన సీట్లలోకూడా గిరిజనులు పోటిచేసుకోవచ్చు. మొదటివిడతలో జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో అనేక చోట్ల గిరినేతరులకు కెటాయించిన వార్డుల్లోకూడా గిరిజనులే అత్యదికంగా ఉన్న చోట గిరినేతరులకు అవకాశంఇవ్వకుండా గిరినేతరులకు కెటాయించిన వార్డుల్లో కూడా గిరిజనులే పోటిచేసి గెలిచారు. బయ్యారం మండలంలో 29 పంచాయితీలకు మొదటివిడతలో ఎన్నికలు జరగగా ఇందులో 10 జిపిలలో అన్నివార్డులకుఎస్టీలే పోటిచేశారు అందుకు కారణం అక్కడ ఇతరకులాలసంఖ్యతక్కువగాఉండటమేకారణం.బాల్యాతండాలో 10 వార్డులు ఉండగా అన్ని వార్డులు ఎస్టీలే, మైదానప్రాంతంలో మాత్రం ప్రతిపంచాయితీలో ఎస్టీలకంటే గిరిజనేతరుల సంఖ్యేఎక్కువగా ఉండటంతో గిరిజనేతరులకు దక్కిన వార్డుల్లో పోటినువ్వానేనాఅనేరీతిలో సాగటమేగాకుండా వార్డులను అపై ఉపసర్పంచ్‌ను కైవసం చేసుకోవడానికి ఎంతమేరకు ఖర్చుఅచినప్పట్టికి వెనకడుకు వేయకుండా ఓటర్లను తమవైపు తిప్పుకోవడాని బారిగానే డబ్బులను వెదజల్లుతున్నారు. వార్డులు అమకు అనుకూలమైనవారికి దక్కితే ఉపసర్పంచ్‌స్థానం దక్కించుకోవడం సులువుగా ఉండటంతో ఏజెన్సీలో సర్పంచ్‌లకు పోటిపడేవిదంగానే ఉపసర్పంచ్‌కోసం పోటిఅంతకంటేఎక్కువస్థాయిలో ఉంది .అందుకు ప్రదానకారణం గతంలో ఉన్న ప్రభుత్వాలు చెక్కుఫవర్ కేవలం సర్పంచ్‌కు మాత్రమే ఇచ్చేవారు కాని ఈ సారి చెక్కుఫవర్ సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచ్‌కుకూడా అవకాశంఇచ్చారు.జాయింట్ చెక్కుఫవర్ ఇవ్వడం వల్లనే ఈ పోటిపెరిగింది. గతంలో ఏజెన్సీలో ఉపసర్పంచ్‌కోసం పోటిలేకపోగా ఎవ్వరూ కూడా అసక్తిచూపని విషయంవిదితమే. గిరిజనేతరులలో కూడా ఎస్సీలు ఈ పోటిలో తట్టుకోలేక దాదాపుగా 99శాతం పోటికి దూరంగా ఉండగా బిసిలు ,ఓసిలు మాత్రమే బరిలోఉన్నారు ఇందులో కూడా అర్ధికబలవంతులే పోటిచేశారు.కొందరు వార్డులను గెలిపించే భాద్యతను వారేతీసుకొని అ వార్డులో గెలవడంకోసం అయ్యేపూర్తిఖర్చును వారేభరించడం తమవారే ఎక్కువ సాట్లుగెలిస్తే డబ్బుఖర్చుచేసిన అతనే ఉపసర్పంచ్‌గా ఎంపికకావడం అనివార్యం. బయ్యారం గంగారం కొత్తగూడ మండలాలలోని ఉపసర్పంచ్‌గా ఎంపికైనవారిలో 70 శాతం వారే ఉన్నారు. మరికొన్ని చోట్ల తమకు అనుకూలురు ఎక్కువమంది వార్డుల్లోగెలవకపోతే ఇండిపెండెంటగా గెలిచినవారిని అదేవిదంగా ఇతరపార్టీల మద్దతుతో గెలిచిన వార్డుసభ్యులను కొనుగోలు చేయడం జరుగుతున్నది. బయ్యారం మండంలోని జగ్గుతండాజిపిలో తనమద్దతు దారులు తక్కువమంది వార్డులో గెవడంతో ఇతరపార్టీల మద్దతుతో గెలిచిన,అదేవిదంగా స్వతంత్రులను కొనుగోలుచేసి తాను అనుకున్న ఉపసర్పంచును దక్కించుకున్నాడు.మొదటి విడతలో ఏజెన్సీలో జరిగిన జిపిలలో గిరినేతరులు బారిగానే డబ్బు వెదజల్లి ఉపసర్పంచ్‌స్థానాలను దక్కించుకున్నారు.ఇంకా రెండవ,మూడవవిడతల్లో జరిగే ఎన్నికల్లో కూడా వార్డులకోసం గిరిజనేతరుల మద్యనే నువ్వానేనా రీతిలో పోటిసాగుతున్నది. గిరిజనేతరులకు గిరిజనప్రాంతాలలో ఏలాంటి హక్కులు లేకపోయినా కనీసం ప్రతి జిపిలో ఉన్న వార్డుల్లో సగం సీట్లకు పోటిచేసేఅవకాశం ఇవ్వడంతో గిరిజనేతలమద్యపోటినెలకొంది అ పోటి కూడా చెక్కుఫవర్ ఉండటంవల్లనే అనేది నిజం. కొసమెరుపు ఏమిటంటే ఎస్సీలకు, బిసిలకు ఏజెన్సీలోకనీసం ఒక్కవార్డును కూడా కెటాయించకపోవడం గమనార్హం.

నేడే రెండవ విడత పంచాయతీ పోరు

శాసన సభ సమరాన్ని తలపిస్తున్న వైనం

మంచిర్యాల ప్రతినిధి,జనవరి24,ప్రభాతవార్త: తెలంగాణలో శాసన సభ ఎన్నికల అనంతరం ఎన్నికల సంఘం పంచాయితీ పోరుకు మూడు విడతలుగా ఎన్నికల నిర్వహణకు శ్రీకారం చుట్టింది.దీంతో మొదట విడత 21న,రెండవ విడత 25న,మూడవ విడత 30 నిర్వహిస్తున్నది.మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో శుక్రవారం రెండవ విడత ఎన్నికలు 489 పంచాయితీలకు ఎన్నికలు జరుగాల్సి ఉండగా అందులో నుండి 123 పంచాయితీలలో ఏకగ్రీవంగా నిలవడంతో మిగిలిన స్థానాలలో పంచాయితీ పోరు జరుగనున్నాయి.ఈ సారి జరుగుతున్న పంచాయితీ పోరులో యువత సైతం బరిలో నిలిచారు. దీంతో పంచాయితీ పోరు రసవత్తరంగా జిల్లా వ్యాప్తంగా జరుగుతుండడంతో ఫలితాలు ఎవరిని వరించునోననే ఆసక్తి అభ్యర్థులతో పాటు ప్రజలు చోటు చేసుకుంటున్నది.

పంచాయతీ పోరులో ప్రలోభాల జోరు: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న పంచాయితీ పోరులో పలు పంచాయితీలలో ఓటర్లను ఆకర్శించడానికి అభ్యర్థులు ప్రలోభాలకు పాల్పడుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు.మొదటి విడత జరిగిన పంచాయితీ పోరులో గులాబి వర్గానికి చెందిన అభ్యర్థులే ఎక్కువ సంఖ్యలో గెలుపొందారు.

రాహుల్ లేదా ప్రియాంక మెదక్ నుంచి పోటీ చేయాలి

ఏకగ్రీవ ఎన్నికకు కెసిఆర్ సహకరించాలి: కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికలలో మెదక్ నుంచి పోటీ చేయాలని ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని కోరతానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఒకవేళ రాహుల్, ప్రియాంక అంగీకరించిన పక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కేసీఆర్ బీజేపీని ఒప్పించాలని వ్యాఖ్యానించారు. గురువారం ఆయన అసెంబ్లీ ఆవరణలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. ప్రియాంక రాక కోసం దేశం ఎదురు చూసిందనీ, నానమ్మ ఇందిరా గాంధీ పోలికలు ఉండటంతో ఆమెకు క్రేజ్ ఉందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీలో రాజీవ్ గాంధీని దేశ ప్రజలు చూసుకుంటున్నారనీ, ప్రియాంక ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించడం కాంగ్రెస్ పార్టీకి తప్పనిసరిగా అదనపు బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రియాంక క్రియాశీల రాజకీయాల్లోకి రావడం కుటుంబ వారసత్వ రాజకీయాలకు నిదనర్శనమని బీజేపీ నేతలు చేసిన విమర్శను ప్రస్తావిస్తూ అది ఆ పార్టీ నేతల చేతగానితనాన్ని సూచిస్తుందన్నారు. కుటుంబ వారసత్వంగా ప్రభుత్వ పదవులు అనుభవిస్తేనే వారసత్వ రాజకీయాలు చేస్తున్నట్లనీ, అలా కాకుండా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం తమ ప్రాణాలనే త్యాగం చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.ప్రధాని మోడీకి కుటుంబం అంటూ ఏదీ లేదనీ అందువల్ల ఆయనకు కుటుంబ రాజకీయాల గురించి అవగాహన లేదని ఎద్దేవా చేశారు. రాహుల్ సమర్థతకు రాజస్తాన్, మధ్యప్రదేశ్ ఎన్నికలలో విజయమే సాక్ష్యమనీ, సమర్థులకు బాధ్యతల అప్పగింతలో భాగంగానే ప్రియాంకకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించిందని అభిప్రాయపడ్డారు. ప్రియాంక రాకతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. రాహుల్ గాంధీ మంచి వ్యూహకర్త అనీ, అందుకే ప్రియాంకను సరైన సమయంలో పార్టీలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. రాహుల్ లేదా ప్రియాంక మెదక్ నుంచి పోటీ చేయాలని తాను ఏఐసిసికి లేఖ రాస్తానని చెప్పారు.ప్రియాంక అయినా, రాహుల్ అయినా మెదక్ నుంచి పోటీ చేస్తే ఏకగ్రీంగా గెలిపించాలని కోరారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ అన్ని పార్టీలను ఒక్కటి చేసిన విధంగానే తెలంగాణ ఇచ్చిన కుటుంబం మెదక్ నుంచి పోటీ చేస్తే ఏకగ్రీవంగా గెలిపించేందుకు కృషి చేయాలనీ, టీఆర్ఎస్ పోటీ పెట్టవద్దనీ, అలాగే, బీజేపీని కూడా పోటీ పెట్టకుండా ఏకగ్రీవంగా గెలిపించేందుకు ఆ పార్టీ నేతలను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్కకు పూర్తి మద్దతు ఇస్తామనీ, అయనను వ్యతిరేకిస్తే రాహుల్ గాంధీని వ్యతిరేకించినట్లేనని పేర్కొన్నారు. తామంతా భట్టిలో రాహుల్ గాంధీని చూస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు భిన్నంగా వచ్చే లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లను గెలుచుకుంటుందని ఈ సందర్భంగా జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

రేపు పీపుల్స్ ప్లాజాలో భరతమాత మహాహారతి

1500 మంది భరతమాత వేషధారణతో ప్రదర్శన

ఏర్పాట్లను పర్యవేక్షించిన కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు, చింతల


హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: శనివారం సాయంత్రం నెక్లెస్ రోడ్లు పీపుల్స్ ప్లాజాలో భారత మాత మహాహారతి కార్యక్రమం గణపతి పూజ చేసి, ఏర్పాట్లను బిజెపి ఎల్పి మాజీ నేత జి.కిషన్‌రెడ్డి పర్యవేక్షించారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి కూడా ఈకార్యక్రమంలో ఉన్నారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం భారతమాత హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు భారతమాత వేషధారణలో వస్తారన్నారు.నగరంలో ఉన్న కళాశాల విద్యార్థులు కూడా హాజరుతారన్నారు. మన రాష్ట్రం నుండే కాదు ఇతర రాష్ట్రాల నుండి కూడా అనేకమంది హాజరవుతారని ఆయన తెలిపారు. చాగంటి ప్రవచనాలు..సాంస్కృతిక కార్యక్రమాలు, సప్తహారతులు, సంగీత కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. గత ఏడాది కొంత ఆలస్యంగా ఈకార్యక్రమం ప్రారంభమమైందన్నారు. ఈసారి సరిగ్గా సమయానికి ఈ ప్రోగ్రాం ప్రారంభిస్తామన్నారు. శుక్రవారం ప్రసాద్ ఐమాక్స్ నుండి భారత మాత విగ్రహంను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్టిస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ 1500 మంది భారత మాత వేషధారణలో ఈకార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఇంకా చాలా మంది విద్యార్థులు అడుగుతున్నారనీ, వేషం మేం వేస్తామని ఇంకా చాలా మంది వస్తున్నారనీ కానీ స్థలభావం వల్ల అనుమతించలేకపోయామన్నారు. నగరంలో చాలామంది యువకులు..విద్యార్థులు వస్తారని ఆయన చెప్పారు. అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

'బిజెపి ఒబిసి కమిటి సభ్యునిగా, కర్ణాటక ఇన్‌ఛార్జిగా వన్నాల శ్రీరాములు నియామకం'

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యేల వన్నాల శ్రీరాములును బిజెపి జాతీయ ఓబిసి కమిటీ సభ్యులుగా, కర్ణాటక రాష్ట్ర ఓబిసి మోర్చా ఇంఛార్జీగా నియమించింది. ఈవిషయాన్ని గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి ప్రకటించారు. వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ 52% ఉన్న బిసిలకు రిజర్వేషన్లు ఇస్తామని అరచేతిలో స్వర్గం చూపించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. ఇది కేవలం ఎనిక్నకల సమయంలో పలికే చిలుక పలుకులు తప్ప వేరేమి కాదని ఎద్దేవా చేశారు. ఎందుకంటే 70 ఏళ్ల స్వతంత్ర దేశంలో ఎన్నడూ ఓబిసిల గురించి మాట్లాడలేదన్నారు. 1952లో నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు వేసిన 'కాకా కాలేల్కర్' ఓబిసి కమిషన్ రిపోర్టు ఇచ్చినప్పటికీ బుట్టదాఖలు చేశారని విమర్శించారు. అటల్ బిహారి వాజ్‌పాయి ప్రధానిగా ఉన్నప్పుడు ఓబిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించాలని సంకల్పించి, కమిషన్ వేశారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంటులో అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్లు నరేంద్రమోడీ కల్పించారని కొనియాడారు. దేశంలోని అన్నివర్గాల ప్రజలు హర్షిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ భయపడి ఓబిసికు 52% రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం దేశ ప్రజలను మోసం చేయడమే అవుతుందని శ్రీరాములు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి జాజుల గౌరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనుంజయ కూడా పాల్గొన్నారు.

ఓటర్ దినోత్సవంలో పాల్గొనడం లేదు

సిపిఐ కార్యదర్శి వెంకటరెడ్డి



హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ఎన్నికల కమిషన్ ఏకపక్ష, అప్రజా స్వామిక ధోరణికి నిరసనగా ఓటర్ దినోత్సవం లో తమ పార్టీ పాల్గొనడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. ఓట్ల గల్లంతు క్షమించరాని తప్పిదమని ఓట్ల గల్లంతుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటనలో ఓటరు నమోదుకు స్పష్టమైన విధానాలు లేకపోవడం సరైంది కాదన్నారు. ఓటర్ జాబితాలో అనేక అవకతవకలు చోటు చేసుకున్న విషయాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకకువచ్చినా ప్రయోజనం లేకపోయిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 22 లక్షల నుండి 30 లక్షల వరకూ ఓట్లు గల్లంతు అయినట్లు తేలిందని తెలిపారు. అర్హత కలిగిన పౌరుల పేర్లు ఓటర్ల జాబితాలో లేకపోతే వ్యక్తి ప్రాథమిక హక్కును హరించినట్లేనని చెప్పారు. నేడు ఓటర్ల జాబితాలపైన ప్రజలక విశ్వాసం సన్నగిల్లడం బాధాకరమని పేర్కొన్నారు. ఓటర్ లిస్టుల్లో తప్పుల తడకలకు ఎవరు బాధ్యులని, వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజలకు ఏవిధంగా విశ్వాసం ఉంటుందని ప్రశ్నించారు. తమ తప్పులను సవరించుకోకుండా రాజకీయ పార్టీలను ఎద్దేవా చేయడం, వారు లేవనెత్తిన అంశాలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించడం ఎన్నికల కమిషన్‌కు సరైంది కాదని తెలిపారు.

ఎన్టీఆర్ భవన్‌లో పరిటాల వర్ధంతి

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: ఎన్టీఆర్ భవన్‌లో గురువారం మాజీమంత్రి పరిటాల రవి వర్ధంతి కార్యక్రమాన్ని టిటిపి-టిఎస్ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా పరిటాల రవి చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించారు. ఈకార ్యక్రమంలో రాష్ట్ర పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పి. సాయిబాబా, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, టిఎన్‌టియూసి నాయకులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం అడవులకు ఎక్కువ ప్రాధాన్యత

టిఎస్‌పిఎస్సీ ద్వారా ఎన్నికైన 66 మంది

నియామకపు పత్రాలు అందుకున్న ఫారెస్టు రేంజ్ అధికారులు

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఏ ప్రభుత్వం ఇవ్వని ప్రాధాన్యత ఇస్తుందని, కొత్తగా ఎన్నికైనా ఫారెస్టు రేజర్ అధికారులు పనిచేసి పనిలో రాణించాలని పిసిసిఎఫ్ పి.కె.ఝా అన్నారు. గురువారం కొత్తగా ఎంపికైనా ఫారెస్టు రేంజ్ ఆఫీసర్లకు నియామకం పత్రాలను ఆయన అందించారు. తెలంగాణ ప్రభుత్వానికి పేరు తెచ్చేలా పనిచేస్తామని కొత్తగా ఎంపికైనా ఫారెస్టు రేంజ్ అధికారులు పనిచేయాలన్నారు. టిఎస్‌పిఎస్సీ ద్వారా రిక్రూట్‌మెంట్‌లో 66 మంది ఫారెస్టు రేంజ్ అధికారులుగా ఎంపికయ్యారు. అరణ్యభవన్‌లో నియామకపు పత్రాలు అటవీ సంరక్షణ ప్రధాన అధికారి పిసిసిఎఫ్ ఝా అందించారు. 66 మంది అధికారులలో 21 మంది మహిళలు ఉన్నారు. 18 నెలల పాటు శిక్షణకు వెళ్లనున్నారు. ఇందులో 41 మంది అస్సాంలో, 25 మంది కర్ణాటక థార్వాడ్ శిక్షణ తీసుకోనున్నారు. ఫిబ్రవరి రెండో వారంలో ఈ శిక్షణ మొదలు కానుంది. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ అధికారులు రఘువీర్, పృధ్వీరాజ్, అదనపు పిసిసిఎఫ్ మునీంద్రలు పాల్గొన్నారు.

షార్ నుంచి 70వ రాకెట్ ప్రయోగం

శ్రీహరికోట (తడ), జనవరి 24 ప్రభాతవార్త: శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత ఉపగ్రహాలు మోసుకెళ్లే వాహక నౌకల ప్రయోగం ఎంతో ఎత్తుకు ఎదిగింది. గురువారం అర్ధరా త్రి షార్ నుంచి ప్రయోగించిన పిఎస్ఎల్వి సి–44 అంతరిక్ష పరిశోధనలలో సరికొత్తది కాగా, ఈ రాకెట్ 70వ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక కావడం విశేషం. ఎస్ఎల్వి, ఎఎస్ఎల్వి, పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి మార్క్3 తరహా రాకెట్లు తయారీలో ఇస్రో సత్తా చాటగా, శ్రీహరికోటలో కూడా ఈ అన్ని తరహా రాకెట్లను ప్రయోగించి ఉన్నారు. గురువారం రాత్రి పిఎస్ఎల్వి సి–44 రాకెట్ రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా రాకెట్ నిర్మాణంలోను, అంతరిక్ష కక్ష్యను చేరుకునే సమయంలోను వినూత్న మార్పులకు ఇస్రో శ్రీకారంచుట్టింది. 2019 సంవత్సరంలో తొలి రాకెట్ ప్రయోగం వినూత్నంగా అర్ధరాత్రి జరగడం విశేషం. పిఎస్ఎల్వి రెండు స్ట్రాపాన్లు అమర్చిన కారణంగా దీన్ని పిఎస్ఎల్వి డిఎల్ తొలి రాకెట్‌గా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. పలు ఎస్ఎల్వి, ఎఎస్ఎల్వి, పిఎస్ఎల్వి రాకెట్లను విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చిన షార్‌లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ ఈ సరికొత్త ప్రయోగానికి వేదిక అయ్యింది. పిఎస్ఎల్వి సిరీస్‌లో ఈ ప్రయోగం 46వది కాగా, ఇప్పటిదాకా ఈ సిరీస్‌లోని రాకెట్లన్నీ నాలుగు దశలతో నిర్మించారు. ఈ రాకెట్ మొదటి దశలో 139 టన్నుల ఘన ఇంధనాన్ని ఉపయోగించగా, ఈ దశను అంటిపెట్టుకున్న రెండు స్ట్రాపాన్లను ఒక్కొక్కటి 12.2 టన్నుల ఘన ఇంధనంతో తయారు చేశారు. రెండవ దశలో 4.1 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపారు. మూడవ దశలో 7.65 టన్నుల ఘన ఇంధనాన్ని నింపారు. నాల్గవ దశలో 1.6 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపారు. ప్రయోగ సమయంలో 44.4 మీటర్ల ఎత్తు ఉన్న పిఎస్ఎల్వి సి–44 రాకెట్‌ను షార్‌లో శాస్త్రవేత్తలు త్వరగా నిర్మించి అనుసంధానించారు. బెంగళూరులోని శాటిలైట్ సెంటర్‌లో మైక్రోశాట్–ఆర్ ఉపగ్రహాన్ని కూడా కేవలం రెండుమాసాల్లో నిర్మించి శ్రీహరికోటకు తరలించి తుదిపరీక్షలు జరిపి ప్రయోగానికి సిద్ధం చేశారు.



శ్రీహరికోటలో ప్రయోగానికి కౌంట్‌డౌన్ లెక్కిస్తూ పిఎస్ఎల్వి సి–44 రాకెట్



గురువారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న పోర్టు అధికారులు

సముద్రయానానికి తొలిమెట్టు

- రూ. 80 కోట్లతో టెర్మినల్ నిర్మాణం

- పర్యాటకులతో విశాఖ చేరిన తొలి క్రూయిజ్ నౌక

- అంతర్జాతీయ పర్యాటకులకు స్వాగతం పలికిన పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు

జ్ఞానాపురం (విశాఖపట్నం), జనవరి 24, ప్రభాతవార్త: విశాఖపట్నం పర్యాటక రంగంలో మరో మైలురాయిని అధిగమించింది. ఎన్నో ఏళ్లుగా సముద్రయానం చేయాలన్న కోరిక త్వరలో తీరనుంది. సముద్ర టూరిజం అభివృద్ధిలో టూరిజం శాఖ మరో ముందడుగు వేసింది. సముద్ర టూరిజం లో కీలకంగా భావించే క్రూయిజ్ విశాఖకు రానుంది. దీనికి ముందుగా క్రూయిజ్ టెర్నినల్ నిర్మించేలోపు కొన్ని క్రూయిజ్ నౌకలను విశాఖకు రప్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నౌకలను విశాఖవాసులకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తు న్నారు. 1980లో రష్యాలో నిర్మించిన సిల్వర్ డిస్కవర్ అనే క్రూయిజ్ నౌక నగరానికి చేరింది. ఈ నౌక విశాఖ పోర్టు గురువారం చేరడంతో పోర్టు అధికారులు ఆ నౌకను సాదరంగా స్వాగతించారు. 100 మంది పర్యాటకులతో శ్రీలంక నుంచి బయలుదేరి చెన్నై మీదుగా విశాఖపట్నం పోర్టుకు గురువారం చేరింది. ఈ నౌక విశాఖ తర్వాత ఒడిశాలోని గోపాల్‌పూర్ మీదుగా పారాదీప్ పోర్టుకు చేరుతుందని పోర్టు అధికారులు చెబుతున్నారు. ఈ జర్నీలో తీర ప్రాంతాల్లో ఉన్న పర్యాటక ప్రదేశాలను చూపిస్తూ సర్క్యూట్ టూరిజంలా ఈ క్రూయిజ్ సేవలు అందిస్తుందని అధికారులు పేర్కొన్నారు. విశాఖ నగరం భౌగోళికంగా టూరిజంకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. ఇక్కడ రమణీయమైన ప్రకృతి, సువిశాలమైన సాగరతీరం, అటవీ ప్రాంతాలు ఎంతో కనువిందు చేస్తున్నాయి. ఏజెన్సీ అందాలు కాశ్మీర్‌ను తలపిస్తున్నాయి. ఒడిశా, చత్తీష్‌ఘడ్, బెంగాళ్ తదితర రాష్ట్రాల నుంచి భారీ స్థాయిలో విశాఖకు పర్యాటకులు వస్తున్నారు. సెప్టెంబరు నుంచి మార్చివరకు భారీస్థాయిలో పర్యాటకులు విశాఖను సందర్శిస్తున్నారు. విదేశాల నుంచి కూడా ఎక్కువగానే పర్యాటకులు విశాఖ వస్తున్నారు. పర్యాటకానికి అనుకూలంగా ఉండేలా టూరిజం కూడా పరుగులు పెడుతుంది. వాటర్ స్పోర్ట్స్, సాహస క్రీడలు వంటి ఎన్నో వసతులు పర్యాటకుల కు ఆకట్టుకుంటున్నాయి. సాగరతీరం కూడా మరో ఆకర్షణగా పర్యాటకులకు కనువిందు చేస్తుంది. ఎన్ని ఉన్నా సువిశాల సముద్రం మీద ప్రయాణించాలనే కోరిక పర్యాటకులకు తీరడం లేదు. స్థానికంగా ఉండే లక్షలాది మంది కూడా సముద్ర పర్యాటకానికి ఎంతో ప్రాదాన్యతను కల్పించే పరిస్థితి విశాఖలో నెలకొంది. ఎన్నో ఏళ్లుగా సముద్రయానంపై అధ్యయనాలు సాగుతున్నా ఫలితం మాత్రం లభించడం లేదు. దీనితో స్థానిక అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలుమార్లు పంపిన విజ్ఞాపణలకు స్పందించిన ప్రభుత్వాలు సముద్ర పర్యాటకానికి తాజాగా అనుమతులు మంజూరు చేసింది. కేంద్ర పర్యాటకశాఖ, విశాఖ పోర్టు సంయుక్తంగా క్రూయిజ్ టెర్మినల్ ను నిర్మించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రూ. 80 కోట్లతో టెర్మినల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రెండేళ్ళలో ఈ టెర్మినల్ నిర్మాణం పూర్తవుతుందని పోర్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

విశాఖ చేరిన క్రూయిజ్‌కు
స్వాగతం పలికిన పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు

విశాఖ చేరిన సిల్వర్ డిస్కవర్ క్రూయిజ్‌కు కేంద్ర షిప్పింగ్ కార్యదర్శి గోపాలకృష్ణ, పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు తదితరులు స్వాగతం పలికారు. తొలిసారిగా ఈ క్రూయిజ్ విశాఖ చేరడంలో పర్యాటకంగా విశాఖ మరో మైలురాయి దాటినట్టు విశాఖవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అమెరికా, యూరప్ దేశాలకు చెందిన పర్యాటకులు విశాఖ చేరడంతో వారికి అధికారులు స్వాగతం పలికారు.

పార్టీల అభీష్టం మేరకే ఎన్నికల్లో పోటీలు

- పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పొత్తులేదు

- అయినా కాంగ్రెస్ పార్టీ తమతోనే ఉంటుంది: సిఎం చంద్రబాబు

అమరావతి,జనవరి24,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: పార్టీల అభీష్టం మేరకే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ ఉంటుందని పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీతో పొత్తులేదని ఏపిలో కూడా పార్టీల అభీష్టం మేరకు పొత్తులుంటాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు.గురువారం ఉండవల్లి ప్రజావేదికలో మీడియా సమావేశంలో బాబు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో బిజేపేతర పార్టీలన్నీ ఏకమై కేంద్రంపై వ్యతిరేకంగా పోరా టంలో భాగంగా నిర వ్యహించిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీతోపాటు విపక్షపార్టీలన్నీ పాల్గొన్నా యని బాబు గుర్తుచేశారు. జాతీయస్థాయి లో బిజేపికి వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటం చేయడమే విపక్ష పార్టీల లక్ష్యమని సంబంధిత రాష్ట్రాల్లో బిజేపేతర పార్టీల అభీష్టం మేరకే ఎన్నికల్లో పోటీచేస్తామని బాబు పేర్కొన్నారు. దేశంలో బిజేపి దేశస్థాయి వ్యవస్థలనే భ్రష్టుపట్టిస్తుందని వ్యవస్థలను కాపాడడమే తమందరి అభిమతమని రాజ్యాంగాన్ని రక్షించడానికే బిజేపేతర పార్టీల అజెండా అని బాబు పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాలరాస్తున్న బిజేపిని సాగనంపడానికే విపక్షాలన్నీ ఏకమవుతున్నామని బాబు పేర్కొన్నారు. విపక్ష పార్టీలన్నీ ఏకాభిప్రాయ నిర్ణయంతోనే వ్యవహరిస్తు న్నామని ఈనేపథ్యం లోనే సంబంధిత పార్టీల పొత్తులతో ఎన్నికలబరిలో దిగుతున్నామని పొత్తుల విషయంలో ఆపార్టీల అభీష్టమని బాబు పేర్కొ న్నారు. అలాగే తమకు అధికారం ఉందనే గర్వంలేదని తమకు ఏమరుపాటు తనం లేదని జీవితాంతం వెనుకబడిన వర్గాలకోసం పనిచేస్తామని బాబు తెలిపారు. బిసీల్లో రాజకీయ చైతన్యం రావాలని సంచార జాతులను ఆదుకునే విధంగా తమ ప్రణాళికలను రూపొందించి వారి సంక్షేమము, వారి అభివృద్ధి కోసం ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్పు చేస్తున్నామని బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 11ఫెడరేషన్లకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేశామని ఎంబిసీలకు రూ.100కోట్లు బడ్జెట్ కేటాయించామని బిసీలకు చేయూత ఇవ్వడానికి ప్రపంచంలో ఉన్న 600రకాల పైబడి ఆధునిక పనిముట్లను తెప్పించి బిసీలకు అందించినట్లు ఆయన గుర్తుచేశారు. అన్ని మతాలకు, వర్గాలకు పార్టీ అందుబాటులో ఉంటూ అన్ని వర్గాలకు చేయూత ఇవ్వడమే తమ అభిమతమని బాబు పేర్కొన్నారు.

సిఎం సొంత జిల్లాలో రోడ్ల సోకుకు డబ్బులెవరివి?

బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్



శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త: వేల కోట్లు రాష్ట్రాభివృద్ధికి తీసుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు సాధించుకుంటున్నారు.సిఎం సొంత జిల్లాలో రోడ్ల ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వ నిధులతో సోకులు చేసుకుంటున్నారు.ప్రపంచ దేశాలే నరేంద్ర మోదీని అభినందిస్తుంటే ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆయన భజన బృందం ఎక్కడ బడితే అక్కడ తిట్టడం మొదలెట్టారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ గురువారం విమర్శించారు.ఆయన మాట్లాడుతూ 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గడ్కరి నేతృత్వంలో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి ఇచ్చిన డబ్బులకు లెక్కలు చెప్పినవన్నింటికి నిధులు విడుదల చేశామన్నారు. కేంద్రానికి తాను వెళ్ళి రాష్ట్రంలో తన కుమారుని ముఖ్యమంత్రి చేయటానికి సిఎం పన్నాగాలు పన్నుతూ తృతీయ ఫ్రంట్ అంటూ కేంద్రంపై పోరాటానికి దిగటం దారుణమన్నారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న రహదారుల అభివృద్ధికి నిధులు కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేస్తుందన్నారు. కేంద్రం నిధులతో సోకులు చేసుకుంటూ బిజెపిని దూషించటమే అజెండాగా రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారన్నారు.

సిఎం సొంత జిల్లాలో విడుదల చేసిన నిధులు:

ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకొని చిత్తూరుజిల్లా సిఎం సొంత జిల్లా. ధార్మిక కేంద్రంగా విరాలజిల్లుతున్న ఈ జిల్లా అభివృద్ధికి రహదారుల విస్తరణ ఒక్కటే మార్గమని భావించిన కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి నిధులు విడుదల చేస్తుందన్నారు. ముఖ్యంగా తిరుపతి, శ్రీకాళహస్తి, కాణిపాకంలను దృష్టిలో ఉంచుకొని రహదారులకు ప్రత్యేక నిధులు అందిస్తున్నట్లు వివరించారు. పూతల పట్టు–పీలేరు 37 కిలో మీటర్లకు రూ.137 కోట్లు, రేణిగుంట–నాయుడుపేట 53 కిలో మీటర్లకు రూ.1408కోట్లు, పెంచల కోన–ఏర్పేడు 42 కిలో మీటర్లుకు రూ.480కోట్లు, చిత్తూరు–తిరుపతి మధ్య 61 కిలో మీటర్లకు రూ.1703కోట్లు కేంద్రం కేటాయించింది వాస్తవం కాదా? అధికారులేచెప్పాలని కోలా ఆనంద్ ప్రశ్నించారు.

కతిరుపతి - శ్రీకాళహస్తి 6లేన్ల రోడ్లకు నిధులెవరిచ్చారు?

ఎంతో కాలంగా రెండు పుణ్యక్షేత్రాల మధ్య రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందన్నది జగమెరిగిన సత్యం. అలాగే నాయుడుపేట వైపు కూడా రోడ్డు ప్రమాదాల్లో ఎందరో అభాగ్యులు ప్రాణాలు కోల్పోలేదా? అని ప్రశ్నించారు.ఈ ప్రమాదాల్ని నివారించుటకు తిరుపతి–శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల మధ్య ప్రశాంతంగా ప్రయాణం సాగించుటకు ప్రాణాలను కాపాడుటకు, ట్రాఫిక్ ఇబ్బందుల్ని తొలగించుటకు 6వే లేన్లకు నిధులు మంజూరు చేసింది ఎవరని కోలా ఆనంద్ ప్రశ్నించారు. రాజకీయాలతో కేంద్రాన్ని దూషించే అజెండాను తెలుగుదేశం పక్కన పెట్టాలని కోలా ఆనంద్ అన్నారు.

ఆర్టీసీ డిమాండ్లు పరిష్కరించాలి: జనసేన

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, వారు తలపెట్టిన సమ్మెను విరమింప చేయాలని జసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బి మహేందరరెడ్డిపేరుతో హైదరాబాద్‌లోని పార్టీ కార్యాల యం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 6వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతు న్నట్లు ఎపిఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాలు నోటీసు ఇచ్చిన నేపథ్యంలో వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్లల విషయం లో భేషజాలకు పోకుండా ప్రభుత్వం పరిష్కరిం చాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలోని 52 వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న ఈ సమస్యను మానవీయ కోణంలో అర్థం చేసుకోవాల్సి ఉందన్నారు. ఆర్టీసీ సమ్మెతో సామాన్య ప్రజల జీవనం మీద తీవ్రమైన ప్రభావం చూపే పరిస్థితులు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ జీవనానినికి ఎటువంటి ఆటంకం కలుగని విధంగా సమ్మెను నివారించడానికి ప్రభుత్వ తక్షణం చర్యలుతీసుకోవాలని జనసేనపార్టీ డిమాండ్ చేస్తున్న ట్లు తెలిపారు. న్యాయమైన సమస్యల పరిష్కారానికి గాను తాము చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వాల్సిం దిగా ఆర్టీసీ కార్మిక సంఘాలు జనసేన పార్టీకి ఇప్పటికే వినతిపత్రాన్ని సమర్పించాయని వెల్లడిం చారు. ఆర్టీసీకార్మికుల న్యాయమైన సమస్యల పరి ష్కా రానికిగాను వారు చేస్తున్న పోరాటానికి జనసేన పార్టీ శ్రేణులు అండగా నిలబడాలని తమ పార్టీ చీఫ్ పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారని ఆయన పేర్కొన్నారు.

26, 27 తేదీల్లో గుంటూరులో పవన్‌కల్యాణ్ పర్యటన

కాగా ఈ నెల 26, 27 తేదీల్లో జనసేన పార్టీ చీఫ్ కొణిదల పవన్‌కల్యాణ్ గుంటూరులో పర్యటించను న్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈనెల 26వ తేదీన మంగళగిరి సమీపంలో నూతనంగా నిర్మితమవుతున్న జనసేన పార్టీ కార్యాలయంలో పవన్‌కల్యాణ్ పతావిష్కరణ చేస్తారని హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయం మరో ప్రకటనలో తెలిపింది. అలాగే ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుంటూరు నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారు. అనంతరం ఎల్ఈఎం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్‌కల్యాణ్ పాల్గొంటారు. పార్టీ కార్యాల ప్రారంభోత్సవం అనంతరం గుంటూరు జిల్లా పార్టీ శ్రేణులు బహిరంగ సభా ప్రాంగణం వరకూ భారీ ర్యాలీని ఏర్పాటు చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపింది.

లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు వద్దు

ఒంటరి పోరే మేలంటున్న కాంగ్రెస్ సీనియర్లు

అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తే కొంప ముంచిందని ఆవేదన

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: వచ్చే లోక్‌సభ ఎన్నికలలో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఉంటేనే మేలని కాంగ్రెస్ సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో పొత్తే కొంప ముంచిందనీ, ఈ సారి ఆ ఫలితాలు పున రావృతం కాకుండా ఉండాలంటే ఒంటరిగానే పోటీ చేయాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలకు మరో రెండు నెలల వ్యవధి మాత్రమే ఉన్నందున ఆ పార్టీ నేతలు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. అయితే, కాంగ్రెస్ అధిష్టానం ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో మాదిరిగా మహా కూటమి పేరుతో టీడీపీ, టీజేఎస్, సిపిఐ వంటి పార్టీలతో పొత్తు పెట్టుకుంటే పార్టీకి నష్టం చేకూరుతుందని భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మూడు పార్టీలతో పొత్తు ఉన్న కారణంగా ఏ స్థానం నుంచి ఏ పార్టీ పోటీ చేయాలి వంటి అంశాలపై అవగాహన కుదరడం చాలా ఆలస్యమైంది. దీనిపై కూటమికి నేతృత్వం వహించిన కాంగ్రెస్, టీడీపీ, టీజేఎస్, సిపిఐ నేతల మధ్య చర్చోపచర్చలు జరిగినప్పటికీ అవి ఓ కొలిక్కి రాలేదు. మరోవైపు, అధికార టీఆర్ఎస్ పార్టీ తొలి దఫాలోనే ఒకేసారి 105 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకు పోయినప్పటికీ కూటమి నేతల మధ్య పొత్తులు, సీట్ల పంపకాలపై అవగాహన కుదరలేదు. నామినేషన్ల ప్రక్రియ రేపోమాపో ముగుస్తుందనగా కూడా కూటమి నేతల మధ్య సీట్ల సర్దుబాటు, పొత్తులపై చర్చలు సాగాయి. చివరికి ఒక పార్టీ అభ్యర్థి ఎన్నికల బరిలో నిలచిన చోట అక్కడి నుంచి టికెట్ ఆశించిన మిత్రపక్షం అభ్యర్థి తిరుగుబాటు అభ్యర్థిగా నామినేషన్లు వేయ డంతో తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ముందుగా మహా కూటమిలోని అన్ని పార్టీలకు కలిపి ఒకే మేనిఫెస్టో ఉంటుందని ప్రకటించిన నేతలు ఆ తరువాత విడివిడిగా మేనిఫెస్టోలను ప్రకటించాయి. దీంతో ప్రజలతో పాటు ఆ పార్టీల నేతలు, కార్యకర్తలు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కూటమి, పొత్తుల అంశం కాంగ్రెస్ పార్టీలో మరోమారు చర్చకు దారితీస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా కాకుండా కూటమి భాగస్వామ్య పార్టీలతో కలసి ఎన్నికలకు వెళ్లిన సమయంలో తాము ఆశిస్తున్న స్థానాల నుంచి టికెట్లు ఎక్కడ గల్లంతు అవుతాయోననే ఆందో ళనలో నేతలు ఉన్నారు. ఇదిలా ఉండగా, పొత్తులపై కాంగ్రెస్ సీనియర్లలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు నేతలు ముఖ్యంగా టీడీపీతో పొత్తును వ్యతిరేకిస్తుండగా, మరి కొందరు నేతలు సమర్థిస్తున్నారు. పార్టీ సీనియర్ నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డీకే అరుణ వంటి నేతలు పొత్తులు వద్దని వాదిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీడీపీతో పొత్తు కారణంగా తెలంగాణలో ఎన్నికలు కేసీఆర్ వర్సెస్ చంద్ర బాబుగా మారాయనీ, దీంతో కేసీఆర్ ప్రజలలో మరోసారి తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందారని పేర్కొంటున్నారు. తన హయాంలో తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు వివరించినప్పటికీ ప్రజలు ఆయన ప్రచారాన్ని నమ్మలేదు. కూటమికి వ్యతిరేకంగా కేసీఆర్ చేసిన ప్రచారానికి ప్రజలు జేజేలు పలకడంతో అధికారం తమదేనని భావించిన కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవాన్ని చవిచూడక తప్పలేదు. ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికలు వేరు లోక్‌సభ ఎన్నికలు వేరని పొత్తును సమర్థిస్తున్న నేతలు వాదిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇచ్చారనీ, అయితే, దేశ ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంలో మోదీని గద్దె దింపే క్రమంలో జాతీయ స్థాయిలో పొత్తుల వల్ల ప్రయోజనం చేకూరుతుం దని అభిప్రాయపడుతున్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలంటే మిత్రపక్ష పార్టీలతో పొత్తులు కుదుర్చుకుని ఎన్నికలకు వెళ్లడం మేలని పేర్కొంటున్నారు. లోక్‌సభ ఎన్నికలలో మిత్ర పక్షాలతో కలసి పోటీ చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొంటున్నారు.

ఎపిలో బిసి విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

సిఎం చంద్రబాబుకు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

సైఫాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: నవ్యాంధ్ర ప్రదేశ్‌లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు బిసి ఉద్యోగులపై జరుగుతున్న వేదింపులు, అక్రమ బదిలీలు, బెదిరింపులు అపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబుకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. తమ సంఘానికి అనుబంధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం 2006 నవంబరు 27న స్థాపించడం జరిగిందని ఆరోజుల్లో విద్యుత్ సంస్థలలో ఉన్న బిసి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సాధించుకోవడం జరిగిందని, ప్రభుత్వ అదేశాలకు అనుగుణంగా ఉద్యోగులు విద్యుత్ సంస్థల అభివ ృద్ధికి ఎంతో క ృషి చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో గత ఏడాది తమ బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీని చంద్రబాబు ఆవిష్కరిం చారని, ఉద్యోగులు నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలు సరఫరా చేసి వినియోగదారుల మన్నలను పొందడం జరిగిందని గురువారం నాడిక్కడ పత్రికలకు విడుల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. 2017 వరకు నవ్యాంధ్రప్రదేశ్‌లో బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం బలంగా ఉండేదని, కాని విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకటరావు ఈ సంఘం నుంచి గౌరవ అధ్యక్షుడిగా తనని తొలగించాలని, ఆర్.క ృష్ణయ్య కాపులను బిసి జాబితాలో కలపడానికి వ్యతిరేకిస్తున్నారని, ఆయన్నీ పదవి నుంచి తొలగిస్తేనే ఈ సంఘానికి గుర్తింపు ఇస్తానని స్పష్టంగా సంఘం నాయకులకు చెప్పడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఉద్యోగులలో 90శాతం మంది ఆర్.కృష్ణయ్యను గౌరవ అధ్యక్షునిగా కోరుకుంటున్నారని, మంత్రి కొందరి నాయకులను పట్టుకుని ఉద్యోగులలో పది శాతం మద్దతు కూడా లేని శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పిలిచి ప్రత్యేక సంఘం కొనసాగించండి మీకు గుర్తింపు ఇస్తామని చెప్పి సంఘాన్ని చీల్చారని ఆయన ఆరోపించారు. దీనికి మేజారిటి ఉద్యోగులు అంగీకరించలేదని, మేజారిటి ఉన్న సంఘానికే మద్దతు ఇవ్వాలని ఉద్యోగాలు డిమాండ్ చేశారని ఆయన తెలిపారు. కాగా పది శాతం కూడా ఉద్యోగుల మద్దతు లేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలోని సంఘానికి మంత్రి గుర్తింపు ఇప్పించారని ఆరోపించారు. ఇలా అన్యాయం చేయడమే కాకుండా ఉద్యోగులను అక్రమంగా బదిలీ చేయిస్తూ మనోవేధనకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విద్యుత్ ఉద్యోగులు భయాందోళనలతో జీవిస్తున్నారని ఈ విషయంలో చంద్రబాబు జోక్యం చేసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

పెళ్లి పేరుతో యువతిని మోసం చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్

అలస్యంగా వెలుగులోకి, కేసు నమోదు, సెలవుపెట్టి పరార్

తార్నాక, జనవరి 24 ప్రభాతవార్త: పెళ్లి చేసుకుంటానని ఓ యువతిని నమ్మించి మోసం చేశాడు ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఏడు నెలలుగా అమెతో సహజీవనం చేస్తూ పెళ్లి చేసుకోమ్మంటే అగ్రహంతో అమెపై దాడికి పాల్పడి చివరకు ఇంటి నుంచి గెంటి వేశాడు. అలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. ఇన్స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి కథనం ప్రకారం. ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతంలో ఉన్న ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాగ్వేజెస్(ఇఫ్లూ)లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసే రంజిత్ తంగప్పన్(40) స్థానికంగా సితాఫల్ మండిలో నివాసముంటున్నాడు. ఇదిలా ఉండగా ఇఫ్లూలో ఏంఏ చదివే ఓ విద్యార్థినికి మాయమాటలు చెప్పి అమెను పెళ్లిపేరుతో లొంగదీసుకున్నాడు. తన బార్యతో తనకు మనస్పర్థలు ఉన్నాయని త్వరలో విడాకులు తీసుకోబుతున్నానని బాదిత విద్యార్థినితో నమ్మించి కాపురం పెట్టాడు. తనకు తోడు కావాలి పెండ్లి చేసుకుంటానని అమెను నమ్మించి సహజీవనం చేస్తున్నాడు. ఇఫ్లూ హాస్టల్ ఉంటున్న సదరు బాదితురాలిని రూం ఖాలి చేయించి పథకం ప్రకారం తన ఇంటికి రప్పించుకున్నాడు. గత సంవత్సరం జూన్ నెల నుంచి వీరిద్దరు సహజీవనం చేస్తున్నారు. బాదితురాలు తరుచు పెళ్లి గురించి ప్రొఫెసర్ తంగప్పన్‌తో మాట్లాడుతుంటే గొడవకు దిగి తప్పించుకునే వాడు. ఈ క్రమంలో ఈ నెల 12న బాధిత విద్యార్థినిపై చేయి చేసుకున్నాడు. పెళ్లి చేసుకోవడం కుదురదని ఇంటి నుంచి అమెను వెళ్లగొట్టాడు. అమె సెల్‌నెంబర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాడు. ఈ నెల 19వ తేది నుంచి సెలవు పెట్టి వెళ్లి పోయాడు. దీంతో బాదితురాలు నా య్యం కోసం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు వైద్య పరీక్షల కోసం అమెను అసుపత్రికి పంపించారు. ప్రొఫెసర్‌పై 420,376 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని అతనికోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం, తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: దాదాపు నెల రోజుల తర్వాత దక్షిణ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పండి. ఇదే సమయంలో దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతూ ఉండడం, తెలంగాణపై ఉపరితల ద్రోణి ఏర్పడడంతో రెండు తెలుగు రాష్ట్రాలోల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. దీనికితోడు వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒవైపు చలి, మరోవైపు పొగమంచు, మధ్యాహ్నం ఎండ తీవ్రత ప్రజలను ఇక్కట్లకు గురిచేస్తున్నాయి. దీనికి తగినట్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో నైరుతి ప్రాంతంలో తమిళనాడు తీరానికి దగ్గర 900 మీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం అధికారి వెల్లడించారు. ఈ ఆవర్తనం నుండి రాయలసీమ మీదుగా తెలంగాణ వరకూ ఉపరితల ద్రోణి ప్రభావంతో శుక్రవారం నాడు రాష్ట్రంలో అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు పడే వీలుందని పేర్కొన్నారు.


అంతర్ జిల్లాల ఉపాధ్యాయ బదలీలు

- రాష్ట్రంలో 478మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

అమరావతి,జనవరి24,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో ఎంతోకాలంగా అంతర్ జిల్లాల బదిలీల కోసం ఎదురు చూపులు చూస్తున ్న ఉపాధ్యాయ బదిలీలకు గురువారం మోక్షం లభించి ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోద ముద్ర వేయడం జిఏడి,ఫైనాన్స్ శాఖల్లో ఆ బదిలీల ఫైలుకు చకచకా అనుమతులు లభించాయి.ఈ మేరకు 478మందిని బదిలీ చేస్తూ పాఠశాల విద్యాశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆదిత్యనాద్ దాస్ ఉత్తర్వులు జారీచేశారు.ఈ మేరకు ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఆర్‌జేడిలకు ఆదేశాలు పంపారు.

జగ్గయ్యపేటలో రూ.20 లక్షలు కాజేసిన గజదొంగ అరెస్ట్

జగ్గయ్యపేట, జనవరి 24, ప్రభాతవార్త: ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో నేరాలుచేస్తూ, పోలీసులకు పట్టుబడకుండా తప్పించుకుంటూ తిరుగుతున్న గజదొంగను జగ్గయ్యపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. చోరీసొత్తు రూ.19.50 లక్షల నగదు స్వాధీనపర్చుకుని పాస్‌పోర్టు సీజ్‌చేశారు. ప్రయాణీకులను లక్ష ్యంగా చేసుకుని వారు అప్రమత్తంగా ఉండగా బ్యాగ్స్ నుండి బంగారం, నగదు చోరీచేస్తూ విదేశాలకు వెళ్ళి విలాసాలకు పాల్పడుతున్న గజదొంగ ఆటకట్టించటంలో జగ్గయ్యపేట పోలీసులు శాస్త్రసాంకేతిక పరిజా ్ఞనాన్ని ఉపయోగించి చోరీల గుట్టురట్టుచేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ కెఎన్‌వి జయకుమార్ నేర సంఘటన, చోరీలు జరుగుతున్న విధానం గురించి వివరించారు. అమరావతిలోని నరుకుళ్ళ పాడు గ్రామానికి చెందిన కొండపనేని సుధాకర్ (22) అనే యువకుడు ఈచోరీలకు పాల్పడ్డాడు. ఇతనికి నాగార్జున ట్రావెల్స్‌కు చెందిన బొజ్జప వేణుగోపాల్ సహకరించటంతో ఇరువురిపై కేసు నమోదుచేశారు. సిఐ జయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి బులియన్ మర్చంట్స్ వ్యాపారి రాయపూడి రాజశేఖర్ ఈనెల 19వ తేదీన తన బ్యాంకు ఖాతా సాంకేతిక కారణాలతో పనిచేయకపోవటంతో తన వద్ద పనిచేస్తున్న తుమ్మల దుర్గారావు అనే గుమ్మస్తాద్వారా రూ.20 లక్షల నగదును విజయవాడకు పంపే ప్రయత్నంచేశారు. అయితే బస్సులో నగదు బ్యాగ్‌లో నగదు లేకుండా వేరే వస్త్రాలు పెట్టివుండటాన్ని గమనించిన దుర్గారావు ఒక వ్యక్తి అనుమానాస్పదంగా వైఎస్ఆర్ సర్కిల్ వద్ద దిగిపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదుచేశాడు. దీంతో నేరపరిశోధన చేపట్టిన సిఐ జయకుమార్, సహాయకుడు పట్టణ ఎస్ఐ జి శ్రీహరిబాబు విశేష పరిశ్రమచేశారు. తుదకు అందవచ్చిన సమాచారంతో జగ్గయ్యపేట ఆర్టీసి బస్టాండు వద్ద నిందితుడిని అరెస్ట్‌చేసి విజయవాడలోని అతని ఫ్లాట్‌లో దాచిన రూ.19.50 లక్షల నగదును స్వాధీనపర్చుకున్నారు. నిందితుడు సుధాకర్ నాగార్జున ట్రావెల్స్‌లో పనిచేసే వేణుగోపాల్ ద్వారా జగ్గయ్యపేట నుండి వచ్చే బంగారం వ్యాపారుల గురించి సమాచారం తెలుసుకుని రెండు రోజులపాటు కాపుకాసి ఈతరహా నేరాలు చేస్తున్నాడు. చోరీచేసిన సొత్తులో రూ.50 వేలు వెలికితీసి అందులో నుండి రూ.25 వేలు వేణుగోపాల్‌కు ఇచ్చి మిగిలిన రూ.25 వేలు సొంత ఖర్చులకు ఉపయోగించుకున్నాడు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఐ జయకుమార్, పట్టణ ఎస్ఐ శ్రీహరిబాబు.

టిడిపి, బిజెపి నాయకులను తరిమేయండి

సిపిఐ మావోయిస్టుల పిలుపు

ప్రభాతవార్త-విశాఖపట్నం: అధికార టిడిపి, బిజెపి నాయకులను గ్రామాల నుంచి తన్ని తరిమేయాలని సిపిఐ మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఈమేరకు జిల్లాలోని జి.మాడుగుల మండలంలోని మది ్దగరువు, పులుసుమామిడి తదితరగ్రామాల్లో మావో అనుచరులు వాల్‌పోస్టర్లు అంటించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తన బ్రాహ్మణీయ, హిందూ ఫాసిస్టు అజెండాతో మహిళలపై దాడులకు దిగుతుందని ఆరోపించారు. విప్లవ ఉద్యమ ప్రాంతాల్లోని ప్రజలపై దాడులు, అక్రమ అరెస్టు లు, బూటకపు సరెండర్‌లు పేరిట ప్రభుత్వం చేస్తున్న దాడులను అంతా ఖండిం చాలని పిలుపు నిచ్చారు. అమాయక గిరిజనులను బూటకపు సరెండర్‌ల పేరిట వేధించడం మానుకోవాలని సూచిం చారు.



సిపిఐ మావోయిస్టుల పేరుతో వెలసిన వాల్ పోస్టర్లు

ఛాంపియన్ ఎవరో?



రేపు ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ తుదిపోరు



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ఆస్ట్రేలియా గ్రాండ్‌స్లామ్ ఓపెన్ మహిళల సింగిల్స్ పోరులో తుది బెర్తులు ఖరారయ్యాయి. ఎనిమిదో సీడ్ పెట్రా క్విటోవా, నాల్గో సీడ్ నయోమి ఒసాకాలు టైటిల్ సమరంలో తలపడేందుకు సిద్ధమయ్యారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైన మ్యాచ్‌లో తొలుత క్విటోవా ఫైనల్‌కు చేరగా...ఆపై మరో సెమీఫైనల్లో ఒసాకా విజయం సాధించి అమీతుమీ పోరులో తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. క్విటోవా 7-6(7/2), 6-0తేడాతో అన్ సీడెడ్ క్రీడాకారిణి డానియెల్లీ కొలిన్స్ (అమెరికా)పై విజయం సాధించి తుదిపోరుకు అర్హత సాధించారు. ఇరువురి మధ్య తొలి సెట్ హోరాహోరీగా సాగగా, రెండో సెట్ ఏకపక్షంగా సాగింది. టై బ్రేక్‌కు దారి తీసిన తొలిసెట్‌ను క్విటోవా గెలుపొందగా, రెండో సెట్‌లో కూడా అదే జోరును కొనసాగించి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. ఫలితంగా ఆస్ట్రేలియా ఓపెన్‌లో తొలిసారి ఫైనల్‌కు చేరారు. దాంతో 28ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఫైనల్‌కుచేరిన తొలి చెక్ రిపబ్లికన్ క్రీడాకారిణిగా క్విటోవా గుర్తింపు పొందారు. మరొక సెమీఫైనల్ మ్యాచ్‌లో జపాన్ క్రీడాకారిణి ఒసాకా 6-2, 4-6, 6-4తేడాతో కరోలినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)పై విజయం సాధించారు. ఫలితంగా శనివారం జరిగే అంతిమ పోరులో ఒసాకా-క్విటోవాలు తలపడనున్నారు. గతేడాది జరిగిన యూఎస్ ఓపెన్‌లో ఒసాకా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. తుది పోరులో సెరెనా విలియమ్స్‌ను ఓడించి యూఎస్ గ్రాండ్‌స్లామ్‌ను గెలుచుకున్నారు. ఇదే ఆమెకు తొలి సింగిల్స్ గ్రాండ్ స్లామ్ టైటిల్. కాగా, క్విటోవా రెండుసార్లు వింబుల్టన్ టైటిల్‌ను గెలిచారు. 2011, 2014ల్లో క్విటోవా వింబుల్డన్ సింగిల్స్ విజేతగా నిలిచారు. దాంతో ఆస్ట్రేలియా ఓపెన్‌ను వీరిలో ఎవరూ గెలిచినా తొలిసారి ఈ టైటిల్‌ను సాధించినట్లవుతుంది. ఆస్ట్రేలియా ఓపెన్‌లో కొత్త చాంపియన్ ఎవరే దానిపై ఆసక్తి నెలకొంది.



కివీస్ గడ్డపై సెంచరీ


ద్రవిడ్, కోహ్లీ సరసన స్మృతి మంధాన

నేపియర్: ఐసిసి ఛాంపియన్‌షిప్‌లో భాగంగా న్యూజిలాండ్ మహిళల జట్టుతో గురువారం జరిగిన తొలివన్డేలో భారత ఓపెనర్ స్మృతి మందాన అరుదైన రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన 104బంతుల్లో 9ఫోర్లు, 3సిక్సర్లతో 105 పరుగులతో సెంచరీ సాధించింది. ఫలితంగ కివీస్ గడ్డపై సెంచరీ సాధించిన రెండో భారత మహిళా క్రికెటర్‌గా అరుదైన ఘనత సాధించింది. మరోవైపు న్యూజిలాండ్ పర్యటనలో తొలివన్డేలో సెంచరీ సాధించిన భారత క్రికెటర్‌గా రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ విరాట్ కోహ్లీల సరసన నిలిచింది. అంతకముందు న్యూజిలాండ్ గడ్డపై తొలి వన్డేలో సెంచరీ సాధించిన భారత ఆటగాళ్లు మాజీ క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్, విరాట్ కోహ్లీలు ఉన్నారు. తాజాగా ఈజాబితాలోకి స్మృతిమంధాన చేరింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 192 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో ఏక్తాబిస్త్, పూనమ్ యాదవ్‌లు తలో మూడు వికెట్లు తీయగా, దీప్తి శర్మ రెండు, శిఖా పాండేకు ఒక వికెట్ లభించింది. అనంతరం న్యూజిలాండ్ జట్టు నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని భారత మహిళల జట్టు 33 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. భారత జట్టు ఓపెనర్ స్మృతి మంధాన (104బంతుల్లో 9ఫోర్లు, 3సిక్సర్లతో 105) సెంచరీ సాధించగా...రోడ్రిగ్స్ (94బంతుల్లో 9ఫోర్లతో 81) సాయంతో అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నారు.

ఇండోనేషియా మాస్టర్స్ క్వార్టర్స్‌కు

ప్రభాతవార్త స్పోర్ట్స్‌ప్రతినిధి: భారత స్టార్ షట్లర్లు పివి సింధు, కిదాంబి శ్రీకాంత్ ఇండోనేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో భాగంగా మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ సింధు 23-21, 21-7తేడాతో గ్రెగోరియా మరిస్కా (ఇండోనేషియా)పై విజయం సాదించింది. పివి సింధు తొలిగేమ్‌ను పోరాడి గెలవా, రెండో గేమ్‌లో సునాయాసంగా విజయం సాధించింది. కేవలం 37 నిమిషాల పాటు జరిగిన ఈపోరులో సింధు తన అనుభవాన్ని ఉపయోగించి మ్యాచ్‌ని సొంతం చేసుకుంది. క్వార్టర్స్‌లో పివి సింధు స్పెయిన్‌కు చెందిన కరోలినా మారిన్‌తో తలపడే అవకాశం ఉంది. ఇక, పురుషుల సింగిల్స్ ప్రీక్వార్టర్ పోరులో ఎనిమిదో సీడ్ శ్రీకాంత్ 21-14, 21-9తేడాతో కెంటో నిషిమోటో (జపాన్)పై విజయం సాధించి క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టారు. ఈపోరులో కిదాంబి శ్రీకాంత్ ఏకపక్షంగా విజయం సాధించాడు. తొలిగేమ్‌ను 21-14తో గెలిచిన శ్రీకాంత్...రెండో గేమ్ 21-9తేడాతో సొంతం చేసుకున్నాడు.





వాటాలు కొనడం లేదు: అమితాబ్



ముంబయి: బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)జట్టులో వాటాలు కొనబోతున్నట్లు కొంతకాలంగా వార్తలు వెలువడుతున్నాయి. వీటిపై తాజాగా బిగ్‌బి మీడియా ద్వారా స్పష్టత ఇచ్చారు. ఐపిఎల్ జట్టులో వాటా కొనడంపై తనకే కాదు, తన కుటుంబీకులకు కూడా ఆసక్తిలేదని వెల్లడించారు. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్ స్‌లో సగం వాటాలు విక్రయించేందుకు జట్టు యజమానులు యోచిస్తున్నట్లు గతంలో వార్తలు వెలువడ్డాయి. వీటిని కొనుగోలు చేసేందుకు బచ్చన్ కుటుంబీకులు ఆసక్తి చూపుతున్నారని, దీని గురించి జట్ల యజమానులతోనూ సంప్రదింపులు జరిపారని పలు మీడియా వర్గాలు వెల్లడించాయి. రాజస్థాన్ రాయల్స్ లో బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్త రాజ్‌కుంద్రాకు ఒకప్పుడు వాటాలుండేవి. కానీ 2015లో సిఎస్‌కె, ఆర్ఆర్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలు రావడంతో అవి చేతులు మారాయి. మరోపక్క అమితాబ్ ఫ్యామిలీకి ప్రో కబడ్డీ లీగ్‌లో జయపుర పింక్ పాంథర్స్ జట్టులో, ఇండియన్ సూపర్ లీగ్‌లోని చెన్నయన్ ఫుట్‌బాల్ క్లబ్‌లో వాటాలున్నాయి.

ధోనీని 4వ స్థానంలో ఆడించాలి : సురేశ్ రైనా

న్యూఢిల్లీ: భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనిని బ్యాటింగ్ ఆర్డర్‌లో 4వ స్థానంలో ఆడించాలని మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనా అభిప్రాయపడ్డాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో అత్యుత్తమంగా రాణించిన ధోని...హాట్రిక్ అర్ధశతకాలతో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు. తొలి రెండు వన్డేల్లోనూ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ఈ మాజీ కెప్టెన్...అఖరి వన్డేలో మాత్రం 4వ స్థానంలో బ్యాటింగ్ చేసి 87 పరుగులతో అజేయంగా నిలిచి భారత్‌ని గెలిపించాడు. దీంతో...ఈ ఏడాది మేనెలలో ఇంగ్లాండ్ వేదికగా ప్రారంభం కానున్న వన్డే ప్రపంచకప్‌లోనూ ధోనిని 4వ స్థానంలో ఆడించాలని రైనా సూచించాడు. వాస్తవానికి గత ఆరునెలలుగా నాలుగో స్థానంలో అంబటి రాయుడు మెరుగ్గా రాణిస్తున్నాడు. కానీ...ఇటీవల వైస్ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ధోనిని 4వ స్థానంలో ఆడించాలని కోరగా...తాజాగా ఆ జాబితాలో రైనా కూడా చేరాడు. ధోని గత రెండువన్డేల్లోనూ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. టెయిలెండర్లని సమన్వయం చేసుకుంటూ మ్యాచ్‌ను ముగించగల సామర్థ్యం అతనిలో ఉంది. ఇటీవల కెప్టెన్ విరాట్ కోహ్లీ నుంచి కూడా ధోనికి మద్ధతు లభిసు_్తండటంతో...స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించిగలుగుతాడు. ఏ ఆటగాడికైనా...కెప్టెన్ నుంచి ఆమాత్రం మద్ధతు లభిస్తే చాలు. వన్డేల్లో ధోని ఏస్థానంలోనైనా బ్యాటింగ్ చేయగలడు. కానీ. ప్రపంచకప్‌లాంటి టోర్నీల్లో నాలుగో స్థానంలో అతని ఆటకి బాగా నప్పుతుందని సురేశ్ రైనా వెల్లడించాడు.



అశ్విన్‌ను పట్టించుకోండి

న్యూఢిల్లీ: వన్డే ప్రపంచకప్‌కు సమయం దగ్గరపడుతున్న తరుణంలో భారత జట్టులో స్థానాలపై ఇప్పటికే చర్చ మొదలైంది. గత కొంతకాలంగా ఆటగాళ్లను పరీక్షిస్తూ వస్తున్న టీమిండియా యాజమాన్యం దాదాపు ఒక స్పష్టతకు వచ్చినట్లే కనబడుతోంది. అయితే టీమిండియా ప్రధాన ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ పరిస్థితి డైలమాలో ఉంది. ప్రస్తుతం భారత స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, చాహల్‌లు విశేషంగా రాణిస్తుండటంతో అశ్విన్‌కు చోటు కష్టంగానే కనిపిస్తోంది. కాగా, అశ్విన్‌కు మద్ధతుగా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ నిలిచాడు. ప్రపంచకప్‌లో భాగంగా ఇంగ్లాండకు వెళ్లే భారత జట్టులో అశ్విన్‌ఖు కచ్చితంగా స్థానం కల్పించాలని గంభీర్ అభిప్రాయపడ్డారు.

సస్పెన్షన్ ఎత్తివేత

న్యూఢిల్లీ: టీమిండియా ఆటగాళ్ల హార్ధిక్ పాం డ్యా, కెఎల్ రాహుల్‌కు ఊరట లభించింది. వీరిపై విధిం చిన సస్పెన్షన్‌ను సుప్రీం కోర్టు నియమిత పాలక మండలి (సిఓఏ) ఎత్తివే సింది. టివి టాక్ షో 'కాఫీ విత్ కరణ్'లో పాల్గొన్న ఈఇద్దరు



ఆటగాళ్లు మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్నారు. రాహుల్, పాండ్యా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి సిఓఏ ఇద్దరిపైనా నిషేధం విధించింది. ఈ ఇద్దరినీ న్యూజిలాండ్ పర్యటనకు కూడా ఎంపిక చేయలేదు. పాండ్యా, రాహుల్‌పై నిషేధం ఎత్తివేయాలంటూ బిసిసిఐ సహా, పలువురు మాజీ క్రికెటర్లు కూడి సిఓఏను కోరారు. అమికస్‌క్యూరీ పిఎస్ నరసింహాతో చర్చించిన తర్వాత ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది.

కివీస్ జట్టుపై మిథాలీ సేన విజయం

నేపియర్: అదే వేదిక...అదే దేశం...అదే పరిమిత ఓవర్ల మ్యాచ్...అదే గెలుపు...కానీ జట్లు వేరు. నిన్న టీమిండియా పురుషుల జట్టు...నేడు టీమిండియా మహిళల జట్టు కివీస్‌ను ఓడించి వన్డే సిరీస్‌లను లాంఛనంగా ప్రారంభించాయి. గురువారం నేపియర్ వేదికగా టీమిండియా-కివీస్ మహిళా జట్ల మధ్య జరిగిన తొలి వన్డేలో మిథాలీసేన బోణీ కొట్టింది. కివీస్ జట్టు నిర్దేశించిన 192 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా అలవోకగా సాధించేసింది. స్మృతి మంధాన శతకంతో ఆకట్టుకోవడంతో భారత మహిళల జట్టుకు విజయం సులువైంది. దీంతో 33ఓవర్లలోనే టీమిండియా ఇన్నింగ్స్‌ను ముగించింది. మ్యాచ్ ఆరంభం నుంచి టీమిండియా కివీస్ జట్టుకు చుక్కలు చూపించింది. 32 వోర్ల వరకు వికెట్ కోల్పోకుండా లక్ష్యఛేదనలో నిమగ్నమైంది. రోడ్రిగోస్ నిలకడకు మంధాన దూకుడు తోడవ్వడంతో టీమిండియా విజయం నల్లేరుపై నడకలా సాగింది. ఈ క్రమంలో మంధాన శతకం పూర్తి చేసుకుంది. రోడ్రిగోస్-మంధాన జోడి కలిసి 180 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మ్యాచ్‌ను ఓపెనర్లే ముగిస్తారని అందరూ భావించారు. అయితే టీమిండియా విజయానికి మరో ఐదు పరుగులు కావాల్సి ఉండగా మంధాన అమీలియా కెర్ పెవిలియన్ చేర్చింది. తర్వాత రోడ్రిగోస్ మూడు పరుగులు చేసి కివీస్ లక్ష్యాన్ని సమం చేయగా చివరి బంతిని వైడ్‌గా ప్రకటించడంతో టీమిండియా ఖాతాలో ఒక పరుగు చేరింది. దీంతో వికెట్ నష్టానికి టీమిండియా 33 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించింది. 9వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టును మట్టికరిపించింది. శతకంతో ఆకట్టుకుంటున మంధాను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. దీంతో టీమిండియా మహిళల జట్టు 1-0 ఆధిక్యంలో నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.